మహిళ గతి మార్చేదెవరు పై వివిధ కోణాలు
ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM
విశాఖపట్నం fb.com/vaartha

PUBLISHED FROM VISAKHAPATNAM ,VIJAYAWADA, HYDERABAD, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM

9-12-2022 శుక్రవారం సంపుటి : 28 సంచిక : 309, పేజీలు : 10+6 వెల : 6.50

మెయిన్‌పురి ఉప ఎన్నికలో డింపుల్ యాదవ్ గెలుపు 5లో

క్వారీ బ్లాస్టింగ్‌లో ఇద్దరు మృతి

# మెరిసిన 'కమలం'



| గుజరాత్ (మొత్తం: 182) | |
|---|---|
| బిజెపి | 156 |
| కాంగ్రెస్ | 17 |
| ఆప్ | 5 |
| ఇతరులు | 4 |

## గుజరాత్‌లో వరుసగా ఏడోసారి అధికారం

తాజా ఎన్నికల్లో మరింత బలం పెరిగిన బిజెపి

17 స్థానాలకే పరిమితమైన కాంగ్రెస్

5 సీట్లతో ఖాతా తెరిచిన ఆప్

**గాంధీనగర్, డిసెంబరు 8:** ప్రధానమంత్రి నరేంద్రమోడీ సొంత రాష్ట్రం గుజరాత్‌లో కమలనాథులు విజయఢంకా మ్రోగించారు. ఆ రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో వరుసగా ఏడోసారి విజయం సాధించడం ద్వారా రికార్డు సృష్టించారు. గుజరాత్ అసెంబ్లీలో అత్యధిక స్థానాల్లో గెలుపొందడం ద్వారా 37 యేళ్ల మరో రికార్డును బద్దలుకొట్టారు. తాజా ఎన్నికల్లో మొత్తం182స్థానాలకు 156సీట్లుకైవసంచేసుకొని చరిత్ర సృష్టించారు. ≫2

# విరిసిన 'హస్తం'



గురువారం సిమ్లాలో కాంగ్రెస్ కార్యకర్తల సంబురాలు

| హిమాచల్ ప్రదేశ్ (మొత్తం: 68) | |
|---|---|
| కాంగ్రెస్ | 40 |
| బిజెపి | 25 |
| ఆప్ | 0 |
| ఇతరులు | 3 |

## హిమాచల్‌లో ఈ సారి కాంగ్రెస్ వైపు ఓటర్లు మొగ్గు

సగంపైగా సీట్లతో అధికారం 'హస్త'గతం

పార్టీని ఆదరించిన ప్రజలకు కృతజ్ఞతలు తెలిపిన రాహుల్


**సిమ్లా, డిసెంబరు 8:** ఐదేళ్లకోసారి హిమాచల్‌ప్రదేశ్ ఓటర్లు మార్పు కోరుకుంటారన్న సంప్రదాయం మరోసారి నిజమైంది. అక్కడ అధికారంలో ఉన్న బిజెపికి వ్యతిరేకంగా హిమాచల్ ఓటర్లు తీర్పు ఇచ్చారు. మొత్తం 68 స్థానాలున్న అసెంబ్లీలో 40 స్థానాలు గెలుచుకున్న కాంగ్రెస్ ఆ రాష్ట్రంలో అధికార పగ్గాలు చేపట్టనుంది. 25 స్థానాల్లో బిజెపి గెలుపొం ≫2

# అంతా అప్రమత్తంగా సహాయక చర్యలు

## మాండస్ తుఫానుపై అధికారులను సమాయత్తం చేసిన సిఎం జగన్

జిల్లాల అధికారులతో సిఎం విడియో కాన్ఫరెన్స్

**విజయవాడ,డిసెంబరు8,ప్రభాతవార్త ప్రతినిధి:** ఆగ్నేయ బంగాళాఖాతం నుంచి దూసుకొస్తున్న మాండూస్ తుపాను పట్ల అప్రమత్తంగా ఉండాలని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి అధికారులకు ఆదేశాలు జారీ చేసారు. మాండూస్ తుఫాను ప్రస్తుతం ఏపీ,తమిళనాడు రాష్ట్రాల్లోని పలు జిల్లాలను కలవర పెడుతుంది. ఈ తుఫాను ఏ మాత్రం పంటనష్టం,ఆస్తి నష్టం కలిగిస్తోందనని ఏపీ ప్రభుత్వం ముందస్తు జాగ్రత్త చర్యలు చేపట్టింది. అధికార యంత్రాంగాన్ని అప్రమత్తం చేసింది. ఈ తుఫాన్ గురువారం ఉదయం చెన్నైకి 580 కిలో మీటర్లు దూరంలో పుదుచ్చేరి కరైకాల్‌కు దగ్గర కేంద్రీకరించి ఉంది. ఇది నెమ్మదిగా ముందుకు కదలుతోంది. ఈ ప్రభావంతో చెన్నయిలో వానలు ఉధృతమయ్యాయి. ఆగ్నేయ బంగాళా ఖాతంలో ఏర్పడిన తీవ్ర వాయిగుండం తుఫానుగా మారింది. ఈ తుఫానుకు మాండూస్ అనే పేరను యునైటెడ్ అరబ్ ఎమినేట్స్ వాతావరణ శాఖ పెట్టింది. నేడు తమిళనాడులో ఉత్తర భాగం మీదుగా ప్రవేశిస్తోంది. శుక్రవారం ఉదయానికి శుక్ర వారం రాత్రికి ప్రవేశిస్తోంది. ఈ తుఫాను ప్రభావం ఏపీ,తెలంగాణాలపై ఉంటుంది. ఏపీకి సంబంధించి దక్షిణకోస్తాంధ్రా, ప్రకాశం,



నెల్లూరు, తిరుపతి జిల్లా లతోపాటుగా రాయలసీమలోని చిత్తూరు, అన్నమ య్య, వైఎస్ఆర్ కడప జిల్లాల్లో అక్కడక్కడ భారీ, అతి భారీ వర్షాలు కురుస్తాయని హెచ్చరించింది. మిగిలిన చోట్ల విస్తారంగా తేలికపాటి నుండి మోస్త రు వర్షాలు పడే అవకాశం ఉందన్నారు. ఈ నేపథ్యం లో తుఫాను ప్రభావిత జిల్లా కలెక్టర్లుతో సీఎం జగన్ గురువారం తన వ్యతిగత కార్యాలయం నుంచి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షను నిర్వ హించారు. ఈ సందర్భంగా తుఫాను పట్ల అప్ర మత్తంగా ఉండాలన్నారు. ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. అవసరమైతే బాధితులను సుర క్షిత ప్రాంతాలకు తరలించాలన్నారు. పునరావాస కేంద్రాలు అందుబాటులోకి తీసుకుని రావా లన్నారు. రైతులకు తుఫాను ప్రభావానికి ≫2



# ఛీటింగ్ సూత్రధారులెవరు?

## తిరుమలేశుని దర్శన టిక్కెట్ల వ్యవహారం

సంచలనం రేకెత్తిస్తున్న దళారుల బాగోతం

**ప్రభాతవార్తప్రతినిధి-తిరుమల:** సామాన్యభక్తులకు ఏడుకొండలస్వామి దర్శనం తిరుమల తిరుపతి దేవస్థానం యాజమాన్యం సులభతరం చేస్తున్నా. కొందరు దళారులు అడ్డదారులు వెతుకుతూ సామాన్యభక్తులను మోసగిస్తూనే ఉన్నారు. ఇందుకు టిటిడిలోని కొందరు సిబ్బంది ప్రమేయం ఉందనే కోణంలో టిటిడి విజిలెన్స్ వింగ్ విభాగం గుర్తించింది. పలు రకాల దర్శన టిక్కెట్లను నకిలీవి సృష్టించి వాటిని మార్ఫింగ్ చేసి ఆ టిక్కెట్లపై సామాన్యభక్తులను సుప్రభాతం, తోమాల, విఐపి బ్రేక్ దర్శనాలకు పంపుతుండటంతో తిరుమలలో నకిలీ టిక్కెట్లు పట్టుబడుతున్నాయి. తీగలాగితే డొంక కదిలిందనే చందంగా తమిళనాడు,కర్నాటక, తెలుగురాష్ట్రాల్లోనూ దళారులు సులభంగా నకిలీ దర్శన టిక్కెట్లు మార్ఫింగ్ చేసి దండుకొంటుండటం టిటిడిని కుదిపేస్తోంది. తాజాగా తమిళనాడు సేలం లోని ఓ దళారి విఐపి బ్రేక్ దర్శనాల టిక్కెట్లను నకిలీవి సృష్టించడం, ఇందుకు టిటిడిలో ఓ సిబ్బంది పాత్ర ఉండటం సంచలనం ≫2

# రంగంలోకి 'గ్రామ సారథులు'

## 5.20 లక్షలమంది నియామకం

ప్రతి 50 కుటుంబాలకు ఒక క్లస్టర్

పార్టీని పటిష్టం చేసేందుకు సిఎం జగన్ నిర్ణయం

20 కల్లా గ్రామ, వార్డు, సచివాలయ స్థాయిలో కన్వీనర్ల నియామకం



గురువారం వైఎస్సార్సీ ముఖ్యనేతల సమావేశంలో మాట్లాడుతున్న సిఎం జగన్, హాజరైన పార్టీ ముఖ్యనేతలు

**విజయవాడ,డిసెంబరు8,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో వైకాంగ్రెస్ పార్టీని క్షేత్రస్థాయి నుంచి అత్యంత శక్తివంతంగా రూపొందించేందుకు ఆ పార్టీ అధ్యక్షుడు, ఏపీ సీఎం వైఎస్ జగన్మోహనరెడ్డి కీలక నిర్ణయం తీసుకున్నారు. ఇందులో భాగంగా పార్టీపరంగా రాష్ట్రంలో 5.20లక్షల గ్రామ సారథులను నియమించాలని పార్టీ నేతలను ఆదేశించారు. క్లస్టర్‌కి ఇద్దరు గ్రామ సారథులు నియమించాలన్నారు, ప్రతి సచివాలయం పరిధిలో ముగ్గురు కన్వీనర్లు నియామకం చేపట్టాలన్నారు. ప్రతి 50 కుటుంబాలకు ఒక క్లస్టర్ గుర్తించాలన్నారు, నియోజకవర్గాలకు నియమించిన పార్టీ పరిశీలకులు బాధ్యతగా వ్యవహరించాలన్నారు. తమకు కేటాయించిన నియోజకవర్గంలో వారు పార్టీని అత్యధిక మేజార్టీతో గెలిపించాలన్నారు. పరిశీలకులు సెంటరు పాయింట్లుగా మారి సమస్యలు సృష్టించకూడదన్నారు. వారి తన పరిశీలన ఉంటుందని గుర్తుంచుకోవాలన్నారు. గురువారం వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నేతలతో ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో పార్టీ ప్రాంతీయ సమన్వయకర్తలు, జిల్లా అధ్యక్షులు, పరిశీలకులకు ఆయన మార్గదర్శనం చేస్తూపార్టీ పట్ల ప్రజల్లో చెక్కు, చెదరని విశ్వాసం ఉన్నాయన్నారు. మనం చెప్పిన పనులన్ని కచ్చితంగా చేస్తామనే నమ్మకం వారిలో ఉందన్నారు. సంక్షేమ పథకాలు అందరికి వర్తించే విధంగా పార్టీ శ్రేణులు మరింతగా కృషి చేయాలన్నారు. పార్టీలో కొంత మంది నేతలు భరోసాగా ముందుకు వెళ్ళిపోతే సరిపోదని, ప్రజల్లోకి వచ్చి పనిచేయాలన్నారు. పార్టీ నాయకులు బాధ్యత తీసుకుంటే కచ్చితంగా పని చేయాలన్నారు, పనిచేయలేక పోతే ముందే చెప్పేయండన్నారు. మీరు పనిచేస్తున్నారో లేదో పర్యవేక్షించడానికి తన మనుషులు ఉంటారని సీఎం జగన్ వెల్లడించారు, మీరు పని చేయకపోతే మనం ఇబ్బంది పడాల్సి వస్తుందన్నారు. పనిచేసిన వాళ్ళకు పార్టీలో తగిన గుర్తింపు ఉంటుందన్నారు. అబ్జర్వర్లుకు వారి విధులపై ఈ సమావేశంలో సీఎం జగన్ మార్గదర్శనం చేసారు. వారి బాధ్యతలను స్పష్టీకరించారు. పరిశీలకులతో సీఎం జగన్ పలు అంశాలపై ఆదేశాలు జారీచేసారు. నియోజకవర్గాలకు కేటాయించిన పరిశీలకులు తమకు కేటాయించిన నియోజకవర్గాలను గెలిపించుకుని తీసుకుని రావాలని ఆదేశించారు. తాను నియోజకవర్గాల పరిశీలకులకు సంబంధించి తరచు అవగాహన కల్పించడం బడి పిల్లలకు తరగతులు చెప్పినట్లు అన్పించినా, అది బాధ్యతను గుర్తింప చేయడానికే అన్నారు. మీరు ఆయా నియోజకవర్గాల్లో అభ్యర్థులను గెలిపించుకుని వస్తే, మీకు బాధ్యత అప్పగించాలనే దిశలో తన ఆలోచన ఉంటుందన్నారు. డిసెంబరు 20కల్లా గ్రామ, వార్డు సచివాలయాల స్థాయిలో పార్టీ కన్వీనర్లు నియామకం పూర్తవుతుందన్నారు. తరువాత 10నుంచి 15 రోజుల పాటు ఇంటింటికి పార్టీ సచివాలయ కన్వీనర్లు వచ్చే విధంగా కార్యచరణ ఉంటుందన్నారు. ఆ తరువాత గృహ సారధుల నియామకం జరుగుతుందన్నారు.

అంతేకాకుండా బూత్ కమిటీల ఏర్పాటు జరుగు తుందన్నారు. మనం కలిసి పనిచేస్తే రాష్ట్రంలోని అన్ని నియోజక వర్గాల్లో గెలుస్తామన్నారు. పార్టీ విజయానికి సంబంధించి పలు అంశాల గురించి ఈ సమావేశంలో సీఎం జగన్ ప్రస్తావించినట్లు సమాచారం. ఉమ్మడి ఏపీ గురించి ఉండవల్లి అరుణ్‌కుమార్ చేసిన వ్యాఖ్యలపై మాజీ మంత్రి పేర్ని నాని సీఎం దృష్టికి తీసుకుని వెళ్ళినట్లు సమాచారం. ఇప్పటికి రెండు తెలుగురాష్ట్రాలు బలపడ్డాయి, ఎవ్వరి సమస్యలువారికున్నాయని సీఎం జగన్ వ్యాఖ్యానించినట్లు సమాచారం.

# దూసుకొస్తున్న 'మాండూస్'

## తుఫాన్‌గా మారిన తీవ్ర వాయుగుండం

భారీ వర్ష సూచన

అందుబాటులో 5 ఎన్టీఆర్‌ఎఫ్, 4 ఎస్డీఆర్‌ఎఫ్ బృందాలు

**ప్రభాతవార్త, విశాఖపట్నం** నైరుతి బంగాళాఖాతంలో ఏర్పడిన తీవ్రవాయుగుండం తుఫానుగా మారింది. ఈ తుఫానుకు మాండూస్‌గా నామకరణం చేశారు. ప్రస్తుతం తుఫాన్ గంటకు 12 కిలోమీటర్ల వేగంతో పశ్చిమ వాయువ్య దిశగా తమిళనాడు వైపుగా దూసుకువస్తోంది. కారైకాల్‌కు తూర్పు ఆగ్నేయంగా 530 కిలోమీటర్లు, చెన్నైకి 620 కిలోమీటర్ల దూరంలో కేంద్రీకృతమైంది. శుక్రవారం అర్ధరాత్రి పుదుచ్చేరి-శ్రీహరికోట మధ్యతీరం దాటే సమయంలో 65-85 కిలోమీటర్ల వేగంతో బలమైన ఈదురు గాలులు వీచే అవకాశం ఉందని పేర్కొంది. తుఫాన్ ప్రభావంతో దక్షిణకోస్తాలో భారీ వర్షాలు కురుస్తాయని, ప్రకాశం, నెల్లూరు, తిరుపతి జిల్లాలో అక్కడక్కడ అతిభారీ వర్షాలు కురుస్తాయని వాతావరణశాఖ తెలిపింది. రాయలసీమలోని చిత్తూరు, అన్నమయ్య, వైయస్సార్ జిల్లాల్లో అక్కడక్కడ భారీ నుంచి అతిభారీ వర్షాలు కురుస్తాయని పలు చోట్ల తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని అధికారులు తెలిపారు. ≫2




# రూ.332 కోట్లతో ఫిషరీస్ యూనివర్సిటీ సాంకేతిక అభివృద్ధి

## మంత్రి సీదిరి అప్పలరాజు

**సచివాలయం, డిసెంబరు8, ప్రభాతవార్త:** రాష్ట్రంలో కొత్తగా రూ.332 కోట్లు ఫిషరీస్ యూనివర్శిటీని సాంకేతిక మౌలిక వసతులతో అభివృద్ధి చేసేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని పశుసంవర్ధక శాఖ సిదిరి అప్పలారాజు తెలపారు. గురువారం సచివాలయంలోని పబ్లిసిటీ సెల్‌లో విలేకరులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి అప్పలరాజు మాట్లాడుతూ మొదటిసారిగా యూనివర్శిటీ ద్వారా 42 మంది బీఎఫ్ఎస్‌సీ విద్యార్థులకు సీట్లు కల్పించిన ఫలితాలను విడుదల చేశారు. రాష్ట్రంలో 2,687 కోట్లు ఆక్వా రంగానికి సబ్సిడీ ద్వారా విద్యుత్, సాగునీరు కేటాయించినట్టు తెలిపారు. దేశంలోనే ఎక్కడా లేని విధంగా మనకు 900 కి.మీ సముద్ర తీరం ఉందని ఈ అవకాశాన్ని ఉపయోగించు కునేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సహకారం అందిస్తున్నట్టు పేర్కొన్నారు. రాష్ట్రానికి సంబంధించి 12 వేల మంది డిప్లొమా విద్యార్థులు 6,108 మంది డిగ్రీ విద్యార్థులు 2,500 మంది ≫2

# సైకో పాలనా? సైకిల్ పాలనా!





పొన్నూరు రోడ్‌షోలో మాట్లాడుతున్న మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు,హాజరైన ప్రజానీకం, అభిమానులు,కార్యకర్తలు, నాయకులు

## ప్రజలు ఏదికావాలో తేల్చుకోవాలన్న చంద్రబాబు

రాష్ట్రంలో సంక్షేమంలేదు, సంక్షోభమే మిగిలింది

కేసులకు భయపడం, బంతిలా తిరుగుతాం

పొన్నూరులో మాజీ సిఎం చంద్రబాబు

**పొన్నూరు, డిసెంబరు 8,ప్రభాతవార్త:** మీ ఆశీస్సులతో సైకో జగన్‌రెడ్డిని బంగాళాఖాతంలో కలిపేస్తానని మాజీ ముఖ్యమంత్రి, రాష్ట్ర ప్రతిపక్షనేత నారా చంద్రబాబునాయుడు టిడిపి నాయకులు, కార్యకర్తలు, మహిళలను ఉద్దేశించి అన్నారు. పొన్నూరు పట్టణంలో గురువారం రాత్రి జరిగిన 'ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి' కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. తెలుగు తమ్ము ళ్ళను, ఆడబిడ్డలను, వీరనారీ మణులను చూస్తుంటే ఎంతో ఆనందంగా ఉందన్నారు. రాష్ట్రాన్ని జగన్‌రెడ్డి దోచుకొంటుంటే, పొన్నూరు నియోజకవర్గాన్ని ఎమ్మెల్యే కిలారి వెంకటరోశయ్య దోచుకొంటున్నాడని తనదైన శైలిలో నిప్పు లు చెరిగారు. రాష్ట్రంలో జరుగుతున్న అరాచకపాలనపై పోరాడుతున్న తన కు మద్దతుగా చిన్నారులు, మహిళలు సయితం మద్దుతు ఇస్తున్నారన్నారు. చెత్తమీద పన్ను వేసిన చెత్త సీఎం జగన్‌రెడ్డి మాత్రమేనన్నారు. జగన్‌రెడ్డి పాలన సంక్షోభం తప్ప సంక్షేమం లేదన్నారు. పొన్నూరులో ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమంలో పది మంది మీటింగును అడ్డుకుంటారంట. ఐదుగురిని కంట్రోల్ చేయని పోలీసులు బందిపోటులను ఏమి కంట్రోల్ చేస్తారని ప్రశ్నించారు. రైతుల డెయిరీలు అయిన విజయవాడ, సంగం డెయిరీలను కాదని ఎక్కడో ఉన్న అమూల్ డెయిరీని రాష్ట్రానికి తీసుకొచ్చి రాష్ట్రంలోని ఆస్తులను కట్టబెట్టి కమీషన్లు దండుకొంటున్నారన్నారు. విజయవాడలో జరిగిన బీసీ సభలో నా వెనుక ఉన్న నలుగురు ఎస్సీ, ఎస్టీ,బీసీ, మైనార్టీలని చెప్పారని, జగన్‌రెడ్డి వెనుక ఉన్న ఆ నల్గురు ఎ2 విజయసాయిరెడ్డి, పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, వైవీ సుబ్బారెడ్డి, సజ్జల రామకృష్ణారెడ్డిఅని ఎద్దేవా చేశారు. పేదలకు ప్రతినిధిని నేను నాకు కులం లేదు, మతం లేదు నా కులము పేద కులమని చంద్రబాబు అన్నారు. వెనుకబడిన కులాలకు ప్రాధాన్యత ఇచ్చిన ఘనత టిడిపికే దక్కుతుందన్నారు. వెనుకబడిన కులాల ≫2

# మళ్లీ 'ఉమ్మడి' అంటే దానికే మా మద్దతు


## ప్రభుత్వ సలహాదారు సజ్జల

**విజయవాడ,డిసెంబరు8,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్ర విభజనకు వ్యతిరేకంగా తొలి నుంచి వైకాంగ్రెస్ పార్టీ పోరాటం చేసిందని ఏపీ ప్రభుత్వ సలహాదారు సజ్జల రామకృష్ణారెడ్డి తెలిపారు. ఏపీ ఉమ్మడిగా కలిసి ఉండాలన్నదే తమ పార్టీ విధానమని స్పష్టం చేసారు. రాష్ట్ర విభజన జరిగి 8ఏళ్ళు అవుతున్నందున ప్రస్తుతం విభజన హామీల అమలు, ఇతర పెండింగ్‌లో ఉన్న సమస్యల పరిష్కారం కోసం దృష్టి పెట్టినట్లు తెలిపారు. అవకాశాలు కలిసి వస్తే మళ్ళీ రెండు తెలుగురాష్ట్రాలను ఉమ మ్మడి ఆంధ్రప్రదేశ్‌గా ఏర్పాటుకు ప్రయత్నం జరిగితే అటు వైపు మొగు చూపుతామన్నారు. ఏపీ అభివృద్ధికి సీఎంజగన్ పూర్తి అంకిత భావంతో కట్టుబడి ఉన్నారన్నారు. ఆయన గురువారం మీడియాతో మాట్లాడుతూ రాష్ట్ర విభజనకు అప్పట్లో తెలు గుదేశం, కాంగ్రెస, భారతీయ జనతాపార్టీ మొగ్గ చూపామన్నారు. విభజనకు వ్యతిరేకంగా తొలి నుంచి పోరాటం చేసిందన్నారు. మళ్ళీ ఉమ్మడి ఏపీ అయితే తొలుత స్వాగతించేది వైకాంగ్రెస్ పార్టీనేనన్నారు. ఏపీ విభజన చట్టం అసంబద్ధమని సుప్రీం కోర్టులో కేసు ఉందన్నారు. రాష్ట్ర విభజనను వ్యతిరేకంగా కోర్టులో ప్రభుత్వ వాదనలు బలీయంగా విన్పిస్తామన్నారు. విభజన జరిగిన తీరుపైనే న్యాయస్థానంలో కేసు వేసారు. ఉమ్మడి ఏపీ కలిపి ఉండాలన్నదే ఇప్పటికీ తమ విధానం అన్నారు. రాష్ట్రాన్ని అన్యాయంగా విభజించారనే భావన ప్రజల్లో బలీయంగా ఉందన్నారు. మళ్ళీ ఉమ్మడి ఏపీ కాగలిగే అవకాశముంటే ఆ విషయంలో ఎంత వరకైనా ముందు కెళ్ళేది వైకాంగ్రెస్ పార్టీనేనన్నారు. ఏ వేదిక దొరికినా మళ్ళీ కలిసేందుకే ఓటు వేస్తామన్నారు. విభజన చట్టంలో హామీల అమలుపై పోరాటం చేస్తూనే ఉంటామన్నారు. రెండు రాష్ట్రాలు కలిసుండాలని సుప్రీంకోర్టు ఆదేశిస్తే అంతకంటే ఏం కావాలన్నారు. రాష్ట్ర విభజనంశాలు, ఉమ్మడి ఏపీ వ్యవహారంలో ప్రభుత్వం ఒక స్పష్టమైన వైఖరితో ఉందన్నారు. పోలవరంప్రాజెక్టు నిధులు, రాష్ట్రానికి ప్రత్యేకహోదా కల్పనపై ఇప్పటికి తమ ≫2



09-12Pg2exHMNWJQE:Layout 1 12/9/22 12:36 AM Page 1





ఇస్రో ఉపగ్రహం తీసిన మాండూస్ తుపాను గుర్తింపు చిత్రం

# ఇఒఎస్ 06 చిత్రించిన మాండూస్ తుఫాను గమనం

**శ్రీహరికోట (తడ), డిసెంబరు 8 (ప్రభాతవార్త):** శ్రీహరికోటలోని సతీష్‌ధవన్ అంతరిక్ష కేంద్రం నుంచి నవంబర్ 26న పిఎస్ఎల్‌వి సి-54 రాకెట్ ద్వారా అంతరిక్షంలో ప్రవేశపెట్టిన ఇఒఎస్-06 ఉపగ్రహం ప్రస్తుతం దక్షిణ భారతాన్ని కలవరపెడుతున్న మాండూస్ తుపాను గమనాన్ని పసిగట్టింది. భారత అంతరిక్ష పరిశోధన సంస్థ ఇస్రో గురువారం సాయంత్రం ఈ మేరకు ఒక ప్రకటన చేసి ఉపగ్రహ చిత్రాలను విడుదల చేసింది. ఈ ఉపగ్రహంలోని ఓషియన్ కలర్ మానిటర్ (ఓసిఎం) పరికరం ఈ డేటాను ఇస్రోకు అందించింది. తీరప్రాంతంలోని అర్జంటీనా సమీపంలో సౌత్ అట్లాంటిక్ వద్ద తుపాను గమనం ఛాయాచిత్రాలను ఈ ఉపగ్రహం చిత్రీకరించింది. ప్రస్తుతం తుపాను గమనాన్ని శాస్త్రవేత్తలు, వాతావరణ శాఖ అధికారులు అంచనా వేస్తున్నారు.



# రాజకీయాలకు దూరంగా ఉన్నా!

## కొవిడ్‌తో ఆర్థిక అభివృద్ధి కుంటుపడింది: వెంకటరెడ్డి

**తిరుమల,డిసెంబరు 8(ప్రభాతవార్త)ప్రతినిధి:** గత రెండేళ్లలో కోవిడ్ కారణంగా దేశ ఆర్థిక అభివృద్ధి కుంటుపడిందని, నిరుద్యోగసమస్య తీవ్రమైందని, ఈ నేపథ్యంలో ప్రజల అభివృద్ధికి అందరూ పార్టీలకతీతంగా కృషి చేయాలని తెలంగాణ కాంగ్రెస్‌పార్టీ మాజీ ఎమ్మెల్యే కోమటిరెడ్డి వెంకటరెడ్డి కోరారు. కోవిడ్‌తో ఎంతో మంది ప్రాణాలు కోల్పోయారన్నారు. ప్రజలు కూడా ఈ సమస్యల నుంచి బయటపడటానికి అభివృద్ధికి సహకరించాలని అన్నారు. అన్ని పార్టీలు కలిసి రెండు తెలుగురాష్ట్రాలు అభివృద్ధి దిశగా పయనించేందుకు అన్ని విధాలా సహాయసహకారాలందించాలని తెలిపారు. ప్రస్తుతం రాజకీయాలకు దూరంగా ఉన్నానని, కుటుంబసభ్యులతో కలసి శ్రీవేంకటేశ్వరస్వామి దర్శనం చేసుకున్నట్లు ఆయన తెలిపారు. తెలంగాణ ప్రజలకు మంచి జరిగే విధంగా తనవంతు ప్రయత్నాలు చేస్తానన్నారు. గుజరాత్ ఎన్నికలపై కూడా ఆయన వ్యాఖ్యానించారు. శ్రీవేంకటేశ్వరస్వామిని గురువారం ఉదయం తెలంగాణ నేత కోమటిరెడ్డి వెంకటరెడ్డి కుటుంబంతో దర్శించుకున్నారు. తెలుగురాష్ట్రాల ప్రజలకు మంచి జరగాలని కోరుకున్నానన్నారు.

# అంతా అప్రమత్తంగా సహాయక చర్యలు

≫ సంబంధించి రైతుల్లో కూడా ఈ తుఫాను పట్ల అవగాహన కల్పించాలన్నారు.రైతుకు సహాయకారిగా ఉండాలని జిల్లా కలెక్టర్లను ఆదేశించారు.మత్స్యకారులు ఎవరు సముద్రంలోకి చేపల వేటకు వెళ్ళకుండా నిరోదించాలని కోరారు.అన్ని శాఖలు సమన్వ యంతో పనిచేయాలని సీఎం జగన్ ఆదేశించారు. తుఫాను వలన కురిసే భారీ వర్షాలను దృష్టిలో ఉంచుకుని చర్యలు ఉండాలన్నారు.అవసరమైన చోట్ల సహాయ కార్యక్రమాలను ముమ్మరం చేయాలని ఆదేశించారు. రిజర్వాయర్లు, చెరువులు, నీటి వనరుల వద్ద ఎప్పటికప్పుడు పరిస్థితిని అంచనా వేస్తూ తగిన విధంగా చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. ఆహారం, మందులు సిద్ధం చేసుకోవాలన్నారు.ప్రతి సహాయక శిబిరంలో వైద్యసేవలు,నాణ్యమైన ఆహారం, మంచినీరు ఉండాలన్నారు.ఇందుకు అనుగుణంగా ఏర్పాట్లు జరగాలన్నారు.విద్యుత్తు ఇబ్బంది ఏర్పడితే శిబిరాల్లో ప్రత్యామ్నయం ఏర్పాటు చేసుకోవాలన్నారు.ప్రతి బాధిత కుటుంబానికి రూ.2000తో పాటుగా వారు వెళ్ళే సమయానికి అవసరమైన అన్ని సహాయక చర్యలు తీసుకోవాలన్నారు. సహాయక కార్యక్రమాల్లో ఎక్కడా రాజీలేకుండా అన్ని చర్యలు తీసుకోవాలని సీఎం జగన్మోహనరెడ్డి అధికారులను ఆదేశించారు.ఆయా జిల్లాలకు అదనంగా నిధులను కేటాయించినట్లు అధికారులకు సీఎం జగన్ తెలిపారు.బాధితులకు నాణ్యమైన సేవలు అందించాలన్నారు.మంచి భోజనం, మంచి నీరు అందించాలన్నారు.వర్షాల తరువాత కుడా వ్యాధులు ప్రబలకుండా తగిన చర య్యలు తీసుకోవాలని సీఎం జగన్మోహనరెడ్డి అధికారులకు ఆదేశాలు జారీ చేసారు.తిరుమల దర్శనానికి వచ్చిన భక్తులకు సహయంగా నిలవాలని సీఎం జగన్మోహనరెడ్డి ఆదేశించారు.రైళ్ళు,విమానాలు రద్ధైయిన పరిస్థితుల్లో వారికి అన్ని రకాలుగా తోడుగా ఉండాలన్నారు.

ప్రమాదకర పరిస్థితుల నేపథ్యంలో భక్తులు కిందకు రాకుండా పైనే ఉంచాలని ఆదేశాలు జారీ చేసారు. కనీసం ఒకటి,రెండు రోజుల పాటి వారికి తగిన వసతులు కల్పించాలని ఆదేశించారు. ప్రతి ఇంటికి 25 కేజీల బియ్యం,వంటనూనె ప్యాకెట్, ఉప్పు. పప్పు, కారం, ఉల్లిపాయలు అందించాలని సీఎం జగన్ సూచించారు.

# మళ్లీ 'ఉమ్మడి' అంటే దానికే మా మద్దతు

≫ పార్టీ కేంద్రంపై ఒత్తిడిని తీసుకుని వస్తునే ఉన్నాయని స్పష్టం చేసారు.ఈ విషయంలో ఉండవల్లి అరుణ్‌కుమార్ అర్ధం లేకుండా మాట్లాడుతున్నారన్నారు.అనేక కారణాలతో ఆర్ధికంగా, సామాజికంగా వెనుకబడిన ఎస్సీ,ఎస్టీ,బీసీ,మైనార్టీ వర్గాల వారు మంచి భవిష్యత్తు ఉండాలన్నారు.వారిలో ఆత్మవిశ్వాసం నింపాలని సీఎం జగన్ కోరుకున్నారన్నారు. న్యాయబద్ధంగా రావాల్సిన తమ వర్గాలకు రావాల్సిన వాటా రావాలని కోరుకున్నారన్నారు.సీఎం జగన్‌కు బీసీలు ఊపరిలాంటి వారన్నారు.వారి సంక్షేమం కోసం ఆయన ఎటువంటి సంస్కరణకైనా ముందుకు వస్తారన్నారు.వ్యయానికి వెనుకంజ వేయకుండా వారి కోరకు సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తామన్నారు.సీఎం జగన్ బీసీ అక్కచెల్లెమ్మలు ఆర్ధికంగా, సామాజికంగా, విద్యాపరంగా మరింత అభివృద్ధి చెందాలని కోరుకు ంటున్నారన్నారు, నిన్నటి జయహో బీసీ మహాసభ విజయవంతమైందన్నారు. సభ విజయవంతం అవడంతో టీడీపీ,ఆ పార్టీ అనుకూల మాధ్యమాలు తట్టుకోలేక పోతున్నాయన్నారు.తప్పుడు రాతలు రాస్తున్నాయన్నారు. బీసీలు వ్యవస్థకు వెన్ను ముకలుగా ప్రభుత్వం తీర్చిదిద్దుతుందన్నారు.

# దూసుకొస్తున్న 'మాండూస్'

≫ భారీ వర్షాలు కురిసే అవకాశాలున్నాయన్న హెచ్చరికల నేపథ్యంలో ఐదు ఎన్డీఆర్ఎఫ్, నాలుగు ఎస్డీఆర్ఎఫ్ బృందాలను మోహరించారు. భారీ వర్షాల నేపధ్యలో మత్స్యకారులు వేటకు వెళ్లొద్దని, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని విపత్తుల నిర్వహణ సంస్థ సూచించింది. ఏపీకి భారీ వర్ష సూచన నేపధ్యంలో సీఎం జగన్మోహన్‌రెడ్డి సమీక్ష నిర్వహించారు. అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్లను ఆదేశించారు. మరో వైపు తుఫాను నేపధ్యంలో తమిళనాడులో ఆరు జిల్లాల్లో ప్రభుత్వం రెడ్ అలెర్ట్ ప్రకటించింది. అలాగే ఎన్టీఆర్ఎఫ్ బలగాలను మోహరించారు. మరోవైపు తుఫాన్ తీరాన్ని చేరుకునే సమయంలో ఏపీ అంతటా భారీ నుంచి అతి భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణశాఖ తెలిపింది. ముఖ్యంగా డిసెంబర్ 9నుంచి 11 మధ్య నెల్లూరు, ప్రకాశం జిల్లాల్లోని దక్షిణ భాగాలు, చిత్తూరు జిల్లాలోని తూర్పు భాగాలు, తిరుపతి జిల్లాతో పాటుగా అన్నమయ్య జిల్లాలోని తూర్పు ప్రాంతాల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురుస్తాయని, అదే సమయంలో అనంతపురం, సత్యసాయి, కర్నూలు, నంద్యాల, పల్నాడు, ఎన్టీఆర్, ప్రకాశం జిల్లాల్లోని మిగిలిన ప్రాంతాల్లో, ఏలూరు, విశాఖపట్నం, కాకినాడ, విజయనగరం,శ్రీకాకుళం, అల్లూరి సీతారామరాజు, తూర్పుగోదావరి, పశ్చిమ గోదావరి జిల్లాలతోపాటు తూర్పు తెలంగాణజిల్లాల్లో కూడా తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు ఉంటాయని ఏపీ వాతావరణశాఖ తెలిపింది. డిసెంబరు 12,13 కూడా ఇదే తీరు కొనసాగి, 14వతేదీ నుంచి వర్షాలు తగ్గుముఖం పడతాయని వాతావరణశాఖ అధికారులు పేర్కొన్నారు. ఇదిలా ఉండగా ఈనెల 15న అండమాన్, దక్షిణ బంగాళాఖాతంలో మరో అల్పపీడనం ఏర్పడే అవకాశం ఉందని ఐఎండీ అంచనా వేస్తోంది.

# ఛీటింగ్ సూత్రధారులెవరు?

≫కలిగిస్తోంది. అయితే టిటిడి వర్గాల్లో ఈ ఉదంతం మరింత చర్చనీయాంశంగా మారింది. సాధారణంగా రాజ్యాంగహోదాలోని ప్రముఖులు, ప్రజాప్రతినిధులు వారివారి వ్యక్తిగత కార్యదర్శులు, వ్యక్తిగత అసిస్టెంట్‌లు తమకు తెలిసిన,కావలసిన వారికి తిరుమల ఏడుకొండల వెంకన్న దర్శనాలకు సిఫార్సు లేఖలు ఇస్తారు. ఈ లేఖలపై జారీఅయిన టిక్కెట్లపై సంబంధిత భక్తులు స్వామివారిని దర్శించుకునేందుకు వైకుంఠమ్ క్యూకాంప్లెక్స్ 1 ద్వారా ఆలయంలోనికి చేరుకుంటారు. ఇక్కడ దర్శన టిక్కెట్లను తనిఖీ చేసి,స్కానింగ్ చేసే సిబ్బంది వాటిని నిశితంగా పరిశీలించి అనంతరం దర్శనానికి అనుమతిస్తారు. ఇక్కడ టిక్కెట్లు స్కానింగ్ చేసే సమయంలోనే ఒరిజనల్ టిక్కెట్లు, నకిలీవా తేల్చేస్తారు. ఎవరైనా నకిలీ వినియోగించిన మార్ఫింగ్ చేసిన టిక్కెట్లతో వచ్చినపుడు అక్రమాలు వెలుగుచూస్తుంటాయి. లేకుంటే కొందరు సిబ్బంది భక్తుల రద్దీని బట్టి షరామామూలే అన్నట్లు పంపేస్తారనే విమర్శలు లేకపోలేదు. తాజాగా సుప్రభాతం, తోమాల, విఐపి బ్రేక్ దర్శనాల టిక్కెట్లు మార్ఫింగ్ చేసి విక్రయించినవి పట్టుబడ్డాయి. దీంతో టిటిడి అధికారులు, విజిలెన్స్ వింగ్ అప్రమత్తమైంది. దీనిపై క్షుణ్ణంగా విచారణ చేపట్టేందుకు ఆదేశించారు. స్వామివారి దర్శన టిక్కెట్లను మార్ఫింగ్‌చేసి విక్రయించడం వెనుక అసలు సూత్రధారులను పట్టుకునేందుకు టిటిడి విజిలెన్స్, తిరుమల పోలీసులు రంగం సిద్ధంచేశారు. ఇలా ఎంత మంది భక్తులు మార్ఫింగ్ టిక్కెట్లతోనే దర్శనం చేసుకున్నారనేది టిటిడి విజిలెన్స్,తిరుమల పోలీసుశాఖకే విస్మయం కలిగిస్తోంది.

# రూ.332 కోట్లతో ఫిషరీస్ యూనివర్సిటీ సాంకేతిక అభివృద్ధి

≫ మాస్టర్ సైన్స్ విద్యార్థులను తీర్చిదిద్దాల్సిన అవసరం ఉందని ఈ మేరకు త్వరలో ఫిషరీస్ యూనివర్శిటీని అభివృద్ధి చేస్తామన్నారు. ఇందులో భాగంగా ఇప్పటికే వంద కోట్లతో నిర్మాణాలు చేపట్టామన్నారు. ఆక్వా ఉత్పత్తుల్లో దేశంలోనే ఏపీ 35 శాతం ఎగుమతులు చేస్తుందన్నారు. గతంలో మత్స్యశాఖ చేపట్టిన వినూత్న పథకాలకు ప్రజల నుంచి పెద్ద ఎత్తున స్పందన వచ్చిందని ఇప్పటికే కొన్ని కేంద్రాలలో ఆక్వా ఉత్పత్తుల అమ్మకాలు ప్రారంభించామని తెలిపారు. ఆక్వా రైతులకు ఉచిత వ్యాపార లావాదేవీలుఅనుమతులు,గిట్టుబాటు ధరలు కల్పించేలక్ష్యంతో ప్రభుత్వం పనిచేస్తుం దన్నారు.ఈకార్యక్రమంలో మత్స్యశాఖ ప్రత్యేక కార్యదర్శి మధుసుధనరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# సైకో పాలనా? సైకిల్ పాలనా!

≫ డియన్ఏ టిడిపియేనన్నారు. 1650 బస్సులను పెట్టి బీసీ సభకు బెదిరించి ప్రజలను తరలించారన్నారు. బీసీ మీటింగ్‌లో సీఎం జగన్ రెడ్డి ప్రసంగానికి ముందే కుర్చీలన్నీ ఖాళీ అయ్యాయన్నారు. జగన్‌రెడ్డి ఇచ్చేది గోరంత, వివిధ ట్యాక్సుల రూపేన దోచేది కొండంత అని చెప్పారు. జయహో బీసి కార్యక్ర మాన్ని తమ వద్ద నుంచి కాపీ కొట్టారన్నారు. జగన్‌రెడ్డికి తెలియకపోతే తనను అడిగినట్లయితే తాను ఏదో కొత్త స్లోగన్ రాసిచ్చేవాడినని చంద్రబాబు నాయుడు అన్నారు. టిడిపి అధికారంలోకి వచ్చిన వెంటనే 140బీసీ కులాలకు రావాల్సిన సంక్షేమాన్ని వడ్డీతో సహా ఇస్తానని హామీ ఇచ్చారు. తమ హయాంలో ఐటీ ఉద్యోగాలు ఇస్తే జగన్‌రెడ్డి హయాంలో మటన్ దుకాణాలలో, మద్యం దుకాణాల్లో ఉద్యోగాలిస్తున్నారని ఎద్దేవా చేశారు. జగన్‌రెడ్డి అధికారంలోకి వచ్చిన వెంటనే పరిశ్రమలన్ని తరలిపోయాయన్నారు. గుంటూరు ఎంపి గల్లా జయదేవ్ అమరరాజా బ్యాటరీ సంస్థ తెలంగాణకు తరలిపోయిందని, అందుకు జగన్‌రెడ్డి సిగ్గుపడాలన్నారు. గంజాయి, హెరాయిన్ తదితర మత్తు పదార్థాలకు ఏపి అడ్డాగా మారిందన్నారు. రాజ్యసభ సభ్యుడు విజయసాయిరెడ్డి ఢిల్లీ లిక్కర్ స్కామ్ కారణంగా ప్రిసీడింగ్ విధుల నుంచి తొలగించారని, అయితే జగన్‌రెడ్డికి ఏ మాత్రం సిగ్గుగా కూడా లేదన్నారు. ఇసుక, మట్టి, మద్యం, గ్రావెల్‌లో రాష్ట్రస్థాయిలో జగన్‌రెడ్డి దోచుకొంటుంటే పొన్నూరు నియోజకవర్గంలో ఎమ్మెల్యే కిలారి దోచుకొంటున్నాడన్నారు. మట్టి, కంకర, బ్లీచింగ్‌పౌడర్‌లో కమీషన్ కావాలని ఇక్కడి కిలాడికి, అక్రమ మైనింగ్‌లో ఎకరాకు రూ.30లక్షలు, లేఅవుట్ వేస్తే ఎకరాకు రూ.10లక్షలు లంచంగా ఇవ్వాలంటే నియోజకవర్గంలో కిలారి ఆగడాలు ఏవిధంగా ఉన్నాయో అర్థమవుతుందన్నారు. ఎమ్మెల్యే కిలారి అనుచరులు బియ్యం వ్యాపారి బర్నబాస్‌ను హతమార్చారన్నారు. గతంలో నియోజకవర్గంలో ఇలాంటి సంస్కృతి లేదని, కిలారి హయాంలో జరిగిందన్నారు. ఎమ్మెల్యే కిలారి వెంకట రోశయ్య చిట్టా అంతా తన వద్ద ఉందని అధికారంలోకి వచ్చాక ఎవరినీ వదిలే ప్రశ్నేలేదన్నారు. జగన్‌రెడ్డి తండ్రి వైఎస్ రాజశేఖరరెడ్డి మంచి పనులు చేయకపోయినా చెడు పనులు చేయలేదని, అందుకే తాను వైఎస్సార్ గురించి అప్పుడప్పుడు చెప్తుంటానన్నారు. నాడు ఓట్ల కోసం నాటకాలు ఆడి ఇప్పుడు అమరావతిని చంపాలని జగన్‌రెడ్డి చూస్తున్నారన్నారు. కర్నూలు నుంచి వైజాగ్ వరకు ఎవరూ మూడు రాజధానులు కోరుకోవడం లేదని, ఏకైక రాజధాని అమరాతినే కోరుకొంటున్నారన్నారు. దేశంలోకానీ, ప్రపంచంలో కానీఎక్కడైనా మూడు రాజధానులున్నాయా? అని ప్రశ్నించారు. 2003లో అలిపిరిలో 23 క్లెయిమోర్ మైన్స్‌కే భయపడలేదు.కేసులకు భయపడతానా చెప్పండి తమ్ముళ్ళు అని ప్రశ్నించారు. మాజీ ఎమ్మెల్యే ధూళిపాళ్ళ నరేంద్రకుమార్ మాట్లాడుతూ 35 సంవత్సరాల నుంచి తమ కుటుంబం ఇక్కడ ప్రాతినిధ్యం వహిస్తుందని, ఇక్కడి ప్రజల ఆదరాభిమానాలను మరువలేనని చెప్పారు. అధికారం వున్నా లేకున్నా ప్రజల పక్షమే తాను ఉంటానని, అధికారం తమకేమి కొత్త కాదని చెప్పారు. నాలో ఊపిరి ఉన్నవరకు నియోజకవర్గ ప్రజలకు సేవ చేసేందుకు వెనుకడుగు వేసే ప్రశ్నేలేదన్నారు. సభలో గుంటూరుజిల్లా అధ్యక్షుడు తెనాలి శ్రావణ్‌కుమార్, స్థానిక నాయకులు బండ్లమూడి బాబూరావు,పఠాన్ అహమ్మద్‌ఖాన్, ఆకుల సాంబశివరావు,వడ్రాణం హరిబాబు, యరసాని శ్రీరామమూర్తి,తోటప్రసాద్, నన్నపనేని ప్రభాకర రావు,చలమశెట్టి సీతారామయ్యపార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## వారం - వర్జ్యం

**9-12-2022 శుక్రవారం**

శ్రీ శుభకృత్ నామ సంవత్సరం, దక్షిణాయనం,
మార్గశిర మాసం, కృష్ణ పక్షం, కార్తి జ్యేష్ఠ
పాడ్యమి ఉ.09-14; మృగశిర మ.01-34
వర్జ్యం రా.10-47 ల 2-32
రా.కా.ఉ.10-30-12.00
యమగండం మ.3-00 ల 4-30 వ
దుర్ముహూర్తం ఉ.8-24 ల 9-12 వ
మ.12-24 ల 1-12 వ

## వార్తాఫలం

**మేషం:** స్త్రీలకు శుభ యోగం. దేశాంతర ప్రయాణం చేయాల్సి వస్తుంది.

**వృషభం:** శత్రువులు మిత్రులవుతారు. ఆర్థిక ఇబ్బందులను అధిగమిస్తారు.

**మిథునం:** సన్నిహితుల సహకారంతో ముఖ్యమైన పనులు పూర్తి చేస్తారు.

**కర్కాటకం:** కుటుంబంలో ఐకమత్యం కొరవడుతుంది. మిత్రులను కలుసుకుంటారు.

**సింహం:** వృత్తి విద్యా కోర్సుల్లో చేరతారు. శుభ కార్యాలకు హాజరవుతారు.

**కన్య:** ఉద్యోగంలో ఒడుదుడుకులుంటాయి. క్రయ-విక్రయాలు యథాతథం.

**తుల:** వృద్ధుల ఆరోగ్యం మెరుగవుతుంది. చిరు వ్యాపారులకు ఆశాజనకంగా ఉంటుంది.

**వృశ్చికం:** వివాదాలు సమసిపోతాయి. వృధా ఖర్చులను నియంత్రిస్తారు.

**ధనుస్సు:** విలువైన వస్తువులు సమకూర్చుకుంటారు. వ్యాపారులకు సామాన్యం.

**మకరం:** తీర్థ యాత్రలు చేస్తారు. బ్యాంకు రుణాలు తీర్చి ఊరట పొందుతారు.

**కుంభం:** శుభ కార్య చర్చలు ఫలిస్తాయి. సహోద్యోగులతో సఖ్యత ఏర్పడుతుంది.

**మీనం:** కుటుంబంలో కలతలకు ఆస్కారం. విదేశీ ప్రయాణ ప్రయత్నాలు ఫలిస్తాయి.

- పాలకుర్తి సంతోష శర్మ, విజయపురి కాలనీ, హైదరాబాద్

## కరోనా సమాచారం

**ప్రపంచంలో**

మొత్తం బాధితులు 65.17కోట్లు
మరణాలు-66.52 లక్షలు

**దేశంలో**

తాజా కేసులు - 235
మరణాలు - 3

**తెలంగాణలో**

తాజా కేసులు- 9
మృతులు -0

# మెరిసిన కమలం

≫ గతంలో కాంగ్రెస్ 1985లో అప్పటి ఆ పార్టీ నేత మాధవ్‌సిన్హ్ సోలంకీ నేతృత్వంలో 149 సీట్లతో విజయం సాధించడం ఓ రికార్డు. కాగా, ఇప్పుడా రికార్డును బిజెపి బ్రేక్ చేసింది. తాజా ఎన్నికల్లో కాంగ్రెస్ 17 స్థానాలకే పరిమితం కాగా, 5 సీట్లు సాధించిన ఆమ్ ఆద్మీ పార్టీ గుజరాత్‌లో కొత్తగా ఖాతా తెరిచినట్టయింది. మరో నాలుగు స్థానాల్లో స్వతంత్రులు గెలుపొందారు. గుజరాత్‌లో గత ఆరు ఎన్నికల్లోనూ బిజెపి వరుస విజయాలు సాధిస్తూ వచ్చింది. 1995లో తొలిసారి గుజరాత్‌లో 121 సీట్లు గెలుచుకొని బిజెపి అధికారం చేపట్టింది. 2001 అక్టోబర్‌లో గుజరాత్ ముఖ్యమంత్రిగా మోడీ మొదటిసారి అధికారం చేపట్టారు. ఆ తర్వాత 2002లో జరిగిన ఎన్నికల్లో 127 స్థానాలతో తిరిగి అధికారం నిలబెట్టుకున్నారు. ఆ తర్వాత జరిగిన ప్రతి ఎన్నికలోనూ విజయం సాధిస్తూ..తాను ప్రధాని పదవి చేపట్టే వరకూ ఆ రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా కొనసాగారు.తాజా ఎన్నికల్లో 156 స్థానాలను గెలుచుకున్న బిజెపి రెండు రికార్డులను సాధించింది. అందులో మొదటి రికార్డు అత్యధిక స్థానాల్లో విజయం సాధించి అధికారం చేపట్టడం. కాగా, రెండో రికార్డు ..ఏడుసార్లు వరుసగా అధికారాన్ని కైవసం చేసుకోవడం. వరుసగా ఏడుసార్లు ఓ రాష్ట్రంలో అధికారం చేపట్టిన రెండోపార్టీగా బిజెపి రికార్డు సృష్టించింది. గతంలో ఈ రికార్డు పశ్చిమబెంగాల్‌లో సిపిఐ(ఎం) పేరుతో నమోదైంది. 1977 నుంచి 2011 వరకు 34 ఏళ్లపాటు బెంగాల్‌ను సిపిఐ(ఎం) పాలించింది.

**మోడీ ఇమేజ్‌తో:** ప్రధాని నరేంద్రమోడీకి జాతీయంగానేగాక, అంతర్జాతీయంగానూ ఉన్న ఇమేజ్ ఈసారి ఎన్నికల్లో బిజెపి అత్యధిక స్థానాలు గెలవడానికి కారణమైందని రాజకీయ పరిశీలకులు విశ్లేషిస్తున్నారు. గుజరాత్‌లో కాంగ్రెస్‌ను కోలుకోకుండా చేయడంలో మోడీ అనుసరించిన వ్యూహం ఫలించిందని విశ్లేషకులు చెబుతున్నారు. 2014లో ప్రధాని పదవిని చేపట్టడం ద్వారా తాను జాతీయ రాజకీయాల్లో తీరిక లేకుండా ఉన్నప్పటికీ తన సొంత రాష్ట్రంపై ప్రత్యేక శ్రద్ధ తీసుకున్నారన్నది అందరూ అంగీకరించేదే. అయితే, 2017 ఎన్నికల్లో కాంగ్రెస్ నుంచి గట్టి పోటీ ఎదురైంది. ఆ ఎన్నికల్లో కాంగ్రెస్ 77సీట్లలో గెలుపొందగా, బిజెపి 99 సీట్లు గెలుచుకొని మెజార్టీ మార్క్‌కన్నా కొన్ని సీట్లు మాత్రమే అధికంగా సాధించి అధికారం నిలబెట్టుకుంది. ఆ సమయంలో పటీదార్ల రిజర్వేషన్ ఉద్యమం కారణంగా ఆ వర్గానికి చెందినవారు బిజెపికి దూరం కావడమే కారణమని గ్రహించారు. దాంతో, ఆ వర్గానికి చెందిన భూపేంద్ర పాటిల్‌కు ముఖ్యమంత్రి పదవిని కట్టబెట్టడం ద్వారా తిరిగి వారిని తమవైపు ఆకర్షించగలిగారు. అంతేగాక, పటీదార్ ఉద్యమానికి నాయకత్వం వహించిన హార్దిక్ పటేల్‌ను కాంగ్రెస్ నుంచి తమవైపు లాక్కున్నారు. హార్దిక్ ఈ ఎన్నికల్లో బిజెపి తరపున పోటీ చేసి గెలుపొందారు కూడా.. మరోవైపు తానే అంతా అన్నట్టుగా అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో ప్రధాని మోడీ చురుగ్గా పాల్గొన్నారు. దాదాపు 20 రోజులపాటు అక్కడే మకాం వేసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు.

కేంద్రంలో అధికారం చేపట్టిన తర్వాత ప్రధాని మోడీ తన సొంత రాష్ట్రానికి అధికంగా పెట్టుబడులు వచ్చేలా పక్షపాత ధోరణితో వ్యవహరించారన్న విమర్శలు కూడా ప్రాంతీయ పార్టీల నుంచి వచ్చాయి. వాస్తవాలు చూసినా ఆ విమర్శలు నిజమనిపించేలా ఉండటం గమనార్హం. ప్రధానిగా మోడీ అధికారం చేపట్టిన తర్వాత విద్యుత్, పెట్రోకెమికల్, డిజిటల్ సాంకేతికత, తదితర రంగాల్లో రూ.లక్షల కోట్ల పెట్టుబడులు గుజరాత్‌కు వెళ్లాయి. ఒక్క రిలయన్స్ సంస్థే దాదాపు రూ.3 లక్షల కోట్ల పెట్టుబడులు పెట్టినట్లు ఆ సంస్థ అధినేత ముకేశ్ అంబానీ ఇటీవల చెప్పడం ఓ ఉదాహరణ. రూ.22 వేల కోట్ల పెట్టుబడులతో సైన్యానికి ఎయిర్‌క్రాఫ్ట్‌లు తయారు చేసే ప్రాజెక్ట్ కోసం గుజరాత్ ప్రభుత్వంతో టాటా ఎయిర్‌బస్ ఇటీవల ఓ ఒప్పందం చేసుకుంది. కేంద్ర ప్రభుత్వం ప్రతిష్మాత్మకంగా చేపట్టిన ఢిల్లీ..ముంబయి ఎక్స్‌ప్రెస్ హైవేను అహ్మదాబాద్, వడోదర, సూరత్ మీదుగా నిర్మిస్తున్నారు. రూ.98 వేల కోట్లతో చేపడుతున్న ఈ ప్రాజెక్ట్ పూర్తయితే ఢిల్లీ నుంచి ముంబయికి 12 గంటల్లోనే ప్రయాణించే వెసులుబాటు ఉంటుంది.

# విరిసిన హస్తం

≫ దింది. ఆప్ అక్కడ ఖాతా తెరవలేకపోయింది. ఇతరులు మూడు స్థానాల్లో గెలిచారు.

**హిమాచల్ ఓటర్లకు రాహుల్ కృతజ్ఞతలు:** తమ పార్టీకి మెజార్టీ సీట్లు కట్టబెట్టినందుకు కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ హిమాచల్‌ప్రదేశ్ ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. అంకితభావంతో పార్టీ కార్యకర్తలు, నాయకులు కృషి చేశారని రాహుల్ కొనియాడారు. ప్రజలకు పార్టీ చేసిన వాగ్దానాలను త్వరలోనే నెరవేరుస్తుందని హామీ ఇచ్చారు. మరోవైపు గుజరాత్ ఫలితాలపైనా రాహుల్ స్పందించారు. ఆ రాష్ట్ర ప్రజలు ఇచ్చిన తీర్పును శిరసావహిస్తామన్నారు. పార్టీని పునర్వవస్థీకరించేందుకు కృషి చేస్తామన్నారు.

**ఒక్క శాతం ఓట్ల తేడాతోనే కాంగ్రెస్ గెలుపు : సీఎం జైరామ్ ఠాకూర్:** తమ పార్టీ ఓటమి పట్ల హిమాచల్‌ప్రదేశ్ ముఖ్యమంత్రి జైరామ్ ఠాకూర్ స్పందించారు. ఈ ఎన్నికల్లో కేవలం ఒక్క శాతం కంటే తక్కువ ఓట్ల తేడాతో తాము అధికారానికి దూరమయ్యామని ఠాకూర్ అన్నారు. రాష్ట్ర చరిత్రలోనే కాంగ్రెస్ అతి తక్కువ ఓట్లతో విజయం సాధించిందన్నారు. ఏదేమైనా తాను ఎన్నికల ఫలితాలను గౌరవిస్తానన్నారు. కాంగ్రెస్ త్వరలో తమ ముఖ్యమంత్రిని ఎన్నుకొని రాష్ట్రాభివృద్ధికి పని చేస్తుందని ఆశిస్తున్నట్లు ఠాకూర్ పేర్కొన్నారు.

**SINGAM KUIL VIOLET THURSDAY**
DrawDate on:08/12/22

| DAY - SINGAM SERIES Dr No:164 | DAY - KUIL SERIES Dr No:164 |
|---|---|
| 1st Prize Rs.100000/- 435726 | 1st Prize Rs.100000/- 636752 |
| 2nd Prize Rs.7000/- 32183 | 2nd Prize Rs.7000/- 06909 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 01619 20864 21868 28466 40751 | 04055 06413 16243 41490 48234 |
| 41780 53245 53478 85441 90317 | 69686 83771 85802 97176 98029 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0026 1904 2248 3564 3952 4353 5818 | 0078 2018 2540 2716 4280 6439 7423 |
| 7085 9555 9957 | 9386 9396 9487 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0226 0324 0934 3166 3642 3894 6115 | 2820 5111 5598 5928 6549 6587 6652 |
| 7242 7653 8975 | 6680 7932 9158 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0058 1642 3254 4419 5870 7572 8554 | 0042 1131 2994 4667 6245 7913 9047 |
| 0085 1712 3337 4423 6041 7602 8957 | 0075 1451 3192 4668 6312 8090 9151 |
| 0117 1764 3530 4427 6061 7761 9041 | 0089 1637 3745 4789 6419 8274 9266 |
| 0274 1900 3583 4837 6093 7861 9290 | 0141 1709 3884 4957 6424 8309 9548 |
| 0397 1948 3653 4921 6153 7976 9342 | 0214 1925 3939 4999 6483 8311 9664 |
| 0457 2166 3711 4969 6450 7997 9468 | 0296 2036 4037 5002 6938 8421 9712 |
| 0468 2171 3810 5008 6481 8006 9737 | 0313 2097 4151 5447 7246 8424 9903 |
| 0495 2195 3811 5165 6528 8138 9799 | 0318 2212 4163 5535 7314 8435 9939 |
| 0713 2398 4108 5194 6575 8181 9834 | 0344 2379 4185 5602 7339 8610 9950 |
| 0835 2449 4120 5276 6644 8322 9956 | 0385 2526 4225 5610 7364 8730 9984 |
| 0930 2524 4172 5461 6894 8346 | 0555 2582 4237 5739 7656 8806 |
| 1036 2528 4188 5491 7100 8371 | 0595 2743 4431 5796 7820 8816 |
| 1063 2598 4191 5648 7162 8393 | 0650 2799 4460 5880 7841 8906 |
| 1392 2768 4221 5728 7230 8505 | 0727 2884 4483 6030 7850 8993 |
| 1427 3236 4307 5744 7488 8540 | 1001 2935 4493 6113 7856 9033 |

**ROSA DEER PLATINUM THURSDAY**
DrawDate on:08/12/22

| DAY - ROSA SERIES Dr No:164 | DAY - DEER SERIES Dr No:164 |
|---|---|
| 1st Prize Rs.100000/- 914785 | 1st Prize Rs.100000/- 962319 |
| 2nd Prize Rs.7000/- 26421 | 2nd Prize Rs.7000/- 11223 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 01959 15707 19763 26375 32635 | 10822 11526 11796 38589 53551 |
| 50563 51745 53216 72002 75660 | 54711 57121 60829 68878 94120 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0886 1828 3072 4356 6578 8210 8262 | 0210 0869 1361 1710 2429 2814 2837 |
| 8984 9489 9559 | 4577 6987 7843 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0527 0817 0825 1392 2007 2898 3033 | 1240 1322 1854 2051 4470 4484 5208 |
| 3726 4041 4343 | 6553 8149 9138 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0243 1428 2859 4423 6255 7702 9181 | 0228 2023 3507 4561 6669 7987 9330 |
| 0250 1493 2971 4454 6317 7994 9189 | 0274 2227 3756 4623 6942 8073 9482 |
| 0487 1705 3188 4538 6321 8102 9268 | 0319 2367 3826 4796 7085 8152 9485 |
| 0514 1786 3326 4934 6411 8317 9271 | 0442 2482 3842 5111 7113 8175 9603 |
| 0550 1853 3472 5033 6683 8336 9426 | 0631 2629 3884 5181 7145 8206 9662 |
| 0595 1976 3529 5179 6730 8352 9464 | 0746 2717 3901 5214 7167 8271 9697 |
| 0635 2023 3535 5216 6746 8519 9530 | 0753 2870 4116 5496 7182 8446 9733 |
| 0647 2225 3553 5385 6802 8532 9599 | 0854 2879 4117 5943 7201 8519 9793 |
| 0814 2316 3625 5624 6905 8603 9696 | 0891 3124 4143 5964 7237 8562 9891 |
| 0852 2378 3904 5776 6994 8731 9903 | 0948 3168 4146 5974 7293 8672 9925 |
| 0878 2479 3906 5821 7297 8798 | 1035 3193 4249 6078 7406 8764 |
| 0931 2694 3968 5893 7306 8895 | 1281 3230 4314 6102 7569 8792 |
| 1195 2744 4082 6049 7470 8976 | 1729 3364 4475 6253 7690 8984 |
| 1222 2810 4338 6165 7534 8987 | 1807 3440 4513 6393 7976 9137 |
| 1257 2827 4347 6222 7564 9038 | 2002 3467 4556 6569 7977 9265 |

**THANGAM VAIRAM GAME THURSDAY**
DrawDate on:08/12/22

| DAY - THANGAM SERIES Dr No:164 | DAY - VAIRAM SERIES Dr No:23 |
|---|---|
| 1st Prize Rs.100000/- 547638 | 1st Prize Rs.50000/- 169671 |
| 2nd Prize Rs.7000/- 60307 | 2nd Prize Rs.7000/- 39830 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 00137 09632 16507 23277 30905 | 03139 05443 08681 14855 20188 |
| 45990 62554 69172 87124 91396 | 25344 28634 38269 41248 45664 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0808 1200 1392 2099 2657 2666 2849 | 0405 2119 2212 3024 3569 3653 6733 |
| 3549 4070 9596 | 7172 7359 7911 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 1219 2510 2780 4178 4642 4760 4774 | 0431 0593 1423 3255 4961 5288 6466 |
| 5602 7132 7943 | 6985 9883 9956 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0389 2023 2968 4385 5912 7229 8985 | 0153 1954 3007 4819 5646 7387 9450 |
| 0468 2036 2997 4520 5933 7394 9677 | 0227 2089 3155 4822 5845 7474 9465 |
| 0587 2201 3063 4654 6034 7479 9683 | 0261 2115 3199 4947 5893 7709 9485 |
| 0588 2255 3178 4688 6083 7486 9707 | 0262 2121 3459 5024 6061 7817 9504 |
| 0607 2294 3237 4777 6351 7642 9720 | 0296 2276 3472 5027 6103 7870 9669 |
| 0615 2471 3278 4825 6479 7675 9754 | 0425 2360 3501 5148 6120 7996 9689 |
| 0725 2535 3291 4950 6543 7817 9772 | 0531 2391 3541 5152 6197 8292 9801 |
| 1021 2539 3350 5057 6744 7863 9887 | 0583 2448 3557 5155 6433 8530 9902 |
| 1039 2550 3401 5100 6814 8042 9889 | 0865 2494 3972 5164 6518 8733 9928 |
| 1100 2597 3536 5441 6878 8167 9924 | 0866 2540 4238 5224 6545 8754 9972 |
| 1329 2659 3649 5541 6917 8436 | 1542 2682 4411 5267 6619 8879 |
| 1367 2684 3802 5669 7093 8474 | 1629 2732 4440 5352 6887 8896 |
| 1577 2726 3931 5790 7107 8611 | 1718 2749 4606 5368 6951 9115 |
| 1768 2854 4143 5792 7140 8720 | 1719 2840 4686 5598 7275 9123 |
| 1817 2946 4261 5906 7168 8974 | 1930 2868 4795 5610 7308 9318 |

**NALLANERAM MANI GAME THURSDAY**
DrawDate on:08/12/22

| DAY - NALLANERAM SERIES Dr No:164 | DAY - MANI SERIES Dr No:23 |
|---|---|
| 1st Prize Rs.50000/- 429537 | 1st Prize Rs.50000/- 154196 |
| 2nd Prize Rs.7000/- 75245 | 2nd Prize Rs.7000/- 69155 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 06907 07773 33539 37639 39264 | 02024 04046 18184 26738 36079 |
| 47769 55037 68817 75246 94948 | 40632 55955 86477 96612 99315 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0265 0541 1578 1582 2975 3303 3462 | 1019 1121 1188 2370 4392 6324 6476 |
| 6270 9176 9311 | 6944 8139 9878 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0254 1674 1676 4143 4418 6540 7852 | 0755 1107 5338 6781 7080 7621 7980 |
| 8763 9149 9407 | 8152 8515 8887 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0110 1105 2215 4371 5907 7153 8688 | 0176 2280 4253 5024 6719 8163 8800 |
| 0128 1116 2355 4417 5975 7387 9108 | 0188 2291 4291 5277 6735 8167 8844 |
| 0182 1144 2865 4433 6262 7573 9137 | 0269 2300 4309 5286 6760 8274 8928 |
| 0270 1243 3361 4617 6273 7787 9205 | 0517 2383 4527 5315 6837 8298 9044 |
| 0315 1253 3404 5014 6308 7804 9273 | 0599 2453 4590 5579 7040 8336 9143 |
| 0458 1343 3479 5036 6508 7835 9279 | 0658 2649 4683 5622 7090 8352 9161 |
| 0476 1358 3536 5141 6552 7890 9581 | 0884 3006 4693 5682 7179 8421 9205 |
| 0497 1429 3805 5151 6567 7986 9710 | 1003 3069 4701 5771 7182 8490 9245 |
| 0513 1463 3843 5276 6784 8038 9732 | 1045 3325 4756 5826 7258 8507 9741 |
| 0717 1535 4082 5309 6816 8126 9969 | 1125 3814 4769 6051 7350 8512 9798 |
| 0824 1639 4109 5421 6849 8155 | 1605 3969 4794 6283 7385 8623 |
| 0935 1772 4153 5637 6932 8310 | 1717 3974 4803 6286 7828 8662 |
| 0959 1849 4218 5674 6934 8391 | 1878 3999 4806 6401 7899 8726 |
| 0999 1998 4279 5691 7043 8412 | 2046 4055 4957 6412 7969 8766 |
| 1003 2034 4343 5809 7118 8653 | 2114 4142 4990 6433 8013 8780 |

**KUMARAN VISHNU FIRE THURSDAY**
DrawDate on:08/12/22

| DAY - KUMARAN SERIES Dr No:164 | DAY - VISHNU SERIES Dr No:164 |
|---|---|
| 1st Prize Rs.50000/- 437240 | 1st Prize Rs.50000/- 746769 |
| 2nd Prize Rs.7000/- 24993 | 2nd Prize Rs.7000/- 82317 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 17176 19654 46013 51929 65681 | 18100 18173 29848 30751 32413 |
| 71147 79543 85734 94589 98617 | 43552 51174 62617 71164 94466 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0930 0943 1465 1502 4355 4548 6545 | 0640 0824 0898 3095 5803 6656 7601 |
| 7437 9662 9842 | 8237 9866 9881 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0560 1739 3350 3882 4142 4300 4862 | 0237 0439 2472 3248 3713 7111 7541 |
| 7198 8094 8837 | 7543 8166 9751 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0006 1782 3507 5065 6752 8318 9205 | 0078 0826 2639 4413 5986 7180 8669 |
| 0035 1814 3563 5067 6940 8381 9224 | 0149 1025 2650 4532 6011 7215 8765 |
| 0180 1882 3781 5294 6951 8399 9337 | 0186 1319 2719 4972 6149 7243 8869 |
| 0253 1899 3798 5426 6976 8490 9387 | 0275 1468 2791 4984 6259 7247 8877 |
| 0353 1924 3799 5655 7063 8493 9478 | 0279 1615 2924 5058 6343 7354 9282 |
| 0601 2041 3826 5702 7139 8620 9584 | 0530 1675 3103 5109 6408 7468 9292 |
| 0952 2756 3918 5711 7207 8759 9661 | 0584 1735 3370 5120 6452 7505 9637 |
| 1037 2829 4089 5720 7233 8823 9710 | 0600 1821 3427 5250 6567 7555 9673 |
| 1151 2896 4327 6142 7369 8836 9737 | 0636 1950 3663 5416 6596 7569 9686 |
| 1308 3116 4363 6191 7557 8888 9748 | 0677 1981 3685 5564 6601 7628 9784 |
| 1341 3356 4704 6264 7588 8951 | 0684 2116 3867 5579 6738 7998 |
| 1357 3363 4775 6389 7939 8973 | 0728 2144 3979 5615 6742 8159 |
| 1646 3380 4919 6644 8006 8985 | 0735 2158 4082 5720 6964 8426 |
| 1697 3428 5004 6667 8059 8990 | 0754 2400 4098 5852 7004 8497 |
| 1705 3506 5044 6684 8076 9118 | 0787 2570 4164 5962 7116 8543 |

**SWARNALAXMI LION SILVER THURSDAY**
DrawDate on:08/12/22

| SWARNALAXMI SERIES Dr No:164 | DAY - LION SERIES Dr No:23 |
|---|---|
| 1st Prize Rs.50000/- 952284 | 1st Prize Rs.50000/- 527749 |
| 2nd Prize Rs.7000/- 63444 | 2nd Prize Rs.7000/- 51981 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 17622 28217 39741 41440 52537 | 16415 27177 38533 49397 51431 |
| 63110 74312 85662 96225 96725 | 62848 73110 73914 84337 95409 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0096 2864 3859 4450 4784 5548 6455 | 0904 0936 1679 2076 2728 3488 4361 |
| 7299 7639 8404 | 6769 7377 9044 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0305 4750 5828 6121 6474 6675 6951 | 0725 2066 2299 2925 3730 4440 6103 |
| 7651 8283 9030 | 7184 9275 9595 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0138 1620 2576 4369 6074 7360 8693 | 0015 1575 3123 4000 5774 7369 9115 |
| 0504 1692 2609 4761 6253 7365 8757 | 0211 1616 3147 4407 5878 7384 9116 |
| 0626 1902 2653 5034 6418 7441 8886 | 0354 1620 3190 4527 5915 7549 9124 |
| 0652 1947 2767 5102 6443 7533 9038 | 0366 1668 3600 4602 6286 7560 9388 |
| 0874 1989 2833 5105 6459 7645 9153 | 0630 1673 3621 4755 6338 8011 9616 |
| 1030 2038 2904 5237 6668 7673 9318 | 0693 1731 3636 4832 6429 8139 9725 |
| 1032 2098 2907 5281 6700 7717 9481 | 0695 1757 3684 4883 6431 8161 9831 |
| 1101 2159 3003 5343 6701 7758 9657 | 0740 1852 3703 4974 6553 8227 9938 |
| 1115 2203 3289 5490 6829 8225 9965 | 1000 1985 3824 5004 6738 8688 9946 |
| 1131 2259 3309 5575 6845 8258 9997 | 1002 2210 3874 5019 6869 8909 9953 |
| 1183 2350 3436 5584 6895 8290 | 1092 2460 3889 5196 6954 8959 |
| 1292 2352 3693 5696 6918 8351 | 1143 2530 3895 5423 6985 9010 |
| 1412 2368 3986 5743 6943 8527 | 1240 2903 3896 5483 7015 9015 |
| 1436 2432 4142 5774 7251 8555 | 1252 2906 3907 5650 7088 9110 |
| 1617 2470 4203 5899 7342 8685 | 1505 3077 3990 5678 7306 9113 |

09-12Pg3exHMNWJQE:Layout 1 12/9/22 11:59 PM Page 1



## సిఎంఒ అధికారులకు శాఖలు కేటాయింపు

**విజయవాడ,డిసెంబరు8,ప్రభాతవార్తప్రతినిధి:** ముఖ్యమంత్రి కార్యాలయంలో పనిచేస్తున్న ఐఎఎస్ అధికారులకు శాఖలు కేటాయిస్తూ రాష్ట్ర ప్రభుత్వం గురువారం ఉత్తర్వులు జారీ చేసింది.ఐఎఎస్ అధికారుల బదిలీలు ఇటీవల జరిగిన నేపథ్యంలో పలువురు సీనియర్ అధికారులను సీఎంవోకు కేటాయించారు.సీఎంవో నుంచి ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిగా ఒకరిని నియమించారు.మరొకరు కేంద్ర సర్వీసులకు వెళ్ళారు.సీఎంవోకు బదిలీపై వచ్చిన అధికారులకు తాజాగా వివిధ శాఖలను కేటాయించారు. ముఖ్యమంత్రి ప్రత్యేక కార్యదర్శిగా నియమితులైన పూనం మాల కొండయ్యకు సాధారణ పరిపాలనశాఖతో పాటుగా విద్యా, వైద్యం, ఆరోగ్యం వ్యవసాయం పరిశ్రమలతో పాటు మొత్తం 10శాఖలకు చెందిన అంశాలను కేటాయించారు.అంతేకాకుండా కేంద్ర ప్రభుత్వంతో సంప్రదింపులు కూడా పూనం మాలకొండయ్య పర్యవేక్షిస్తారు.సీఎం కార్యదర్శి ధనుంజయ్‌రెడ్డికి ఆర్థిక, హోం, జలవనరుల శాఖలతో సహా 7అంశాలను పర్యవేక్షిస్తారు. సీఎంవోలో అదనపు కార్యదర్శిగా ఉన్న రేవు ముత్యాలరాజు రెవెన్యూ,రవాణా,పర్యాటక తదితరంశాలను పర్యవేక్షించనున్నారు.జాయింట్ సెక్రటరీ హోదాలో ఉన్న నారాయణ్ భరత్‌గుప్తా పంచాయతీరాజ్, సచివాలయాలు, ఐటీ, గృహనిర్మాణం తదితరంశాలను పర్యవేక్షిస్తారని తన ఉత్తర్వుల్లో వెల్లడించింది.

## భక్తులకు 14గంటలు నిరంతరాయంగా అన్నప్రసాదాలు :టిటిడి ఇఓ ధర్మారెడ్డి

**తిరుమల,డిసెంబరు 8ప్రభాతవార్తప్రతినిధి:** వెంకన్న దర్శనార్థమ్ తిరుమలకు విచ్చేసిన భక్తులకు రుచిగా శుచిగా అన్నప్రసాదాలు వడ్డిస్తున్న మాతృశ్రీ తరిగొండ వెంగమాంబ అన్నప్రసాదభవనంలో రోజుకు 14గంటలు నిరంతరాయంగా అన్నప్రసాదాలు అందిస్తున్నట్లు టిటిడి ఇఓ ఏవి ధర్మారెడ్డి తెలిపారు. 1983లో ప్రారం



భించిన అన్నదాన కార్యక్రమం 2009లో తరిగొండ వెంగమాంబ అన్నప్రసాద భవనంలో భక్తులకు అత్యద్భుతంగా అన్నప్రసాదాలు అందిస్తున్నామన్నారు. గురువారం ఉదయం తిరుమలలోని అన్నప్రసాద భవనంలో శ్రీవారిని ప్రార్థిస్తూ ఆయన పూజలు నిర్వహించారు. శ్రీవారి దర్శనార్థం విచ్చేస్తున్న భక్తులకు ఎలాంటి ఆటంకాలు కలగకుండా, నిర్విఘ్నంగా అన్నప్రసాదవితరణ జరగాలని ఇఓ ధర్మారెడ్డి ఆకాంక్షించారు. అనంతరం అన్నప్రసాదాల తయారీకి వినియోగించే సామాగ్రి, యంత్రాలకు పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో అన్నప్రసాదం డిప్యూటీ ఈఓ సెల్వం, ప్రత్యేక అధికారి జీఎల్ఎన్ శాస్త్రి, ఆరోగ్యశాఖాధికారి డాక్టర్ శ్రీదేవి, విజిఓ బాలిరెడ్డి, ఏఈఓ గోపీనాథ్,గంగాధరం సిబ్బంది పాల్గొన్నారు.

## 16న బెంగుళూరులో శ్రీనివాసకల్యాణం



**తిరుమల,డిసెంబర్ 8ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగప్రత్యక్షదైవమ్ శ్రీవేంకటేశ్వరస్వామి సేవల్లో ముఖ్యమైన కల్యాణోత్సవం ఈనెల 16వతేదీ శుక్రవారం కర్నాటక రాజధాని బెంగుళూరు నగరంలో నిర్వహించేందుకు తిరుమల తిరుపతి దేవస్థానం నిర్ణయించింది. ఈ మేరకు గురువారం ఉదయం టిటిడి జెఇఓ సదాభార్గవి, ఎస్ఇ జగదీశ్వర్‌రెడ్డి, విజిఓ మనోహర్, డిఇ రవిశంకర్‌రెడ్డి, శ్వేత డైరెక్టర్ ప్రశాంతి, శ్రీనివాసకల్యాణం దాత, కర్నాటక మాజీ ముఖ్యమంత్రి కుమారస్వామి ప్రతినిధి అశ్విన్,బెంగుళూరు పోలీసు అధికారులు కల్యాణోత్సవం వేదికను పరిశీలించారు. బెంగుళూరు మహానగరంలోని రాంనగర స్టేడియంలో ఈనెల 16వతేదీ సాయంత్రం 6గంటల నుంచి రాత్రి 8గంటల వరకు శ్రీనివాసకల్యాణాన్ని విజయవంతంగా నిర్వహించేందుకు అవసరమైన ఏర్పాట్లుపై జెఇఓ సదాభార్గవి సూచనలు చేశారు. వేదిక నిర్మాణం, విద్యుత్, పుష్పాలంకరణలు, భద్రత ఏర్పాట్లపై చర్చించారు. స్వామివారి కల్యాణం సందర్భంగా హిందూ ధర్మప్రచారపరిషత్ ఆధ్వర్యంలో నిర్వహించాల్సిన కార్యక్రమాలపై అధికారులకు సూచనలు చేశారు.

## బిజెపితోనే దేశప్రగతి:పురందేశ్వరి

**ఒంగోలు టౌన్, డిసెంబరు 8, ప్రభాతవార్త:**



బిజెపితోనే దేశప్రగతి అని,గుజరాత్ ఎన్నికల విజయం పార్టీ శ్రేణుల్లో ఉత్సాహాన్ని తెచ్చిందని పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి దగ్గుబాటి పురందేశ్వరి అన్నారు.ప్రియదర్శిని లా కాలేజి భవన ప్రారంభోత్సవంలో పాల్గొన్న మీడియాతో మాట్లాడుతూ రాష్ట్రానికి ప్రత్యేక హోదా సాధ్యం కాదని నీతి ఆయోగ్ చెప్పాక గత ముఖ్యమంత్రి రాష్ట్రానికి ప్రత్యేక ప్యాకేజి అంగీకరించారని, అన్నీ తెలిసికూడా వైసిపి నేతలు రాద్ధాంతం చేయడం తగద న్నారు. రాష్ట్ర అభివృద్ధికి కేంద్రం అన్ని విధాల సహకరిస్తున్నదని,నిధుల దారి మళ్ళింపుపై ప్రభుత్వం సమాధానం చెప్పాల్సిందేనన్నారు. జిఎస్‌టి పరిధిలోకి పెట్రోల్ వచ్చేలా రాష్ట్ర ప్రభుత్వాలు అంగీకారం తెలపకపోవడం వలనే ధరల నియంత్రణ లేదని,కేంద్ర ప్రభుత్వం రెండు పర్యాయాలు ఎక్సైజ్ డ్యూటీ తగ్గించిందని గ్రహించాలన్నారు.బిసిలను ఉద్ధరిస్తున్నామన్న రాష్ట్ర ప్రభుత్వం శ్వేతపత్రం విడుదల చేయాలని డిమాండ్ చేశారు. లిక్కర్ స్కాం నుండి ప్రజల దృష్టి మరల్చేందుకు తెలంగాణ ప్రభుత్వం షర్మిలపై కక్షసాధింపుకు దిగడం దారుణమన్నారు. విలేకర్ల సమావేశంలో బిజెపి జిల్లా అధ్యక్షులు శిరసనగండ్ల శ్రీనివాసులు,జిల్లా ఉపాధ్యక్షులు పివి శివారెడ్డి,జిల్లా కార్యదర్శి గౌతమ్‌అశోక్,పార్టీ సీనియర్ నేత దారా సాంబయ్య పాల్గొన్నారు.

## జర్నలిస్టులు మానసిక ఒత్తిడికి లోనుకాకూడదు

**విజయవాడ,డిసంబరు8,ప్రభాతవార్తప్రతినిధి:** వృత్తిలోను వ్యూహాత్మకత, నిపుణతను పాత్రికేయులు అలవర్చుకోవాలని పలు వక్తలు ఉద్బోధించారు.వత్తిడి లేకుండా వృత్తిని నిర్వహించాలన్నారు.వేగంగా సమాచారాన్ని తెలుసుకోవడం ఎంత ముఖ్యమో,అందుకు అనుగుణంగా మంచి ప్రణాళికతో అడుగులు వేయడం మంచిదన్నారు. విజయవాడ ప్రెస్‌క్లబ్‌లో సి.రాఘవాచారి ఏపీ ప్రెస్ అకాడమీ ఆధ్వర్యంలో జర్నలిస్టుల్లో మానసిక వత్తిడిని తగ్గించే పరిష్కారాల మార్గాలపై పత్యేక అవగాహన సదస్సు గురువారం జరిగింది.ఈ శిబిరాన్ని ప్రెస్ అకాడమీ చైర్మన్ కొమ్మినేని శ్రీనివాసరావు ప్రారంభించారు.ఈ సందర్భంగా జరిగిన సభలో ఆయనతో పాటుగా ప్రభుత్వ సలహాదారులు(కమ్యూనికేషన్స్) జీవీడీ కృష్ణమోహన్ ముఖ్యఅతిధిగా పాల్గొని ప్రసంగించారు.పాత్రికేయులకు పలు సూచనలు చేసారు. ప్రెస్ అకాడమీ ప్రధాన కార్యదర్శి కొల్లిపర బాలగంగాధర్ తిలక్ సభలో ప్రెస్ అకాడమీ ద్వారా పాత్రికేయులకు లభించే సదుపాయాలు,ఇతర అవకాశాలను వివరించారు.సభలో ప్రఖ్యాత మానసిక వైద్యనిపుణుడు డాక్టర్ ఇండ్ల రామ సుబ్బారెడ్డి విలేకరులకు వత్తిడి నుంచి విముక్తి తదితరంశాలపై మార్గదర్శనం చేసారు.వర్తమాన వ్యవస్థలో మీడియా పాత్ర కీలకమైందన్నారు.ఎవ్వరు సమాచారాన్ని ముందు అందిస్తారనే పోటీ వాతావరణం ఉందన్నారు.నిజానికి చక్కటి అవగాహనతో వ్యవహరిస్తే ఈ సమస్య ఉండదన్నారు.



మానసిక వత్తిడి,పరిష్కారమార్గాలపై ప్రెస్ అకాడమీ నిర్వహించిన అవగాహన సదస్సులో ప్రసంగిస్తున్న అకాడెమీ చైర్మన్ కొమ్మినేని

# తిరుమలలో అవినీతి రాజ్యం!?

## దుమారం రేకెత్తిస్తున్న రమణదీక్షితుల ట్వీట్

**తిరుమల,డిసెంబరు 8ప్రభాతవార్తప్రతినిధి:** ప్రసిద్ధ హిందూ పుణ్యక్షేత్రం తిరుమలలో అవినీతి రాజ్యమేలుతోందని,దేవదేవుడు శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయంలో వివిధ కులాలకు చెందిన 54 కుటుంబాలు వంశపారంపర్యంగా సేవలు చేస్తున్నాయి. 30/87 యాక్ట్‌తో వీరిని తొలగించారు. ప్రస్తుతం తిరుమలలో అవినీతి రాజ్యమేలుతోందంటూ చేసిన ట్వీట్ సంచలనంగా మారింది. తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయంలో గౌరవ ప్రధాన అర్చకులుగా వ్యవహరిస్తున్న డాక్టర్ ఏవి రమణదీక్షితులు చేసిన ట్వీట్ తాజాగా వివాదాస్పదంగా మారి దుమారం రేపుతోంది.అయితే తిరుమలలో ఎవరు,ఎలా ఇక్కడ అనే అంశాలు దీక్షితులు తన ట్వీట్‌లో వెల్లడించకపోవడం కొసమెరుపు. గతంలోనూ టిటిడిలో బ్రాహ్మణ వ్యతిరేక శక్తులున్నాయని, వారు ఆలయ విధానాలతో బాటు అర్చక వ్యవస్థను నాశనం చేసేలోపు చర్యలు తీసుకోవాలన్నారు. దీనిపై ముఖ్యమంత్రి జగన్‌ను కూడా ట్వీట్‌లో రమణదీక్షితులు ట్యాగ్ చేశారు. అంతకుముందు వంశపారంపర్య అర్చకత్వానికి సంబంధించి ఏకసభ్య కమిటీ ఇచ్చిన



నివేదికపై ప్రకటన చేస్తారని అర్చకులు భావించారన్నారు. అయితే ఈ విషయంపై గతంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్ ప్రకటన చేయకపోవడంతో అర్చకులను తీవ్రనిరాశపరిచిందని దీక్షితులు వ్యాఖ్యానించారు. మళ్ళీ తాజాగా తిరుమలలో అవినీతి రాజ్యమేలుతోందని ట్వీట్ చేయడం సంచనం కలిగిస్తోంది. 2018లో టిటిడిలో అప్పటి ప్రభుత్వం, పాలకమండలి పెద్దలు వంశపారంపర్య అర్చక వ్యవస్థలేదని, 60యేళ్ళ పైబడిన వారిని పదవీ విరమణపేరుతో తొలగించిన విషయం సంచలనం కలిగించింది. ఈవిషయంపై అప్పట్లోనే ఆలయ ప్రధాన అర్చకులుగా వ్యవహరించిన రమణదీక్షితులు మీడియాకెక్కడం, ప్రధాన న్యాయస్థానాలను ఆశ్రయించడం, ప్రస్తుత ముఖ్యమంత్రి ,అప్పటి ప్రతిపక్షనేత వైఎస్ జగన్మోహన్‌రెడ్డిని కలసి వంశపారంపర్య అర్చకుల సమస్యలు విన్నవించారు. అర్ధాంతరంగా తొలగించిన వారిని తిరిగి విధుల్లోకి తీసుకునేలా తనవంతు కృషి చేశారు. ఈ నేపథ్యంలో 2019లో రాష్ట్రంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధికారం చేపట్టడం, ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్ బాధ్యతలతో తిరుమల తిరుపతి దేవస్థానంలో వంశపారంపర్య అర్చకులకు న్యాయం చేశారు. అప్పటికే ఆలయ ప్రధాన అర్చకుల నియామకం జరిగిపోవడంతో డాక్టర్ రమణదీక్షితులును గౌరవ ప్రధాన అర్చకులుగా ప్రభుత్వం నియమించిన విసయం విదితమే. అయితే కొంతవరకు రమణదీక్షితులు టిటిడి అధికారులు, పాలకమండలి తీరుపై అసహనం వ్యక్తం చేస్తూనే ఉన్నారు. తాజా ట్వీట్ ఎక్కడకు దారితీస్తుందో చూడాల్సిందేనని టిటిడి వర్గాలు చర్చించుకుంటున్నాయి.

### తిరుచానూరు పద్మావతి అమ్మవారి ఆలయంలో

## సేవా టిక్కెట్ల ధరల పెంపు!?: మండిపడుతున్న భక్తులు

**తిరుమల,డిసెంబరు 8ప్రభాతవార్తప్రతినిధి:** ఏడుకొండల శ్రీవేంకటేశ్వరస్వామి పట్టపురాణి శ్రీపద్మావతి అమ్మవారి ఆలయంలో పలు సేవా టిక్కెట్ల ధరలు పెంచడంపై విమర్శలు వ్యక్తమవుతున్నాయి. సామాన్యభక్తులకు అమ్మవారి దర్శనం, సేవలను మరింత సులభతరం చేయాల్సిన ధార్మిక సంస్థ తిరుమల తిరుపతి దేవస్థానం ఏకంగా సేవా టిక్కెట్ల ధరలు పెంపుదల చేయడం ఎంతవరకు సమంజసం అని అసహనం వెలిబుచ్చారు. గతంలో తిరుమల ఆలయంలో పలు రకాల సేవాటిక్కెట్ల ధరల పెంపుపై ప్రతిపాదనలు సిద్ధంచేసిన టిటిడి యాజమాన్యం వచ్చిన దశలో దేశవ్యాప్తంగా ఉన్న భక్తుల నుంచి విమర్శలు, నిరసన వెల్లువెత్తడంతో వెనక్కుతగ్గారు. ప్రస్తుతం మళ్ళీ టిటిడి అనుబంధంగా వున్న తిరుమల శ్రీవారి ఆలయం తరువాత పెద్ద సంఖ్యలో తిరుచానూరు శ్రీపద్మావతి అమ్మవారిని భక్తులు దర్శించుకుంటున్నారు. సరాసరి రోజుకు 30వేలమంది వరకు భక్తులు అమ్మవారిని



దర్శించుకుంటున్నారు. తిరుమల తరహాలోనే తిరుచానూరులో అమ్మవారి ఆలయంలో సేవలు, దర్శనం,నిత్యకైంకర్యాలు జరిపిస్తున్నారు. తాజాగా అమ్మవారి ఆలయంలో 100 రూపాయలు విఐపి టిక్కెట్ కొనుగోలుచేసి క్యూలైన్లో వెళ్ళే భక్తులను ఇప్పుడు సుపదం పేరుతో 200 రూపాయలు టిక్కెట్ పెంచడం మండిపడుతున్న భక్తులు చెబుతున్నారు. అలాగే అమ్మవారి కుంకుమార్చనసేవ 200 రూపాయలు టిక్కెట్టుపై ఇద్దరు భక్తులను అనుమతించే టిటిడి అధికారులు ఆ ధరను 250 రూపాయలు పెంచి ఒక్కరికే దర్శనం కల్పిస్తామని చెబుతున్నారని భక్తులు అసహనం వెలిబుచ్చుతున్నారు. పెద్దసంఖ్యలో కానుకల రూపంలో టిటిడికి ఆదాయం సమకూరుతున్నా సామాన్యభక్తుల దర్శనాల సేవా టిక్కెట్ల ధరలు తిరుచానూరు ఆలయంలో పెంచడంపై పెదవివిరుస్తున్నారు. తిరుమలేశుని దర్శించుకున్న సామాన్యభక్తులు తప్పనిసరిగా తిరుచానూరు పద్మావతి అమ్మవారిని దర్శించుకునేందుకు వెళుతున్నారు. ఈ సేవా టిక్కెట్ల, దర్శనాల ధరల పెంపు నిర్ణయాన్ని వెనక్కు తీసుకోవాలని శ్రీవారి భక్తుడు పి.నవీన్ కుమార్‌రెడ్డి కోరారు.

## ప్రధాని మోడీకి పేదలు కనిపించడం లేదు: మాజీ ఎంపి బృందాకరత్

**జంగారెడ్డిగూడెం-ప్రభాతవార్త:** ప్రధాని నరేంద్ర మోడీ పెట్టుకున్న కళ్ళజోడుకు పేదలు కనిపించడం లేదని, పేదల పొట్టకొట్టి అంబానీ, అదానీల జేబులు నింపుతున్నారని మాజీ ఎం.పీ బృందాకారత్ విమర్శించారు. ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర 29వ మహాసభల సందర్భంగా ఏలూరుజిల్లా జంగారెడ్డిగూడెంలో గురువారం సాయంత్రం జరిగిన బహిరంగసభలో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.

ఈ సభకు వ్యవసాయ కార్మిక సంఘం అధ్యక్షుడు దడాల సుబ్బారావు అధ్యక్షత వహించారు. బృందాకారత్ మాట్లాడుతూ రాష్ట్రంలో జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వం నవరత్నాలు గురించి చెబుతుందని, పేదల బతుకులు మార్చే అసలైన రత్నం భష్మిని ఎందుకు పంచడం లేదని ప్రశ్నించారు. ప్రధానమంత్రి నరేంద్రమోడీ,రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి పేదలపై, వ్యవసాయ కార్మికులను ఏ విధంగా ఇబ్బందులకు గురి చేస్తున్నారో సవివరంగా తెలిపారు. వ్యవసాయ





గురువారం జంగారెడ్డిగూడెంలో జరిగిన బహిరంగసభలో మాట్లాడుతున్న బృందాకరత్

కార్మిక సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి ఎ.విజయ రాఘవన్ మాట్లాడుతూ వ్యవసాయ కార్మిక సమస్యలపై పోరాటాలు విస్తరించేందుకు మహాసభలు జరుగుతున్నాయన్నారు. జాతీయ ప్రధాన కార్యదర్శి బి.వెంకట్ మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తమ విధానాలు మార్చుకోకపోతే ప్రజలు తగిన గుణపాఠం చెబుతారని హెచ్చరించారు. కేరళ రాష్ట్ర వ్యవసాయ కార్మిక సంక్షేమ బోర్డు చైర్మన్ చంద్రన్, ఎమ్మెల్సీలు ఐ.వెంకటేశ్వర్లు, షేక్ సాబ్జీ, వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి వి.వెంకటేశ్వర్లు, రాష్ట్ర నాయకులు మంతెన సీతారాం తదితరులు పాల్గొన్నారు.

## శ్రీకాళహస్తీశ్వరాలయంలో గురుదక్షిణామూర్తికి షోడశాభిషేకాలు

**శ్రీకాళహస్తి,డిసెంబరు 8 ప్రభాతవార్త:** శ్రీకాళహస్తీశ్వరాలయానికి వచ్చిన భక్తులు స్వామి అమ్మవార్ల ప్రధాన ఆలయం కంచుగడప నుంచి ప్రవేశిస్తే మొదట దర్శనమిచ్చేది గురుదక్షిణామూర్తి. ఇక్కడి క్షేత్రపాలకుడు గురుదక్షిణామూర్తియే అంటారు.ఈ నేపథ్యంలో ఇక్కడ గురుసంక్రమణ సందర్భంగా ప్రత్యేక పూజలు,అభిషేకాలు నిర్వహించటం ఆనవాయితి. అలాగే ప్రతి గురువారం స్వామి వారికి షోడషాభిషేకాలు నిర్వహించటం నిత్య పూజలుగా ఏర్పాటు చేసారు. శ్రీకాళహస్తీశ్వరాలయంలో నిత్యం ధార్మిక కార్యక్రమాలతో పునీతమౌతుంది. ఏ రోజు కా రోజు నిత్యసేవలతో స్వామి అమ్మవార్లు భక్తుల కొంగుబంగారంగా వరాలిస్తున్నారు. ఇక్కడ నిర్వహిస్తున్న కాలసర్పదోష నివారణ పూజలకు వేలాది మంది భక్తులు తరలి వస్తుండగా పలు సేవలు భక్తులను ఆధ్యాత్మిక చింతనలో విలీనం చేస్తున్నాయి.ఈ నేపథ్యంలో గురువారం ఆలయంలో స్వామి అమ్మవార్లకు నిర్వహించే నిత్యకళ్యాణోత్సవానికి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



గురుదక్షిణామూర్తికి అలంకరణ చేపట్టి హారతులు ఇస్తున్న దృశ్యం

**గురుదక్షిణామూర్తికి విశేష పూజలు:** శ్రీకాళహస్తీశ్వరాలయంలో కంచుగడప నుంచి ప్రవేశిస్తూనే మొట్టమొదట దర్శనమిచ్చేది. గురుదక్షిణామూర్తి. ఇక్కడ దక్షిణామూర్తి క్షేత్రపాలకుడుగా విరాలజిల్లుతున్నారు.ఈ ఆలయం వద్ద ప్రతి గురువారం విశేష పూజలు అభిషేకాలు నిర్వహించటం ఆనవాయితి. ఇక్కడ గురుసంక్రమణ సందర్భంగా నిర్వహించే పూజలకు ఎంతో ఆదరణ ఉంది.ఇక్కడి ఆలయాన్ని భక్తుల భాగస్వామ్యంతో బంగారుతాపటం జరిపించారు.అంతేకాక గురువారం షోడషాభిషేకాలు నిర్వహించారు. ఉదయం నుంచి గురుదక్షిణామూర్తి ఆలయం వద్ద భక్తులు వరుస కట్టారు. ఉదయం ఆలయ ఉప ప్రధానార్చకులు కరుణాకర్ గురుకుల్ పర్యవేక్షణలో పాలు,పెరుగు,పంచామృతం,చందనం, పసుపు,తేనె, నారికేళ్ళ జలంతో అభిషేకాలు జరిపారు. తరువాత సుగంధ పరిమళ పుష్పాలతో,స్వర్ణాభారణాలతోఅలంకరించారు. వేద పండితుల వేదమంత్రాల మధ్య స్వామి వారికి 108 దీపాల పర్వత హారతి, చక్రహారతి,కుంభ హారతి మహామంగళ హారతు లిచ్చారు.ఈ కార్యక్రమాల్లో ధర్మకర్తల మండలి చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు, టెంపుల్ ఇన్సెపెక్టర్ హరియాదవ్, స్థానిక భక్తులు విశేష సంఖ్య హాజరయ్యారు.

# జగనన్న రాజ్యంతోనే సర్వతోముఖాభివృద్ధి

### ఎంఎల్‌ఏ బియ్యపు మధుసూధనరెడ్డి

**శ్రీకాళహస్తి రూరల్,డిసెంబర్ 8 ప్రభాతవార్త:** రాష్ట్రంలో జగనన్న రాజ్యంతోనే సర్వతోముఖాభివృద్ధి సాధ్యమౌతుందని శాసనసభ్యుడు బియ్యపుమధుసూధనరెడ్డి అన్నారు.గురువారం ఆయన శ్రీకాళహస్తి మండలంలోని మారుమూల గ్రామాలైన యార్లపూడి సచివాలయ పరిధిలోని యార్లపూడి, బత్తరపల్లి,రాజుగుంట, రేపల్లి పరిసరాల్లో విస్తృతంగా పర్యటించారు. ప్రభుత్వ ప్రకటించినో గడపగడపకు మన ప్రభుత్వం' కార్యక్రమాల్లో భాగంగా నియోజకవర్గంలోని గ్రామాల్లో విస్తృతంగా పర్యటిస్తున్నారు.ఆయనకు వైకాపా నాయకుడు రామచంద్రారెడ్డి భారీఎత్తున స్వాగతం ఏర్పాటు చేసారు. ఇంటింటి వద్ద మహిళలు హారతులిస్తూ స్వాగతం పలికారు. ప్రజలు పూల వర్షంతో ముంచెత్తారు.ఈ సందర్భంగా ఎంఎల్‌ఏ మాట్లాడుతూ శ్రీకాళహస్తి నియోజకవర్గాన్ని దీర్ఘకాలం తెలుగుదేశం పార్టీ ఒకే కుటుంబం పరిపాలించింది. శ్రీకాళహస్తి మండలం అభివృద్ధిగురించి పట్టించు కున్నారా? అని ప్రశిస్తూ ముందుకు సాగారు. జగనన్న పాలనలో వేలాది మందికి పక్కాగృ హాలు, సంక్షేమ పథకాలతో పాటు నిరుద్యోగులకు ఉపాధి కోసం పరిశ్రమలు, విద్యాసంస్థలు, విమా నాశ్రయం అభివృద్ధి,కేంద్ర విద్యాసంస్థలు వచ్చాయన్నారు. పరిశ్రమల స్థాపనతో మండలంలోని వేలాది మంది నిరోద్యోగులకు ఉద్యోగవకాశాలు కల్పించారని జనానికి వివరిస్తు న్నారు. వికృతమాల సమీపంలో విమానాశ్రయం వద్ద ఏర్పాటుచేసిన డిక్సన్ పరిశ్రమతో నేడు ఎందరు నిరుద్యోగులు జీవనోపాధి కల్గి ఉన్నారని ప్రశ్నించారు. మీ సమస్యలుంటే నా దృష్టికి తీసుకురమ్మని ఎంఎల్‌ఏ పిలుపునిస్తూ తన మొబైల్ నెంబర్‌ను అందిస్తున్నారు. ఎన్నికలు సమీపిస్తున్నాయి మాయగాళ్ళు వస్తారు. మభ్యపెడతారు.ఎన్నికలు ముగిసిన తరువాత హైదరా బాదుకు బయలుదేరుతారు. ఎప్పుడూ మీకుఅందు బాటులో ఉంటే నాయకుడు కావాలా? చుట్టపు చూపుగా వచ్చేనాయకులు కావాలో తెల్చుకోవాల్సిన ఎన్నికలు త్వరలో రాబోతున్నాయని చైతన్య పరుస్తున్నారు.

**నిరుపేదలపై సిఎంకు ప్రత్యేక గుర్తింపు:** శ్రీకాళహస్తి మండలంలో నిరుపేదల కోసం సుమారు 25వేల మందికి ఇంటి నివేశన స్థలాలతో పాటు పక్కాగృహాలు ఒకే చోట కాలనీకి శంకుస్థాపన చేసిన సిఎం జగన్మోహన్‌రెడ్డి చొరవను ప్రజలు గుర్తించాలన్నారు. శ్రీకాళహస్తి నియోజకవర్గంపై సిఎంకు ప్రత్యేక గుర్తింపు ఉందన్నారు.ఇక శ్రీకాళహ స్తీశ్వ రాలయానికి అనుబంధంగా ఉన్న ఆలయాల అభివృద్ధికి ముఖ్యమంత్రి ప్రత్యేక నిధులు మంజూరు చేస్తున్నారని వివరించారు.ఈ కార్యక్రమాల్లో ఎంపిటిసి వెంకటరత్నమ్మ, రాఘవరెడ్డి, నరేష్,మనోహర్‌రెడ్డి, శ్రీనివాసులురెడ్డి, ఎంపిడిఓ ప్రేమ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.



శ్రీకాళహస్తి మండలంలో పర్యటిస్తున్న ఎంఎల్‌ఏ మధుసూధన్‌రెడ్డి

## జగన్‌రెడ్డి అరాచక పాలనకు నిదర్శనం చింతలపూడిలో ఎన్టీఆర్ విగ్రహం తొలగింపు: అచ్చెన్నాయుడు



**మంగళగిరి, డిసెంబరు 8, ప్రభాతవార్త :** ఏలూరు జిల్లా చింతలపూడిలో ఎన్టీఆర్ విగ్రహం తొలగింపు జగన్‌రెడ్డి అరాచక పాలనకు నిదర్శనమని టిడిపి రాష్ట్ర నాయకులు కింజరపు అచ్చెన్నాయుడు విమర్శించారు, బలహీన వర్గాల అభ్యున్నతికి పాటు పడిన ఎన్టీఆర్‌కు జగన్‌రెడ్డి అధికారంలోనికి వచ్చాక ఎన్నో అవమానాలు జరిగాయన్నారు. రాష్ట్రంలోని అనేకచోట్ల ఎన్టీఆర్ విగ్రహాలను తొలగిస్తూ,ధ్వంసం చేస్తూ వైసీపీ గుండాలు వికృతానందం పొందుతున్నారని విమర్శించారు.జగన్మోహన రెడ్డి ప్రభుత్వ అవినీతి,అరాచకాలపై ప్రజలు ఆగ్రహించిన ప్రతిసారీ వారి దృష్టి మళ్లించేందుకు ఇలాంటి దిగజారుడు పనులకు పాల్పడుతున్నారని అచ్చెన్నాయుడు మండిపడ్డారు.ప్రభుత్వ ఉదాసీన వైఖరే ఇలాంటి ఘటనలకు కారణం. గతంలోనూ ఎన్టీఆర్ విగ్రహానికి దుండగులు నిప్పుపెట్టారు. విగ్రహాలను ధ్వంసం చేశారని ఈ సందర్భంగా గుర్తుచేశారు.ఇలాంటి నీతిమాలిన చర్యలకు పాల్పడిన వారిలో ఒక్కరిపైనా అయినా ప్రభుత్వం చర్యలు తీసుకుందా? అని ప్రశ్నించారు.ప్రభుత్వ ప్రజావ్యతిరేక విధానాలపై ప్రశ్నిస్తున్న తెలుగుదేశం నేతలు, కార్యకర్తలపై ఆఘమేఘాల మీద అక్రమ కేసులు పెట్టి జైళ్లలో పెడుతున్న పోలీసులు ఆంధ్రుల ఆరాధ్యదైవం ఎన్టీఆర్ విగ్రహాలను ధ్వంసం చేస్తున్న వారిపై చర్యలు తీసుకోకపోవడం దేనికి సంకేతమన్నారు. అధికార పార్టీకి ఒక న్యాయం మాకో న్యాయమా? వైసీపీ ప్రభుత్వ ప్రోత్సాహంతో ఇలాంటి ఘటనలు పునరావృతమవుతున్నాయని అచ్చెన్నాయుడు స్పష్టంచేశారు.



పీలేరు టీడీపీ మాజీ ఎంఎల్ఏ శ్రీనాధ్‌రెడ్డిని పార్టీలోకి ఆహ్వానిస్తూ కండువా కప్పుతున్న సీఎం జగన్

## వైఎస్సార్సీలోకి పీలేరు టీడీపీ మాజీ ఎంఎల్ఏ శ్రీనాధ్‌రెడ్డి

**విజయవాడ,డిసెంబరు8,ప్రభాతవార్తప్రతినిధి:** అన్నమయ్య జిల్లా పీలేరు నియోజకవర్గం మాజీ ఎంఎల్ఏ,టీడీపీ నాయకుడు జీవీ శ్రీనాధ్‌రెడ్డి వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీలో చేరారు.గురువారం సీఎం జగన్ కార్యాలయంలో ఆయన సమక్షంలో జీవీ శ్రీనాధ్‌రెడ్డి అధికారపార్టీలో చేసారు.ఆయనకు కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు సీఎం జగన్. మాటలకన్నా కార్యచరణే కీలకమనే రీతిలో గత మూడేళ్ళుకుపైగా సీఎం జగన్‌ను గమనించి.ఆయన పార్టీ వైపుకు ఆకర్షితుడైనట్లు జీవీ శ్రీనాధ్‌రెడ్డి తెలిపారు.ప్రభుత్వ సంక్షేమాభివృద్ధి కార్యక్రమాల్లో తాను కుడా బాధ్యతయుతమైన కార్యకర్త భాగస్వామ్యం పంచుకుంటానని సీఎం జగన్‌కు శ్రీనాధ్‌రెడ్డి తెలిపారు.తమ పనితీరు చూసి ఆకర్షితులైన శ్రీనాధ్‌రెడ్డికి సీఎం జగన్ స్వాగతం పలికారు.ఇది మంచి పరిణామని,అందరు సంఘటితంగా పని చేసి వచ్చే ఎన్నికల్లో పార్టీకి మరింత ఘనవిజయం సాధించే దిశలో కార్యోన్ముఖులు కావాలని సీఎం జగన్ పేర్కొన్నారు.శ్రీనాధ్‌రెడ్డితో పాటు పీలేరు నియోజకవర్గానికి చెందిన టీడీపీ నేతలు జీవీ రాకేష్‌రెడ్డిడ, ఎం,వెంకట కృష్ణారెడ్డి,వి.ఉమాకాంత్‌రెడ్డి, బి. నరేంద్రరెడ్డి, జి.నరేష్‌కుమార్ రెడ్డి వైకాంగ్రెస్ చేరారు.సీఎం జగన్ చేతులమీదుగా వైకాంగ్రెస్ పార్టీ కండువాలు కప్పుకున్నారు. ఈ కార్యక్రమంలో రాజంపేట ఎంపీ పీవీ మిధున్‌రెడ్డి, పీలేరు ఎంఎల్ఏ చింతల రామచంద్రారెడ్డి, మైనార్టీస్ కమిషన్ చైర్మన్ ఇక్బాల్ అహ్మద్‌ఖాన్ పాల్గొన్నారు.





## అంతరిక్ష కేంద్రం సమీపంలో తుఫాను వాతావరణం

**శ్రీహరికోట (తడ), డిసెంబరు 8 ప్రభాతవార్త:** భారత అంతరిక్ష ప్రయోగ కేంద్రం సతీష్‌ధవన్ స్పేస్‌సెంటర్ షార్ పరిసర ప్రాంతాల్లో మాండూస్ తుపాను వాతావరణం కనిపిస్తోంది. గురువారం సాయంత్రానికి ఈ ప్రాంతంలో పట్టపగలే చిమ్మ చీకట్లు కమ్ముకొని వాతావరణం భయపెడుతోంది. బంగాళాఖాతంలో ఏర్పడిన వాయుగుండం ప్రభావం ఏపీలోని దక్షిణ తీరప్రాంతంపైనే ఎక్కువగా ఉంటుందని ఇప్పటికే హెచ్చరికలు జారీచేసి ఉన్నారు. అటు తమిళనాడు ఉత్తరప్రాంతాన్ని కూడా ఆ రాష్ట్రప్రభుత్వం అప్రమత్తం చేసింది. శ్రీహరికోట సమీపంలో తీరం దాటుతుందని కొన్ని మీడియా ఛానళ్ల ప్రసారం చేయడంతో షార్ పరిసర ప్రాంత ప్రజలు కూడా అప్రమత్తం అయ్యారు. దీనికి తగ్గట్లు పులికాట్ దీవుల్లోనూ గత మూడు రోజులుగా రెవెన్యూ అధికారులు పర్యటించారు. షార్‌కు దగ్గరలో ఉన్న కొరిడి, కొల్లపట్టు, దామరాయ, పేర్నాడు దీవుల్లోనూ, ఇటు వేనాడు, ఇరకం దీవుల్లోనూ సూళ్లూరుపేట, తడ మండలాల రెవెన్యూ సిబ్బంది పర్యటించి తుపాను జాగ్రత్తలు తెలియజేశారు. పులికాట్ జాలర్లను ఇప్పటికే వేటకు వెళ్లవద్దని విస్తృతంగా ఆయా గ్రామ సచివాలయాల సిబ్బంది ద్వారా తెలియజేశారు. దీనికితోడు గురువారం ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి తీరప్రాంతాలకు చెందిన జిల్లాల కలెక్టర్లతో తుపాను గురించి మాట్లాడారు. ఇటు విశాఖ, అటు చెన్నై వాతావరణ హెచ్చరికల కేంద్రం వారు కూడా మరో రెండురోజుల పాటు వా యుగుండం ప్రభావం తీవ్రంగా ఉంటుందని తెలిపారు. గురువారం సాయంత్రానికి చెన్నై, కారైకల్ మధ్యలో మాండూస్ కేంద్రీకృతమై ఉందని, 60 నుంచి 90 కిలోమీటర్ల వేగంతో గాలులు వీస్తాయని ఈ కేంద్రాల వారు హెచ్చరికలు జారీ చేసి ఉన్నారు.

## హిమాచల్‌ప్రదేశ్‌లో కాంగ్రెస్ గెలుపుతో ఎపిపిసిసి విజయోత్సవాలు

**విజయవాడ,డిసెంబరు8,ప్రభాతవార్తప్రతినిధి:** విజయవాడ ఏపీసీసీ కార్యాలయంలో సందడి వాతావరణం కన్పించింది.హిమాచల్ ప్రదేశ్‌లో కాంగ్రెస్ ఘనవిజయం సాధించిన నేపథ్యంలో పీసీసీ నాయకులంతా ఒకరికొకరు మిఠాయిలు తిన్పించుకున్నారు. బుక్కాయిలు చల్లుకున్నారు.గుజరాత్.హిమాచల్ ప్రదేశ్‌లో జరిగిన ఎన్నికల్లో హిమాచల్‌ప్రదేశ్‌లో కాంగ్రెస్ ఘన విజయం సాధించింది.ఈ సందర్భంగా ఇటీవల పీసీసీ అధ్యక్షునిగా నియమితులైన రుద్రరాజు మాట్లాడుతూ కాంగ్రెస్ దేశంలో బలపడుతుందన్నారు. గుజరాత్‌లో పార్టీ నైతికంగా విజయం సాధించిందన్నారు. రాహుల్‌గాంధీ పాదయాత్ర ప్రజల్లో పార్టీకి మంచి గుర్తింపు తీసుకుని వస్తోందన్నారు.విజయోత్సవాల్లో పీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ సుంకరపద్మ,పీసీసీ నాయకుడు రాజీవ్‌రత్న, విజయవాడ నగర పార్టీ అధ్యక్షుడు నరహరశెట్టి నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.



మిఠాయిలు పంచుకుంటున్న పీసీసీ నేతలు

9-12Pg4f:Layout 1 12/9/22 12:00 AM Page 1



వార్త


తక్కువగా మాట్లాడటమే ఎక్కువగా తెలిసిందనడానికి ఆధారం.

-సత్యసాయి బాబా

# పెరిగిన 'బలం'

ప్రపంచవ్యాప్తంగా అందరూ ఉత్కంఠతో ఎదురుచూస్తున్న గుజరాత్ ఎన్నికల ఫలితాల్లో భారతీయ జనతాపార్టీకే ఆధిపత్య హోదా లభించింది. అసెంబ్లీ ఎన్నికల్లో మొత్తం 156 స్థానాల్లో గెలిచి విజయభేరి మోగించింది. 37 యేళ్ల రికార్డును బ్రేక్‌చేసింది. గతంలో కాంగ్రెస్‌పార్టీ 149 స్థానాల్లో సాధించిన విజయం రికార్డును ప్రస్తుతం రాష్ట్రంలో బిజెపి బ్రేక్ చేసింది. ప్రధాని మోడీ, కేంద్ర హోంమంత్రి అమిత్‌షాల స్వరాష్ట్రం కావడంతో సహజంగానే గుజరాత్ అసెంబ్లీ ఎన్నికలపై అందరిదృష్టి పడింది. అందరి అంచనాలను తల్లకిందులుచేస్తూ మొత్తం 182 నియోజకవర్గాల్లో 156 స్థానాల్లో బిజెపి విజయభేరి మోగించింది. తొలిసారి అధికారంలోకి వచ్చినప్పటినుంచీ కూడా బిజెపి భారీ మెజార్టీలనే సొంతం చేసుకుంటోంది. 121 సీట్లతో అధికారం చేపట్టిన కమలం పార్టీ ఆ తర్వాత నుంచి వెనక్కి తిరిగి చూడలేదు. గుజరాత్ ముఖ్యమంత్రిగా ఆనాడు నరేంద్ర మోడీ పాలన పగ్గాలు చేపట్టిన తర్వాత రాష్ట్రంలో సుపరిపాలన సంస్కరణలు వేగవంతం అయ్యాయి. పెట్టుబడుల రాక పెరిగింది. గోద్రా అల్లర్ల తర్వాత గుజరాత్‌లో మారిన సమీకరణాలు బిజెపికి ఎంతో మేలుచేసాయి. స్వతహాగా హిందూత్వ జనాభా ఎక్కువ ఉన్న రాష్ట్రం కావడం, పెట్టుబడులు, పాలనా సంస్కరణలు వేగంగా అమలుకావడం, ద్రవ్యోల్బణం కట్టడి, పారిశ్రామిక రంగానికి ఇతోధిక ప్రోత్సాహం వంటి వాటికి ప్రజలు ఆకర్షితులయ్యారు. పాలనలోనూ బిజెపి గుజరాత్‌పరంగా రికార్డు సాధించింది. గతంలో పశ్చిమబెంగాల్‌ను సిపిఎం పార్టీ 34 యేళ్లపాటు పాలించింది. ఆ తర్వాత వరుసగా ఏడుసార్లు విజయం సాధించిన పార్టీగా గుజరాత్‌లో బిజెపి రికార్డు సాధించింది. ప్రధాన ప్రతిపక్షంగా కొనసాగిన హస్తం కేవలం 17 స్థానాలకు మాత్రమే పరిమితం అయింది. పంజాబ్, ఢిల్లీలు తర్వాత గుజరాత్, హిమాచల్‌ప్రదేశ్‌ల్లోనూ పాగా వేసేందుకు సిద్ధం అయిన ఆమ్ ఆద్మీ పార్టీని ఇక్కడి ప్రజలు అంతగా విశ్వసించలేదని తెలుస్తోంది. కేవలం ఐదు స్థానాలకు మాత్రమే పరిమితం అయింది. మరో నాలుగు స్థానాలో ఇతరులు విజయం సాధించారు. గుజరాత్‌లో ప్రతిపక్షానికి అహ్మద్‌పటేల్ లేనిలోటు స్పష్టంగా కనిపించింది. పార్టీని ముందుకు నడిపించి మెజార్టీ సీట్లు సాధించేందుకు పటేల్ చేసిన కృషి పార్టీకి పెద్ద అండగా నిలిచేది. పెద్దాయన లేని లోటు ఇపుడు పార్టీకి తెలిసివచ్చింది. కాంగ్రెస్‌పార్టీపరంగా ఎఐసిసి మాజీ అధ్యక్షుడు రాహుల్ జోడోయాత్రకే పరిమితం అయ్యారు. రెండురోజులపాటు తప్పదన్నట్లుగా మాత్రమే ప్రచారం చేసారు. ఇక కొత్త అధ్యక్షుడు మల్లికార్జున్‌ఖర్గే ఢిల్లీకే పరిమితం అయిపోయారు. దీనితో రాష్ట్ర పార్టీ కేడర్‌లో నిరుత్సాహం పెరిగింది. ప్రచారం కూడా అంతంతమాత్రంగానే జరిగిందని చెప్పకతప్పదు. ప్రధానంగా బిజెపికి వెన్నెముకగా నిలిచిన ఆర్‌ఎస్‌ఎస్‌కు గుజరాత్‌లో ఎక్కువ ప్రాధాన్యం ఉంటుంది. ఆ సంస్థ నిర్ణయాలకు బిజెపి విలువనిస్తూ సంస్థాగతంగా పార్టీని బలోపేతం చేసుకుంది. క్షేత్రస్థాయిలో ఆర్‌ఎస్‌ఎస్ సాయంతోనే ప్రజల్లోకి వెళ్లింది. పట్టణ ఓటర్లను మాత్రమే కాకుండా గ్రామీణ ఓటర్లను కూడా బిజెపి ఆకర్షించి తన పట్టును నిరూపించుకోగలిగింది. దీనికితోడు కేంద్రంలో బిజెపి ప్రభుత్వం వచ్చాక గుజరాత్‌కు పెట్టుబడులు వెల్లువెత్తాయి. విద్యుత్, పెట్రోకెమికల్, డిజిటల్ బిజినెస్ సాంకేతిక రంగాల్లో లక్షల కోట్ల పెట్టుబడులువచ్చాయి. కేంద్రంలోను, రాష్ట్రంలోను ఒకే ప్రభుత్వం రావడం కూడా గుజరాత్‌కు కలిసొచ్చింది. ఢిల్లీ–ముంబై ఎక్స్‌ప్రెస్ హైవే వంటివి, బుల్లెట్‌రైలు ప్రాజెక్టులు, గిఫ్ట్‌సిటీ వంటివి గుజరాత్ అభివృద్ధికి నిదర్శనంగా నిలిచాయి. ప్రధానంగా ఉపాధికల్పనలో గుజరాత్ ప్రభుత్వానికి కేంద్రంలోని బిజెపి ఇస్తున్న సలహాలు సూచనలు ప్రజల్లోకి బలంగా వెళ్లడంతోనే అక్కడి ప్రజలు బిజెపినే ఎన్నుకున్నారని స్పష్టం అవుతోంది. ఇక హిమాచల్‌ప్రదేశ్ ఓటర్లు మాత్రం విభిన్న తీర్పు నిచ్చారు. ప్రతిపక్షంలో ఉన్న కాంగ్రెస్‌కు ఈసారి పట్టం కట్టారు. మ్యాజిక్‌ఫిగర్‌ను దాటి 40 స్థానాలను గెలుచుకోగలిగింది. గుజరాత్ ఎన్నికల్లో భారీ విజయం నమోదు చేసిన బిజెపి హిమాచల్‌లో మాత్రం అధికారం కోల్పోయింది. అధికారం చేపట్టేందుకు అనువైన స్థానాలను సాధించలేకపోయింది. 25 స్థానాలకే పరిమితం అయింది. మరో ముగ్గురు ఇతరులు గెలిచారు. హిమాచల్‌ప్రదేశ్ ప్రజలు ప్రతిసారి విభిన్న తీర్పునిస్తారు. ఒక్కోసారి ఒక్కోపార్టీకి అన్నట్లుగా వారు తీర్పు చెపుతున్నారు. 2012లో అధికారం చేపట్టిన కాంగ్రెస్ మళ్లీ ఇపుడు అధికారం చేపడుతోంది. గత ఎన్నికల్లో బిజెపికి మెజార్టీ స్థానాలు ఇచ్చారు. 44 స్థానాల్లో ఆనాడు గెలిచిన పార్టీ ఇపుడు అధికారం చేపట్టకపోవడానికి సంస్థాగత లోపాలేనని తెలుస్తోంది. ఇక రెండు రాష్ట్రాల్లోను పాగా వేయాలని భావించిన ఆమ్ ఆద్మీ పార్టీ విశేష కృషిచేసినా హిమాచల్‌లో ఒక్క స్థానం కూడా సాధించలేక పోయింది. ఉచిత హామీలు వెల్లువలా గుప్పించినప్పటికీ గుజరాత్ ప్రజలు కేవలం ఐదు స్థానాలకే ఆప్‌ను పరిమితం చేసారు. అయితే జాతీయపార్టీగా అవతరించింది. దేశంలో తొమ్మిదో జాతీయ పార్టీగా ఆమ్ ఆద్మీ పార్టీకి సరిపడే ఓటుబ్యాంకు సాధించింది. గుజరాత్ ఎన్నికల్లో 13శాతం ఓట్లను సాధించడంతో ఇప్పటికే రెండు రాష్ట్రాల్లో అధికారంలో ఉన్న పార్టీ గోవాలో రెండు, గుజరాత్‌లో ఐదు స్థానాల్లో గెలిచింది. జాతీయ హోదాకు ఓట్లలో కనీసం రెండుసీట్లు ఆరు శాతం ఓట్లు సాధించాలి. ఆ విధంగా ఆప్ అడుగులు ముందుకువేయడంతో ఇపుడు తొమ్మిదో జాతీయ పార్టీగా దేశంలో అవతరిస్తోంది. మొత్తంగా చూస్తే గుజరాత్ ఎన్నికలు ఈసారి దేశంలో బిజెపి ప్రభంజనాన్ని సృష్టించాయని చెప్పవచ్చు. 2024లో జరిగే పార్లమెంటు ఎన్నికలకు రిఫరెండమ్‌గా ఈ ఎన్నికలు నిలుస్తాయని రాజకీయ పరిశీలకుల అంచనాల్లో వాస్తవం లేకపోలేదని నిస్సందేహంగా చెప్పవచ్చు.

ప్రపంచంలో మంచి మాటలకు కొరత ఎక్కువ. కనుక వాటిని దారుణంగా వృధా చేయకు.



షేక్స్పియర్

ఇతరుల మాటల్ని శ్రద్ధగా వినేవారు ప్రతిచోటా తమ పలుకుబడిని పెంచుకుంటారు.



విల్సన్ మైజ్నర్

## ప్రజావాక్కు



### ద్వంద్వ ప్రమాణాలు తగదు!

ప్రధానమంత్రి వై.ఎస్.ఆర్.టి.పి అధ్యక్షురాలు షర్మిలపై తెలంగాణ పోలీసులు వ్యవహరించిన తీరుపై ఆవిడకు ఫోన్ చేసి మరీ సానుభూతి తెలిపారు. మరి ఆంధ్రప్రదేశ్‌లో అమరావతి రాజధాని రైతు మహిళలపై పోలీసులు అమానుషంగా, చట్ట విరుద్ధంగా ప్రవర్తిస్తే ఆయన కనీసం స్పందించలేదు. మన పార్లమెంట్ సభ్యుల ఫిర్యాదు మేరకు జాతీయ మహిళా కమిషన్ చైర్‌పర్సన్ స్వయంగా అమరావతి వచ్చి బాధిత మహిళల నుంచి వివరాలు సేకరించి చట్టప్రకారం తగిన చర్యలు తీసుకుంటామని చెప్పారు. ఇంతవరకు ఎటువంటిచర్యలు తీసుకోలేదు. బిజెపి 89పాలిత రాష్ట్రాల్లో పోలీసులు అతిగా ప్రవర్తిస్తున్న సందర్భాలు కోకొల్లలు. తెలంగాణలో బిజెపి ప్రభుత్వం ఉంటే మోడీ పట్టించుకునేవారు కాదు. అలాగే ఆవిడకు ఆంధ్రప్రదేశ్‌లో జరిగినా పట్టించుకునేవారా? పలు సందర్భాల్లో పార్లమెంట్ లోపల బయట కూడా మోడీ స్పందిస్తున్న తీరు ప్రధానమంత్రి స్థాయి దిగజార్చే విధంగా ఉంటున్నాయి.

-గరిమెళ్లరామకృష్ణ, ఏలూరు, ఏలూరుజిల్లా

### ఆక్రమణల్లో బస్సు షెల్టర్లు

రహదారుల వెంబడి ప్రయాణికుల సౌకర్యార్థం ఏర్పాటు చేసిన బస్సు షెల్టర్లు ఆక్రమణలకు గురై ప్రయాణికులకు ఏమాత్రం ఉపయోగపడడం లేదు. గ్రామీణ ప్రాంతాల్లో బస్సు షెల్టర్లను పలువురు తమ సొంత కార్యకలాపాలకు ఉపయోగించుకుంటున్నారు. ధాన్యం నిల్వ కేంద్రాలుగా, వివిధ వ్యాపారకార్యకలాపాలకు వీటిని ఉపయోగించుకుంటున్నారు. పలుచోట్ల బస్సు షెల్టర్లు బైక్ పార్కింగ్ కేంద్రాలుగా మారిపోయాయి. మందుబాబుల చేష్టలతో బస్సు షెల్టర్ పరిసరాలు అపరిశుభ్రంగా కనిపిస్తున్నాయి. ప్రయాణికులు బస్సులకోసం వేచిఉండేందుకు ఎండలో రోడ్లపైనే నిలబడాల్సిన పరిస్థితి నెలకొంది. సంబంధిత అధికారులు ఆక్రమణలనునిలువరించి ప్రయాణికుల అవస్థలు తీర్చాలి.

-సి. చంద్రశేఖర్, నెల్లూరుజిల్లా

### కల్తీని అరికట్టాలి

నేడు ఏది చూసినా కల్తీమయమే. శీతలపానీయాలు, పచ్చళ్లు, పాలు, నీళ్లు, నెయ్యి, నూనెలు, సౌందర్య ఉత్పత్తులు, సుగంధ ద్రవ్యాలు, మిఠాయిలు, ఆహారపదార్థాలుఅన్నింటిలోనూ కల్తీయే. టిపొడి, కారపుపొడులలో రంపపుపొట్టు కలిపేస్తున్నారు. అధిక లాభాలకు ఆశపడిరసాయనాలు, నాసిరకం వస్తువులతో వ్యాపారులు జేబులు నింపుకుం టున్నారు. అధికారులు కఠినంగా వ్యవహరించిఈకల్తీని అరికట్టాలి.

-నిమ్మగడ్డ కృష్ణ, హైదరాబాద్

### ప్రపంచానికి దిక్సూచిగా నిలవాలి

డిసెంబర్ నుంచి ఏడాదిపాటు జి20 అధ్యక్ష బాధ్యతలు చేపట్టే అవకాశం మన దేశానికి రావడం అపురూప అవకాశంగా భావించవచ్చు. మనదేశంభిన్నభాషలు, భిన్నసంస్కృతులకు నిలయం. మన సంస్కృతిని, ఐక్యతను, శక్తి సామర్థ్యాలను ప్రపంచానికి చాటడానికి ఈబాధ్యతను ఉపయోగించుకోవాలి. ప్రపంచ మానవాళిలో 60శాతం, స్థూల ఉత్పత్తిలో 85 శాతం వాటా కలిగిన జి20 దేశాల కూటమికి 18వ దేశంగా అధ్యక్షత బాధ్యతలు స్వీకరించిన భారత్ ఒకే భూమి, ఒకే కుటుంబం, ఒకే భవిత అనేనినాదాన్ని ఆచరించనుంది. నేడు పేదరికం, ఆహారం, కొరత, వాతావరణ పరిస్థితులు, ఉగ్రవాదం, మహమ్మారులు మానవాళి ముందు పెను సవాళ్లుగా నిలుస్తున్నాయి. కొవిడ్ సమయంలో యావత్ ప్రపంచానికి మార్గదర్శిగా నిలిచిన భారత్ వీటిని దీటుగా ఎదుర్కోవడానికి ప్రపంచదేశాలకు ఒకదిక్సూచిగా నిలవాలి.

-చల్లా చంద్రశేఖర్‌రెడ్డి, కలువాయి, నెల్లూరుజిల్లా

### విశ్వసనీయత ఎక్కడ?

గత నవంబర్ ఒకటో తేదీన రాష్ట్ర ఆర్థికమంత్రి బుగ్గన ఉద్యోగ సంఘాల నాయకులకు ఉద్యోగుల బకాయిలు మొత్తం డిసెంబర్ నెలాఖరులోగా చెల్లిస్తామని హామీ ఇచ్చారు. అయితే తాజాగా మరో సీనియర్ మంత్రి బొత్స సత్యనారాయణ తూచ్, డిసెంబర్‌లోపు అసలు ఇవ్వలేం. జనవరి మాసం నుంచి దఫాలుగా ఇస్తామని ఉద్యోగసంఘాల నేతలకుసెలవిచ్చారు. ముఖ్యమంత్రి నన్నే నమ్మండి అనిబహిరంగ వేదికలమీద నుంచి విన్నవిస్తున్నారు. ఈ నెలజీతాలు ఇంతవరకు పూర్తిగా ఇవ్వలేకపోయారు. అసలుఉద్యోగులకుఇవ్వాల్సిన బకాయిలుమొత్తంఎంత? దఫాలుగా ఇవ్వడానికి ఎలాసమకూర్చు కోగలరు? అసలు వివిధ ప్రభుత్వశాఖలు చెల్లించవలసిన బకాయిలుఎంత? ఎప్పటి లోగా చెల్లిస్తారు ఆర్థిక మంత్రి ఒక శ్వేతపత్రం విడుదల చేయాలి.

-కంభంపాటి కోటేశ్వరరావు, విశాఖపట్నం

### చేతలు శూన్యం

దేశంలో ఏయేటికాయేడు పెరిగిపోతున్న ధరలను తగ్గించాలి. నిరుపేదలకు పార్టీలో స్థానం కల్పించాలి. ఎన్నికలలో పోటీ చేసేందుకు వారికి టికెట్లు ఇవ్వాలి. ఇద్దరు, ముగ్గురు స్నేహితులకు దోచిపెట్టిన దేశ సంపదను తీసుకొచ్చి పేదలకు పంచిపెట్టాలి. తమది పేదల పార్టీ అని వారి కోసమే పని చేస్తోందని మాటల్లో చెప్పడం కాదు. దాన్ని చేతల్లో చూపాలి. ధరలను ఎంత తగ్గిస్తే పేద ప్రజలు అంత ఊరట చెందుతారు.

-మిథునం, హైదరాబాద్

ఎడిట్ పేజీకి.. ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

# అవినీతి అంతానికి ఆధునిక వ్యూహాలు

**ఇకపై అజ్ఞాత వ్యక్తుల సమాచారంతోపాటు ఆధునిక టెక్నాలజీని ఉపయోగించి లంచం ఇచ్చేవారి పైనా నిఘా పెట్టాలని ఎసిబి ప్రణాళికలు రూపొందిస్తోంది. అవినీతి అంతంలో పకడ్బందీ కార్యాచరణ ప్రణాళిక, సమూల మార్పులకు ప్రభుత్వం ఇంకా ఆధునిక వ్యూహాలతో ముందడుగు వేసి ఘనాపాఠీలపై కొరడా ఝుళిపించాల్సి ఉంది. మరోవైపు పౌర సమాజానికి కాస్తయినా బాధ్యత ఉందని గుర్తెరగాలి. మనలో మనమే అవకాశమున్న చోట ప్రోత్సాహమివ్వకుండా వ్యవహరించాల్సి ఉంది. సమాజ శ్రేయస్సు, చట్టాల్లో మార్పులు కూడా ఇందుకు దోహదపడతాయి.**



చెన్నుపాటి రామారావు

ప్రజాస్వామ్యానికి శత్రువు అవినీతి. అవినీతి అక్రమం, అంతం కాని రీతి. అరిగిపోని, తరిగిపోని, బెదిరిపోని ఒక బ్రహ్మపదార్థం. ఎవరివల్ల ఏశక్తి వల్ల నియంత్రణ కాని సజీవ రూపం. రోజూ ఏ పేపరు చదివినా, టీవీల్లో వీక్షించినా ఇదే గోల మనకు ఎక్కడో చోట సాక్ష్యాత్కరిస్తుంది. అవినీతి లేని రాజ్యం, అక్రమార్కుల్లేని వ్యవస్థలపై మనం కలలు కనడం దుస్సాహసమే. ఒక అధికారి నుంచి బంట్రోతు దాకా ఈ దుష్కృతానికి అతీతులు కాకపోవడం మనం నిత్యం చూస్తూనే ఉన్నాం. అవినీతి అక్రమాలపై జనం ఎంతో ఆసక్తిగా వింటారు, కంటారు. మామూలు వార్తల కన్నా ఈవార్తలకే ర్యాంకింగ్‌లు, ప్రయారిటీలు లభిస్తాయంటే అతిశయోక్తి కాదు. రోజూ పేపర్లు తిరగేస్తే ఏ మూలనో తప్పకుండా అక్రమ మరక ఉంటుంది. జనం ఇంతగా ఆ వార్తలకు స్పందిస్తున్నారంటే ఆ మహత్కార్యాలు ఎంతగొప్పవో తెలుసుకోవాలన్న ఆసక్తే కారణం. అందుకే అక్రమార్కుల, అవినీతిపరుల చరిత్ర బయటపడినప్పుడు జనం సంభ్రమాశ్చర్యాలకు గురవుతారు. ఔరా అనుకుంటారు. ఆపై సరే అని సరిపుచ్చుకుంటారు. ఎవరు తక్కువేంటి? అందరూ అందరే. దీన్ని కట్టడి చేసేదెవరు? అంతం చేసేదెవరు? పోనీ తగ్గించేదెవరు? అన్నీ ప్రశ్నలే. మెదళ్లను తొలుస్తాయి. ఎందుకంటే ఇదే రాచపుండు లాంటిది. మానదు. కాల్చుకు తింటుంది. అంటూ నిట్టూర్పులే మిగులుతాయి. ఒక పెద్ద తిమింగలం దొరికింది. ఒక పెద్దాయన చిక్కాడంటూ ఆ కాసేపు లేదా ఆ ఒకటి, రెండు రోజులే గుర్తుంచుకుంటారు. ఆపై వదిలేస్తారు. అందుకే పబ్లిక్ మెమొరీ ఈజ్ వెరీ షార్ట్ అన్నది నిజమేననిపిస్తున్నది. పట్టుబడిన, దిక్కుతోచక దొరికిన ఆ అవినీతిపరుల పేర్లు ఎవరికి గుర్తుంటాయి. అయినా గుర్తుపెట్టుకోవాల్సిన అవసరమేముందిలే అనుకుంటూ సకల జనం మిన్నకుండిపోతారు. వదిలేస్తారు. సంస్థాగతంగా వ్యవస్థలకనుగుణంగా రావాల్సిన, ఉండాల్సిన ప్రామాణికాలేమిటి? వీటిపై ఆలోచించేది ఎంతమంది? అని మనం ప్రశ్నించుకుంటే సమాధానం దొరకదు. ఇటీవల కాలంలో దొరికిన అక్రమార్కుల అసలు స్వరూపం కళ్లుగుర్పొడుస్తున్నాయి. అంతెందుకు ఒకప్పుడు వేలు, లక్షల్లో ఈ లెక్కలుండేవి. ఇప్పుడైతే కోటలు దాటి కోట్లకు కోట్లదాకా పడగ విప్పుతున్నాయి. కరోనా పుణ్యమా అని ఆ కాలంలో వ్యవస్థాపరమైన, వ్యక్తిగత లావాదేవీలు తగ్గిపోయాయి. ఆఫీసుల చుట్టూ తిరగడం, మధ్యవర్తులను ఆశ్రయించడం అప్పట్లో తగ్గింది. ఇదే సందర్భంలో అవినీతికి ఆశ్రయమిచ్చే అవకాశాలు సన్నగిల్లాయి. వీటికితోడు ఇటీవల కాలంలో సాంకేతికత దూసుకుపోవడం వల్ల కూడా కొంతమేర అవినీతికి ఆస్కారమిచ్చే వెసులుబాటు కూడా కిందకు దిగింది. ఇంటర్‌నెట్ సేవలను బాగా ప్రాచుర్యంలోకి తేవడంతో కొద్దిపాటి పనులకైనా లంచాలిచ్చే సంస్కృతికి బ్రేకులు పడ్డాయి. అయితే కరోనా పిమ్మట షరామామూలే. పైగా ఆంధ్రప్రదేశ్‌లో చూస్తే పలు వ్యవహారాలు వలంటీర్ వ్యవస్థకు అప్పచెప్పడంతో ఎంతో కొంత అమ్యామ్యాలకు అడ్డుకట్టపడిందని పరిశీలకులు చెబుతున్నారు.

ఇక అలవాట్లు పడ్డ లంచావతరాలు అవినీతి రాగాన్ని ఆలపిస్తూనే ఉండటం గమనార్హం. అవినీతి అంతం లేదా నియంత్రణ ఉట్టి మాటేనని సకల జనులు ముక్తాయిస్తున్నారు. ప్రభుత్వశాఖకు చెందిన ఒక విభాగంలో ఆ మధ్య ఒక తిమింగలం దొరికిందని పేర్కొంటూ పెద్దపెద్ద శీర్షికలతో వచ్చిన ఆయన రూ.150 కోట్ల అక్రమాల గురించి జనంవిరగబడి చదివారు. అసలు ఈ జాదూలు ఇప్పుడే పుట్టుకొచ్చారా? అని ప్రశ్నించుకుంటే సమాధానం కన్పించదు. ఆ ఆస్తుల్ని కూడబెట్టాలంటే కనీసం ఒక పదో, ఇరవై ఏళ్ల పడుతుంది కదా! ఆయన తిమ్మిని బమ్మిని చేయాలంటే కొంత సమయం కావాలి. స్కెచ్‌లు గీసుకుని సఫలీకృతుడవ్వాలంటే ఎన్ని మార్గాలు ఎంచుకోవాలి? ఎంత సాహసం చేయాలి? అతను ఇలా ప్రజాధనం కూడబెట్టడంటే ఇన్నాళ్లు, ఇన్నేళ్లు ఎలా సాధ్యమైంది? అందరికీ కాకున్నా ఆయన చుట్టూ తిరిగే నడిచే యంత్రాంగం మనుషులకైనా ఎంతో కొంత తెలిసుండాలి. అది అక్రమ సంపదని



నేడు అవినీతి నియంత్రణ దినోత్సవం

తెలిసీ స్పందన వెలుగు చూడలేదంటే బయటకు రావడానికి బోలెడు సమయం పట్టిందంటే ఏమనుకోవాలి. మన వ్యవస్థ లేదా ప్రభుత్వ యంత్రాంగం లోపమా లేక పౌరసమాజం చూసి కూడా మనకెందుకులే అనుకుంటున్నారనుకోవాలో తెలియడం లేదు. అసలు అవినీతి తప్పు. దాని జోలికెళ్లడం సరికాదని సర్వజనాలు తలచినప్పుడే అంతో ఇంతో కట్టడికి అవకాశముంటుంది. ఎసిబి దాడులు, ఐ.టి దాడులు, ఈ.డి ఎన్‌ఫోర్స్‌మెంట్ దాడులు, ఈ మధ్యకాలంలో ఎక్కువగా జరుగుతున్నట్లు జనం చూస్తున్నారు. ఆ శాఖాధిపతులు లేదా ఉన్నతాధికారులు ఒకరో, అరో నిక్కచ్చిగా వ్యవహరించినప్పుడు వింటానికి గొప్పగా అనిపిస్తాయి. మారుతున్న పరిస్థితుల్లో పెద్ద పెద్ద తిమింగలాలనే చెరబుతున్నారు. అయితే ఈ బకాసురులు వింత వింత పోకడల్లో ఆర్జించినా, వెనకేసుకున్న ఆస్తులు బయటకు తీస్తున్నది, తీసింది. కొద్దిగేనని ప్రతి వారూ వ్యాఖ్యానిస్తున్నారు. తవ్వితేనే ఇంతఉంది. తవ్వకుండా ఇంకెంతుందో, ఎంతమంది ఉన్నారో అనడమూ జనంవంతే. అవినీతి అంతం కల్ల అనిఅందరికీ తెలిసిందే. తెలిసీ మనమూ తప్పని పరిస్థితుల్లో మనవల్ల కాదంటూ మనమే అవినీతిపరులకు దోహదపడుతుంటాము. కారణం మన చట్టాల్లో ఉన్న లొసుగులే. వీటి ఆధారంగానే అక్రమార్కుల పని సులువవుతోంది. ఎసిబి కేసులు ఏళ్ల తరబడి తేలవు. తీర్పులురావు. ఈలోగా పుణ్యకాలం పరిసమాప్తమవుతుంది. సస్పెన్షన్లు, శిక్షలు కంటి తుడుపే. జనం మరిచే దాకా కొంతకాలం పాటు సస్పెన్షన్లుంటాయి. ఉద్యోగులకు యూనియన్ల బాసట, భాగస్వామ్యం ఇలా పలు దృక్కోణాలు మరీ తప్పదనుకుంటే ఒక నెలో, రెండు నెలలో ఊచలు లెక్కిస్తారు. దేనికైనా సిద్ధమవుతారు. ఆ రెండునెలల తర్వాత సదరు తిమింగలం సంగతి షరా మామూలే. ఆ ఆస్తులేమీ ఉన్న పళాణా ప్రభుత్వం స్వాధీన పర్చుకొని సర్కారు ఖజానాకు జమా అవుతుందా అంటే గ్యారంటీ లేదు. ఆస్తులు తరగవు, చెరగవు. ఇక బినామీ పేర్లపై ఆస్తులు కొనడం, కూడబెట్టడం ఎప్పటి నుంచో అరిగిపోయిన గ్రామఫోన్ రికార్డు లాంటిది. వీటన్నింటికి ప్రధాన కారణం మన చట్టాల్లో ఉన్న లొసుగులేన్నది జగద్విదితం. ఇచ్చేవాడుంటే పుచ్చుకునే వాడిదేం తప్పుంది అంటూ మనలో మనమే సన్నాయి నొక్కులు విసురుతుంటాం. పలు అంశాల పరిష్కారంలో జనంలో సహనం లేకపోవడం, దీర్ఘకాలం వేచిచూసే ధోరణి కొరవడటం, లేనిపోని అవాంతరాలు ఎదుర్కోవాల్సిరావడం, అభద్రత, ఇత్యాది జనాన్ని పీడిస్తుంటాయి. వాస్తవానికి ఎసిబి దాడుల గురించి నెలకు ఒకటో రెండో బయటకొస్తాయి. ఈ లెక్కన సంవత్సరానికి ఎన్ని దాడులు రికార్డు అవుతున్నాయి. మన జీవన విధానంలో నిత్యం మనం ఎదుర్కొనే సమస్యల మూలాల్లో అవినీతి, అక్రమాలు ఇంతేనా? వందల సంఖ్యలో ఎసిబి దాడులు జరిగితే కానీ కొంతైనా ఫలితం ఉంటుందని, ఉద్యోగుల్లో భయమూ ఉంటుందని అందరూ అంటారు. ప్రభుత్వపరంగా చూస్తే చర్యల విషయానికి వస్తే సవాలక్ష కారణాలు ముందుకొస్తాయి. ఉద్యోగుల సంఘాలు, రాజకీయ ఒత్తిడులు, రాజకీయ ప్రయోజనాలు, చట్టాల్లో స్పష్టత లేకపోవడం, కోర్టు కేసులు ఇలా బోలెడన్ని అవాంతరాలున్నాయని ప్రభుత్వ వర్గాలంటాయి. అసలు మామూళ్లంటేనే అందరికీ వాటాలన్నది నానుడి. మరి ఈ నేపథ్యంలో మనం అక్రమాలు, అవినీతికి నియంత్రణ జరుగుతుందనుకోవడం నిటూర్పులకే పరిమితమవుతుంది. ప్రభుత్వ కోణాన్ని పరిశీలిస్తే అవినీతిపరులైన అధికారులకు దాడుల భయం పట్టుకుందని ఆంధ్రప్రదేశ్ అవినీతి నిరోధక శాఖ డిజిపి ఆమధ్య సెలవిచ్చారు. రాష్ట్రవ్యాప్తంగా లెక్కకు మించిన ఆస్తుల కేసులను నమోదు చేశామన్నారు. కొంతమంది మధ్యవర్తుల ప్రమేయం వల్లనే అవినీతి బాగా పెరిగిపోతుందని ఆ శాఖ స్థూల విశ్లేషణగా ఉంది. ఆదాయానికి మించిన ఆస్తుల కేసుల్లో శిక్షలు పెరిగాయని ఎసిబి వివరిస్తోంది. అవినీతికి అడ్డుకట్ట వేయాలంటే లంచావతారులను అరెస్టు చేయడమే కాకుండా లంచం ఇచ్చేవారి పని కూడా పట్టాలని ఎసిబి తలపోస్తోంది. కొన్ని కేసుల్లో ఫిర్యాదు లేకపోయినా సమాచారం ఉన్నందున అటు తీసుకుంటున్న వారితో పాటు ఇస్తున్న వారిని సైతం అరెస్టు చేస్తే ఎలా ఉంటుందన్న దానిపైనా కసరత్తు నడుస్తోంది. ఇకపై అజ్ఞాత వ్యక్తుల సమాచారంతోపాటు ఆధునిక టెక్నాలజీని ఉపయోగించి లంచం ఇచ్చేవారి పైనా నిఘా పెట్టాలని ఎసిబి ప్రణాళికలు రూపొందిస్తోంది. అవినీతి అంతంలో పకడ్బందీ కార్యాచరణ ప్రణాళిక, సమూల మార్పులకు ప్రభుత్వం ఇంకా ఆధునిక వ్యూహాలతో ముందడుగు వేసి ఘనాపాఠీలపై కొరడా ఝుళిపించాల్సి ఉంది. మరోవైపు పౌర సమాజానికి కాస్తయినా బాధ్యత ఉందని గుర్తెరగాలి. మనలో మనమే అవకాశమున్న చోట ప్రోత్సాహమివ్వకుండా వ్యవహరించాల్సి ఉంది. సమాజ శ్రేయస్సు, చట్టాల్లో మార్పులు కూడా ఇందుకు దోహదపడతాయి. ●

# వ్యవసాయ భూములను కాపాడుకోవాలి

దండంరాజు రాంచందర్‌రావు

మనదేశం వ్యవసాయక దేశం. జనాభాలో అత్యధిక శాతం వ్యవసాయం మీదనే ఆధారపడి జీవిస్తున్నారు. వ్యవసాయం అనేది మన దేశానికి విడదీయరాని అనుబంధం. ఇంతేకాక మనదేశంలో జరుపుకునే పండుగలు పబ్బాలు వ్యవసాయంతోనే ముడిపడి ఉన్నాయి. ఎక్కువ వ్యవసాయభూమి ఉన్నదేశాల్లో మనదేశం పదోస్థానంలో ఉంది. ఆహార ఉత్పత్తులు అధికంగా ఎగుమతి చేస్తున్న మొదటి దేశాల్లో ఒకటిగా ఉన్నదని చెప్పవచ్చు. మనదేశ భూభాగంలో 52 శాతం వ్యవసాయ యోగ్యమైన భూమి ఉంది. సుమారు 60 శాతానికిపైగా దేశ జనాభా వ్యవసాయంపై ఆధారపడి జీవిస్తోంది. వ్యవసాయానికి ఇంతప్రాధాన్యత ఉన్న మనదేశంలో అనేక సమస్యలు ఉన్నాయి. ఇందులో వ్యవసాయ భూములు వ్యవసాయేతర భూములుగా వేగంగా మారుతుండటం ఇటీవలి కాలంలో మనదేశ వ్యవసాయ రంగానికి తీవ్ర సమస్యగా మారే అవకాశం ఉన్నది. గత రెండు దశాబ్దాలుగా మనదేశంలో వ్యవసాయ భూమి విచ్చలవిడిగా వ్యవసాయేతర భూములుగా మారిపోతున్నాయి. ఇది ఆహార భద్రతకు కూడా ముప్పు పొంచి ఉన్నది. దాదాపు 20 ఏళ్ల క్రింది పరిస్థితికి, నేటికీ చూసుకుంటే ఎంత త్వరగా వ్యవసాయ భూములు వ్యవసాయేతర భూములుగా మారిపోతున్నాయో అర్థమవుతుంది. గత కొన్ని సంవత్సరాల కిందట ఒక ఊరు నుండి మరొక ఊరికి, ఇతర పట్టణాలకు, నగరాలకుపోతుంటే ఊర్లు దాటగానే రోడ్డుకు ఇరుపక్కల ఆకుపచ్చటి వ్యవసాయ భూములే ఎక్కువగా కనిపించేవి. కానీ ఇప్పుడు ఈ వ్యవసాయ భూములన్నీ రియల్ ఎస్టేట్ వెంచర్లుగా మారి బీడుభూములుగా మారుతున్నాయి. ఒకప్పుడు కేవలం నగరానికే పరిమితమైన రియల్ ఎస్టేట్‌రంగం ఇప్పుడు జిల్లాకు, మండలాలకు, గ్రామాలకు, పల్లెలకు కూడా వెళ్లడంతో రాష్ట్రంలో వేలసంఖ్యలో రియల్ ఎస్టేట్ వెంచర్లు తయారవుతున్నాయి. లక్షలఎకరాల వ్యవసాయ భూమి ఇప్పుడు ప్లాట్లుగా మారిపోతున్నాయి. పారిశ్రామిక అభివృద్ధి, ఇతర అభివృద్ధి పనుల కోసం కొంతమేరకు వ్యవసాయ భూమి వ్యవసాయేతర భూమిగా మారిపోతోంది. దీని ద్వారా వ్యవసాయం నుంచి కాకపోయినా కొంత అభివృద్ధి, జీవనోపాధి లభిస్తుంది. కానీ రియల్ ఎస్టేట్ వెంచర్లుగా మారి బీడు భూములుగా మారిపోతున్న భూముల వల్ల దేశ వ్యవసాయరంగానికి ఆహార భద్రతకు తీవ్రనష్టం కలిగేఅవకాశాలు ఉన్నాయి. కర్ణాటక, హిమాచల్‌ప్రదేశ్ రాష్ట్రాల్లో వ్యవసాయభూములను కేవలం వ్యవసాయదారుడు మాత్రమే కొనుగోలు చేసే అవకాశం ఉండేలా చట్టాలు ఉన్నాయి. సాగుభూమి తగ్గిపోకుండా ఈ చట్టం కాపాడుతుంది. కేరళలో పాడీ అండ్ వెట్ల్యాండ్ కన్సర్వేషన్‌యాక్ట్2008 ప్రకారం వ్యవసాయేతర అవసరాల కోసం గరిష్ఠంగా 10 ఎకరాలు భూమిని మాత్రమే మార్చుకునే అవకాశం ఉంటుంది. ఈ పది ఎకరాల భూమిలోనూ నాలుగు ఎకరాలు మాత్రమే ఏదైనా నిర్మాణం చేపట్టాలి అని నిబంధనలున్నాయి. ఇటువంటి చట్టాలు మరింత మెరుగ్గాతీసుకువచ్చి వ్యవసాయభూములు తగ్గిపోకుండా చర్యలు తీసుకోవాలి. ఆహార భద్రతకు, పర్యావరణానికి, ప్రజల జీవనోపాధికి ముప్పుగా మారిన ఈ సమస్యకుశాశ్వత, కచ్చితమైన పరిష్కారం చూపించాల్సిన అవసరంఉన్నది. వ్యవసాయ భూములు వ్యవసాయేతర భూములుగా మారడాన్ని నియంత్రించకపోతే భవిష్యత్‌లో తీవ్రమైన నష్టం ఎదుర్కోవలసి వస్తుంది. ఇందుకు సంబంధించి ఇప్పటికే కొన్ని నిబంధనలున్నాయి. ●

# పాకిస్థాన్‌కు ఊరట కలిగించే ఎఫ్.ఎ.టి.ఎఫ్ నిర్ణయం

ఐ.పి.రావ

ప్రపంచవ్యాప్తంగా ఏదేశం, ఉగ్రవాదులకు ఆశ్రయం ఇవ్వకుండా, సహాయ సహకారాలు అందకుండా ముఖ్యంగా నిధులు చేరకుండా చూడాలనే ఉద్దేశ్యంతో 'ఫైనాన్షియల్ యాక్షన్ టాస్క్‌ఫోర్స్ (ఎఫ్.ఏ.టి.ఎఫ్) ఏర్పడింది. ఈ లక్ష్యాలకు వ్యతిరేకంగా పనిచేసే దేశాలపై రెండు రకాలుగా 'గ్రే లిస్ట్, బ్లాక్ లిస్టు' పద్ధతిలో చర్యలు తీసుకుంటారు. యాంటీ మనీలాండరింగ్ ఎ.యమ్.ఎల్ (అక్రమ నిధులను చట్టబద్ధమైన ఆదాయంగా మార్చుట), కంబేటింగ్ ఫైనాన్షియల్ టెర్రరిజం సి.ఎఫ్.టి (ఉగ్రవాదులు, సంస్థలకు ఆర్థిక సహాయం అందించడం, పన్ను ఎగవేత సొమ్ము, హవాలా) వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి, కఠిన చర్యలుతీసుకొనే లక్ష్యాలతో ఎఫ్ఎటిఎఫ్ పనిచేస్తుంది. ఐక్యరాజ్యసమితి ప్యానల్ 2020నివేదిక ప్రకారం ప్రపంచ జిడిపిలో సుమారు 2.7శాతం నిధులు అక్రమ రవాణా జరుగుతుంది అని తెలిపారు. దీనిలో భాగంగానే గత కొన్ని దశాబ్దాలుగా ఎఫ్ఎటిఎఫ్ నిబంధనలకు విరుద్ధంగా పాకిస్థాన్ పనిచేస్తుంది అనే కారణంతో 2012–2015, ఫిబ్రవరి 2018 నుంచి నేటివరకూ పాకిస్థాన్‌ను 'గ్రేలిస్ట్' ఉంచుట జరిగింది. ఉగ్రవాదం, అక్రమరవాణా వంటి విషయాల్లో పాకిస్థాన్ ఇటీవల తీసుకున్న చర్యలు సంతృప్తికరంగా ఉన్నాయి అని భావించిన ఎఫ్ఎటిఎఫ్ పాకిస్థాన్‌ను గ్రే లిస్ట్ నుంచి మినహాయింపు ఇచ్చింది. జి7 దేశాలకు ధీటుగా, 1989లో 37దేశాలు యూరోపియన్ కమిషన్, ది యూరోపియన్ యూనియన్ ఎగ్జిక్యూటివ్ బాడీ, గల్ఫ్ కోపరేషన్ కౌన్సిల్ మొత్తం 29 దేశాలు కలిసి ఎఫ్.ఏ.టి.ఎఫ్‌గా ఏర్పడుట జరిగింది. అయితే భారత్ 2006లో పరిశీలన దేశంగా చేరి, తరువాత 2010లో సభ్యదేశంగా చేరింది. ఈ సభ్యదేశాలు తరచూ సమావేశమై ఆయా దేశాల్లో ఉగ్రవాదం, అక్రమ రవాణా, ఫైనాన్షియల్ విషయాలపై సమీక్ష చేస్తూ, ఏ దేశమైనా నిబంధనలు ఉల్లంఘిస్తే చర్యలు తీసుకుంటుంది. ముఖ్యంగా ప్రతి సంవత్సరం ఫిబ్రవరి, జూన్, అక్టోబర్ నెలలో సమావేశాలు జరుపుతూ ఉంటారు. 'మ్యూచువల్ ఎవాల్యూషన్ రిపోర్టు ఆధారంగా ముందుకు సాగుతున్నారు. ఏదేశమైనా ఎ.యమ్.ఎల్, సి.ఎఫ్.టి విషయాల్లో భారీఎత్తు అక్రమాలు, అస్తవ్యస్తమైన పద్ధతిలో ఉంటే గ్రేలిస్ట్‌లో ఉంచుతారు. ఏదేశమైనా ఎఫ్ఎటిఎఫ్ నిబంధనలను బేఖాతరు చేస్తూ నడుస్తూ ఉంటే బ్లాక్ లిస్టులో ఉంచుతారు. ఈ రేటింగ్‌ను ప్రపంచ దేశాలు, అంతర్జాతీయ ఆర్థిక సంస్థలు పరిశీలన చేస్తూ ఉంటాయి. ఈ గ్రే లిస్ట్, బ్లాక్ లిస్టులో ఉన్న దేశాలకు వరల్డ్‌బ్యాంక్, ఎ.డి.బి ఆసియా అభివృద్ధి బ్యాంకు, ఐ.ఎం.ఎఫ్ వంటి సంస్థలు అప్పులు ఇవ్వవు. కావున సభ్యదేశాలు తమతమ దేశంలో ఆర్థికవ్యవస్థ క్రమశిక్షణతో, తప్పులు లేకుండా చూసుకోవాలి. లేకపోతే తీవ్రంగా నష్టపోతారు. అనేక రాజకీయ, దౌత్య, ఆర్థిక, సామాజిక ఆంక్షలు ఎదుర్కొనే పరిస్థితి ఉంటుంది. ముఖ్యంగా ఉగ్రవాదం, అక్రమ రవాణాపై నిరంతరం అప్రమత్తంగాఉండాలి. ఇటీవల పాకిస్థాన్ 34పాయింట్లు ఆధారంగా చేసుకుని, తమ దేశంలో ఉగ్రవాదులను, ఆర్థిక నేరా



లను నియంత్రణ చేస్తున్నట్టు తెలిపారు. దీనికి సంబంధించిన డేటాబేస్ కూడా సమర్పించారు. ఆల్‌ఖైదా, తాలిబాన్, జైషే ఈ మహ్మద్ వంటి ఉగ్రవాద సంస్థలపై ఉక్కుపాదం మోపినట్లు తెలిపారు. ఉగ్రవాద నాయకులు హాఫీజ్ సాయిద్, మసూద్ అజర్ ఇదివరకు బహిరంగ సభలలో, ప్రదేశాలలో తిరిగే పరిస్థితి. నేడు ఈ పరిస్థితులు లేవు అని తెలిపారు. ఎఫ్ఎటిఎఫ్ అధ్యక్షుడు 'మార్కస్ ప్లయర్' 2021లో పాకిస్థాన్ ప్రభుత్వం ఉగ్రవాదులపై తీసుకున్న చర్యలు అడిగి తెలుసుకున్నారు. అదేవిధంగా, భద్రతా మండలి నియమ నిబంధనలు ప్రకారం పనిచేస్తున్న తీరును పరిశీలించారు. 26/11 నిందితుడు జకియుర్ రెహమాన్ లక్వీని 2021లో, హాఫీజ్ సాయిద్‌ను, 26/11 ప్లానర్ సాజిద్ మిర్‌ను, ఐ.సి814 హైజాక్ చేసిన రౌఫ్ అస్ఘర్‌ను కోర్టు ముందు నిలబెట్టారు అని తెలిపారు. అయితే 2001 భారత్ పార్లమెంట్‌పై దాడి, జమ్మూకాశ్మీర్ అసెంబ్లీపై దాడి నిందితుడు ఉరీ, పటాన్‌కోట్ దాడుల నిందితుడు జేఈయం చీఫ్ మసూద్ అజర్ తమ ఆధీనంలో లేడు అని తెలిపారు. బహుశా అఫ్ఘానిస్థాన్‌లో ఉండొచ్చు అని తెలిపారు. ఈ విషయాలు పరిశీలన చేసిన ఎఫ్ఎటిఎఫ్ సభ్య దేశాలు పాకిస్థాన్ తీసుకున్న నిర్ణయాలుపట్ల సంతృప్తి పొందుటచే, గ్రే లిస్ట్ నుంచి పాకిస్థాన్‌ను విముక్తి కలిగించింది. అయితే ఈ సభ్య దేశాలతోపాటు, ప్రపంచ దేశాలు కూడా పాకిస్థాన్ ప్రవర్తనపై నిఘా వేసిఉంచాలి అనికోరారు. దీనికి ప్రధాన కారణం చాలా కాలంగా పాకిస్థాన్ ఉగ్రవాద సంస్థలకు, ఉగ్రవాదులకు, అక్రమ రవాణా, హావాలా వ్యవహారాలకు నిలయంగా మారింది. ప్రస్తుతం ఉన్న ప్రభుత్వం ఈ మచ్చను తొలగించుకొని దేశాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తుంది. ఇక 2023నుంచి ప్రధాని నరేంద్రమోడీ ఎఫ్ఎటిఎఫ్ దేశాలు ఇచ్చే యమ్ఇఆర్ ఆధారంగా ముందుకు సాగాలి అనితెలిపారు. ముఖ్యంగా ఉగ్రవాదం అంతానికి అందరూ చేయిచేయి కలిపి ప్రపంచాన్ని శాంతి నివాసంచేద్దాం అనితెలిపారు. దీనిలో భాగంగానే 'వెపన్స్ మాస్ డిస్ట్రిక్షన్' అమలు చేస్తున్నాం అని ఇటీవలే పార్లమెంట్‌కు భారత విదేశాంగమంత్రి యస్. జయశంకర్ తెలిపారు. భద్రతా సమితి ఎఫ్.ఏ.టి. ఎఫ్ నియమ నిబంధనలు భారత్ తప్పకుండా పాటిస్తుంది అని తెలిపారు. ఇది యుద్ధ సమయంకాదు, అభివృద్ధిశకం అని ఇటీవలే రష్యాఅధ్యక్షుడు పుతిన్‌తో మోడీచెప్పిన సంగతి మరువరాదు. గ్లోబలైజేషన్‌లో భాగంగా ప్రపంచం అంతా 'ఒక కుగ్రామంగా' మారిన నేపథ్యంలో అన్ని దేశాలు అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించుటకు స్నేహ హస్తంతో ముందుకుసాగాలి. ఆయాదేశాల్లో సంఘవిద్రోహశక్తులను, ఉగ్రవాదులను నియంత్రణ చేయాలి. హింస ద్వారా సమాజం నష్టపోతుంది అని చరిత్ర చెబుతోంది అని అందరూ గ్రహించాలి. అహింసోపరమో ధర్మహః' అనే భావన అందరిలో రావాలి. అప్పుడు మాత్రమే ఈ ప్రపంచాన్ని ఉగ్రవాదం నుంచి అనేక అక్రమాల నుంచి రక్షించగలుగుతాం. లేకపోతే ఎంతో బలమైన అంతర్జాతీయ సంస్థగా ఉన్న 'ఐక్యరాజ్య సమితి' ప్రస్తుతం రష్యా–ఉక్రెయిన్ యుద్ధం నేపథ్యంలో ఏమీచేయలేని నిస్సహాయస్థితిలో, ఉత్సవ విగ్రహంగా ఉండుట మనం అందరం ప్రత్యక్షంగా చూస్తున్నవైనం. కావున ప్రతీపౌరున్ని ఆయా దేశాలవారు విద్యావంతులుగా మార్చి, ఉపాధి అవకాశాలు కల్పించుట, మానవ, నైతిక విలువలు పెంచే విధంగా, సహజ అభివృద్ధిలో, సాటి మానవులను సమానంగా చూసేవిధంగా ప్రభుత్వాలు, మీడియా, తల్లిదండ్రులు, పౌర సమాజం తమవంతు కృషి చేయాలి. ●

9-12Pg5:Layout 1 12/9/22 12:14 AM Page 1



# ఉక్రెయిన్‌పై సైనిక చర్య ఇప్పట్లో ముగియదు: పుతిన్

**మాస్కో, డిసెంబర్ 8:** రష్యా మానవ హక్కుల మండలి వార్షిక సమావేశంలో దేశాధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ ప్రసంగించారు. ఉక్రెయిన్‌పై సైనిక చర్య ఇప్పట్లో ముగియదని స్పష్టం చేశారు. ప్రస్తుతం అణ్వస్త్రాలను ఉపయోగించే స్థాయిలో పరిణామాలు ఆందోళనకరంగా మారుతున్నాయని పుతిన్ పేర్కొన్నారు. అయితే అణ్వస్త్రాలు ఎప్పుడు ప్రయోగించాలన్న దానిపై తమకు నియంత్రణ ఉందని ఉన్నారు. తాము ఎట్టి పరిస్థితుల్లోనూ మొదటగా అణ్వాయుధాలను వాడబోమని, ఒకవేళ తమపై ఎవరైనా అణుదాడికి పాల్పడితే కచ్చితంగా అణ్వస్త్రం ప్రయోగిస్తామని చెప్పారు. అణుదాడి పేరిట తాము ఎవరినీ బెదిరించడంలేదని, అణ్వస్త్రాల పట్ల తమకు అవగాహన ఉందని తెలిపారు. తమ వద్ద అత్యాధునిక అణ్వాయుధాలు ఉన్నాయని, అయితే తమ అణ్వాయుధాలేవీ విదేశాల్లో లేవని పుతిన్ స్పష్టం చేశారు. అమెరికా మాత్రం తన అణ్వాయుధాలను టర్కీలో ఉంచిందని ఆరోపించారు. కాగా పుతిన్ వ్యాఖ్యలను అమెరికా ఖండించింది. అణ్వాయుధాలపై రష్యా ఇష్టానుసారం మాట్లాడుతోందని అమెరికా విదేశాంగ శాఖ అధికార ప్రతినిధి నెడ్ ప్రైస్ పేర్కొన్నారు. రష్యా వ్యాఖ్యలు బాధ్యతారాహిత్యంతో కూడుకున్నవని విమర్శించారు.

# సిఎం రేసులోకి పలువురు నేతలు

## ప్రతిభాసింగ్, విక్రమాదిత్యలు రంగప్రవేశం



**సిమ్లా, డిసెంబరు 8:** అసెంబ్లీకి జరిగిన ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ మెజార్టీ స్థానాలుసాధించి అధికారం చేపట్టేందుకు చేస్తున్న కృషిలో ఇపుడు సిఎం అభ్యర్థి ఎవరన్నది ఉత్కంఠ బయలుదేరింది. ముఖ్యమంత్రి అభ్యర్థిగా రాష్ట్రపార్టీ చీఫ్‌ప్రతిభా సింగ్ ఇపుడురేసులో ఉన్నారు. కాంగ్రెస్‌కు సీనియర్ నాయకుడుగాను, సుదీర్ఘకాలం ముఖ్యమంత్రిగానుపనిచేసిన దివంగత నేత వీరభద్రసింగ్ సతీమణిగా ఆమెకు రాష్ట్రంలో ఎంతోపేరు ఉంది. ఆమె కుమారుడు ఎమ్మెల్యే విక్రమాదిత్యసింగ్ కూడా ఇపుడు సిఎం రేసులో ఉన్నట్లు తెలుస్తోంది. మాజీ సిఎం కుమారుడిగాను, ఒక తల్లికి తనయుడిగా రాష్ట్రంలో అత్యున్నతపదవిని ఆమెకు కల్పించాలని తాను ఆశిస్తున్నట్లు విక్రమాదిత్య ఈసందర్భంగాపేర్కొన్నారు. కేవలం తనయునిగానే కాకుండా పార్టీలో బాధ్యతకలిగిన నాయకుడిగా కొనసాగుతున్నట్లు ఆయన తెలిపారు. పార్టీ నిర్ణయాన్ని తాము గౌరవించాల్సిందేనని ప్రజలు కోరుకున్న నాయకుడినే సిఎంగా నియమించేందుకు పార్టీ నిర్ణయిస్తుందని తాను ప్రగాఢవిశ్వాసంతో ఉన్నట్లు తెలిపారు. రామ్‌పూర్ భూషహార్ రాజకుటుంబీకులుగా ముద్రపడిన సింగ్ కుటుంబంలో ఇపుడుప్రతిభాదేవిసింగ్‌పేరు సిఎం పదవికి ఎక్కువ వినిపిస్తోంది. కాగా ఈ ఎన్నికల్లో సిమ్లా రూరల్‌స్థానంనుంచి విక్రమాదిత్య ఎన్నికయ్యారు. ప్రభుత్వం ఇకపై వీరభద్రసింగ్ నమూనా అభివృద్ధిని అమలుచేస్తామని, స్వర్గంలో ఉండి ఇపుడు ఆయన ఎంతో సంతోషిస్తారని ఆయనవెల్లడించారు. ప్రస్తుతం మండి నియోజకవర్గంనుంచి ప్రతిభాసింగ్ లోక్‌సభ సభ్యురాలిగా కొనసాగుతున్నారు. వీరభద్రసింగ్‌మరణంతో ఆస్థానం ఖాళీని ప్రతిభాసింగ్ భర్తీచేసారు.

వీరితోపాటే మరో ఇద్దరు ముఖ్యమంత్రిపదవికి పోటీపడుతున్నారు. ప్రస్తుత శాసనసభా విపక్షనేత సుఖ్‌వీందర్‌సుకు, ముఖేస్ అగ్నిహోత్రిలు కూడా సిఎం పదవిరేసులో ఉన్నారు. పార్టీఫిరాయింపులకు లోనుకాకుండా హిమాలయ రాష్ట్రంలో కాంగ్రెస్ పటిష్టమైన చర్యలు తీసుకుంటున్నది. పార్టీ పరిశీలకులు రాజీవ్‌శుక్లా మాట్లాడుతూ ఎమ్మెల్యేందరినీ చండీఘర్‌కు తరలించాలని నిర్ణయించినట్లు తెలిపారు. సిమ్లాకు 90 కిలోమీటర్లదూరంలో శిబిరం నిర్వహిస్తారు. కాంగ్రెస్‌పార్టీ 40 సీట్లకుపైగా గెలిచింది. మెజార్టీ మార్కు 35కు ఐదుసీట్లు అదనంగా గెలిచింది. 68 మంది సభ్యులున్న అసెంబ్లీలో మెజార్టీమార్కుకు కేవలం ఆరుసీట్లు మాత్రమే అధికంగా ఉండటంతో ఏక్షణంలో అయినా బిజెపి కొనుగోళ్లను ముమ్మరంచేస్తుందన్న సందేహాలు పార్టీకి లేకపోలేదు. అందుకోసమే జాగ్రత్తలు తీసుకుంటున్నట్లు శుక్లా తెలిపారు. హైకమాండ్ ఎమ్మెల్యేలతో సంప్రదించిన తర్వాతనే సీఎం అభ్యర్థిని నిర్ణయిస్తుందని తెలిపారు. ఎన్నికైన ఎమ్మెల్యేలను రాజస్థాన్ లేదా ఛత్తీస్‌ఘర్‌కు తరలిస్తారని ముందు భావించారు. ఈ రెండురాష్ట్రాలు కాంగ్రెస్ పాలనలోనే ఉన్నాయి. అయితే పార్టీ మార్జిన్ పెరిగినందున ఇపుడు ఆ అవసరం లేదని భావిస్తున్నారు. ఎమ్మెల్యేలతో ఛండీఘర్‌లో సమావేశం ఏర్పాటు చేసామన్నారు. అన్ని ప్రాంతాలనుంచి అక్కడకు సులువుగా చేరుకోగలుగుతారని అన్నారు. మరో ఇద్దరుపరిశీలకులు ఛత్తీస్‌ఘర్ సిఎం భూపేష్ భాగెల్, హర్యానా నేత భూపిందర్ హుడాలు కూడా ఛండీఘర్‌కు చేరుకుంటారన్నారు. ఇప్పటికే ఎన్నికైన అనేకమంది అభ్యర్థులు సిమ్లాలోని ప్రతిభాసింగ్ నివాసానికి చేరుకుంటున్నారు. కాంగ్రెస్ ఇన్‌ఛార్జి తాజిందర్ సింగ్‌బిట్టు మాట్లాడుతూ మానాయకులందరినీ మేం చండీఘర్‌కు తరలిస్తున్నామని బిజెపి కొనుగోళ్ల వ్యవహారంపై ఇప్పటినుంచే నిఘా ఉంచామని చెప్పారు. ప్రధాని స్వరాష్ట్రం గుజరాత్‌లో చావుతప్పి కన్నులొట్టబోయినట్లు గెలిచిన కాంగ్రెస్‌కు హిమాచల్‌లో గెలవడం అనేది ప్రతిష్టాత్మకమే.

# ఒక్కరోజులో కరోనా కేసులు 235, ముగ్గురు మృతి

## దేశంలో మొత్తం కరోనా బాధితులు 4,46,74,190

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,డిసెంబర్8:** భారత్‌లో కరోనా వైరస్ వ్యాప్తి కొనసాగుతోంది. గడిచిన 24 గంటల్లో దేశవ్యాప్తంగా 235 కేసులు నమోదయ్యాయి. ముగ్గురు మృతి చెందారు. ఇప్పటివరకు దేశంలో కరోనా బారిన పడిన మొత్తం బాధితుల సంఖ్య 4,46,74,190 కి చేరిందని కేంద్ర ఆరోగ్య,కుటుంబ సంక్షేమ శాఖ వెల్లడించింది. మొత్తం బాధితుల్లో ఇప్పటి వరకు 4,41,39,299 మంది కోలుకోగా 4244 మంది దేశంలోని వివిధ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు. ఇప్పటి వరకు దేశంలో కరోనా కారణంగా మృతి చెందినవారి సంఖ్య 5,30,647కు చేరినట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది. ప్రస్తుతం దేశంలో కరోనా వైరస్ బారినపడి కోలుకుంటున్న వారి(రికవరీ రేటు) 98.80 శాతంగా ఉంది. దేశంలో కరోనా కారణంగా మరణాల రేటు 1.19శాతంగా ఉంది. మహారాష్ట్రలో కరోనా పాజిటివ్ కేసుల సంఖ్య 81,36,066కి చేరగా, 79,87,402 మంది వరకు కోలుకున్నారు. 1,48,407మంది ప్రాణాలు కోల్పోయారు. కేరళలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 68,26,866కి చేరింది. అందులో 67,53,851 మంది కోలుకున్నారు. 71,514మంది మరణించారు. కర్ణాటకలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 40,71,470కి చేరింది. అందులో 40,29,535మంది కోలుకున్నారు. 40,306మంది మరణించారు. తమిళనాడులో కరోనా బాధితుల సంఖ్య35,94,230కి చేరింది. అందులో 35,56.089 మంది కోలుకున్నారు. 38,049 మంది మరణించారు.

# ఉచిత హామీలను గుప్పించిన వారిని గుజరాత్ తిరస్కరించింది

## ఆప్‌పై అమిత్ షా విమర్శలు

**న్యూఢిల్లీ, డిసెంబరు 8:** ఢిల్లీ వెలుపల పంజాబ్‌లో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసిన ఆమ్ ఆద్మీ పార్టీ అదే ఊపులో గుజరాత్‌లో కూడా సత్తా చాటాలని యత్నించింది. ఈ క్రమంలో గుజరాత్ ఎన్నికల ప్రచారం సమయంలో ఆప్ అధినేత కేజ్రీవాల్ ఎన్నో ఉచిత పథకాల హామీలను గుప్పించారు. ఆల్ ఫ్రీ అన్నట్లుగా మేనిఫెస్టోను విడుదల చేశారు. బిజెపి మాత్రం ఉచితాల జోలికి వెళ్లలేదు. ఎన్నో ఫ్రీబీస్ ప్రకటించినప్పటికీ ఆప్‌కు గుజరాత్ ప్రజల నుంచి మద్దతు లభించిలేదు. 182 స్థానాలకు గాను కేవలం ఐదు స్థానాల్లోనే ఆప్ ఆధిక్యంలో ఉంది. ఈ నేపథ్యంలో ఆప్‌పై కేంద్ర హోం మంత్రి అమిత్ షా సెటైర్లు వేశారు. ఉచితాలను ప్రకటించిన వారిని గుజరాత్ తిరస్కరించిందని అన్నారు. నరేంద్ర మోడీ నాయకత్వంలోని బిజెపికి గుజరాత్ అపూర్వమైన విజయాన్ని అందించిందని చెప్పారు. ఉచితాలు ఇస్తామనే వారు, బుజ్జగింపు రాజకీయాలు చేసేవారు తమకు వద్దని గుజరాత్ స్పష్టంగా చెప్పిందని అన్నారు. రాష్ట్ర అభివృద్ధి, ప్రజా సంక్షేమానికి కట్టుబడి ఉన్న బిజెపి పక్షాన రాష్ట్రం నిలిచిందని చెప్పారు. మహిళలు, యువత, రైతులు అందరూ కూడా బిజెపిను మనస్ఫూర్తిగా కోరుకున్నారనే విషయం ఎన్నికల ఫలితాలతో వెల్లడయిందని అమిత్ షా అన్నారు. గుజరాత్ ఎప్పుడూ కూడా చరిత్ర సృష్టిస్తూనే ఉంటుందని చెప్పారు. మోడీ నాయకత్వంలో గత రెండు దశాబ్దాల కాలంలో అభివృద్ధికి సంబంధించిన అన్ని రికార్డులను గుజరాత్ బద్దలు కొట్టిందని, అందుకు గుజరాత్ ప్రజలు బిజెపిని గెలుపుతో ఆశీర్వదించారని అన్నారు.

నరేంద్ర మోడీ అభివృద్ధి మోడల్‌పై ప్రజలకు ఉన్న నమ్మకానికి ఈ గెలుపు నిదర్శనమని చెప్పారు.





# సముద్రంలో ట్రాఫిక్ జామ్ ఆగిపోయిన అనేక నౌకలు

**న్యూఢిల్లీ, డిసెంబరు 8:** భారత్‌తో పాటు ప్రపంచంలోని అనేక దేశాలకు ముడి చమురు రవాణా చేస్తున్న నౌకలు నల్లసముద్రంలో టర్కీ జలాల్లో చిక్కుకున్నాయి. చమురు ట్యాంకర్ల బీమా పత్రాల తనిఖీ ప్రక్రియను టర్కీ మార్చిన తర్వాత ఈ సమస్య తలెత్తింది. ప్రపంచ మార్కెట్‌లకు లక్షలాది బ్యారెళ్ల ముడిచమురును తీసుకెళుతున్న అనేక నౌకలను టర్కీ అడ్డుకోవడంతో గత కొద్దిరోజులుగా సముద్రంలో చిక్కుకుని ముందుకు వెళ్లలేకపోతున్నాయి. జి7 దేశాల రష్యా ముడి చమురు ధర పరిమితిని నిర్ణయించిన తర్వాత టర్కీ బీమాకు సంబంధించి కొత్త నిబంధనను జారీ చేసింది. ఓడలో లోడ్ చేయబడిన చమురు బ్యారెల్‌కు 60 డాలర్లు లేదా అంతకంటే తక్కువ ధరకు కొనుగోలు చేయబడింది. నౌకల నుండి గ్యారెంటీ కవర్‌ను బీమా కంపెనీలు చూపించాలని టర్కీ ఇప్పుడు డిమాండ్ చేస్తోంది. జి7 దేశాలు రష్యా క్రూడ్‌పై బ్యారెల్‌కు 60 డాలర్ల పరిమితిని విధించాయి. రష్యన్ చమురు దీనికంటే ఖరీదైనది కాదు. భారతదేశానికి చమురును రవాణా చేసే ట్యాంకర్‌లో ఒక మిలియన్ బ్యారెళ్ల రష్యన్ ముడి చమురు లోడ్ చేయబడింది. ఉక్రెయిన్ యుద్ధం తర్వాత రష్యా ముడిచమురుపై ధరల పరిమితిని విధించాలని అమెరికా నాయకత్వంలోని అనేక దేశాలు డిమాండ్ చేస్తున్నాయి. ముడి చమురును ఖరీదైన ధరలకు అమ్ముతూ రష్యా చాలా లాభాలు గడిస్తున్నదని, ఉక్రెయిన్ యుద్ధానికి వినియోగిస్తోందని ఆరోపిస్తున్నాయి. ఇటీవల జి7 దేశాల సమూహం దాని మిత్ర దేశాలు, రష్యా చమురు ధరలపై బ్యారెల్‌కు 60 డాలర్ల పరిమితిని నిర్ణయించడానికి ఆమోదించాయి. టర్కీ కూడా నాటోలో సభ్యదేశం. అందుకే ఇప్పుడు రష్యా చమురుపై విధించిన ధర పరిమితిని అమలు చేసేందుకు ముడిచమురు గుండా వెళ్లే నౌకలను నిలిపివేసింది. టర్కీ కొత్త పత్రాలను అడిగిన తర్వాత కనీసం 20 కార్గో షిప్‌లు 18 మిలియన్ బ్యారెళ్ల ముడి చమురును మోసుకెళ్లి బోస్ఫరస్, డార్డనెల్లెస్ షిప్పింగ్ స్ట్రెయిట్‌ల గుండా వెళ్లడానికి రోజుల తరబడి వేచి ఉన్నాయి. అంతకుముందు టర్కీ అధికారులు బీమా కంపెనీ వెబ్‌సైట్‌లో ముడిచమురుతో నిండిన నౌకల బీమా పత్రాలను చూసిన తర్వాత మాత్రమే నౌకను బయలుదేరడానికి అనుమతించేవారు. కానీ అమెరికా, ఇంగ్లండ్ ఒత్తిడితో టర్కీ అలా చేయడం మానేసింది. నల్లసముద్రంలో చిక్కుకున్న చాలా సరుకు రవాణా నౌకలు యూరప్‌కు ముడి చమురును తీసుకువెళుతున్నాయి.

అదే సమయంలో కొన్ని ట్యాంకర్లు భారతదేశం, దక్షిణ కొరియా, పనామాకు వెళుతు న్నాయి. 19 ట్యాంకర్లలో కజకిస్తాన్ నుండి సిపిసి క్రూడ్ ఉంది. మరోవైపు భారతదేశానికి చమురును తీసుకువస్తున్న ట్యాంకర్‌లో ఒక మిలియన్ బ్యారెళ్ల రష్యన్ ముడి చమురు లోడ్ చేయబడింది.

# 65.17 కోట్లకు పెరిగిన ప్రపంచ కరోనా కేసులు

## 66.52 లక్షల మందికి చేరిన వైరస్ మరణాలు

**జెనీవా, డిసెంబరు 8:** ప్రపంచదేశాల్లో కరోనా కేసులు రోజురోజుకూ పెరుగుతున్నాయి. ప్రతిరోజూ చిన్నదేశాల్లో ఈకేసుల పెరుగుదల ఎంతో ఆందోళన కలిగిస్తోంది. గురువారం నాటికి ప్రపంచ వ్యాప్తంగా 65.17 కోట్లమందికి కరోనాసోకి వారిలో 66.52 లక్షలమంది చనిపోయారు. మరో 37,272 మందిపరిస్థితి విషమించింది. రికవరీలు 62.79కోట్లకుపైగా నమోదుకాగా మరో 1.71 కోట్లమంది ఇప్పటికీ వైరస్‌తో బాధపడుతున్నారు. యూరోప్ దేశాల్లో మొత్తం 23.97 కోట్లమందికికరోనాసోకి 19.65 లక్షలమంది చనిపోయారు. మరో 7760 మంది పరిస్థితి విషమంగా ఉంది. రికవరీలు 23.37 కోట్లకుపైగా నమోదుకాగా మరో 40.08 లక్షలమంది ఇప్పటికీ మృత్యువుతో పోరాటం చేస్తున్నారు. ఉత్తర అమెరికా దేశాల్లో మొత్తం 11.97కోట్ల మందికి కరోనాసోకి వారిలో 15.68 లక్షలమంది చనిపోయారు. మరో 8817మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 11.49 కోట్లకుపైగా నమోదు కాగా మరో 32.21 లక్షలమంది ఇప్పటికీ మృత్యువుతో పోరాటంచేస్తున్నారు. ఆసియా దేశాల్లో మొత్తం 20.08 కోట్లకుపైగా కరోనాబాధితులుంటే వారిలో 15.01 లక్షలమంది చనిపోయారు. మరో 9513 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 19.12కోట్లకుపైగా నమోదుకాగా మరో 82.13 లక్షలమంది ఇప్పటికీ వైరస్‌తోపోరాటంచేస్తున్నారు. దక్షిణ అమెరికా దేశాల్లో మొత్తం 65.56 కోట్లకుపైగా నమోదుకాగా 13.37 లక్షలమంది చనిపోయారు. మరో 10,195 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 6.33 కోట్లకుపైగా నమోదుకాగా మరో 9,44,579 మంది ఇప్పటికీ మృత్యువుతోపోరాటం చేస్తున్నారు. ఆఫ్రికా దేశాల్లో మొత్తం 1.27 కోట్లకుపైగా నమోదుకాగా 2,58,147 మందిచనిపోయారు. రికవరీలు 1.20 కోట్లకుపైగా నమోదయ్యాయి. మరో 4,37,454 మంది ఇప్పటికీ మృత్యువుతోపోరాటం చేస్తున్నారు. 19 ద్వీపకల్పదేశాలపరంగాచూస్తే మొత్తం 1.31 కోట్లకుపైగా కరోనా బాధితులుంటే వారిలో 22,459 మంది చనిపోయారు.

# ఆప్‌కు జాతీయ హోదా ఇచ్చిన గుజరాత్ ప్రజలు

## ఎన్నికల ఫలితాలపై ఢిల్లీ సిఎం అరవింద్ కేజ్రీవాల్



**న్యూఢిల్లీ, డిసెంబరు 8:** గుజరాత్ ప్రజలు తమ పార్టీకి జాతీయ హోదా కల్పించారని ఢిల్లీ ముఖ్యమంత్రి, ఆప్ జాతీయ కన్వీనర్ అరవింద్‌కేజ్రీవాల్ పేర్కొన్నారు. దేశంలో కొన్ని పార్టీలకు మాత్రమే దక్కిన జాతీయ హోదా తమ పార్టీకి కూడా లభించిందని, ఒక చిన్న, పిన్నవయసు పార్టీకి జాతీయ హోదా దక్కడం ఎంతో గర్వ కారణంగా ఉందన్నారు. కేవలం పదేళ్లలోనే జాతీయ పార్టీ హోదాను సాధించడం తమ పార్టీకి ఎంతో గర్వకారణం అని పేర్కొన్నారు. గుజరాత్‌లో తమ పార్టీకి 13శాతం ఓట్లు వచ్చాయని, వరుసగా నాలుగోరాష్ట్రంలోకూడా ఆరుశాతానికి మించి ఓట్లు సాధించామని అన్నారు. జాతీయ పార్టీ హోదా సాధించేందుకు ముఖ్యమైన పరిమితిని అధిగమించగలిగామని అన్నారు. తమ పార్టీకి ఢిల్లీ, పంజాబ్‌లలో ప్రభుత్వాలున్నాయని, రాష్ట్రపాటి హోదా అప్పటికే సాధించామని, గోవాలో రెండుసీట్లుసాధించడంతోపాటు 6.77శాతం ఓట్లను సాధించగలిగామన్నారు. అదే గుజరాత్‌లోకూడా 13శాతం ఓట్లు సాధించి ఐదుస్థానాలు గెలుచుకోవడం ద్వారా తమ పార్టీకి జాతీయ హోదా కల్పించగలిగామన్నారు. హిమాచల్‌ప్రదేశ్‌లో ఒకటిశాతం ఓట్లు సాధించింది. ముక్కోణపుపోటీలో బిజెపి కాంగ్రెస్‌లమధ్యనే పోటీ నడిచింది. అలాగే ఢిల్లీ మున్సిపల్ ఎన్నికల్లో సాధించిన భారీ మెజార్టీ, విజయం తమ పార్టీకి ప్రజల్లో ఉన్న ఆదరణను రుజువుచేస్తున్నదని కేజ్రీవాల్ పేర్కొన్నారు. రెండురాష్ట్రాలకు జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో గుజరాత్‌లో ఐదుస్థానాలు దక్కించుకోగలిగిన ఆమ్ ఆద్మీ హిమాచల్‌ప్రదేశ్‌లో ఒక్కస్థానం కూడా సాధించలేకపోయిన సంగతి తెలిసిందే. ఎన్నికల్లో ప్రజల తీర్పును శిరసావహిస్తామని ప్రజామోదంకోసం మరింతగా కృషిచేస్తామని కేజ్రీవాల్ చెప్పుకొచ్చారు.

# అసెంబ్లీ ఎన్నికల్లో రవీంద్ర జడేజా భార్య గెలుపు

**సిమ్లా, డిసెంబరు 8:** గుజరాత్ అసెంబ్లీ ఎన్నికల్లో ఊహించిందే జరుగుతోంది. వార్ వన్ సైడ్ అయింది. భారతీయ జనతా పార్టీ తిరుగులేని మెజారిటీని సాధిస్తోంది. థంపింగ్ విక్టరీని అందుకోనుంది. గతంలో ఎప్పుడూ లేనివిధంగా బిజెపి దిమ్మతిరిగే స్థాయిలో అసెంబ్లీ స్థానాలను తన ఖాతాలో వేసుకుంటోంది. కాంగ్రెస్ గానీ, ఆమ్ ఆద్మీ పార్టీ గానీ ఏ మాత్రం ప్రభావాన్ని చూపలేకపోయాయి. పూర్తిగా చేతులెత్తేశాయి. గుజరాతీయులు ఈ రెండు పార్టీలకు ఘోరంగా తిరస్కరించారు. గంపగుత్తగా బిజెపికి ఓటు వేశారు. గుజరాత్ ముఖ్యమంత్రి భూపేంద్ర పటేల్, పటిదార్ ఉద్యమ నాయకుడు హార్దిక్ పటేల్, టీమిండియా ఆల్‌రౌండర్ రవీంద్ర జడేజా భార్య రివాబా జడేజా ఘన విజయం సాధించారు. తమ ప్రత్యర్థులపై తిరుగులేని మెజారిటీని సాధించారు. భూపేంద్ర పటేల్ ఏకంగా 1,07,960 ఓట్ల తేడాతో తన సమీప ప్రత్యర్థి, కాంగ్రెస్ అభ్యర్థి డాక్టర్ అమీ యజ్ఞిక్‌ను ఓడించారు. అహ్మదాబాద్ రీజియన్ పరిధిలోని ఘట్లోడియాలో ఆయన పోటీ చేసిన విషయం విదితమే. ఆమ్ ఆద్మీ పార్టీ ముఖ్యమంత్రి అభ్యర్థి ఇసుదాన్ గఢ్వీ కూడా పరాజయాన్ని చవి చూడాల్సి వచ్చింది. ఖంబాలియా నియోజకవర్గం నుంచి పోటీ చేసిన ఆయన బిజెపి అభ్యర్థి ములుభాయ్ బేరా చేతిలో పరాజయాన్ని చవిచూశారు. కాగా అందరి దృష్టినీ ఆకర్షించిన మరో నియోజకవర్గం జామ్ నగర్ నార్త్. ఇక్కడ బిజెపి అభ్యర్థిగా రివాబా జడేజా పోటీ చేశారు. విజయబావుటాను ఎగరవేశారు. రవీంద్ర జడేజా భార్య ఆమె. రివాబాను గెలిపించుకోవడానికి రవీంద్ర జడేజా విస్తృతంగా ఎన్నికల ప్రచార కార్యక్రమాల్లో పాల్గొన్నారు. అనేక రోడ్‌షోలు, బహిరంగ సభలను నిర్వహించారు. ఆ శ్రమ వృథా కాలేదు. రివాబా జడేజాకు ఘన విజయాన్ని అందించాయి. రవీంద్ర జడేజా రాజకీయాల్లో కూడా తనకు తిరుగులేదని నిరూపించుకున్నట్లయింది. బంగ్లాదేశ్ పర్యటనకు వెళ్లకుండా భార్యను గెలిపించుకోవడానికి రవీంద్ర జడేజా ఎన్నికల్లో ప్రచారం చేస్తోన్నారనే విమర్శలు ఎదురైనప్పటికీ, వాటిని ఏ మాత్రం పట్టించుకోలేదు.



అసెంబ్లీ ఎన్నికల ఫలితాలపై ఎగ్జిట్ పోల్స్ వేసిన అంచనాలన్నీ వాస్తవ రూపాన్ని దాల్చాయి. ఈ ఎన్నికల్లో బిజెపి కనీసం 120 నుంచి 140 స్థానాల్లో విజయం సాధిస్తుందని అంచనా వేశాయి. దీనికి మించిన ఫలితాలు వెలువడుతున్నాయి. 182 అసెంబ్లీ స్థానాలు ఉన్న గుజరాత్‌లో బిజెపి 150కిపైగా నియోజకవర్గాలను దక్కించుకుంటోంది. బిజెపి ప్రభంజనం ముందు అటు కాంగ్రెస్ గానీ, ఇటు ఆమ్ ఆద్మీ పార్టీ గానీ నామ మాత్రంగా మిగిలాయి. దాదాపుగా తుడిచిపెట్టుకుపోయాయి.



# మైన్‌పురి ఉప ఎన్నికలో రికార్డు మెజార్టీతో డింపుల్ యాదవ్ గెలుపు

**లక్నో, డిసెంబరు 8:** ఉత్తరప్రదేశ్ రాష్ట్రంలో జరిగిన ఉప ఎన్నికల్లో మాజీ సిఎం అఃలేశ్ యాదవ్ సతీమణి డింపుల్ యాదవ్ భారీ మెజార్టీతో గెలుపొందారు. మైన్‌పురి లోక్‌సభ నియోజకవర్గానికి జరిగిన ఉప ఎన్నికల సమాజ్ వాదీ పార్టీ అభ్యర్థిగా బరిలోకి దిగిన డింపుల్ ఘన విజయం సాధించారు. డింపుల్ తన సమీప బిజెపి అభ్యర్థి రఘురాజ్ షాక్యాపై 2 లక్షలకుపైగా ఓట్ల తేడాతో గెలుపొందారు. సమాజ్ వాది పార్టీ వ్యవస్థాపకుడు ములాయం సింగ్ యాదవ్ మరణంతో ఈ నియోజకవర్గానికి ఉప ఎన్నిల అనివార్యమైంది. దీంతో ఆయన కోడలు, ఎస్పీ అధినేత, మాజీ సిఎం అఃలేష్ యాదవ్ సతీమణి డింపుల్ యాదవ్ బరిలో దిగారు. ఇటీవల జరిగిన ఉప ఎన్నికల ఫలితాలు గురువారం వెలువడ్డాయి. 2019 ఎన్నికల్లో ములాయం సింగ్ యాదవ్ 94 వేలకుపైగా ఓట్ల ఆధిక్యంతో బిజెపి అభ్యర్థి ప్రేమ్ సింగ్‌పై విజయం సాధించారు. ఇప్పుడు డింపుల్ యాదవ్ రెండు లక్షలకుపైగా మెజార్టీనితో గెలుపొందడం విశేషం. సమాజ్‌వాదీ పార్టీ కంచుకోటగా ఉన్న మైన్‌పురికి డిసెంబర్ 5న ఉప ఎన్నిక జరిగింది. 56శాతానికిపైగా ఓటింగ్ నమోదైంది. ఎస్పీకి 64.2 శాతం ఓట్లు కాగా, బిజెపికి 34.1శాతం ఓట్లు వచ్చాయి. దీంతో ఎస్పీ శ్రేణులు సంబురాలు చేసుకుంటున్నారు. మరోవైపు రాంపుర్ సదర్ నుంచి ఎస్పీ అభ్యర్థి అసిమ్ రాజా, బిజెపి అభ్యర్థి ఆకాశ్ సక్సేనాపై ఆధిక్యంలో ఉన్నారు. ఈ నియోజకవర్గంలో 33శాతం కంటే తక్కువగా ఓటింగ్ నమోదు కావడం విశేషం.

# ఎనిమిదో గ్రామాన్ని దత్తత తీసుకున్న ప్రధానిమోడీ

## వారణాసిపరిధిలోని కుర్హువా గ్రామానికి ఇక మహర్దశ

**వారణాసి, డిసెంబరు 8:** ప్రధాని నరేంద్రమోడీ తాను ప్రాతినిధ్యం వహిస్తున్న వారణాసి నియోజకవర్గంలో మరో గ్రామాన్ని దత్తత తీసుకున్నారు. నియోజకవర్గంలో గత వరదల్లో తీవ్రంగా నష్టపోయిన కుర్హువా గ్రామాన్ని దత్తత తీసుకుంటున్నట్లు ప్రధాని కార్యాలయం ప్రకటించింది. లోక్‌నాయక్ జయప్రకాష్ నారాయణ్ జయంతిసందర్భంగా ప్రారంభించిన సంసద్ ఆదర్శగ్రామ్‌యోజన కింద ప్రతి పార్లమెంటు నియోజకవర్గంలోను ఈ దత్తత గ్రామాల స్వీకరణను ప్రారంబించారు. మోడీ తన నియోజకవర్గంలో ఇప్పటికే ఏడు గ్రామాలను దత్తత తీసుకున్నారు. వాటిలో శరవేగంగా అభివృద్ధి నమోదయిన సంగతి తెలిసిందే. ఇపుడు తాజాగా వారణాసి పార్లమెంటు నియోజకవర్గం పరిధిలోని కుర్హువా గ్రామాన్ని దత్తత తీసుకున్నారని జిల్లా ముఖ్య అభివృద్ధి అధికారి హిమాంశు నాగ్‌పాల్ వెల్లడించారు. కుర్హువా గ్రామ చీఫ్ రమేష్ సింగ్ ప్రధాని నిర్ణయాన్ని స్వాగతించారు. ఇకపై తమ గ్రామంలో వెల్లువలా అభివృద్ధి జరుగుతుందని, మౌలికవసరుల కల్పనపెరుగుతుందని సంతోషం వ్యక్తంచేసారు. జిల్లాకేంద్రానికి 18 కిలోమీటర్ల దూరంలో ఉన్న కుర్హువా గ్రామం ఇపుడు కొత్త తరహా అభివృద్ధివైపు అడుగులువేస్తోంది. జిల్లా యంత్రాంగం మొత్తం ఇపుడు కుర్హువా గ్రామంలో మకాం వేసి అభివృద్ధిప్రణాళికల మ్యాప్‌ను రూపొందిస్తున్నాయి. 2023:24 సంవత్సరంలో ఇక్కడ చేపట్టే అభివృద్ధి పనులను ప్రధాని స్వయంగా పరిశీలనచేస్తారు. సురక్షిత మంచినీరు, తారురోడ్లు, విద్యుత్ నిరంతర సరఫరా, పాఠశాల, వైద్య సౌకర్యాలు, స్వచ్ఛత, బ్యాంకులు, ఎటిఎంలు ఏర్పాటు జరుగుతాయి. గ్రామంలో అధ్వాన్న పరిస్థితులు ఉన్నాయని స్థానికులంటారు.

# పెండింగ్ కేసుల ట్రాకింగ్ కోసం మొబైల్ యాప్

**న్యూఢిల్లీ, డిసెంబరు8:** భారత సర్వోన్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు అందుబాటులో ఉన్న సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించుకుంటోంది. ఈ క్రమంలో మొబైల్ యాప్ 2.0ని ప్రారంభించినట్లు సిజెఐ జస్టిస్ చంద్రచూడ్ ప్రకటించారు. న్యాయాధికారులు, ప్రభుత్వ విభాగాలు తమ కేసులను ట్రాక్ చేయడానికి ఇది వీలు కల్పిస్తుందని ఆయన చెప్పారు. ఈ కొత్త వెర్షన్ యాప్‌తో ప్రభుత్వ శాఖలు తమ పెండింగ్ కేసులను చూడవచ్చని ఆయన తెలిపారు. గూగుల్ ప్లే స్టోర్‌లో యాప్ 2.0 అందుబాటులోకి వస్తుందని చంద్రచూడ్ ప్రకటించారు. అదనపు ఫీచర్లతో యాప్‌ను తయారు చేసినట్లు ఆయన వెల్లడించారు. దీన్ని ఉపయోగించి న్యాయాధికారులు, వివిధ కేంద్రమంత్రిత్వ శాఖలకు చెందిన నోడల్ ఆఫీసర్లు తమ కేసులను ట్రాక్ చేసుకునేందుకు వీలు ఉంటుందన్నారు. నోడల్ అధికారులు సుప్రీంకోర్టులో దాఖలు చేసిన కేసులు, స్టేటస్ ఆర్డర్‌లు, తీర్పులు, దాఖలు చేసిన ఏవైనా ఇతర పత్రాలను యాప్‌లోకి వెళ్లి పరిశీలించవచ్చని తెలిపారు.



# ప్రజల తీర్పును గౌరవిస్తాం రాజీనామాచేసిన సిఎం జైరామ్‌ఠాకూర్

**సిమ్లా, డిసెంబరు 8:** హిమాలయరాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ తిరుగులేని మెజార్టీ సాధించడంతో ఓటమిని అంగీకరించిన బిజెపి ముఖ్యమంత్రి జైరామ్‌ఠాకూర్ గురువారం తన రాజీనామాను రాష్ట్ర గవర్నర్‌కు అందచేసారు. ప్రజలతీర్పును గౌరవిస్తామని, నారాజీనామాను గవర్నర్‌కు అందచేస్తున్నట్లు సిఎం ఠాకూర్ మీడియాకు వివరించారు. అసెంబ్లీఎన్నికల్లో సేరజ్ ఈస్ట్‌స్థానంనుంచి పోటీచేసి జైరామ్‌ఠాకూర్ గెలిచిన సంగతి తెలిసిందే. అయినప్పటికీ రాష్ట్రంలో మెజార్టీ మార్కును సాధించలేకపోయింది. 25 స్థానాలను గెలుచుకున్న బిజెపి మరోపదిస్థానాలు తక్కువ పడ్డాయి. అదేసమయంలోకాంగ్రెస్ పార్టీ పుంజుకుని 40స్థానాలు కైవసంచేసుకుంది. ఇతరులు మూడుస్థానాల్లో గెలుపొందారు. దీనితో బిజెపి ఓటమిని గౌరవప్రదంగా అంగీకరించింది. ప్రభుత్వానికి పూర్తిసహకారం అందిస్తామని జైరామ్ ఠాకూర్‌ప్రకటించారు.



## గాండ్ల తెలుకుల కుటుంబాల ప్రభుత్వ పథకాలు వినియోగించుకోవాలి : దాడి సత్యనారాయణ

భీమునిపట్నం, డిసెంబర్ 8 ప్రభాతవార్త

విశాఖ జిల్లాలో ఉన్న అన్ని గాండ్ల తెలుకుల కుటుంబాలు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ పథకాలను వినియోగించుకోవాలని అఖిల గాండ్ల తెలుకుల సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు, విశాఖ నగర మాజీ డిప్యూటీ మేయర్ దాడి సత్యనారాయణ స్పష్టం చేశారు. బుధవారం తగరపువలసలో పీఎం ఈజిపి పథకం ద్వారా మంజూరైన రుణాలు ద్వారా వివిధ వ్యాపారాలను దాడి సత్యనారాయణ ప్రారంభించారు. అనంతరం ఈ సమావేశంలో దాడి సత్యనారాయణ మాట్లాడారు. ప్రస్తుతం కేంద్ర రాష్ట్ర పథకాలు ఎన్నో అందుబాటులో ఉన్నాయని వాటిని వినియోగించుకుంటే లబ్ధిదారుల జీవన స్థితిగతులు మెరుగుపడతాయన్నారు. ఈ పథకాలన్నీ విశాఖ జిల్లాలో ఉన్న తెలుకుల కుటుంబాలకు వర్తింపు చేస్తామన్నారు. ట్రస్ట్ బోర్డు చైర్మన్ కల్లేపల్లి కూర్మనాజ్ మాట్లాడుతూ ఈ పథకాలన్నీ సక్రమంగా అందేలా తెలుకుల కుటుంబాలను సర్వే చేయిస్తున్నామన్నారు. అనంతరం చిట్టివలస స్టేట్ బ్యాంక్ చీఫ్ మేనేజర్ కే.నాగేశ్వరరావు అసిస్టెంట్ మేనేజర్ షరీఫ్ చేతుల మీదుగా లబ్ధిదారులకు చెక్కులను అందజేశారు. ఈ కార్యక్రమంలో విశాఖ సిటీ తెలుకుల సంఘం అధ్యక్షులు నేరెళ్ల అప్పలనారాయణ రాజు ప్రధాన కార్యదర్శి జామి అప్పలరాజు ఉపాధ్యక్షులు జామి సత్యనారాయణ కోశాధికారి పోలిపల్లి అప్పలరాజు దేవల సంఘం జిల్లా అధ్యక్షు అధ్యక్షులు వీరవిల్లి పెదబాబు పాల్గొన్నారు.

## ఔట్ సోర్సింగ్ ఉద్యోగులపై వేటా..?

### ఇదెక్కడి న్యాయం జగన్ రెడ్డి : తెదేపా రాష్ట్ర కార్యదర్శి గంటా



భీమునిపట్నం, డిసెంబర్ 8, ప్రభాతవార్త

ప్రతిపక్ష నేతగా ఉండేటప్పుడు ఊరూరా తిరిగి పాదయాత్ర చేస్తూ ఔట్ సోర్సింగ్ ఉద్యోగులను, కాంట్రాక్ట్ కార్మికులను క్రమబద్ధీకరణ చేస్తానని, పనికి తగ్గ వేతనం ఇస్తానని చెప్పి ఓట్లు వేయించుకొని గెలిచిన తరువాత ఆయా ప్రభుత్వ రంగాల్లో పనిచేస్తున్న వీరిని తొలగిస్తామని చీకటి జీఓలు ఇవ్వటం ఏంటని ముఖ్యమంత్రిని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి, కురుపాం నియోజకవర్గం పరిశీలకులు గంటా నూకరాజు ప్రశ్నించారు. ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల క్రమబద్ధీకరణ మాటేమిటో గాని, అసలు వారికి ఉద్యోగం లేకుండా చేయాలన్న రాష్ట్ర ప్రభుత్వ నిర్ణయం అతి దారుణమైనదని అన్నారు. 10 ఏళ్ళలోపు సర్వీసులో ఉన్నవారిని తొలగిస్తే ఇప్పుడు వారి పరిస్థితి ఏంటని ప్రశ్నించారు. రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయం వలన రాష్ట్ర వ్యాప్తంగా 2.4 లక్షల మంది ఔట్ సోర్సింగ్ ఉద్యోగులు రోడ్డున పడతారని, వారి కుటుంబాలు వీదిన పడే ప్రమాదం ఉందని అన్నారు. ఉన్న పళంగా వారిని తొలగిస్తే వారి జీవన పరిస్థితి ఏంటని ప్రభుత్వాన్ని గంటా నూకరాజు ప్రశ్నించారు. వైసిపి అధికారంలోకి వచ్చిన తరువాత రాష్ట్రంలో అన్ని వర్గాల ప్రజలు అంధకారంలో బ్రతుకుతున్నారని, ఇప్పుడు వివిధ రంగాల్లో పనిచేస్తున్న ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల సమయం వచ్చిందని ఎద్దేవా చేశారు. తొలగించిన వారిలో డేటా ఎంట్రీ ఆపరేటర్లు, టైపిస్టులు, జూనియర్ అసిస్టెంట్‌లు, క్లర్క్‌లు ఉన్నారని ఇప్పుడు వారు ఎక్కడకు వెళ్ళి పనిచేస్తారని నిలదీశారు. కొత్తగా ఉద్యోగాలు ఉండవు, ఉపాధి అవకాశాలు ఉండవు, బిసి, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీలకు సబ్సిడీ రుణాలు ఉండవు, కుల వృత్తుల వారిని ఆదుకోరు అసలు ఏమి చేద్దామని అనుకుంటున్నారో చెప్పాలని ముఖ్యమంత్రిని డిమాండ్ చేశారు. ఇదేనా పాలన తీరు అని ధ్వజమెత్తారు. ఉపాధి లేక, ఉద్యోగాలు లేక యువతను, సామాన్య ప్రజలను రోడ్డున పడేసి ఏమి సాధించాలని అడిగారు. ఏ ప్రభుత్వం అయినా ప్రజా సంక్షేమాన్ని కోరుకుంటాదని, ఇలాంటి చీకటి జీఓల ద్వారా ప్రజల నెత్తిన గుది బండలా చేస్తారని ఎవరూ కళలో కూడా ఊహించి ఉండరని అన్నారు. ఒక్క ఛాన్స్ అని అడిగి, అడ్డూ అదుపూ లేని హామీలిచ్చి చివరకు రాష్ట్ర ప్రజలకు చుక్కలు చూపిస్తున్నారని అన్నారు. వెంటనే ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల తొలగింపుపై తీసుకున్న నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని గంటా నూకరాజు ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల తరపున ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

## నాలుగు ఆటోలు, రెండు స్కూటీలు వేలం పాట

హుకుంపేట, డిసెంబర్ 8 ప్రభాతవార్త

మండలంలో గల స్థానిక పోలీస్ స్టేషన్ పరిధిలో నాలుగు ఆటోలు, రెండు స్కూటీలు వేలంపాట నిర్వహిస్తున్నట్లు స్థానిక సబ్ ఇన్‌స్పెక్టర్ సతీష్ పేర్కొన్నారు. అల్లూరి సీతారామరాజు జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు మండలంలో సారా కేసుల్లో పట్టుబడ్డ ఈ వాహనాలను ఈ నెల 13న ఉదయం 10 గం.కు స్థానిక పోలీస్ స్టేషన్ ఆవరణలో వేలం వేస్తున్నామని ఆశక్తి గల వారు స్థానిక పోలీస్ స్టేషన్‌లో 8గం.కు హాజరు కాగలరని కోరారు.

## ఈఎంఆర్ సంస్థ నందు ఉద్యోగావకాశాలు

హుకుంపేట, డిసెంబర్ 8 ప్రభాతవార్త

భారతదేశంలో అతిపెద్ద అంబులెన్స్ సర్వీస్ ప్రొవైడర్ ఆర్గనైజేషన్‌తో కలిసి పని చేయుటకు యువకులు ముందుకు రావాలని ప్రోగ్రాం మేనేజర్ శ్రీనువాసులు తెలిపారు. ఈ సంస్థకు అనుబంధ సంస్థ డా.వైఎస్ఆర్ సంచార పశు ఆరోగ్య సేవలో జోనల్ ఆపరేషన్ మేనేజర్ పోస్టులు ఖాళీగా ఉన్నాయని తెలిపారు. దీనిని అర్హతలు ఎంబీఏ, బీటెక్ చదివి ఉండాలని, ఆంధ్రప్రదేశ్‌లో ఎక్కడైన పని చేసేందుకు సిద్ధం కావాలని కోరారు. ఈ నెల 8నుంచి 16వ తేది వరకు విజయవాడ, విశాఖపట్నం ఆఫీస్‌లో ఇంటర్వ్యూలు జరుగుతాయని ఆసక్తిగల అభ్యర్థులు దరఖాస్తులు చేసుకోవాలని కోరారు. 8688518228 నెంబర్‌కి సంప్రదించాలని వారు పేర్కొన్నారు.

## వ్యాన్, బైక్ ఢీ.. ఇద్దరికి గాయాలు



ముంచంగిపుట్టు, డిసెంబర్ 8 ప్రభాతవార్త

ముంచంగిపుట్టు మండలం బంగారు మెట్ట పంచాయితీ కుజబంగి కూడలి వద్ద గురువారం ఉదయం వ్యాన్, బైక్ ఢీకొన్న ప్రమాదంలో ఇద్దరికి తీవ్ర గాయాలయ్యాయి. గాయాలైన వారు పెదబయలు మండలం జామిగూడ పంచాయితీ, గుంజివాడ గ్రామానికి చెందిన జర్సింగి భాస్కరరావు(26), జర్సింగి చంద్రమౌళి (30) వీరు వ్యక్తిగత పనుల నిమిత్తం గుంజివాడ నుండి కుజబంగి మీదుగా పెదబయలు వెళ్లేందుకు గురువారం ఉదయం బయలుదేరారు. ఈ క్రమంలో కుజబంగి కూడలి వద్దకు చేరుకునేసరికి కొత్తవలస నుండి ముంచంగిపుట్టు వైపు వస్తున్న వ్యాన్ ఒక్కసారిగా ద్విచక్ర వాహనానికి ఢీ కొట్టింది. దీంతో ద్విచక్ర వాహనం నుజ్జు నుజ్జు అయ్యాయి. బైక్‌పై ప్రయాణిస్తున్న ఇద్దరు చెల్లాచెదురుగా పడిపోయారు. చంద్రమౌళి అను వ్యక్తికి కాలు, మొహం భాగంలో తీవ్ర గాయాలు అవగా మరో వ్యక్తి భాస్కర్‌రావు మొహం భాగంలో పాటు శరీరంలో పలుచోట్ల స్వల్పంగా గాయాలయ్యాయి. దీంతో వెంటనే వ్యాన్‌కు సంబంధించిన వ్యక్తులు స్థానిక పిహెచ్‌సికి తరలించారు. విధుల్లో ఉన్న స్టాఫ్ నర్స్ లలిత, సిబ్బంది కె.వంశీ, లింగప్పలు వైద్య సేవలందించారు.

## ఫార్మాసిస్టుకు షోకాజ్ నోటీసులు

### ఆసుపత్రిలో కాలం చెల్లిన మందులను గుర్తించిన అధికారులు

యలమంచిలి, డిసెంబర్ 8 ప్రభాతవార్త

పట్టణ కమ్యూనిటీ హెల్త్ సెంటర్‌లో విధులు నిర్వహిస్తున్న ఫార్మాసిస్ట్‌కు ఉన్నతాధికారులు గురువారం నోటీసులు జారీ చేశారు. ఈ విషయమై ఆసుపత్రి ఇన్‌ఛార్జ్ డా.సురేఖని వివరణ కోరగా తాను మూడు రోజుల క్రితం ఇన్‌ఛార్జ్‌గా బాధ్యతలు స్వీకరించానని, రోజువారీ తనిఖీల్లో భాగంగా ఆసుపత్రిని పరిశీలిస్తుండగా స్టోర్ రూమ్‌లో మందుల పెట్టెలు ఉండటం గమనించి, వాటిని తనిఖీ చేయగా కాలం చెల్లినట్టు గుర్తించడంతో ఉన్నతాధికారులకి ఫిర్యాదు చేయడంతో అధికారులు వచ్చి మందుల వివరాలు సేకరించి ఆ గదికి తాళం వేసి వెళ్లిపోయారని దానితో పాటుగా అదే రోజు జిల్లా కలెక్టర్ తనిఖీ కూడా జరిగిందన్నారు. ఇదే విషయంపై ఉన్నతాధికారులు ఆదేశాల మేరకు ఫార్మాసిస్ట్ రవీంద్రనాథ్‌కి షోకాజ్ నోటీసులు జారీచేసామన్నారు.

## పెదబయలు తహశీల్దార్ మృతిపై సమగ్ర విచారణ జరిపించాలి



పాడేరు, డిసెంబర్8, ప్రభాతవార్త

పాడేరు ఐ.టి.డి.ఏ పి.ఓ. దుర్భాషలాడటంతో మనస్తాపం చెందిన పెదబయలు మండల తహశీల్దార్ ఓ.శ్రీనివాసరావు ఆత్మహత్య చేసుకున్నట్టు జరుగుతున్న విమర్శలపై సమగ్ర విచారణ నిర్వహించాలని, బాధ్యులు ఎంతటి వారైనా సరే కఠినంగా శిక్షించాలని గిరిజన సంఘం, గిరిజన సమాఖ్య రాష్ట్ర ప్రభుత్వానికి డిమాండ్ చేశారు. పెదబయలు మండల తహశీల్దార్ ఆత్మహత్యపై గిరిజన సంఘం, గిరిజన సమాఖ్య సంయుక్తంగా పాడేరు గిరిజన సంఘం కార్యాలయంలో నిర్వహించిన విలేఖర్ల సమావేశంలో గిరిజనసంఘం జాతీయ కార్యవర్గ సభ్యులు పి.అప్పలనర్స, గిరిజన సమాఖ్య జిల్లా సహాయ కార్యదర్శి కూడా రాధాకృష్ణ మాట్లాడుతూ సామాజికంగా లేదా వ్యక్తిగతంగా ఎదుర్కొనే రుగ్మతలపై స్వతంత్రంగా ఎదుర్కోవాలే తప్ప ఆత్మహత్య పరిష్కారం కాదని పేర్కొన్నారు. ఇటీవల పాడేరులో పి.ఓ నిర్వహించిన సమీక్ష సమావేశంలో జనవన్య శాశ్వత భూహక్కు సర్వే నిర్వహణ వివరణకు ఫలోగణితమైన పెదబయలు తహశీల్దార్ మనస్తాపం చెందే విధంగా దుర్భాషలాడినట్టు, మారుమూల గిరిజన ప్రాంతంలో కుటుంబాలను కాదనుకొని వేరే ప్రాంతంలో విధులు నిర్వహిస్తున్న అధికారులకు మనోధైర్యం కల్పించి సమర్థవంతమైన విధుల నిర్వహణకు తోడ్పాటు ఇవ్వవలసిన ఉన్నతాధికారులు వికృత చేష్టలతో ఉద్యోగులను భయభ్రాంతులకు గురిచేయడం సరైందికాదన్నారు. పి.ఓ రోణంకి గోపాల కృష్ణ రెవెన్యూ శాఖతోపాటు వివిధ శాఖల్లో ఉద్యోగస్తులపై వేధింపులకు గురిచేస్తున్నట్టు ఇప్పటికే విస్తృతమైన ప్రచారం జరుగుతుందన్నారు. పెదబయలు తహశీల్దార్ మృతిపై సమగ్ర విచారణ నిర్వహించి ఎంతటి వారైనా సరే కఠినంగా శిక్షించాలని, గిరిజన ప్రాంతంలో పలు శాఖల్లో విధులు నిర్వహిస్తున్న ఉద్యోగులకు మనోధైర్యం కల్పించేలా ప్రభుత్వ చర్య పూనుకోవాలని కోరుతున్నామన్నారు. మృతిచెందిన తహశీల్దార్ కుటుంబాన్ని ఆదుకోవాలని, మృతిపట్ల సంతాపం వ్యక్తం చేస్తున్నామన్నారు.

## విద్యార్థుల మరణాలపై నిరసన ర్యాలీ జయప్రదం చేయండి : ఎస్ఎఫ్ఐ



పాడేరు, డిసెంబర్8, ప్రభాతవార్త

అల్లూరి సీతారామరాజు జిల్లా పాడేరు మండలంలో జరిగిన ప్రత్యేక సమావేశంలో పాల్గొన్న ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ప్రభు మాట్లాడుతూ ఇటీవల కాలంలోనే దాదాపుగా ఐదుగురు విద్యార్థులు మృత్యువాతకు గురయ్యారనీ, ఈ నేపథ్యంలో సంబంధిత అధికారులు ఏమి చేస్తున్నారని గిరిజన విద్యార్థుల ప్రాణాలు అంటే లెక్క లేదంటూ డిమాండ్ చేశారు. ఈ మరణాలపై సమగ్ర విచారణ జరిపించాలని, గిరిజన విద్యా సంస్థలలో ఎక్కడ కూడా పూర్తిస్థాయి మెనూ ఇంప్లిమెంటేషన్ లేకపోవడంతోనే విద్యార్థులు అనారోగ్యం పాలవుతున్నారనీ, ఆ కారణంగానే పౌష్టికాహారం అందకపోవడంతో వసతి గృహాల్లో ఉండే విద్యార్థులు రక్తహీనతతో కూడా బాధపడుతున్నారని, అదే కాకుండా చర్మవ్యాధులతో బాధపడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సంవత్సరం కాలంలోనే ప్రభుత్వ డిగ్రీ జూనియర్ కళాశాలలో ఫీజులు ఆకాశాన్ని తాకాయాన్ని మండిపడ్డారు. గిరి విద్యార్థులకు చదువు ఎలా అందుతుందని, విద్యార్థులు ఆందోళన చెందుతున్న ఏ నాధుడు పట్టించుకునే సందర్భం కనిపించలేదనీ హెచ్చరించారు. ఈ డిమాండ్స్ ప్రభుత్వ అధికారులు పరిష్కారం చూపేంత వరకు ఉద్యమిస్తామని చెప్పారు. జిల్లా నాయకులు చిన్నారావు నరేష్ మచ్చ రాజు పాల్గొన్నారు.

## ఆధార్ అప్డేషన్ వేగవంతం చేయండి

### ఒక్కో డిజిటల్ అసిస్టెంట్‌కు రోజుకు 30 లక్ష్యంగా నిర్ధేంచిన కలెక్టర్



పాడేరు, డిసెంబర్ 8,ప్రభాతవార్త

ప్రతి డిజిటల్ సహాయకులు రోజుకి కనీసం 30 ఆధార్ కార్డులు పూర్తి చేయాలనీ, అప్డేషన్లు వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ ఆదేశించారు. గురువారం కలక్టరేట్ సమావేశమందిరంలో జిల్లాలోని డిజిటల్ అసిస్టెంట్లతో నిర్వహించిన సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో 73 ఆధార్ నమోదు కేంద్రాలున్నాయని, వారందరూ సచివాలయ సిబ్బంది ద్వారా ఒక సంవత్సరం లోపు పిల్లల వివరాలు తీసుకుని వారికి ఆధార్ చేయించాలన్నారు. ముఖ్యంగా 2010-2016 మధ్య ఆధార్ చేయించుకున్న వారికి తప్పనిసరిగా మ్యాండేటరీ బయోమెట్రిక్ చేయాలని ఆదేశించారు. అదేవిధంగా కొత్త ఆధార్ నమోదులు, డెమోగ్రఫి మార్పులు చిరునామా మార్పులు చేయాలన్నారు. అవసరమైతే మారుమూల గ్రామాలలో ప్రత్యేక శిబిరాలు ఏర్పాటు చేసి ఆధార్‌కు సంబంధించిన పనులు చేయాలన్నారు. సచివాలయ పరిధితో సంబంధం లేకుండా ఎవరికైనా ఆధార్ చేసి తీరాల్సిందేనని కలెక్టర్ స్పష్టం చేశారు. ఆధార్ తీసుకుని పది సంవత్సరాలు దాటిన వారిని గుర్తించి అప్డేట్ చేయాలని రానున్న ఎన్నికలలో ఆధార్ ఆధారిత ఎపిక్ కార్డులకు అవకాశం ఉంటుందని కలెక్టర్ వివరించారు. ఆధార్ నమోదులు, అప్డేషన్, బయోమెట్రిక్, మ్యాండేటరీ బయో మెట్రిక్, డెమోగ్రఫి, అప్డేషన్లు చేయటంలో సంబంధిత ఎంపిడిఓలు బాధ్యత వహించాలని ఆదేశించారు. ప్రోగ్రాం ఇంప్లిమెంటేషన్ అధికారి రాంగోపాల్, జిల్లాలోని డిజిటల్ సహాయకులు పాల్గొన్నారు.

## హౌస్ కీపింగ్ మేనేజర్, ఫుడ్ ఔట్లెట్ మేనేజర్ కోర్సులలో శిక్షణ

పాడేరు, డిసెంబర్ 8,ప్రభాతవార్త

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో ప్రతి పార్లమెంట్ నియోజకర్గస్థాయిలో ఒక స్కిల్ కాలేజ్ ప్రారంభం చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ సుమీత్ కుమార్ తెలిపారు. ఇందులో భాగంగా ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ, సీడప్ వారి సహకారంతో జిల్లాలోని అరకు పార్లమెంట్ నియోజకవర్గం పరిధిలో అరకువ్యాలీలో స్కిల్ కాలేజ్ యువజన శిక్షణ కేంద్రం ప్రారంబిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ స్కిల్ కాలేజ్‌లో హౌస్ కీపింగ్ మేనేజర్, ఫుడ్ ఔట్లెట్ మేనేజర్ కోర్సులలో శిక్షణ ఇవ్వనున్నారు. ఈ కోర్సుల్లో చేరడానికి ఏదైన డిగ్రీ పూర్తిచేసిన వారు అర్హులని చెప్పారు. ఈ స్కిల్ కాలేజ్‌లో ఉచిత శిక్షణతో పాటు ఉచిత వసతి, భోజన సదుపాయం కల్పించనున్నారు. శిక్షణ కాలం 5 నెలలు నుండి 6 నెలలు ఉంటుందని, శిక్షణ అనంతరం సర్టిఫికేట్ జారీ చేయటంతో పాటు ఉపాధి కల్పిస్తారని కలెక్టర్ వివరించారు. డిగ్రీ చదివిపై చదువులు చదవని వారు దీనిని సువర్ణావకాశంగా భావించి సద్వినియోగం చేసుకొని ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని కలెక్టర్ కోరారు. వివరాలకు 9014767230 నెంబర్లని సంప్రదించాలని సూచించారు.

## అగ్నిప్రమాద బాధితులను ఆదుకోవాలి



నక్కపల్లి, డిసెంబర్ 8 ప్రభాతవార్త

మండలంలోని చందనాడ గ్రామంలో అగ్ని ప్రమాదంలో సర్వం కోల్పోయిన దళితులను వెంటనే ప్రభుత్వం ఆదుకోవాలని సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎం.అప్పలరాజు డిమాండ్ చేశారు. గురువారం చందనాడ ఎస్సీ కాలనీలో అకస్మాత్తుగా మంటలు చెలరేగి కాతేటి యేసు, ఏడిద మన్నియ్య, కాతేటి చిన్న, కిల్లో రామలక్ష్మిలకు చెందిన రెండు కమ్మలు అగ్ని ప్రమాదానికి వ్యర్థమయ్యాయి. ఈ అగ్రి ప్రమాదంలో ఇంట్లో గల వంట పాత్రలు, బట్టలు, ఏడిద మన్నియ్యకి చెందిన 1 లక్షా 50 వేలు విలువ చేసే తాటి నార తీసే మిషన్, రూ.1 లక్ష విలువ చేసే తాటి నార కూడా కాలిపోవడం జరిగింది. మొత్తం రూ.7 లక్షలు విలువ చేసే ఆస్తి నష్టం సంభవించిందని, నక్కపల్లి అగ్ని మాపక సిబ్బంది చందనాడ చేరుకుని మంటలను అదుపు చేశారని లేకపోతే పెద్ద ప్రమాదం జరిగేదని అన్నారు. ఈ మేరకు బాధితులను సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎం.అప్పలరాజు పరామర్శించారు. జరిగిన అగ్నిప్రమాదం గురించి తహశీల్దార్‌కు విన్నవించగా బాధితులను అన్ని విధాలుగా ఆదుకుంటామని తహశీల్దార్ హామీ ఇచ్చారు. బాధితులను పరామర్శించిన వారిలో సీపీఎం మండల నాయకులు మైలపల్లి జాన్, నాయకులు పెదపూడి రమణ, ఏడిద మన్నియ్య, పెదపూడి విజయ్ తదితరులు పాల్గొన్నారు.

## అట్టహాసంగా స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ పోటీలు

### ఉమ్మడి జిల్లా స్థాయి హాకీ క్రీడాకారుల ఎంపిక



నక్కపల్లి, డిసెంబర్ 8 ప్రభాతవార్త

నక్కపల్లి ఉన్నత పాఠశాల క్రీడా మైదానంలో అనకాపల్లి, అల్లూరి, విశాఖపట్నం జిల్లాల స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ అండర్-14 బాల బాలికల హాకీ పోటీలు ఘనంగా నిర్వహించారు. మూడు జిల్లాల నుంచి 220 మంది క్రీడాకారులు పాల్గొన్నారని పీ.డీ. కుందూరు రాజు పరిచయం చేశారు. ఇన్‌చార్జ్ హెచ్.ఎం.అప్పారావు పర్యవేక్షణలో పీ.డీ.రాజు ఆధ్వర్యంలో పోటీలను మండల పరిషత్ ఉపాధ్యక్షులు వీసం నానాజీ, ఉప సర్పంచ్ వీసం రాజు, పాఠశాల కమిటీ చైర్మన్ కర్రి పద్మ, ఎస్‌జీఎఫ్ సెక్రటరీ ఆళ్ల శేఖర్, అసోసియేషన్ కార్యదర్శి కిరణ్ హాజరై పోటీలను గురువారం ప్రారంభించారు. వైస్.ఎం.పి.పి. వీసం నానాజీ మాట్లాడుతూ జిల్లాస్థాయి టోర్నమెంట్‌కు నక్కపల్లి వేదిక కావడం గర్వంగా ఉందని, నక్కపల్లి క్రీడలకు నిలయం అని, ఇక్కడ క్రీడా కారులంతా జాతీయ అంతర్జాతీయ స్థాయి పోటీలలో రాణించాలని గొప్ప ఉన్నత స్థానాలకు ఎదగాలని ఆకాంక్షించారు. ఉదయం నుంచి జరిగిన పోటీలలో నక్కపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల బాలురు టీమ్ మొదటి స్థానం కైవసం చేసుకోగా ద్వితీయ స్థానంలో యలమంచిలి సెయింట్ జోన్స్ నిలిచింది. బాలికల విభాగంలో మొదటి స్థానం నక్కపల్లి జట్టు కైవసం చేసుకోగా ద్వితీయ స్థానంలో యలమంచిలి జట్టు నిలిచింది. క్రీడలు ముగింపు కార్యక్రమానికి ప్రత్యేక అతిథులుగా నక్కపల్లి రిజిస్టర్ ఆఫీస్ రిజిస్ట్రార్ జిలాని బేగం గౌస్య, ఉప సర్పంచ్ వీసం రాజు హాజరై గెలుపొందిన జట్లుకు బహుమతులు అందించారు. నక్కపల్లి నుంచి రాష్ట్ర స్థాయికి ఎంపిక కాబడిన క్రీడాకారులను అభినందించారు. గొడుగుల బంగార్రాజు, కొల్లాటి నానాజీ, హాకీ క్లబ్ ఫౌండర్ బలిరెడ్డి సూరిబాబు, కార్యదర్శి తాతాజీ, కోచ్ రాంబాబు, రంజిత్, ఎస్‌జిఎఫ్ సెక్రటరీ ఆళ్ళ శేఖర్, రమేష్ నాయుడు, కిరణ్, సింహాచలం, కోచ్ దీక్షిత్, సాయిబాబు, ఉపాధ్యాయులు బాబూజీ, సత్యవతి, వ్యాయామ ఉపాధ్యాయులు, పాఠశాల తల్లిదండ్రులు కమిటీ వైస్ చైర్మన్ కొల్నాటి లోవకన్నబాబు పాల్గొన్నారు.

## పెదబయలు మండల తహశీల్దార్ శ్రీనివాస రావుది ఆత్మహత్య... హత్య?



పెదబయలు, డిసెంబర్ 8 ప్రభాతవార్త

అల్లూరి సీతారామరాజు జిల్లా పెదబయలు మండలం పెదబయలు తహశీల్దార్ శ్రీనివాసరావు గురువారం ఉదయం స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో తనకు కేటాయించిన గదిలో ఫ్యానుకు ఉరివేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డారు. సిబ్బంది అందించిన వివరాల ప్రకారం తహశీల్దార్ శ్రీనివాసరావు గదిలో ఫ్యానుకు ఉరి వేసుకుని వేలబడి ఉన్న మృతదేహాన్ని గమనించిన సిబ్బంది ముందుగా స్థానిక ఎస్సై మనోజ్ కుమార్‌కు సమాచారం అందించారు. ఎస్సై మనోజ్ కుమార్ ఆధ్వర్యంలో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. అనంతరం కుటుంబ సభ్యులకు సమాచారం ఇచ్చారు. తహశీల్దార్ శ్రీనివాసరావు మూడు నెలల క్రితం విజయనగరం జిల్లా నుండి పదవి ఉన్నత పొంది పెదబయలు మండల తహశీల్దార్‌గా విధులు నిర్వహిస్తున్నారని మృతదేహం వేలబడిన దిశలో చూస్తుంటే మృతుడు ఉరివేసుకున్నట్టు లేదని మృతదేహాన్ని వేలపెట్టినట్లు కనిపి స్తుండడంతో దీనిపై పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయని శ్రీనివాస్ ఉరివేసుకొని చనిపోయాడా లేదా ఎవరైనా చంపి ఫ్యానుకు వేలాడదీశారా? అన్న విషయం ప్రశ్నార్థకంగా ఉందని విధి నిర్వహణలోని భాగంగా మనస్థాపం చెందినట్లయితే అది జరిగి సుమారు వారం రోజులు అవుతుంది. అల్లూరి సీతారామరాజు జిల్లా కేంద్రమైన పాడేరులో శుక్రవారం స్థానిక ఐటీడీఏ పీవో గోపాలకృష్ణ నిర్వహించిన సమావేశానికి హాజరయ్యారని సమావేశంలో తహశీల్దార్‌ను అందరి ముందు స్థానిక ఐటీడీఏ పీవో అవమానపరిచినట్టు మాట్లాడరని ఈ విషయంపై రెండు రోజుల నుండి ఆయన మనస్థాపానికి గురైనట్లు స్థానిక రెవెన్యూ సిబ్బంది సమాచారం అందించారు. పని ఒత్తిడిలో అవమాన పడిన తహశీల్దార్ మనస్థాపానికి గురై ఉరి వేసుకొని ఉండొచ్చని రెవెన్యూ సిబ్బంది అనుమానం వ్యక్తం చేస్తుండడంతో ఈ విషయంపై క్షేత్రస్థాయిలో దర్యాప్తు నిర్వహించా లని వారి కుటుంబసభ్యులు పోలీసులను కోరారు.

## మాధవధార తదితర ప్రాంతాల్లో నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

మాధవధార, డిసెంబర్ 8 ప్రభాతవార్త

33/11కెవి ఎన్ఎస్‌టిఎల్ విద్యుత్ ఫీడర్లో మరమ్మత్తు పనులు నిర్వహిస్తున్న కారణంగా శుక్రవారం ఉదయం 9గం.నుంచి మధ్యాహ్నం 2గం.వరకు మాధవధార, కనకమహాలక్ష్మి టెంపుల్ రోడ్డు, శ్రీ శాంతి ల్యాండ్ మార్క్ ఏరియా, విజేత మార్ట్ ఏరియా, మాధవధార, అంబేద్కర్ కాలనీ, పొల్యూషన్ కంట్రోల్ బోర్డు ఏరియా, కనక దుర్గా ఫంక్షన్ హాల్ జంక్షన్, మాధవధార, గాయత్రి విద్యా రోడ్డు, జనతా గ్యారేజ్ జంక్షన్, గ్యాస్ గోదాం జంక్షన్, గాంధీనగర్, జర్నలిస్ట్ కాలనీ, అంబేద్కర్ కాలనీ, రామ్‌నగర్ కాలనీ, మహాత్మా కాలనీ పార్కు, వంశీ నగర్, జిఐఎస్ ఏరియా, వుడా అపార్ట్‌మెంట్స్, రైతు బజార్ ఏరియా, గంగా గోదావరి అపార్ట్‌మెంట్స్, అప్పయ్య నగర్ తదితర ప్రాంతాల్లో విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడుతుందని ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ బి.కె.నాయుడు తెలిపారు.

## రిసార్ట్స్ నిర్వాహకుల మధ్య జరిగిన ఘర్షణలో ఒకరికి గాయాలు



చింతపల్లి డిసెంబర్ 8 ప్రభాతవార్త

రిసార్ట్ నిర్వాహకుల మధ్య జరిగిన ఘర్షణలో ఒకరు గాయాలపాలై పోలీస్ స్టేషన్ వరకు వెళ్లిన సంఘటన మండలంలో చోటుచేసుకుంది. ప్రముఖ పర్యాటక కేంద్రం ఆంధ్రా-ఊటీ లంబసింగిలో రాయుడు, రెయిన్ బో రిసార్ట్‌ల నిర్వాహకుల మధ్య జరిగిన సంఘటనకు సంబంధించి రాయుడు రిసార్ట్ బాధితులు తెలిపిన వివరాల ప్రకారం రెయిన్ బో రిసార్ట్‌లో బుధవారం రాత్రి సమయంలో డిజె సౌండ్స్(శబ్దం) పెట్టి ఆ ప్రాంతానంతటిని హోరెత్తిస్తున్నారని దగ్గరలో ఉన్న రాయుడు రిసార్ట్ యజమాని రెయిన్ బో రిసార్ట్ యజమాని దగ్గరకు వెళ్లి డిజె సౌండ్స్(శబ్దం) వలన కొంతమంది పర్యాటకులు ఇబ్బంది పడుతున్నారని కొంచెం శబ్దం తగ్గించాలని సూచించి, తిరిగి తన రిసార్ట్‌కు చేరుకున్నార న్నారు. ఆగ్రహించిన రెయిన్ బో రిసార్ట్ యజమాని, సిబ్బంది, కొంతమంది దుండగులతో కలిసి రాయుడు రిసార్ట్ యజమాని, సిబ్బందిపై కత్తులు మారణాయుధాలతో దాడి చేశారు. ఈ దాడిలో కంకిపాటి శివప్రసాద్‌కు తీవ్ర గాయాలయ్యాయి. ఆ రాత్రికి రాత్రే ఈ ఘటనపై రాయుడు రిసార్ట్ సిబ్బంది చింతపల్లి పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. పోలీసులు ఆ రాత్రి వెళ్లి ఇరు వర్గాలను గురువారం ఉదయం స్టేషన్‌కి రమ్మని ఆదేశించారు. రెయిన్ బో రిసార్ట్ వారు గురువారం ఉదయం మరల రాయుడు రిసార్ట్ సిబ్బందిపై దాడి చేశారని బాధితులు బొబ్బిలి కామేశ్వరరావు, వనుము సాయి, బోనంగి విజయ్, బొబ్బిలి చిన్నారి, వంతల రాజామణి తెలి పారు. దాడికి పాల్పడిన దుండగులపై కేసు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని వారు కోరారు.

## విద్యార్థులకు అభినందన



చింతపల్లి డిసెంబర్ 8 ప్రభాతవార్త

చింతపల్లి పరిసర ప్రాంతాల్లో వివిధ కళాశాలలో చదువును అభ్యసిస్తూ ఎన్‌సిసి కోర్సులో చేరి, మంచి నడవడక కలిగిన విద్యార్థులకు 2(ఎ) సిటిఆర్ ఎన్‌సిసి కమాండింగ్ అధికారి, చింతపల్లి ఎఎస్‌పి ప్రతాప్ శివ కిషోర్ అభినందించారు. వీరికి ఎన్‌సిసి సర్టిఫికేట్ అందజేశారు. చింతపల్లిలో ఉన్న కళాశాలలలో ఎన్‌సిసి కోర్సును ప్రవేశపెట్టి రాబోయే విద్యార్థులకు ఎన్‌సిసి యొక్క గొప్పతనాన్ని, అవగాహనను కల్పించాలని ఎఎస్‌పి కమాండెంట్‌ను కోరారు.

## అవంతి చొరవతో అభివృద్ధి పనులు వేగవంతం



భీమునిపట్నం, డిసెంబర్ 8, ప్రభాతవార్త

గత నెలలో మాజీ మంత్రి భీమిలి శాసన సభ్యులు అవంతి శ్రీనివాసరావు గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం ద్వారా రెండో వార్డు సంతపేట ఆదర్శనగర్‌లో పర్యటించారు. ఈ సందర్భంగా ఆదర్శనగర్ ప్రజలు కొన్ని సమ స్యలను అవంతి శ్రీనివాసరావు దృష్టికి తీసు కొని రాగా స్థానిక ప్రజల అభ్యర్థన మేరకు సమస్యను వెంటనే పరిష్కరించాలని అవంతి అధికా రులను ఆదేశించారు. గురువారం అవంతి ఆదేశాల మేరకు జీవీఎంసీ 2వ వార్డు ఆదర్శనగర్ మెయిన్ రోడ్డులో కాలువలు రోడ్లు పనులు ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా ఈ రోజు ప్రారంభించిన పనులను రెండో వార్డ్ ఇన్‌చార్జ్ శిల్లా కరుణాకర్ రెడ్డి పరిశీలించారు. తమ సమస్యను విని, నేనున్నానంటూ భరోసానిచ్చి సమస్యను వెంటనే పరిష్కరించిన స్థానిక శాసన సభ్యులు అవంతి శ్రీనివాసరావుకి ఆదర్శనగర్ ప్రజలు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్ర మంలో వార్డు సెక్రటరీలి చిప్పాడ వెంకటేష్, వర్కింగ్ ప్రెసిడెంట్ శిల్లా వంశీ రెడ్డి, సీనియర్ నాయకులు పట్నాల రాము, సత్యనారాయణ స్వామి ఆలయ చైర్మన్ సరగడ నాగిరెడ్డి, చల్ల సూర్యనారాయణ, సిరపు నర్సింగ్, గుజ్జు రాము, జీరు పద్మ, మద్ధి లక్ష్మి పాల్గొన్నారు.

## ఉన్నత భారత్ అభియాన్ బృందం గొట్టిపల్లి సందర్శన



ఆనందపురం డిసెంబర్ 9 ప్రభాతవార్త

ఆంధ్ర విశ్వ కళాపరిషత్ ఆధ్వర్యంలో ఉన్నత భారత్ అభియాన్ రీజినల్ కార్యాలయం సిబ్బంది గొట్టిపల్లి గ్రామాన్ని సందర్శించారు. ఆంధ్ర విశ్వ విద్యాలయం పార్టిసిపెంట్ ఇనిస్ట్యూట్ ఐఏఎస్‌సి బృందం గ్రామీణ సర్వే నిర్వహించారు. గ్రామీణ ప్రాంతాలలో మౌళిక సదుపాయాలు సమస్యలను గుర్తించి భారత్ అభియాన్ నివేదిక పంపించనున్నట్లు తెలిపారు. మండలంలోని ఐదు గ్రామాలను దత్తత తీసుకున్నట్లు తెలిపారు. బాకురుపాలెం, గొట్టిపల్లి, గోరింట, గంగసాని అగ్రహారం, భీమన్నదొరపాలెం తదితర గ్రామాలను దత్తత తీసుకొని ఈ గ్రామాలలో సర్వే నిర్వహించి సమస్యలపై ఉన్నత భారత్ అభియాన్‌కు పంపించినట్లు తెలిపారు. గొట్టిపల్లిలో ఇంటింట సర్వే నిర్వహించి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. పంచాయితీ కార్యదర్శి సురేష్ మాట్లాడుతూ గొట్టిపల్లి గ్రామంలో మంచినీటి సమస్య, డ్రైనేజీ సమస్య ఉన్నదని సర్వే బృందానికి తెలియపరిచారు. యూబిఏ సమన్వయకర్తలు డాక్టర్ సోనీ హవీలా, పావని కళాశాల లైబ్రేరియన్ యర్రాజి రెడ్డి, విద్యార్థులు పాల్గొన్నారు.

## నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

ఆనందపురం డిసెంబర్ 8 ప్రభాతవార్త

ఆనందపురం, మండలంలో బోయపాలెం, గంభీరం, ఏపీఐఐసీ ప్రాంతాలకు ఉదయం 9 నుండి మధ్యాహ్నం 3గం.ల వరకు విద్యుత్తు సరఫరాకు అంతరాయం కలుగుతుందనీ విద్యుత్ శాఖ ఏఈ బి.సురేష్ కుమార్ తెలిపారు. ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, పోలాకి శ్రీనివాసరావు ఆదేశాల మేరకు విద్యుత్‌లైన్‌లో మరమ్మతులు దృష్ట్యా ఆయా గ్రామ పరిధిలో పారిశ్రామిక, గృహ, వ్యవసాయ వినియోగదారులకు విద్యుత్ అంతరాయం ఏర్పడుతుందన్నారు.

## పోషకాహార అవగాహన ప్రచార కార్యక్రమం



భీమునిపట్నం, డిసెంబర్ 8, ప్రభాతవార్త

భీమిలి మండలం చిప్పాడ జడ్పీహెచ్ పాఠశాలలో అవంతి ఇన్ డిగ్రీ ఆఫ్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజీ వారిచే నిర్వహించబడిన పోష కాహార అవగాహన ప్రచార కార్యక్రమంలో డైరెక్టర్ ఏ.చంద్రశేఖర్ పిల్లలకు పౌష్టికాహారం ప్రాముఖ్యతపై విస్తృతమైన ప్రసంగం చేశారు. జడ్పీహెచ్ హై స్కూల్ హెడ్ మాస్టర్ అప్పారావు పాల్గొన్నారు. పిల్లలు ఆరోగ్యంగా, బలంగా ఉండటానికి సరైన పోషకాలు అవసరమని పోషకాహారం ఆరోగ్యకరమైన ఆహారపువాట్లు, పౌల్ట్రీ, బీన్స్, సీఫుడ్ వంటి ఆహార పదార్థాలను తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పినాకిల్ హాస్పిటల్ నుండి డాక్టర్ ఫరిద సుల్తానా (న్యుట్రిషన్) వెచ్చేసారు. పోషక విలువలను గురంచి వాటి విధానాలను గురంచి వివరించారు. ఈ కార్యక్రమాన్ని ఎన్ఎస్ఎస్ ద్వారా నిర్వ హించారు. షరీఫ్, అధ్యాపకులు పాల్గొన్నారు.

## ముగియనున్న అజూనీ బయోటెక్ రైట్స్ ఇష్యూ

విశాఖపట్నం, డిసెంబర్ 8 ప్రభాతవార్త

జంతు ఆరోగ్య సంరక్షణ పరిష్కారాలు, జంతువుల దాణా సప్లిమెంట్లలో ప్రముఖ సంస్థలలో ఒకటైన అజూనీ బయోటెక్ లిమిటెడ్ (ఎన్ఎస్ఇ ఆజూని) 2022 డిసెంబర్ 7న రూ.29.01 కోట్ల రైట్స్ ఇష్యూను తెరచింది. ఇష్యూ ద్వారా సమీకరించిన నిధులు వర్కింగ్ క్యాపిటల్ అవసరాలను తీర్చడానికి, కంపెనీ విస్తరణ ప్రణాళికలకు నిధులు సమకూర్చడానికి, కొత్త ప్రాంతాల్లోకి ప్రవేశించడానికి, సాధారణ కార్పొరేట్ ప్రయోజనాల కోసం ఉపయోగిస్తారు. రైట్స్ ఇష్యూ డిసెంబర్ 15, 2022న ముగుస్తుందని అజూనీ బయోటెక్ లిమిటెడ్ చైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ జుఫ్రోత్ సింగ్ తెలిపారు.

## పంచాయితీ కార్యదర్శులకు శిక్షణ కార్యక్రమం

జి.మాడుగుల, డిసెంబర్ 8 ప్రభాతవార్త



మాడుగుల మండలంలో మండల సమావేశ మందిరంలో గ్రామ పంచాయితీ అభివృధి ప్రణాళిక 2023-24 తయారు చేయుటకు సర్పంచులు, ఎంపీటీసీలకు, పంచాయితీ కార్యదర్శులకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎంపిడిఓ జి.మాడుగుల, ఏఈఈ ఆర్‌డబ్ల్యుఎస్ జి.మాడుగుల, సెక్రెటరీలు చిన్నం నాయుడు, సతీష్‌లు శిక్షకులుగా వ్యవహరించారు. ముందుగా జీపీడిపి ప్రణాళిక పుస్తకాన్ని ఎంపిడిఓ విడుదల చేశారు.



## నేడు విశాఖకు రానున్న వై.వి.సుబ్బారెడ్డి

అల్లిపురం, డిసెంబర్ 8, ప్రభాతవార్త

విశాఖపట్నం, అనకాపల్లి, విజయనగరం జిల్లాల ఇంచార్జ్, టీటీడీ చైర్మన్ వై.వి.సుబ్బారెడ్డి శుక్రవారం ఉదయం రైల్వేస్టేషన్ కు 5.15గంటలకు చేరుకుంటారు అని దయచేసి ఎవరూ శాలువాలు తీసుకురావద్దు అని తెలిపారు. నాయకులకు, కార్యకర్తలకు సమాచారం కొరకు తెలియజేయడమైనది. విశాఖపట్నం జిల్లా పార్టీ అధ్యక్షులు పంచకర్ల రమేష్‌బాబు ఒక ప్రకటనలో తెలిపారు.




జన్మదిన వేడుకలు సందర్భంగా శుభాకాంక్షలు తెలియజేసిన పోతు సత్యనారాయణ, డి జి రాజు పి రామకృష్ణ తదితరులు - అల్లిపురం, ప్రభాతవార్త



# దూసుకొస్తున్న 'మాండూస్'

**తుఫాన్‌గా మారిన తీవ్ర వాయుగుండం-తుఫాన్ ప్రభావంతో చెన్నై విమానాశ్రయం నుంచి పలు విమాన సర్వీసులు రద్దు.. దారి మళ్ళిన 11 సర్వీసులు-ఏపీ అంతటా భారీ నుంచి అతిభారీ వర్షాలు -అందుబాటులో 5 ఎన్టీఆర్ఎఫ్, 4 ఎస్డీఆర్ఎఫ్ బృందాలు**



ప్రభాతవార్త, విశాఖపట్నం

నైరుతి బంగాళాఖాతంలో ఏర్పడిన తీ వ్ర వాయుగుండం తుఫానుగా మారింది. ఈ తుఫానుకు మాండూస్‌గా నామకరణం చేశారు. ప్రస్తుతం తుఫాన్ గంటకు 12 కిలోమీటర్ల వేగంతో పశ్చిమ వాయువ్య దిశగా తమిళనాడు వైపుగా దూసుకువస్తోంది. కారైకాల్‌కు తూర్పు ఆగ్నేయంగా 530 కిలోమీటర్లు, చెన్నైకి 620 కిలోమీటర్ల దూరంలోకేంద్రీకృతమైది. శుక్రవారం అర్ధరాత్రి పుదుచ్చేరి-శ్రీహరికోట మధ్య తీరం దాటే సమయంలో 65-85 కిలోమీటర్ల వేగంతో బలమైన ఈదురుగాలులు వచ్చే అవకాశం ఉందని పేర్కొంది. తుఫాన్ ప్రభావంతో దక్షిణ కోస్తాలో భారీ వర్షాలు కురుస్తాయని, ప్రకాశం, నెల్లూరు, తిరుపతి జిల్లాలో అక్కడక్కడ అతిభారీ వర్షాలు కురుస్తాయని వాతావరణశాఖ తెలిపింది. రాయలసీమలోని చిత్తూరు, అన్నమయ్య, వైయస్సార్ జిల్లాల్లో అక్కడక్కడ భారీ నుంచి అతిభారీ వర్షాలు కురుస్తాయని పలు చోట్ల తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని అధికారులు తెలిపారు భారీ వర్షాలు కురిసే అవకాశాలున్నాయన్న హెచ్చరికల నేపథ్యంలో ఐదు ఎన్డీఆర్ఎఫ్, నాలుగు ఎస్డీఆర్ఎఫ్ బృందాలను మోహరించారు. భారీ వర్షాల నేపథ్యంలో మత్స్యకారులు మిగతా11లో

## ఉక్కు కర్మాగారంలో రికార్డుల హోరు



అల్లిపురం, డిసెంబర్ 8, ప్రభాతవార్త

రాణించాలనే అభిరుచితో, దృఢ సంకల్పంతో విశాఖ స్టీల్‌ప్లాంట్ సిబ్బంది సమిష్టి కృషితో బ్లాస్ట్ ఫర్నేస్ 1, 2 నుంచి రెండు ఫర్నేస్‌లు కలిసి 2022 డిసెంబర్ 7న ఒక్క రోజులో 15,700 టన్నుల హాట్ మెటల్ ఉత్పత్తిని సాధించడం ద్వారా మరో రికార్డును సృష్టించింది. డిసెంబర్ 7న మిగతా11లో

### ఏపీలో మొదలైన ఎన్నికల వేడి

# నేతలకు 'జగన్' దిశా నిర్దేశం!

**175 నియోజకవర్గాల వైసీపీ నేతలతో జరిగిన కీలక సమావేశంలో సీఎం స్పష్టత**

**-క్షేత్ర స్థాయి నుంచే పార్టీ పటిష్టతకు పలు నిర్ణయాలు-త్వరలోనే వాటిని అమలు చేయాలని ఆదేశం**





ప్రభాతవార్త, విశాఖపట్నం

ఏపీలో ఎన్నికల వేడి మొదలైంది. ప్రతి పక్ష పార్టీలు దూకుడు పెంచినట్టు కనిపిస్తుండగా అధికార పార్టీ సైతం స్పీడ్ పెంచింది. నిన్న జయహో బీసీ కార్యక్రమం నిర్వహించడంతోపాటు గురువారం తాడేపల్లిలోని సీఎం క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యేలు, పార్టీ నియోజకవర్గం ఇన్‌చార్జ్‌లు, పరిశీలకులు, పార్టీ అధ్యక్షులు, ప్రాంతీయ సమన్వయకర్తలతో సీఎం జగన్మోహన్‌రెడ్డి సమావేశమయ్యారు. రాష్ట్రంలోని 175 కి 175 సీట్లలో గెలుపు లక్ష్యంగా కీలక నిర్ణయాలను బహిర్గతం చేశారు. క్షేత్ర స్థాయి నుంచి పార్టీ పటిష్టం చేసేందుకు అనుసరించే అంశాలను దిశానిర్దేశం చేశారు. 50 కుటుంబాలను మ్యాపింగ్ చేస్తూ.. ఇద్దరు గృహ సారధులుగా పార్టీ ప్రతినిధులను నియామకం చేయడంతో పాటు ఒక సచివాలయానికి ముగ్గురు కన్వీనర్లను నియామకం చేయడం ద్వారా... క్షేత్ర స్థాయిలో పార్టీ బలోపేతం చేసేందుకు పలు సూచనలు చేశారు. సీఎం జగన్మోహన్‌రెడ్డి ఇటీవల అన్ని అన్నియోజకవర్గాల పరిశీలకులను ఇప్పటికే నియామకం చేశారు. ఎమ్మెల్యేల పనితీరు, కిందస్థాయి కార్యకర్తల అభిప్రాయాలను పరిశీలకుల ద్వారా సమాచారాన్ని సేకరించారు. తద్వారా క్షేత్రస్థాయి స్థితిగతులపై అధ్యయనం చేస్తూ.. క్షేత్ర స్థాయిలోనే పార్టీ పటిష్టానికి పలు సూచనలు అందిస్తూ... కీలక ప్రకటనల సైతం చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా 5.2 లక్షల మంది పార్టీ కార్యకర్తలను గృహసారథులుగా నియామకం చేయాలని... ఆ నియామకాలను ఎమ్మెల్యేలు, ఇన్‌చార్జ్‌లే చేయాలని సీఎం జగన్మోహన్‌రెడ్డి స్పష్టంచేశారు. ఎన్నికలు ఎప్పుడొచ్చినా .. ఆ ఎన్నికలను ఎదుర్కొనేందుకు సిద్ధంగా వుండేడం కాదు... రాష్ట్రంలోని అన్ని స్థానాల్లోనూ వైసీపీ జెండా ఎగరాల్సిందేనని సీఎం జగన్మోహన్‌రెడ్డి స్పష్టంచేశారు.

**సై అంటున్న విపక్షాలు కూడా**

ఎన్నికలు ఎప్పుడొచ్చినా సిద్ధమేనంటూ ప్రతిపక్ష నేత చంద్రబాబు సైతం డిక్లేర్ చేశారు. ఇదేం కర్మ కార్యక్రమం అంటూ ప్రజల్లోకి వెళ్తున్నారు. వచ్చే జనవరి 27 నుంచి నారా లోకేష్ సైతం పాదయాత్రకు సిద్ధమవుతున్నారు. ఇక జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్..ఎన్నికల సమరానికి వరాహి రెడీ అంటూ తన బస్సు యాత్రకు సంబంధించిన ట్వీట్‌తో మరింత హీట్ పెంచారు. ఈ క్రమంలోనే అధికార వైసీపీ మరింత జోష్ పెంచుతోంది. ఇందులో భాగంగానే జిల్లా అధ్యక్షులు, అబ్జర్వర్లతో మిగతా11లో

### ఒకేరోజు మూడు పండుగలు

# పోటెత్తిన భక్తజనసంద్రం

**మార్గశిర మూడో గురువారం కనకమహాలక్ష్మీ అమ్మవారి ఆలయానికి పోటెత్తిన భక్తులు**

**-మేరీమాత గుడికి బారులు తీరిన భక్తజనం**

**-ఇసుకకొండపై పౌర్ణమి వ్రతాలతో కిక్కిరిసిన సత్యనారాయణస్వామి ఆలయం**



కొండగుడిలో



కనకమహాలక్ష్మీ అమ్మవారి ఆలయంలో

(ప్రభాతవార్త-విశాఖపట్నం)

విశాఖ వన్‌టౌన్ ప్రాంతంలో భక్తులు పోటెత్తారు. ఆ ప్రాంతమంతా భక్తజనసంద్రమైంది. ఎవిఎన్ కాలేజీ డౌన్ జంక్షన్ ప్రాంతం మిగతా11లో

### లెట్ ఈట్ గో జిమ్ అండ్ ఏరోబిక్స్

## నూతన వ్యాపార సంస్థను ప్రారంభించిన కాయల సూరారెడ్డి






అల్లిపురం, డిసెంబర్ 8,ప్రభాతవార్త

విశాఖపట్నంలో సీతమ్మదార వద్ద లెటిఈట్ గో జిమ్ అండ్ ఏరోబిక్స్ నూతన వ్యాపార సంస్థ ప్రారంభించారు. ఈకార్యక్రమానికి ముఖ్య అతిధిగా కెవిఆర్ ఎస్టేట్స్ (గ్రూప్స్) మేనేజింగ్ పార్టనర్ కాయల సూరారెడ్డి పాల్గొని ఆయన చేతుల మీదుగా ఘనం గా ప్రారంభించారు. ఈ సందర్భంగా కాయల సూరారెడ్డి మాట్లాడుతూ అత్యాదునిక మిషనరీ మరియు ఆహ్లాదకరమైన అందరికి అందుబాటులో విశాఖ సీతమ్మధార సమీపంలో స్త్రీలు పురుషులకు అందుబాటులో ఆధునిక ఇంత సరికొత్త మిషనరీతో ఇక్కడ మొదలుపెట్టడం చాలా ఆనందనీయంగా ఉందన్నారు.

## పెద్దాయనకు అండగా దేవన్‌రెడ్డి....

**అపన్న హాస్తం అందించిన దేవన్‌రెడ్డి**



గాజువాక, డిసెంబర్ 8, ప్రభాతవార్త

ఆపద అంటు తన దగ్గరకు వచ్చేవాళ్ళు కు నేను ఉన్నాను అంటూ ఆపన్న హస్తం అందిస్తు అందరి కు అండగా నిలిచే వ్యక్తి గాజువాక ఎమ్మెల్యే నాగిరెడ్డి తనయుడు వైసీపీ గాజువాక ప్రాంతానికి చెందిన ఓ పెద్దయన తన ఆరోగ్య పరిస్థితి బాగోలేదు అంటూ సాయ మ oదించమని గాజువాక వైఎస్ఆర్‌సీపీ ఇంచార్జి తిప్పల దేవన్‌రెడ్డి ని మిగతా11లో

## రైతుబజార్ల సిబ్బందికి గుడ్‌న్యూస్

**-భారీగా జీతాల పెంపు**

విశాఖపట్నం, డిసెంబర్ 8, ప్రభాతవార్త

రైతుబజార్ల సిబ్బందికి వేతనాలను పెంచుతూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీచేసింది. ప్రస్తుతం ఇస్తున్న జీతాలను 23 శాతం పెంచింది. విశాఖపట్నం, విజయవాడ, గుంటూరు నగరాల్లోని రైతుబజార్ల ఎస్టేట్ ఆఫీసర్లకు రూ.21 వేల నుంచి రూ.26 వేలకు, సూపర్‌వైజర్లకు రూ.15 వేల నుంచి రూ.18,500కు వేతనాలు మిగిలిన కార్పొరేషన్లు, పట్టణాలు, ఇతర ప్రాంతాల్లోని రైతు బజార్లలో ఎస్టేట్ ఆఫీసర్లకు రూ.19,500 నుంచి రూ.24 వేలకు, సూపర్‌వైజర్లకు రూ. 12 వేల నుంచి రూ.15 వేలకు పెరగను న్నాయి. ప్రాంతాలతో సంబంధం లేకుండా సెక్యూరిటీ గార్డుల వేతనం రూ.12 వేల నుంచి రూ.15 వేలకు పెంచుతూ ప్రభుత్వం ఉత్త ర్వులు జారీచేసింది. ఈ పెంపును డిసెంబర్ అమలులోకి తీసుకొచ్చేందుకు కసరత్తు చేస్తున్నారు.

## మంత్రి దాడిశెట్టి రాజా దృష్టికి పలు సమస్యలు పరిష్కారానికి హామీ



నక్కపల్లి, డిసెంబర్ 8 ప్రభాతవార్త

రాష్ట్ర రోడ్డు భవనాల శాఖామాత్యుల దాడిశెట్టి రాజా దృష్టికి పాయకరావుపేట నియోజకవర్గంలోని పలు సమస్యలను ఆ పార్టీ శ్రేణులు తీసుకొచ్చారు. గురువారం ఎస్.రాయవరం మండలంల ద్వారపూడిలోని సీనియర్ వైకాపా నాయకులు పోలిశెట్టి పెద ఈశ్వరరావు ఇంట్లో జరిగే ఒక శుభకార్యక్రమానికి మిగతా11లో

## కనకమహాలక్ష్మీ అమ్మవారికి ఘనంగా పూజ నిర్వహించిన ముత్యాల సూర్యకుమారి



అనకాపల్లి, డిసెంబర్ 8, ప్రభాతవార్త

మార్గశిర మాసంలో ఎంతో పేరుగాంచిన భక్తులకు కల్పవల్లిగా సిరసంపదలతోఎప్పుడు నిండు నూరేళ్ళతో ఉండాలని అనకాపల్లి నియోజకవర్గం కసింకోట మండలం కసింకోట గ్రామం మిగతా11లో

## జగన్‌రెడ్డి పాలనలో బీసీలు బ్రతుకులు బుగ్గిపాలు



-జిల్లా అధ్యక్షులు బుద్ధ నాగజగదీష్

వార్త 11లో

## విజయవాడలో సిఎంఆర్ షాపింగ్ మాల్ ఘనంగా ప్రారంభం








11లో

## ఘనంగా కెకె రాజు పుట్టిన రోజు వేడుకలు










11లో

## ఆక్వా రైతులను ఆదుకోండి

**రాజ్యసభలో ప్రభుత్వానికి విజయసాయిరెడ్డి విజ్ఞప్తి**



విశాఖపట్నం, డిసెంబర్ 8 ప్రభాతవార్త

వ్యవసాయ రంగం మాదిరిగానే ఆక్వా ఉత్పాదనలకు కనీస మద్ధతు ధర, ఇన్‌పుట్ సబ్సిడీ కల్పించి ఆక్వా రైతులను ఆదుకోవాలని వైఎస్సార్‌సీపీ సభ్యులు వి.విజయసాయి రెడ్డి ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఆక్వా ఉత్పాదన నిల్వలు వృధా కాకుండా స్టోరేజీ సౌకర్యాలను మరింతగా మెరుగుపరిచేందుకు చర్యలు తీసుకోవాలని రాజ్యసభలో గురువారం ప్రత్యేక ప్రస్తావన ద్వారా ఆయన ప్రభుత్వాన్ని కోరారు. ఈ సందర్భంగా దేశంలో ఆక్వా రైతాంగం ఎదుర్కొంటున్న సంకుచిత పరిస్థితులను ఆయన వివరించారు. ప్రపంచ ఆక్వా కల్చర్ రంగంలో ఏటా 7 బిలియన్ డాలర్ల ఎగుమతులతో భారత్ రెండో స్థానంలో ఉంది. దేశంలో దాదాపు మూడు కోట్ల మంది పేదలకు జీవనాధారం కల్పిస్తున్న రంగంగా ఆక్వా కల్చర్ పరిశ్రమ ప్రాధాన్యతను సంతరించుకుంది. అయితే దురదృష్టవశాత్తు మిగతా11లో

## నూకంబిక అమ్మవారిని దర్శించికున్న మంత్రి అమర్నాథ్

అనకాపల్లి, ప్రభాతవార్త

అనకాపల్లి ఇలవేల్పు శ్రీ నూకాంబిక అమ్మవారి ని రాష్ట్ర పరిశ్రమల శాఖమంత్రి గుడివాడ అమర్నాథ్ గురువారం దర్శించుకున్నారు. మంత్రి అమర్నాథ్ ను అలయ అధికారులు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. అమ్మవారికి మంత్రి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. అమ్మవారికి మంత్రి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం తీర్ధప్రసాదాలు స్వీకరించారు. ఈ సందర్భంగాఆలయ అధికారులు తదితరులతో మంత్రి అమర్నాథ్ కాసేపు ముచ్చటించారు. ఈకార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి దంతుతూరి దిలీప్‌కుమార్ జిల్లా వైస్ చైర్‌పర్సన్ బిశెట్టి వరాహ సత్యవతి పట్టణ పార్టీ అధ్యక్షుడు మందపాటి జానికరామరాజు దాడి జైవీర్ కొణతాల భాస్కర్ రాష్ట్ర గడర కార్పొరేషన్ డైరెక్టర్ బొడ్డేడ శివ, జిల్లా అధికారి ప్రతినిధి మళ్ళ బుల్లిబాబు, అనకాపల్లి ఎంపీపీ గొర్లి సూరిబాబు రాష్ట్ర యువజన విభాగ కార్యదర్శి పకలారవి, కొణతాల మురళీకృష్ణ 83వ వార్డు ఇంచార్జి జాజుల రమేష్ కసింకోట ఎంపీపీ కలగా లక్ష్మి మిగతా11లో

## ఫ్యామిలీ డాక్టర్ కాన్సెప్టు క్లినిక్ ద్వారా వైద్యసేవలు

పాయకరావుపేట, డిసెంబర్ 8 ప్రభాతవార్త



పాయకరావుపేట సచివాలయం-1పరిధి పండిపురం వద్ద ఫ్యామిలీడాక్టర్ కాన్సెప్టు క్లినిక్ ద్వారా గురువారంవైద్యాధికారులు అవసరార్థులకు వైద్యసేవలు అందజేసారు. పట్టణపిహెచ్‌సి వైద్యాధికారి పద్మప్రియ, 104వైద్యాధికారి రత్నశేఖర్ వైద్యసేవలు అందించారు. బిపి, షుగర్ తదితర పరీక్షలతో పాటుగాగర్భిణీమహిళలకు అలాగే దీర్ఘకాలిక వ్యాధిగ్రస్తులకు కూడా పరీక్షలు నిర్వహించి తగిన సూచనలు సలహాలు ఇచ్చారు. మందులు అందజేసారు. నిర్వహించిన క్లినిక్‌ద్వారా సుమారు 62మంది అవసరార్థులు వైద్యసేవలు వినియోగించుకున్నారు. పిహెచ్‌సి ఇవోవెంకటరమణ, ఏఎన్ఎం భారతి, ఎంఎల్‌హెచ్‌పి శ్రీదేవి, 104డిఇవో దిశలక్ష్మి, డ్రైవర్‌రాజు, ఆశాలు సమయంమంతుల నాగమణి, వెంకటలక్ష్మి, వాలంట్రీలు ధరణి, సాయి తదితరులు ఉన్నారు.

## యంగ్‌లీడర్స్ సబల సభ్యుల సేవలు అభినందనీయం

పాయకరావుపేటరూరల్, డిసెంబర్ 8 ప్రభాతవార్త



పోలియో, క్యాన్సర్‌నివారణ, మహిళాసాధికారిత, పర్యావరణరక్షణ, సర్వసమానత్వం రోటరీలక్ష్యాలుగా చెప్పే రోటరీమహిళాక్లబ్‌సభ్యులు రోటేరియన్లు శివ జాల, సుచిత్ర, క్రీశ తెలిపారు.పోలియోనివారణకై అవగాహన కల్పిస్తూ చేపట్టిన ఇంఫాక్టు యాత్రలో భాగంగా వీరు శ్రీప్రకాష్‌విద్యాసంస్థల అనుభందసంస్థ స్పెసెస్ డిగ్రీకళాశాలలో యంగ్‌లీడర్సు అలాగే సబల సభ్యులతో ముచ్చటించారు. పోలియోనివారణకై టార్చ్‌ను రోటరీఅంతర్జాతీయఅధ్యక్షురాలు జెన్నీ ఫర్‌జోన్సు విశాఖ ట్యాంల్లో జరగనున్న సమావేశంలో అందజేస్తామని తెలిపారు. కాశ్మీరునుండి కన్యా కుమారి వరకూ పోలియోనివారణకు అవగాహన కల్పిస్తూ తీసుకువచ్చిన టార్చ్‌ను స్థానిక రోటరీసభ్యులకు యంగ్‌లీడర్సు,సబల సభ్యులకు అందించి పోలియోనివారణకు కృషిచేస్తామని చెప్పారు. పోలియో నివారణకైసభ్యులు ఇప్పటివరకూ రూ.లక్షలు విరాళాలు అందించినందుకు వారిని అభినందించారు. ఈకార్యక్రమంలో శ్రీప్రకాష్ విద్యాసంస్థల సంయుక్తకార్యదర్శి విజయ్‌ప్రకాష్, ప్రిన్సిపాల్‌డాక్టర్ కెవీరాజు, రోటరీఅసిస్టెంటు గవర్నర్ శెట్టినాగభూషణం, కోరుకొండగణేష్, యంగ్‌లీడర్సు అలాగే సబలఅధ్యక్షులు పార్థసారథి, లహరి, తుని రోటరీక్లబ్ సభ్యులుతదితరులు పాల్గొన్నారు.

## హత్యకేసును ఛేదించిన పేట సిఐ అప్పలరాజు

**ఒకవ్యక్తిని ఇద్దరు వ్యక్తులు బండరాతితో మోది హత్య చేశారు**

**నర్సీపట్నం డిఎస్‌పి ప్రవీణ్‌కుమార్**

పాయకరావుపేట, డిసెంబర్ 8 ప్రభాతవార్త



ఒకవ్యక్తిని బండరాతితో మోది ఇద్దరు వ్యక్తులు హత్యచేసినట్లు నర్సీపటడిఎస్‌పి ప్రవీణ్‌కుమార్ తెలిపారు. హత్యచేసిసిన ఇద్దరు వ్యక్తులను అదుపులోనికి తీసుకునిఅరెస్టుచేసి రిమాండునకు తరలించినట్లు చెప్పారు. గురువారం సాయంత్రం పేటపోలీస్‌స్టేషన్ వద్ద ఆయన స్థానిక విలేఖరులకు చెప్పిన వివరాలప్రకారం పాయకరావుపేటఅంభేధ్కర్‌కోలనీకి చెందిన చిరుకూరిచినఅప్పారావు నిద్రిస్తున్న సమయంలో ఎవరోగుర్తుతెలియని వ్యక్తులు బండరాతితో కొట్టి హత్యచేసినట్లుగా ఈనెల 2వతేదీన మృతుడుకుమార్తె శ్రీదేవి పిర్యాదుచేయడం జరిగిందన్నారు. ఈవిషయంపై పేటసిఐ అప్పలరాజుతన సూచనలమేరకు దర్యాప్తు ముమ్మరంగా సాగించడం జరిగిందన్నారు. ఇందులో భాగంగా క్లూస్‌టీం, డాగ్‌స్క్వాడ్‌ల సహకారంకూడా తీసుకున్నట్లు తెలిపారు. సిఐఅప్పలరాజు నేతృత్వంలో ఎస్‌ఐలు రమేష్, జోగారావు సిబ్బంది 4బృందాలుగాదర్యాప్తు చేపట్టారని చెప్పారు. ఈనేఫధ్యంలో మృతిచెందిన అప్పారావుతోపాటుగామండలంలోని మంగవరం గ్రామానికి చెందిన బుద్దాశ్రీను, అచ్చుతాపురంనకు చెందినకోనేటిపెదబాబు ఈముగ్గురూ కలసి తరచూ తిరుగుతుండేవారని అలాగే గంజాయి సేవిస్తూఉండేవారన్నారు. ఏజన్సీప్రాంతాలకు వెళ్ళి గంజాయి కొని తెచ్చుకుంటుంటారని దీంతో వారిమధ్య గంజాయి డబ్బులకోసం వాగ్వాదం జరిగినట్లు చెప్పారు. మృతుడు అప్పారావుకోనేటి అప్పారావును తన్నగా పడిపోయాడన్నారు. దీంతో కోనేటి పెదబాబు, బుద్దాశ్రీనుపధకంప్రకారం బండ రాయితో నిద్రిస్తున్న అప్పారావు ముఖంపై అదిమిపట్టి నొక్కినట్లు దీంతో అప్పారావు మృతిచెందినట్లు తెలిపారు. హత్యచేసిన అనంతరం శ్రీను, పెదబాబు పారిపోయారనిఈరోజు 8వతేదీన తుని తాండవానదిబ్రిడ్జి వద్ద అరెస్టుచేసి రిమాండుకు తరలించినట్లు డిఎస్‌పి ప్రవీణ్‌కుమార్ ఈసంధర్భంగా తెలియచేసారు. హత్యకేసును చాకచక్యంగాచేదించిన పోలీసులను ఆయన ప్రశంసించారు.

## ఓటు హక్కు కల్పించాలని నిరసన

కశింకోట డిసెంబర్ 8,ప్రభాతవార్త

విశాఖ ఉమ్మడి జిల్లా అనకాపల్లి తాలూకు ఎపి యన్ జి ఓ ఈ నెల ఆఖరు జరుగు ఎన్నికలు ఓట్లు కల్పించాలని డిమాండ్ జేస్తూ కశింకోట ప్రాదజమిక ఆరోగ్య కేంద్రం ముందు హెల్త్ సిబ్బంది నిరసన గురువారం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా ఎమ్ పి హెచ్ ఓ సి హెజ్ సత్యనారాయణ మాట్లాడుతూ పాత పాలకవర్గం వారుకు అనుకూలంగా ఉన్న వ్యక్తులను ఎపి యన్ జి.ఓ యూనియన్ ఓటరుగా నమోదు చేస్తున్నారని ఆరోపించారు.అందరి ఉద్యోగులు ఓటు హక్కు కల్పించాలని ఇప్పుడు జరుగుతున్నా ఓటు హక్కు అందరికి కల్పించాలని రాష్ట్ర ఎపి యన్ జి ఓ అధ్యక్షుడు బిందు శ్రీనివాసరావుకు ఫిర్యాదు చేయడం జరిగిందన్నారు.అనకాపల్లి తాలూక ఎన్నికల జోక్యం చేసుకుని న్యాయం చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలలో ఉద్యోగులు పాల్గొన్నారు.

## మద్దిబందలలో తాటాకు ఇల్లు దగ్ధం... కట్టుబట్టలతో మిగిలిన గిరిజన కుటుంబం

రాజవొమ్మంగి, డిసెంబరు 8, ప్రభాతవార్త



రాజవొమ్మంగి మండలం చికిలింత పంచాయతీ మద్దిబందల గ్రామానికి చెందిన ఆవూరి రాంబాబు అనే గిరిజనుడుకు చెందిన తాటాకుయిల్లు గురువారం సాయంత్రం ఆకస్మిక అగ్నిప్రమాదంలో కాలిపోయింది. రాంబాబు అతని భార్య అపర్ణలు వ్యవసాయ పనులకు వెళ్ళి వచ్చే లోపు ప్రమాదం జరిగిందని స్థానికులు తెలిపారు. రాంబాబు, అపర్ణలకు సంజురెడ్డి(5), లావణ్య(8) అనే ఇరువురు సంతానం ఉన్నారు. ఆప్రమాదంలో 2టన్నుల ప్రత్తి, బంగారం, వెండి, రూ.20 వేలు నగదు, ఆధార్, రేషన్‌కార్డు, అన్నీ కాలిపోయి బూడిద అయ్యాయి.

## ఓటర్ల నమోదులో బిఎల్‌ఓలు ఇంటింటా సర్వే చేయాలి : సబ్‌కలెక్టర్ శుభంబన్సల్



రాజవొమ్మంగి, డిసెంబరు 8, ప్రభాతవార్త

ఓటర్ల నమోదులో ప్రతీ ఇంటా కొత్త ఓటర్లు నమోదు కోసం సర్వే చేయాలని రంపచోడవరం సబ్‌కలెక్టర్ శుభంబన్సల్ అన్నారు. గురువారం రాజవొమ్మంగి తహశీల్దారు కార్యాలయంలో ఇన్‌చార్జి తహశీల్దారు అల్లు సత్యనారాయణ అద్యక్షతన జరిగిన బియల్‌ఓల సమావేశానికి ఆయన వచ్చారు. ఈసందర్భంగా సబ్‌కలెక్టర్ మాట్లాడుతూ ఓటర్ల జాబితా ప్రకారం ఓటుహక్కు లేని అర్హత గత వారిని నమోదు చేయాలని అన్నారు. చనిపోయన ఓటర్లను జాబితా నుండి తొలగించాలన్నారు. 18సం. నిండిన ప్రతీ ఒక్కరూ ఓటుహక్కు నమోదు చేసుకునే విధంగా మరింత అవగాహన కల్పించాలన్నారు. ప్రతీ బియల్‌ఓ పరిధిలో 100 గృహాలల్లో గల కొత్త ఓటర్ల సర్వేని వేగంగా పూర్తి చేయాలని సబ్‌కలెక్టర్ ఆదేశించారు. ఈకార్యక్రమానికి ముందుగా శరభవరం పంచాయతీ దాకరాయి గ్రామంలో ఓటర్ల నమోదుపై స్థానికులను సబ్‌కలెక్టర్ అడగటం జరిగింది. ఈకార్యక్రమంలో ఇన్‌చార్జి తహశీల్దారు అల్లు సత్యనారాయణ, సీనియర్ అసిస్టెంట్ శాంతకుమారి, జూనియర్ అసిస్టెంట్ సచిన్‌కుమార్, త్రినాధ్, బియల్‌ఓలు అందరూ పాల్గొన్నారు.

## ఉర్లాకులపాడులో ఫ్యామిలీ పిజీషియన్ కార్యక్రమం

రాజవొమ్మంగి, డిసెంబరు 8, ప్రభాతవార్త



రాజవొమ్మంగి మండలం మారేడుబాక పంచాయతీ ఉర్లాకులపాడు గ్రామంలో గురువారం ప్యామిలీ పిజీషియన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈకార్యక్రమంలో జెడ్డంగి పిహెచ్‌సి డా.సుజి, 104 వైద్యులు డా.నాగార్జునలు సంయుక్తంగా 29 మంది గర్భిణలు, 46 మంది బి.పి, సుగర్, ఇతర వ్యాధిగ్రస్తులకు వైద్యపరీక్షలను చేసి మందులను ఇచ్చారు. ఉర్లాకులపాడు, కోసూరివారివీధి, జి.శరభవరం, బోర్నగూడెం, సంజీవనగరం గ్రామాలకు చెందినవారు ప్యామిలీ పిజీషియన్ వైద్యసేవలను వినియోగించుకున్నట్లు డా.సుజి తెలిపారు. ఈకార్యక్రమంలో డా.సుజి. డా.నాగార్జున, హెచ్.వి.భూముల వెంకటరమణ, హెల్త్‌ఎడ్యుకేటర్ సుధాకర్, ఎఎన్‌ఎమ్ కొప్పు శేషారత్నం, చింతల కుమారి, యం.యల్.హెచ్‌పి వరలక్ష్మి, ఆశవర్కర్లు పాల్గొన్నారు. జెడ్డంగి పిహెచ్‌సి పరిధిలో గల చెరుకుంపాలెం, జెడ్డంగి, అమీనాబాద్, గొబ్బిలమడుగు, బోనంగిపాలెం గ్రామాలకు చెందిన 26 మంది గర్భిణీలకు డా.యామిని ప్రియ వైద్యపరీక్షలను చేసి మందులను అందజేసారు. ఈకార్యక్రమంలో స్టాప్‌నర్స్ నాగలక్ష్మి, ఎఎన్‌ఎమ్‌లు, ఆశవర్కర్లు పాల్గొన్నారు.

## రెండు పంచాయితీల్లో ముగ్గురు ఎఎన్ఎంలు నియామకం

రాజవొమ్మంగి, డిసెంబరు 8, ప్రభాతవార్త

**వార్త ప్రభావం**

ఈనెల 5 తేదీన వార్తలో "మారేడుబాక పంచాయతీలో వైద్యసిబ్బందిని నియమించాలని సర్పంచ్ అర్జీ" అనే కథనంపై అధికారులు స్పందించారు. రెండు పంచాయితీలకు ముగ్గురు ఎఎన్‌ఎమ్‌లను ఈనెల 6తేదీన నియమించడం జరిగిందని జెడ్డంగి పిహెచ్‌సి డా.సుజి తెలిపారు. వంచంగి పంచాయతీ పరిధిలో వంచంగి, మారేడుబాక పంచాయతీలకు ఒకే ఎఎన్‌ఎమ్ ఉన్నారని, మారేడుబాక పంచాయతీలో ఉర్లాకులపాడు, మారేడుబాక గ్రామాల్లో ఉన్న హెల్త్‌సబ్‌సెంటర్లలో వైద్యసిబ్బంది లేరంటూ మారేడుబాక పంచాయతీ సర్పంచ్ తొంటా ఆదిరాజు ప్రకటనపై వంచంగికి జి.నూకరత్నం, మారేడుబాకకు రాజులమ్మ, ఉర్లాకులపాడుకు కుమారిని నియమించామని డా.సుజి వెల్లడించారు.

## గుజరాత్‌లో బీజేపీ చరిత్రాత్మక విజయం



**పాకలపాటిరవిరాజు**

పాయకరావుపేట, డిశెంబర్ 8 ప్రభాతవార్త

గుజరాత్‌లో వరుసగా 7వసారి బీజేపీ సాధించిన విజయం చరిత్రాత్మికంగా బీజేపీకిసాన్‌మోర్చాఉత్తరాంధ్రా జోనల్ ఇంచార్జి పాకలపాటిర విరాజు తెలియచేసారు. గురువారం సాయంత్రం ఈసంధర్భంగా రవిరాజు తెలియచేస్తూ గుజరాత్‌ఎన్నికలలో వరుసగా బీజేపీ 7వసారి విక్టరీ విజయం సాధించిందన్నారు. ప్రధానమంత్రి నరేంద్రమోదీ దక్షతతో కూడిన పరిపాలనే విజయానికి సోపానాలుగా అన్నారు. సాధించిన చరిత్రాత్మక విజయంపట్ల ఆప్రాంతప్రజలు గెలుపుసంభరాలు చేసుకుంటున్నారన్నారు. 1995నుండి గత27ఏళ్ళుగా గుజరాత్‌లో బీజేపీపరిపాలన సాగుతుందన్నారు. అక్కడ కమలం జెండా రెపరెపలాడుతుందన్నారు. గతంలో కంటే బీజేపీ మెజార్టీస్థానాలు కైవసం చేసుకోబోతుందని రవిరాజు ఈసంధర్భంగా తెలియచేసారు.

## బుల్లిచెల్లి.. సాకే బాధ్యత నీదే చిట్టితల్లీ..!

**బాల్యంపై అదనపు భారం. అందుకే చదువుకు దూరం**



కొయ్యూరు, డిసెంబర్8, ప్రభాతవార్త

'జోలాలి పాడాలి, జోలాలిపాడాలి, ఈ జోలపాటతో చెల్లీ, నువునిదు రపోవాలి తల్లీ' అన్నచందంగా పట్టుమని పదేళ్లుకూడా నిండని ఇంటికి తొలిచూలు పిల్లలపై, తమకు తోడబుట్టిన చెల్లెళ్లను, తమ్ముళ్లను సాకే బాధ్యత పడుతోంది. దీనితో కొన్నిమారుమూల గ్రామాల్లోని ఇంటికి తొలిచూలు పిల్లలు యాధృచ్ఛికంగానే చదువుకు దూరమవుతున్నట్టు కనబడుతోంది. సాధారణంగా ఏజన్సీలోని కొన్నిమారుమూల గ్రామాల్లో కొంత మంది తల్లిదండ్రులు తమకు పుట్టిన తొలిచూలుబిడ్డపైనే తదుపరి పిల్లలను సాకేభారంమోపుతూ పనిబాట్లకు వెళ్లిపోతూఉండటం సర్వసాధారణమైపోతోంది. దీనితో ఈ పట్టుమని పదేళ్లుకూడా నిండని పిల్లలు తమ తల్లిదండ్రులు వ్యవసాయపనుల నుండి తిరిగొచ్చేవరకు తమకు తోడబుట్టిన చెల్లెళ్లను, తమ్ముళ్లను ఆడిపిస్తూ ఉండకతప్పడంలేదు. దీనితో ఇటువంటి ఇంటికి ెద్దలైన పసిపిల్లలు విద్యాభ్యాసానికి దూరమవకతప్పడంలేదు. అయితే ఇప్పుడిప్పుడే తల్లిదండ్రుల్లో కూడా కొంత మార్పువచ్చి పెద్దపిల్లలపై చిన్నపిల్లలను సాకేభారం మోపడం తగ్గిస్తున్నట్టు కనబడుతోంది. ఏదిఏమైనా బడిఈడు పిల్లలపై పసిపిల్లలను సాకేభాధ్యత మోపడం సమంజసంకాదన్నది అందరి అభిప్రాయం

## పర్యాటక జలపాతం..తగదు 'పోడువ్యవసాయం'

**తహశీల్దార్‌కు వినతినిచ్చిన చింతవానిపాలెం గిరిజనులు**

కొయ్యూరు, డిసెంబర్8, ప్రభాతవార్త



ఇప్పుడిప్పుడే పర్యాటకప్రాంతంగా రూపాంతరం చెందుతోన్న మండలంలోని కొయ్యూరు పంచాయితీ, చింతవానిపాలెం జలపాతం పరిసరాల్లో వలసలకు చోటునిచ్చి, పోడువ్యవసాయాన్ని ప్రోత్సహించడం తగదని, తామెంతమాత్రం అంగీకరించబోమని చింత వానిపాలెం గ్రామస్థులు నొక్కివక్కానిస్తున్నారు. ఈమేరకు గురువారం వైసిపినేత లాలంశేఖర్, ఎంపిటిసి కూనిశెట్టి మల్లిఖార్జున్ నేతృత్వంలో గ్రామగిరిజనులంతా తహశీల్దార్ కార్యాలయంలో వినతినందించారు. ఈ సంధర్భంగా వారు మాట్లాడుతూ-గూడెంకొత్తవీధి మండలం, దేవరాపల్లిపంచాయితీ, రామగడ్డ గ్రామానికి చెందిన కొంతమంది ఉన్నతాధికారులను తప్పుదోవపట్టించి చింతవానిపాలెం జలపాతందగ్గరలోని అటవీభూమిలోనికి వలసవచ్చేందుకు ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు. ఇదే జరిగితే వారంతా పోడువ్యవసాయానికి దిగడంవలన ఇప్పుడిప్పుడే పర్యాటకప్రాంతంగా అభివృద్ధి చెందుతున్న జలపాతం పరిసరాల్లో పర్యావరణం కొరవడే ప్రమాదముందని ఆవేదన వ్యక్తంచేసారు. తామెంతమాత్రం రామగడ్డ గిరిజనులు తమగ్రామానికి దగ్గరలోని చింతవానిపాలెం జలపాతంవద్దకు వలసవచ్చేందుకు అంగీకరించబోమని తెగేసిచెబుతున్నారు.

## శ్రీ కనక మహాలక్ష్మి అమ్మవారికి మార్గశిర పూజలు

కశింకోట,డిసెంబర్ 8,ప్రభాత వార్త

మార్గశిర మాసం పురస్కరించకుని గురువారం కశింకోట బయ్యవరం గ్రామాల లో గల శ్రీ కనక మహాలక్ష్మి అమ్మవారి ఆలయంలలో సామూహిక కుంకుమ పూజలు నిర్వహించారు.అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని అమ్మవారి కి ప్రత్యేక పూజలు నిర్వహించారు.

## శ్రామికశక్తిలో మహిళల భాగ్యస్వామ్యం తగ్గడం ఆందోళనకరం

**శీతాకాల పార్లమెంటు సమావేశాల్లో అరకు ఎంపి గొడ్డేటి మాధవి**

కొయ్యూరు, డిసెంబర్8, ప్రభాతవార్త




శ్రామికశక్తిలో మహిళల భాగస్వామ్యం తగ్గుముఖం పట్టడం ఆందోళన, ఆవేదన కలిగిస్తున్న అంశమని అరకుఎంపి గొడ్డేటిమాధవి అన్నారు. ప్రస్తుతం ప్రారంభమైన శీతాకాల పార్లమెంటుసమావేశాల్లో ఆమె ఈ అంశాన్ని లేవనెత్తారు. ప్రపంచబ్యాంకు అంచనాల ప్రకారం 2021లో భారతదేశంలో మహిళలశ్రామికశక్తి భాగస్వామ్యరేటు కేవలం 25శాతం మాత్రమేనన్నారు. బ్రెజిల్‌కంటే చాలా తక్కువన్నారు. రష్యా,చైనా మరియు దక్షిణాఫ్రికా 2019-20లో 15ఏళ్ల మరియు అంతకంటే ఎక్కువ వయస్సున్న పురుషుల్లో 60శాతంమంది సాధారణజీతం లేదా స్వయంఉపాధిని కలిగిఉన్నారని, దీనికి విరుద్ధంగా స్త్రీలలో ఈ సంఖ్య కేవలం 19శాతం మాత్రమేనన్నారు. దీనిపై ప్రభుత్వాలు దృష్టిసారించాలని సమయం ఆసన్నమైందన్నారు. ఈ విషయమై ఇంకా విపులీకరించారు. అంతేగాక పలుసమస్యలపై ఆమె వివరించే ప్రయత్నంచేసారు. ఇదిలా ఉండగా అతిపిన్నవయస్సుగల గిరిజనమహిళా ఎంపి పార్లమెంటులో సుధీర్ఘంగా మాట్లాడటంపై స్థానికులు హర్షం వ్యక్తంచేసారు.

## అంగనవాడీ కేంద్రాలకు మెడిసిన్ కిట్లు పంపిణీ

**కొయ్యూరు ఐసిడిఎస్ సిడిపిఓ విజయకుమారి**

కొయ్యూరు, డిసెంబర్8, ప్రభాతవార్త




కొయ్యూరు ఐసిడిఎస్‌పరిధిలోని సుమారు 160అంగనవాడికేంద్రాలకు గురువారం మెడిసిన్‌కిట్లు పంపిణీచేసినట్టు సిడిపిఓ విజయకుమారి ఒకప్రకటనలో తెలిపారు. ఈ కిట్లులో పెద్దలకు, పిల్లలకు వినియోగించే ప్రధమచికిత్స మందులు, సామాగ్రి ఉన్నట్టు సిడిపిఓ వివరించారు. ప్రతీనెలా విహెచ్‌ఎన్‌డివిలేజ్‌హెల్త్ న్యూట్రిషన్‌డే రోజున ఆరోగ్యపరమైన కార్యక్రమాలను అంగనవాడికేంద్రాల్లో నిర్వహించనున్నట్టు సిడిపిఓ తెలిపారు. ఇందులోభాగంగానే పిల్లల ఎత్తులు, బరువులు తీసి, విటమిన్‌మాత్రలు ఇస్తామన్నారు. స్థానిక ఎఎన్‌ఎం,ఆశావర్కర్లు కూడా ఈ కార్యక్రమాల్లో పాల్గొంటారని సిడిపిఓ విజయకుమారి వివరించారు.

## టిటిడి ప్రోత్సాహంలో దళితవాడలో దేవాలయం

**భూమిపూజ నిర్వహించిన జెడ్పీటీసి గిరిబాబు**

గొలుగొండ డిసెంబర్ 8,ప్రభాతవార్త



తిరుమల తిరుపతి దేవస్థానం అనుబందంగా హరిజన గిరిజన వాడల్లో అద్యాత్మకత పెంపోందే విదంగా దేవాలయాలు నిర్మాణంకు ప్రోత్సహిస్తుంది. ఈ క్రమంలో చీడిగుమ్మల పంచాయితీ దలితవాడలో దేవాలయం నిర్మాణంకు జెడ్పీటీసి సుర్ల వెంటకగిరిబాబు భూమిపూజ నిర్వహించారు. సమరసత సేవాఫౌండేషన్ సందాన కర్తగా గ్రామాల్లో అద్యాత్మికను విస్తృతం చేస్తు టిటిడి సహకారంలో దేవాలయాలరు నిర్మిస్తు వస్తుంది. స్థానిక దలిత కాలనీలో అలయం నిర్మాణ పనులు ప్రారంభించినట్లు సంస్థత ప్రతినిదులు దర్మప్రచారక్ పి రాజు తెలిపారు. ఈకార్యక్రమంలో సర్పంచ్ కాపారపు చన్నబ్బాయి,మాజీ ఎంపిపి సుర్ల లక్ష్మీనారాయణ,ఎంపిటీసి లెక్కల అప్పలనాయుడు,పిఎసిఎస్ అధ్యక్షులు యిసంశెట్టి రామకృష్ణ,గ్రామ పెద్దలు,వార్డు మెంబర్లు,స్థానిక దలితులు పాల్గోన్నారు.

## మండల కేంద్రంలో గడప గడపకు మనప్రభుత్వం

మాకవరపాలెం డిసెంబర్ 8, ప్రభాతవార్త



గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం మండల కేంద్రం మాకవరపాలెంలో ఎమ్మెల్యే పెట్ల ఉమాశంకరగణేష్ పాల్గొన్నారు. మండలపార్టీ అధ్యక్షుడు రుత్తల శ్రీనివాస్,ఎంపిటీసి రుత్తల సర్వం అధ్వర్యంలో చేపట్టిన కార్యక్రమంలో మహిళలు హారతులు పట్టి స్వాగతం పలికారు. కాలు గాయం కారణంగా వీల్‌ఛైర్‌పైనే గ్రామంలో వీధుల వెంట తిరుగుతూ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పధకానలు వివరిస్తు ఇకప్పటి వరకు అర్హులైన అబ్ధిదారులు పోందిని అబ్ధిని ముద్రించిన రపత్రం దా ్వరా తెలిపారు. అలాగే పార్టీలకు అతీతంగా అర్హత ఒక్కటే కోలమానంగా ప్రభుత్వం పధకాలను అంధిస్తుందని అన్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మెహనరెడ్డి అన్ని వర్గాల వారికి అర్థిక భరోసా కల్పిస్తున్నారని తెలిపారు. ప్రతి పక్షాలు ఓర్వలేక చేస్తున్న అరోపలను నమ్మవద్దని హితవు పలికారు. ఏన్నికల సమీస్తున్నాయని సంక్షేమం కోనసాగాలంటే మరలా వైసిపికే ఓటు వేయాలన్నారు. మహిళను అన్ని విదాల అదుకుంటూ డ్వాక్రా మహిళలకు విడతల వారీగా రుణమాఫీ అందిస్తున్నారన్నారు. మండల కేంద్రంను అన్ని అన్ని విధాల అభివృద్ధిబాటలో నడిపంచేందుకు స్థానిక నాయుకులతో కలసి ప్రణాళికా బద్దంగా పనిచేస్తున్నామన్నారు. స్థానికంగా విశ్వబ్రాహ్మణ సంఘం వారు నిర్మింస్తున్న శ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి అలయంకు విరాళ ం ప్రకటించారు. గిడిని పూర్తిస్థాయిలో నిర్మాణం జరిగేలా కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయుకులు పెట్ల భద్రాచలం,గోంతిన హరిబాబు,మాజీ ఎంపిటీసి చింతకాయల శ్రీనివాసు,యత్ అధ్యక్షుడు పిల్లా శ్రీనివాస్,అడిగర్ల శ్రీను,బంకు నాయుడు,మహిళలు,అధికారులు,గ్రామ నాయుకులు కార్యకర్తలు పాల్గోన్నారు.

## గర్భిణులకు, బాలింతలకు రోట్లు, పండ్లు పంపిణీ



గొలుగొండ డిసెంబర్ 8,ప్రభాతవార్త

ఎఎల్ పురం శ్రీ సత్యసాయి భజన మండలి అధ్వర్యంలో ప్రాధమిక అరోగ్యకేంద్రంలో రోట్లు పండ్లులను డాక్టర్లు గాయిత్రీ హిరిప్రవీణ్ అందజేసారు. భజనమండలి సేవాకార్యక్రమంలో భాగంగా ప్రతీ వారు అసుపత్రికి వచ్చే గర్భీనీలు,బాలింతలు,పేషెంట్లుకు అందిస్తు సేవలో భాగంగా ఈవారం రెట్లు అందజేసారు. గర్భీనీలు బాలింతలల్లో ఖీనిస్తున్న రక్తహీనతను అధికమించాలని డాక్టర్లు సూచించారు. అలాగే ఇంటువంటి సేవా కార్యక్రమాలతో అసుపత్రికి వచ్చే రోగులకు కూడా చిరు ప్రోత్సాహంగా ఉంటుదన్నారు. ఈకర్యాక్రమంలో వెజీటెబుల్ బిర్యానీని రోట్లు,పండ్లు అందజేసారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది,భజనజనమండలి సభ్యులు పాల్గోన్నారు.

## పాడేరు జిల్లా ఆస్పత్రిలో మేజర్ ఆర్థో శస్త్ర చికిత్సలు

**ఏజెన్సీ చరిత్రలో మొదటిసారిగా రెండు మేజర్ ఆపరేషన్**

పాడేరు,డిసెంబర్ 8,ప్రభాతవార్త:



అల్లూరిసీతారామరాజు జిల్లా కేంద్రం పాడేరు ప్రభుత్వ జిల్లా ఆస్పత్రి ఏజెన్సీ చరిత్రలో ఎన్నడూ జరగలేనటువంటి మేజర్ ఆర్తో శస్త్ర చికిత్సలు నిర్వహిస్తూ అత్యాధునిక వైద్య సేవలను వైద్యనిపుణులు అందుబాటులోకి తీసుకువచ్చారు.పాడేరు ప్రభుత్వ జిల్లా ఆస్పత్రిలో ఆర్తో శస్త్ర చికిత్సలు ఎముకలకు సంబందించిన ఆపరేషన్లు చేయడానికి ప్రత్యేక విభాగాన్ని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్,ఐటిడిఎ పిఒ గోపాలకృష్ణ చొరవతో పాడేరు ఎమ్మెల్యే కొట్టగుల్లి భాగ్యలక్ష్మి,ఎపి మెడికల్ కౌన్సిల్ మెంబర్ డాక్టర్ తమర్భనరసింగరావు ప్రోద్బలంతో ఇటీవల ఏర్పాటు చేసారు.ప్రమాదాల్లో చేతులు,కాళ్లు,నడుము ఇతర అవయవాలు ఎముకలు విరిగిపోయినా, ఎముకలు ఫాక్చర్ అయినా పాడేరు ఏజెన్సీ నుంచి ఆర్తో చికిత్సలు నిమిత్తం విశాఖపట్నం లేదా అనకాపల్లి తదితర ప్రాంతాలకు వెళ్లడంతో పాటు ప్రైవేటు ఆస్పత్రుల్లో లక్షాలాది రూపాయలు ఖర్చుతో ఆర్తో శస్త్ర చికిత్సలు చేయించుకునే పరిస్థితులు చూస్తూ ఉన్నాం.ఎటువంటి చిన్న ప్రమాదం జరిగినా ఎముకలు బోన్స్ దెబ్బతింటే దాని నయం కోసం మైదాన ప్రాంతాలకు వెళ్లి ఖర్చుతో కూడిన వైద్యం పొందుతూ వస్తున్నారు.అయితే పాడేరు జిల్లా ఆస్పత్రిలో ఆర్తో శస్త్ర చికిత్సలు అందుబాటులోకి తీసుకువచ్చి పేద ప్రజలకు చికిత్సలు అందుబాటులో ఉండేలా ఎమ్మెల్యే కొట్టగుల్లి భాగ్యలక్ష్మి, డా.నరసింగరావు జిల్లా కలెక్టర్‌తో,పిఒలతో మాట్లాడి ఆర్తో శస్త్ర చికిత్సలు విభాగాన్ని అందుబాటులోకి తీసుకువచ్చారు.ఈ ఆర్తో శస్త్ర చికిత్సలు విభాగం పాడేరు జిల్లా ఆస్పత్రిలో ప్రారంభించన నాటి నుంచి ఎముకలకు సంబందించిన చికిత్సలు చేస్తూ పేద ప్రజలకు భరోసాగా నిలిచారు.ఆర్తో శస్త్ర చికిత్స విభాగానికి ఆర్తోపెడిక్ సర్జన్ డాక్టర్ పివిఎస్ఎస్ఎం జగన్నాధంను,మత్తుమందు ఇచ్చే వైద్య నిపుణులు డాక్టర్ బి.సాయి కుమార్‌లను వైద్య విధానపరిషత్ ఉన్నతధికారులు నియమించారు.దీంతో వీరిద్దరు భాగస్వామ్యంతో ఆర్తో శస్త్ర చికిత్సలు నిర్వహిస్తూ మైదాన ప్రాంతాలకు బాధితులు వెళ్లకుండా ఇక్కడే శస్త్ర చికిత్సలు చేస్తూ ఉన్నారు.గురువారం పాడేరు జిల్లా ఆస్పత్రికి పెదబయిలు మండలం సీకరిపుట్టు గ్రామానికి చెందిన వి.పార్వతమ్మ కాళ్లకు సంబందించిన క్రింటి ఎముక విరిగిపోయి నానా ఇబ్బందులు పడుతూ ఆస్పత్రికి పార్వతమ్మ(50) వచ్చారు.దీంతో కాళ్ల ముడుకులో ఉన్న బాల్‌ను శస్త్ర చికిత్స చేసి బయటకు తీసి మళ్లీ బాల్ శస్త్ర చికిత ్స చేసి అమర్చారు.ఇదే ఆపరేషన్ ప్రైవేటు ఆస్పత్రుల్లో చేయిస్తే సుమారు లక్ష రూపాయలు పైగా ఖర్చు అయ్యే అవకాశాలు ఉన్నాయని వైద్యులు పేర్కొన్నారు.పాడేరు జిల్లా ఆస్పత్రి చరిత్రలో మేజర్ ఆపరేషన్ ఇదేనంటూ వైద్య నిపుణులు సర్జన్ డాక్టర్ జగన్నాధం,మత్తు వైద్య నిపుణులు డాక్టర్ సాయి కుమార్ తెలియజేసారు.అలాగే పాడేరుకు చెందిన ఎం.ప్రవీణ్‌కుమార్(25) చేతికి ఉన్న రెండు ఎముకలు మూసుకుపోవడంతో చేతి ఎముకలకు ఆర్తో శస్త్ర చికిత్స చేసి రెండు ప్లేట్లను వైద్య నిపుణులు జగన్నాధం,సాయి కుమార్ అమర్చారు. ఈ ఆర్తో శస్త్ర చికిత్స విభాగం జిల్లా ఆస్పత్రిలో ఏర్పాటు చేసిన తర్వాత మేజర్ ఆపరేషన్ ఇదేనంటూ డాక్టర్ సాయి కుమార్ పేర్కొన్నారు. ఆర్తో శస్త్ర చికిత్స పాడేరు జిల్లా ఆస్పత్రిలో అందుబాటులోకి రావడంతో పేద ప్రజలకు అత్యవసర సమయాల్లో ఎంతో ఉపయోగకరంగా ఉంటుదని పలువురు అభిప్రాయం వ్యక్తం చేసారు.ప్రమాదాల్లో ఎటువంటి ఎముకలు విరిగినా వాటికి శస్త్ర చికిత్సలు చేసి నయం చేయగల ఆపరేషన్ థియేటర్‌ను అందుబాటులోకి తీసుకురావడమే కాకుండా ఆర్తో శస్త్ర చికిత్సలు అందుబాటులోకి తీసుకురావడంతో ఇక నుంచి మైదాన ప్రాంతానికి వెళ్లకుండా పాడేరులోనే చికిత్సలు అందుబాటులోకి వచ్చింది.ఎలాంటి ప్రమాదాన్ని అయినా ఇక్కడే చికిత్సలు అందించేలా జిల్లా ఆస్పత్రిలో అన్ని సదుపాయాలు అందుబాటులోకి తీసుకువచ్చినట్టు జిల్లా ఆస్పత్రి ఇన్‌చారి ్జ డాక్టర్ కె.కృష్ణారావు,డాక్టర్ శివప్రసాద్ తెలియజేసారు.

## బిలాల్ కాలనీ అగ్ని ప్రమాద బాధితులకు తక్షణ సహాయం అందించిన అనిల్‌కుమార్‌రాజు





అల్లిపురం, డిసెంబర్వ 8, ప్రభాతవార్త

14వ వార్డు విశాఖలోని బిలాల్ కాలనీలో దురదృష్టవశాత్తు అగ్నిప్రమాదం జరిగింది సబ్బి వెంకట్రావు లక్ష్మీ యొక్క ఇల్లు పూర్తిగా కాలిపోయింది. వారి కుమార్తె సబ్బి రమ (19సంవత్సరాల మానసిక దివ్యాంగురాలు) చనిపోయినది. విషయం తెలుసుకున్న విశాఖ ఉత్తర నియోజకవర్గం ఇంచార్జి కె కె రాజు రెవిన్యు అధికారులను, ఫైర్ సిబ్బందిని అప్రమత్తం చేశారు. విషయం తెలిసిన వెంటనే 14వ వార్డు కార్పొరేటర్ కటారి అనిల్‌కుమార్‌రాజు సంఘటనా స్థలానికి వెళ్లి కావాల్సిన సహాయక సహకారాలు అందించి బాధితులకు తక్షణ ఆర్థిక సహాయం పదివేల రూపాయలు అందజేశారు. ఈసందర్భంగా కార్పొరేటర్ అనిల్‌కుమార్‌రాజు మాట్లాడుతూ ఆ కుటుంబం మరల తిరిగి ఏర్పాటు చేసకునేంత వరకు, పూర్తి సహయం సహకారాలు అందిస్తానని, ప్రభుత్వం నుంచి నష్టపరిహారం అందేందుకు అధికారులతో మాట్లాడి ఆ దిశగా కృషి చేస్తానని కుటుంబానికి ధైర్యం చెప్పారు. సీతమ్మధార తహసీల్దార్ శ్యామ్ , ద్వారక పోలీస్ స్టేషన్ సిఐ సిబ్బంది, సచివాలయం సిబ్బంది, గ్రామ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## 10న కళాభారతి ఆడిటోరియంలో వార్షికోత్సవ వేడుకలు

అల్లిపురం, డిసెంబర్ 8, ప్రభాతవార్త



నాట్యకళాక్షేత్రాన్ని 2000సంవత్సరంలో నాట్యమయూరి డా.కె.మాధవి ప్రారంభించారు. గత 22సంవత్సరాలుగా విశాఖలో నాట్యాచార్యులు కె వెంకట్ శిక్షణలో ఎంతో మంది విద్యార్థులు భారతనాట్యంలో ప్రావీణ్యాన్ని పొందారు. కరోనా సమయంలో కూడా నిర్విరామంగా ఆన్లైన్ ద్వారా క్లాసులను మరియు వార్షికోత్సవాలను నిర్వహించి విద్యార్థులకు భారతనాట్యం పట్ల ఎంతో మక్కువ పెంచిన ఏకైక కళాక్షేత్రం నాట్యకళాక్షేత్రం ఈనెల 10వ తీరీఖున కళాభారతి ఆడిటోరియం వేదకగా 22వ వార్షికోత్సవ సంబరాలను సాయంత్రం 5గంటల నుంచి జరుపుకుంటుందని ప్రోఫెసర్ కోఆర్డినేటర్ డి రాజేష్, స్టేజ్ ఇన్‌చార్జి నవరసమూర్తి ఎన్ఎన్ఆర్ విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వివరాలను తెలిపారు. 4వ వార్డు కార్పొరేటర్ డి ఏడుకొండలరావు, కూచిపూడి కళాక్షేత్ర ప్రిన్సిపాల్ హరిరామమూర్తి, ఎక్స్ చైర్మన్ కనకమహాలక్ష్మీ దేవస్థానం వి సన్యాసిరాజు, ఎక్స్ ఎంపిటిసి భీమునిపట్నం కె అప్పారావు, ఫౌండర్ విశాఖ ఆర్ట్ డాన్స్ అసోసియేషన్ కె వెంకటరమణరావు, ఫౌండర్ నాట్యరవలి మ్యూజిక్ డాన్స్ అకాడమీ యు మహేష్‌బాబు, విచ్చేస్తున్నారు. కళాక్షేత్ర విద్యార్థులు నాట్య ప్రదర్శనలను ప్రదర్శిస్తారు.

## నునపర్తి సచివాలయం పరిధిలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం

### -యలమంచిలి శాసనసభ్యులు కన్నబాబురాజు

ఎలమంచిలి,(అల్లిపురం) డిసెంబర్ 8, ప్రభాతవార్త



ఎలమంచిలి నియోజకవర్గం అచ్యుతాపురం మండలం నునపర్తి సచివాలయం నునపర్తి గ్రామంలో ఎలమంచిలి శాసన సభ్యులు యు వి రమణమూర్తి రాజు (కన్నబాబు), మాజీ డిసిసిబి చైర్మన్ యు సుకుమార్‌వర్మ (తేజ) గురువారం నాడు ఇంటింటికి తిరుగుతూ జగనన్న మూడేళ్ళ పాలనలో ఆయా కుటుంబాలకు అందిన లబ్ధి గూర్చి వివరిస్తూ గ్రామంలో ఇంకా ఏమైనా సమస్యలు ఉన్నాయని గ్రామస్తులను అడిగి తెలుసుకున్నారు తక్షణమే ఆ సమస్యలను పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని ప్రభుత్వ అధికారులను ఆదేశించడం అయినది నునపర్తి గ్రామంలో ఒక కుటుంబానికి పెద్ద దిక్కుగా వున్న భర్త కాలేయ వ్యాధికి గురై మంచానికే పరిమితమై అనారోగ్యంతో బాధపడుతున్న వ్యక్తి భార్యకుక ఎమ్మెల్యే కన్నబాబురాజు , తేజ లు పదివేలు రూపాయలు , ఎస్సి కాలనీ చెందిన ఒ కుటుంబంలో అనారోగ్యంతో మంచానికి పరిమితమైన వ్యక్తి కుటుంబానికి మరో పదివేల రూపాయలు ఆర్థిక సహాయం చేయడం జరిగింది. ఈ సమయంలో నునపర్తి మాజీ సర్పంచ్ రెడ్డి సన్యాసి నాయుడు ఇంటికి వెళ్లి ఎమ్మెల్యే తేజ కలవటం జరిగింది. కార్యక్రమం అనంతరం సచివాలయం సిబ్బందికి మరియు వాలంటీర్లకు ఏర్పాటు చేసిన సమావేశంలో వాలంటీర్ల పనితీరును అభినందిస్తూ ఎమ్మెల్యే సొంత నిధులతో కొనుగోలు చేసిన వాటర్ ప్రూఫ్ బ్యాగ్స్ ను తేజ చేతుల మీదుగా అందజేయడం జరిగింది. ఈకార్యక్రమంలో యలమంచిలి నియోజకవర్గం 4మండలాలు ప్రజాప్రతినిధులు, నాయకులు, ఉన్నతాధికారులు, కార్యకర్తలు, సచివాలయం సిబ్బంది, వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.





## కెకెఆర్ ట్రాఫీ స్టేట్ జూనియర్ బాక్సింగ్ ఛాంపియన్ షిప్ పోటీలు

అల్లిపురం, డిసెంబర్ 8, ప్రభాతవార్త



ఉత్తర నియోజకవర్గం సమన్వయకర్త రాష్ట్ర నెడ్ క్యాప్ చైర్మన్ కె కె రాజు జన్మదిన సందర్భంగా నిర్వహిస్తున్న కె కె ఆర్ ట్రాఫీ స్టేట్ జూనియర్ బాక్సింగ్ ఛాంపియన్ షిప్ పోటీలు మూడవ రోజు ఫైనల్స్ లో 13ఫైట్లు జరుగాయని నిర్వాహకులు తెలియజేశారు. వీరిలో విశాఖపట్నం జట్టు విన్నర్ ట్రోఫీ గెలుచుకోగా రన్నర్ ట్రోఫీ విజయనగరం జట్టు గెలుపొందరు విజేతలకు రాష్ట్ర నెడ్ క్యాప్ చైర్మన్ , ఉత్తర నియోజకవర్గం సమన్వయకర్త కె కె రాజు షిల్డ్స్ అందజేశారు. ఈకార్యక్రమంలో విడిఏబిపి వారి ఆధ్వర్యంలో జరిగింది. ఈకార్యక్రమంలో జీవీఎంసీ ఫ్లోర్ లీడర్ బాణాల శ్రీనివాస రావు, కార్పొరేటర్ అనిల్‌కుమార్‌రాజు, యువజన నాయకులు ఆళ్ల శివగణేష్ అంబటి సైలేష్, బాక్సర్ రాజు, ద్రోణాచర్య అవార్డు గ్రహీత ఐ వెంకటేశ్వరరావు, దల్లి రామకృష్ణరెడ్డి, అప్పన్నరెడ్డి ఐ సాయిప్రసాద్, రింగ్ టెక్నీషియన్ గోపాల్ , ఆర్గనైసింగ్ కమిటీ పుస్తకం చారిటబుల్ ట్రస్ట్ ప్రతినిధులు మామిడి శ్రీనివాస్, నీలి రవి, ఎన్ టీ ఆర్ రెడ్డి, మద్ది రాజశేఖర్‌రెడ్డి లంక శ్రీనివాస్, మామిడి రాజు తదితరులు పాల్గొన్నారు.



## హరిత సాంకేతిక పరిజ్ఞానంతో పర్యావరణ పరిరక్షణ

### గీతం జాతీయ సదస్సులో విసి ప్రొఫెసర్ దయానంద పిద్దపట్టం

రుషికొండ, డిసెంబర్ 8, ప్రభాతవార్త



ప్రపంచలోని కాలుష్య తీవ్రతను తగ్గించాలంటే హరిత సాంకేతిక పరిజ్ఞానం అభివృద్ధి చేయడం ఒక్కటే ప్రత్యామ్నాయ మార్గమని గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ దయానంద సిద్ధపట్టం పేర్కొన్నారు. సుస్థిర అభివృద్ధి కి హరిత సాంకేతిక పరిజ్ఞానం అనే అంశం పై గీతం స్కూల్ ఆఫ్ సైన్స్ పర్యావరణ శాస్త్ర విభాగం నిర్వహిస్తున్న రెండు రాజుల అంతర్జాతీయ సదస్సు ను గురువారం ఆయన ముఖ్యఅతిదిగా హాజరై ప్రారంభించారు. ఇజ్రాయిల్ బ్రెజిల్ తదితర దేశాలలో జీవ ఇందనం వాడుతుండగా మన దేశంలో వ్యవసాయ వ్యర్థాలను అనపరంగా తగలబెట్టడం ఢిల్లీ పరిసరాలలో కాలుష్యానికి దారితీస్తోందన్నారు.హరిత సాంకేతిక పరిజ్ఞానాన్ని అభివృద్ధి చేసే క్రమంలో ఆ పరిజ్ఞానం ఆర్థికంగా ప్రజలకు అందుబాటులోకి తేగలమా లేదా అన్న విసయాన్ని పరిశీలించాలన్నారు. సైన్స్ ఇంజనీరింగ్ మేనేజ్మంట్ తదితర విభాగాల మధ్య సమన్వయం, పరస్పర అవగాహన ఉన్నప్పుడే అందుబాట ధరలో లభించే హరిత సాంకేతిక పరిజ్ఞానం అభివృద్ధి చేయవచ్చునన్నారు. ప్రకృతి మనిషి అధిపత్య అన్ని మార్లు సాధ్యపడదని మితిమీరిన సహజ వనరుల వినియోగం వల్ల జంతువుల నుంచి మానవాళికి వైరస్ లు సంక్రమిస్తున్నాయన్నారు. గీతం విశ్వవిద్యాలయంలో వచ్చే ఒవత్సరం నుంచి సంవత్సరాల ఇంటిగ్రేటెడ్‌సైన్స్ కోర్సు ప్రారంభించనున్నట్లు విసి ప్రకటించారు. అలాగే రూ. 50కోట్లతో ప్రయోగశాలలు పరిశోధనా కేంద్రం నెలకొల్పుతున్నామని వెల్లడించారు. ఒడిస్సాలోని సంబల్పూర్ విశ్వవిద్యాలయం ప్రొఫెసర్ సంజత్‌కుమార్ సాహూ మాట్లాడుతూ జనాభా పెరుగుదల పారిశ్రామికీకరణ, వాహనాల కారణంగా పెరుగుతున్న కాలుష్య తీవ్రతకు ఆమ్లవర్షాలు మంచు ఖండాలు కరగడం జలచక్రంలో మార్పులు సంభవిస్తున్నాయని పేర్కొన్నారు. అభివృద్ధి చెందుతున్న దేశాలలలో ఇంకా తరాలకు అందించాలంటే ప్రతి ఒక్కరు పర్యావరణ చైతన్యంతో జీవనశైలి మార్చుకోవాలన్నారు. అభివృద్ధి చెందుతున్న దేశాలలో ఇంకా పాత సాంకేతిక పరిజ్ఞానం వినియోగిస్తూ ఉండటం కాలుష్యం తీవ్రతకు కారణమవుతోందని తెలిపారు హరిత సాంకేతిక పరిజ్ఞానం శక్తి ఉత్పాదన రంగంలో భవన నిర్మాణాలలో వాహన తయారీలో అత్యవసరమని అభిప్రాయపడ్డారు. గీతం స్కూల్ ఆఫ్ సైన్స్ ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ ప్రొ.వేదవతి మాట్లాడుతూ 12యుజి 12పిజి కోర్సుల ద్వారా రెండు వేలమంది సైన్స్ కోర్సులను అభ్యసిస్తున్నారని, 500మంది పరిశోధక విద్యార్థులు వివిధ అంశాలపై అధ్యయనాలు జరుపుతున్నారని తెలిపారు గీతం పర్యావరణ శాస్త్ర విభాగం అధిపతి డా.వి సరిత తమ విభాగంలో జరుగుతున్న పరిశోధనలు కన్సల్టెన్సీ ప్రాజెక్టులను తెలియజేశారు. సదస్సు కన్వీనర్ డాక్టర్ కిరణ్మయ్ రెడ్డి సదస్సు ముఖ్య ఉద్దేశ్యాన్ని సదస్సులో రెండు రోజుల పాటు చర్చించే అంశాలను వివరించారు. కార్యక్రమంలో గీతం అకడమిక్ ప్రొఫైస్ ఛాన్సలర్ ప్రొ.జయశంకర్ వారియర్ గీతం కేంపస్ లైఫ్ ప్రొ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ గౌతమ రావు, వివిధ కళాశాలల విద్యార్థులు పాల్గొన్నారు.

## ఉత్తరాంధ్రలో మానవ హక్కుల దినోత్సవ వేడుకలు

### మానవ హక్కుల కౌన్సిల్ రాష్ట్ర కార్యదర్శి మంత్రి శ్యాం ప్రసాద్

విశాఖపట్నం, డిసెంబర్ 8, ప్రభాతవార్త



ఉత్తరాంధ్ర జిల్లాల్లో మానవ హక్కుల దినోత్సవ వేడుకలను నిర్వహిస్తున్నట్లు మానవ హక్కుల కౌన్సిల్ రాష్ట్ర కార్యదర్శి మంత్రి శ్యాం ప్రసాద్ తెలిపారు. గురువారం రామ్‌నగర్‌లోని కౌన్సిల్ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో మానవ హక్కుల దినోత్సవ వేడుకలను సంబంధించిన గోడపత్రికలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మంత్రి శ్యాం ప్రసాద్ మాట్లాడుతూ, ఈ నెల 9న శ్రీకాకుళం జిల్లాలో అనురాగ నిలయం ఆశ్రమంలో మానవ హక్కుల దినోత్సవ వేడుకలు నిర్వహిస్తామని చెప్పారు. వేడుకల్లో ఏపీ రెడ్ క్రాస్ సొసైటీ వైస్ చైర్మన్ జగన్మోహనరావు ముఖ్యఅతిధిగా పాల్గొంటారన్నారు. అదేవిధంగా విశాఖ నగరంలోని దాబాగార్డెన్స్‌లోని అల్లూరి విజ్ఞాన కేంద్రంలో ఈ నెల 10న వేడుకలు నిర్వహిస్తామని చెప్పారు. ఈ వేడుకలకు ఏపీ రాష్ట్ర బార్ కౌన్సిల్ సభ్యులు సీనియర్ న్యాయవాది ముప్పాళ్ళ సుబ్బారావు హాజరవుతారని తెలిపారు. ప్రజల్లో వారి హక్కులపై అవగాహన పెంపొందించేందుకు నిరంతరం కృషిచేస్తున్నామని చెప్పారు. ఇప్పటికే ప్రజల్లో తమ హక్కులపై సరైన అవగాహన లేకపోవడంతోనే అన్యాయానికి గురవుతున్నారని ఆవేదన వ్యక్తంచేశారు. తమ హక్కులపై ప్రజలకు సంపూర్ణ అవగాహన పెంపొందించుకోవాల్సిన అవసరముందని ఆయన స్పష్టంచేశారు. ఇప్పటికే మహిళలు, చిన్నారులపై లైంగిక వేధింపులు, దాడులు అధికం కావడం పట్ల విచారం వ్యక్తంచేశారు. దాడులకు పాల్పడే వారిపై జాప్యం చేయకుండా త్వరితగతిన కఠినమైన శిక్షలు పడేలా ప్రభుత్వాలు చొరవ యచూపాలన్నారు. ఈ కార్య క్రమంలో విఎస్ఎన్ మూర్తి, షేక్ ఇస్మాయిల్, మార్టిన్ పెరీరా తదితరులు పాల్గొన్నారు.

## ఇంటర్ కాలేజీల్లో...నెలలో రెండో శనివారం సెలవు పాటించాల్సిందే

### ఏపీ రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ సభ్యులు గొండు సీతారాం

విశాఖపట్నం, డిసెంబర్ 8, ప్రభాతవార్త



నెలలో రెండో శనివారం, ప్రతి ఆదివారం కార్పొరేట్, ప్రయివేటు ఇంటర్మీడియట్ కాలేజీల యాజమాన్యాలు విధిగా సెలవులు అమలు చేయాల్సిందేనని ఏపీ రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ సభ్యులు గొండు సీతారాం అన్నారు. గురువారం నగరంలోని పిఠాపురం కాలనీలో ఇంటర్మీడియట్ బోర్డు కార్యాలయంలో ఇంటర్ బోర్డు ఆర్ఐఓ సత్యనారాయణతో కలిసి ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్ర వ్యాప్తంగా జిల్లాలోని అన్ని యాజమాన్యాల ఇంటర్మీడియట్ కాలేజీల్లో ప్రతీ నెలా రెండో శనివారం, ప్రతి ఆదివారం ప్రభుత్వ ఉత్తర్వులను అనుసరించి సెలవులు అమలు జరిగేలా ఆయా జిల్లాల ఇంటర్మీడియట్ ఆర్ఐఓలకు ఆదేశాలు జారీచేస్తున్నామన్నారు. అమలు జరపడంలో ఆలసత్వం వహిస్తున్న కాలేజీలను గుర్తించి కమిషన్ దృష్టికి తీసుకువస్తే, వాటి గుర్తింపు రద్దుపై ప్రభుత్వానికి సిఫార్సులు చేయనున్నామన్నారు. రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషనర్, ఇంటర్మీడియట్ బోర్డు అధికారులు సంయుక్తంగా ఆకస్మిక తనిఖీలు నిర్వహించేందుకు చర్యలు చేపడుతున్నట్టు చెప్పారు. ఇంటర్మీడియట్ బోర్డు ఆర్ఐఓ సత్యనారాయణ మాట్లాడుతూ, ప్రతి నెల రెండో శనివారం, ప్రతి ఆదివారం ప్రభుత్వ ఉత్తర్వులను అనుసరించి సెలవులు ఇవ్వాల్సిందేనని, ఇప్పటికే ఉమ్మడి విశాఖ జిల్లాలోని అన్ని ప్రభుత్వ, ప్రయివేటు, కార్పొరేట్ కాలేజీల యాజమాన్యాలకు నోటీసులు అందిస్తున్నామని ఆయన వివరించారు. రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ ఆదేశాల మేరకు ఈ సెలవులు అమలుకు ప్రత్యేక తనిఖీ బృందాలను ఏర్పాటు చేస్తున్నామని ఆయన వివరించారు. ఆదేశాలను పాటించని కాలేజీలపై చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు.

## జెట్టి స్థలాన్ని పరిశీలించిన ఆర్డీఓ



నక్కపల్లి,డిసెంబర్8,ప్రభాతవార్త:

మండలంలోని రాజయ్యపేట శివారు బోయపాడు వద్ద ప్రభుత్వం గుర్తించిన జెట్టి నిర్మాణ స్థలాన్ని గ్రామస్థుల సమక్షంలో నర్సీపట్నం ఆర్డీఓ జయరాం గురువారం పరిశీలించారు. గతంలో బోయపాడు వద్ద ఉన్నత స్థాయి అధికారుల బృంధం జెట్టి స్తలాన్ని అనుకూలంగా ఉంటుందని భావించి, నివేదికను ప్రభుత్వానికి అందజేసిన విషయం తెలిసిందే. ఈ మేరకు జిల్లా కలెక్టర్ స్థలం అనుకూలమా కాదా , ఏ సర్వేనెంబరులో ఉంది, ఎన్నిగ్రామాలను కలుపుకొని ఉంటుంది. మత్స్యకారులు అనుకూలమా కాదా అనే విషయాన్ని తెలుసు కునేందుకు ఆర్డీఓ జయరాం గ్రామానికి వచ్చారు. గుర్తించిన స్థలాన్ని తహశీల్దార్ సుబ్రహ్మణ్యశాస్త్రి ఆధ్వర్యంలో సర్వేయర్ల బృందం వివరాలను తెలియజేశారు. అనంతరం జెట్టికి ఎంపిక చేసిన స్థల విషయమై గ్రామస్థుల అభిప్రాయాన్ని అడిగి తెలుసుకున్నారు. జెడ్పిటిసి గోసల కాసులమ్మ, సర పంచ్ పిక్కి అప్పలనర్స, ఎంపిటిసి పిక్కి సత్తయ య్య, పిక్కి కామేశ్వర్రావు, పిక్కి కొండలరావు, వాసుపల్లినూకరాజు, సిరిపల్లి అప్పలరాజు, బొంది జగన్నాధం, తదితరులు ఆర్డీఓకు ఇది మంచి శుభపరిణామని, మాప్రాంతానికి ఎంతో ఉపయోగ పడుతుందనిచెప్పడంతో ఆర్డీఓ సంతోషం వ్యక్తం చేశారు. ఈ జెట్టి స్థల విషయమై పంచాయితీ తరుపున తీర్మాణం చేయాలని గ్రామస్థులకు సూచించారు. డి.టి నీరజ, ఆర్.ఐ ప్రసాద్, నర్సింగరావు, విఆర్వో మూర్తి తదితరులు ఉన్నారు.

## గీతా జయంతి వేడుకలు

విశాఖపట్నం, డిసెంబర్ 8, ప్రభాతవార్త



ఎంవీపీ కాలనీలోని గాయత్రీ విద్యాపరిషత్ కళాశాల డిగ్రీ, పీజీ కోర్సుల సెమినార్ హాల్లో గీతా జయంతి వేడుకలు నిర్వహించారు. డా.జితామిత్రదాస్ భగవద్గీత విశిష్టత గురించి మాట్లాడుతూ వ్యాస మహర్షి వేదాలు, పురాణాలు, పురాణాల జ్ఞానాన్ని ప్రపంచంలోని మానవా ళికి అందించి, దానిని భగవద్గీతలో భద్రపరిచారని తెలిపారు. నిర్వహణ కార్యదర్శి, కరస్పాండెంట్ గాయత్రీ విద్యాపరిషత్ ఆచార్య పులుగుర్త సోమరాజు, ఆచార్య పివి జ్యోతి ప్రజ్వలన చేసి గీతాచార్య చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించి సంపూర్ణ భగవద్గీతా పారాయణం కార్యక్రమంలో శర్మ పాల్గొన్నారు. గత రెండు నెలల నుంచి డా.వారణాసి వెంకటేశ్వర శర్మ, యువిఎస్ఎన్ శాస్త్రి విద్యార్థులకు భగవద్గీత శ్లోకాలను సంప్రదాయ పద్ధతిలో పఠించడంలో శిక్షణ ఇచ్చారు. గీతా జయంతిని పురస్కరించుకుని విద్యార్థులు, ఉపాధ్యాయులు సామూహిక భగవద్గీత పారాయణంలో పాల్గొన్నారు. సుమారు 50 మంది విద్యార్థులు, 10 మంది ఉపాధ్యాయులు పాల్గొని గీతా పారాయణం ఆలపిస్తూ మూడున్నర గంటల్లో గీతా సందేశాన్ని ప్రచారం చేశారు. ఆచార్య అయ్యగారి ఆనంద్ డైరెక్టర్ యుజి కోర్సులు పఠనంలో పాల్గొని బిగ్గరగా చదివిన విద్యార్థులను అభినందించారు.

## ముగిసిన ప్రజాప్రతినిధుల శిక్షణ



నక్కపల్లి,డిసెంబర్8,ప్రభాతవార్త

గ్రామ పంచాయితీల ఆర్థిక ప్రణాళికపై పంచాయితీరాజ్ ఆధ్వర్యంలో ప్రతిష్టాత్మకంగా రెండురోజుల పాటు జిపిడిపి ఆధ్వర్యంలో నిర్వహించిన శిక్షణా కార్యక్రమం విజయవంతంగా ముగిసింది. ఎండిఓ దెందుకూరి సీతా రామరాజు, ఈఓపిఆర్‌డి వెంకట నారాయణల ఆధ్వర్యంలో ఈ శిక్షణలో 2023-24 ఆర్థిక ప్రణాళికపై శిక్షణ ఇచ్చారు. ఇదిలా ఉండగా రెండవ రోజు గురువారం పంచాయితీలో డిజిటల్ లావాదేవీలు ఏవిధంగా జరపాలి అనే విషయంపై కోర్సు డైరెక్టర్లు మజ్జి శ్రీను, నర్సింహారావు, నాని లు డిజిటల్ అసిస్టెంట్‌లకు శిక్షణ ఇచ్చారు. ఏ.ఓ ఉమాప్రసాద్ ఉన్నారు.

## గీతం వేదికగా 9 నుంచి దివ్యాంగుల క్రికెట్

రుషికొండ, డిసెంబర్ 8, ప్రభాతవార్త



తెలుగు అసోసియేషన్ ఆఫ్ నార్త్ అమెరికా (తానా) సేవ కార్యక్రమాల నిర్వాహకులు ఏర్పాటు చేసిన చైతన్య స్రవంతి ఆధ్వర్యంలో గీతం వేదికగా డిసెంబర్ 9 నుంచి 13వరకు దివ్యాంగుల కోసం వీల్ చైర్ సౌత్ ఇండియా క్రికెట్ కప్ పోటీలను నిర్వహిస్తున్నట్లు తానా ఫౌండేషన్ క్రీడా విభాగం కోఆర్డినేటర్ శశాంక్ యార్లగడ్డ తెలిపారు. పోటీల నిర్వహణ సందర్భంగా గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన పోటీల వివరాలు తెలియజేశారు. దివ్యాంగులలో క్రీడస్ఫూర్తిని నింపడానికి ఈతరహా పోటీలు మొదటి సారి ఏపీ లో నిర్వహిస్తున్నట్లు ఆయన వెల్లడించారు. దివ్యాంగులను ప్రోత్సహించడానికి సామాజిక బాధ్యతగా ముందుకు వచ్చి క్రీడా కారులకు వసతి సదుపాయాలను అంతర్జాతీయ క్రికెట స్టేడియం ను ఉచితంగా ఇవ్వడం పట్ల గీతం విశ్వవిద్యాలయానికి తానా అధ్యక్షుడు లావు అంజయ్యచౌదరి, వ్యవస్థాపక చైర్మన్ యార్లగడ్డ వెంకటరమణ, ట్రస్టీ రవి సామినేని అభినందించారు. కాగా ఆంధ్రప్రదేశ్ వీల్ చైర్ అండ్ డిజెబిలిటీ క్రికెట్ అసోసియేషన్ అధ్యక్షుడు శామ్యూల్ బెంజిమన్, నిర్వాహక కమిటీ అధ్యక్షుడు రుక్మాకర రావు, కార్యదర్శి రాజా సుబ్బారావు మాట్లాడుతూ సాధారణ క్రికెట్ పోటీల తరహా లోనే దివ్యాంగుల క్రికెట పోటీలు ఉంటాయని ఆంధ్రప్రదేశ్ లో గణనీయ సంఖ్యలోనే దివ్యాంగ క్రికెట్ లో రాణిస్తున్నారని మిగిలిన వారికి ప్రస్తుత పోటీలు స్ఫూర్తిని అందించగలవన్నారు. గీతం క్రికెట్ స్టేడియంలో జరిగే పోటీలకు దక్షిణ భారతదేశంలోని కేరళ, తమిళనాడు, కర్ణాటక, ఆంధ్రప్రదేశ్ , తెలంగాణా రాష్ట్రాల నుంచి 120మంది కి పైగా దివ్యాంగ క్రికెటర్లు హాజరవుతున్నారని వెల్లడించారు. బిసిసిఐ కి అనుబంధంగా గల భారత వీల్ ఛైర్ క్రికెట్ అసోసియేషన్ తదితర సంస్థల సహకారంతో తొలిసారిగా విశాఖలో నిర్వహజుస్తున్న దివ్యాంగుల క్రికెట్ పోటీలను తానా సహకారం మరువలేనిదన్నారు.

## బ్యాడ్మింటన్ కోర్టును ప్రారంభించిన మేయర్ గొలగాని



ఆరిలోవ, డిసెంబర్ 8, ప్రభాతవార్త

జీవీఎంసీ 13వ వార్డు ఆరిలోవ శ్రీకాంత్ నగర్‌లో రామ్‌కి స్పోర్ట్స్ ఇన్ బ్యాట్మెంట్ కోర్టును గురువారం ప్రారంభించారు. నీలపు దేవత ప్రసాద్‌రెడ్డి రామ్‌కిరణ్ ఆహ్వానం మేరకు ముఖ్య అతిధిగా విశాఖ నగర మేయర్ గొలగాని హరివెంకటకుమారి పాల్గొని ఆమె చేతుల మీదుగా ప్రారంభించారు. రామ్‌కిరణ్, సూర్యప్రకాష్, యుకులు స్పోర్ట్స్ ను అభివృద్ధి చేయాలనే దృఢ సంకల్పంతో ఈ కోర్టును ఏర్పాటు చేశారన్నారు. ఈకోర్టులో ఇద్దరూ ఇద్దరూ చొప్పున సెటిల్ బ్యాట్మెంట్ గేమ్స్ఆడ వచ్చని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ ఒమ్మి సన్యాసిరావు, వైస్సార్సీపీ 11వ వార్డు బీసీ సెల్ అధ్యక్షులు బోని శ్రీనివాసరావు, స్థానిక నాయకులు మొల్లి జగ్గారావు, కిలాన రామారావు, మేళపు వరహాల రెడ్డి తంగేటి రాజు పాల్గొన్నారు.

## సీఎం సమీక్షా సమావేశానికి హాజరైన వీసం



నక్కపల్లి, డిసెంబర్ 8 ప్రభాతవార్త

తాడేపల్లిలో రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి నిర్వహించిన రీజనల్ కో ఆర్డినేటర్లు, జిల్లా అధ్య క్షులు, నియోజకవర్గాల పరిశీలకుల సమీక్షా సమా వేశానికి రాష్ట్ర కాపుకార్పొరేషన్ డైరెక్టర్ వీసం రామ కృష్ణ హాజరయ్యారు. విశాఖ దక్షిణ నియోజకవర్గ ఎన్ని కల పరిశీలకుల స్థానంలో హాజరై సంతోషం వ్యక్తం చేశారు. ఈ విధంగా ముఖ్యమంత్రిని కలుసుకునే అవకాశం కల్పించినందుకు ధన్యవాదాలు తెలిపారు.

IN THE COURT OF THE HON'BLE
X ADDITIONAL CHIEF JUDGE,
CITY CIVIL COURT, AT: HYDERABAD
O.S.No. 809 of 2016

Between
**Mohammed Zakir Hussain** ...Plaintiff
AND
**Mohammed Abdul Majeed & Others** ...Defendants

**NOTICE**

To,
**D3. G. MALIKARJUN RAO**
S/o Late G.Brahmananda Rao, aged about 44 years, Occ: Govt. Servent, R/o H.No.D-38/2, Dolphin Hills Colony, Scandia Junction, Naval Base, Vishakhapatnam (Urban)
**D5. G. SUDARSHAN RAO**
S/o Late G.Brahmananda Rao, aged about 40 years, Occ: Business, R/o H.No.Q-50, Bharani Complex, Minister Road, Secunderabad.

Please take notice that the above named plaintiff has filed the suit for Declaration and consequential injunction.
You are hereby directed to appear before the above court on 23.12.2022 at 10:30 A.M. in person or through pleader to answer all questions and also file W.S within thirty days with documents, failing which the matter will be heard and determined in your absence.

//BY ORDER OF THE COURT//
**Sd/- Syed Altaf Mehdi**
Advocate
H.No.18-14-149/B/1/2, G.M.Nagar,
Kanchanbagh, Hyderabad-500058,
Cell: 9849098562

## చోడవరం ట్రాఫిక్ జాం... ప్రయాణీకుల అవస్థలు

చోడవరం, డిసెంబర్ 8 ప్రభాతవార్త

నిత్యం రద్దీగా ఉండే చోడవరంలో గురువారం సాయంత్రం పొద్దుపోయిన తర్వాత రెండు కి.మీ మేర ట్రాఫిక్ జామ్ ఏర్పడింది. ఫలితంగా ట్రాఫిక్‌లో అంబులెన్స్ ఉండిపోవడంతో పేషెంట్ తీవ్ర ఇబ్బందులకు గురయ్యాడు. మెయిన్ రోడ్డుపై ప్రైవేటు బస్సు ఆగి పోవడంతో ట్రాఫిక్ సమస్యలు తలెత్తాయి. చోడవరం నుంచి గజపతినగరం వరకు ట్రాఫిక్ నిలిచి పోవడంతో ప్రయాణీకులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. వెంటనే పోలీస్ సబ్ ఇన్‌స్పెక్టర్ యుమున, సిబ్బంది దగ్గరుండి ట్రాఫిక్ క్లియర్ చేయడంతో అంబులెన్స్‌లో ఉన్న పేషెంట్‌తోపాటు ప్రయాణీకులు ఊపిరి పీల్చుకున్నారు.

**SBI భారతీయ స్టేట్ బ్యాంక్**
ఆర్ఎసిపిసి-2, 3వ అంతస్తు, ఎక్సోటికా, హేమా'స్ ట్విన్‌టిన్స్,
డి.నెం.39-11-76/2/1, బిర్లా జంక్షన్, మురళీ నగర్, విశాఖపట్నం-530007

**స్వాధీనతా ప్రకటన** (స్థిరాస్తి కొరకు)

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 ప్రకారము **భారతీయ స్టేట్ బ్యాంక్, ఆర్ఎసిపిసి-2, 3వ అంతస్తు, ఎక్సోటికా, హేమా'స్ ట్విన్‌టిన్స్, డి.నెం.39-11-76/2/1, బిర్లా జంక్షన్, మురళీ నగర్, విశాఖపట్నం** యొక్క అధీకృత అధికారి అయిన ఈ దిగువ సంతకందారు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్సు 2002 (రూల్సు) నందలి సెక్షన్ 13(12)కు అనుబంధమైన రూలు 3 ప్రకారము సంక్రమించిన అధికారములతో **ఋణగ్రహీత(లు): శ్రీ వట్టిన విజయ కుమార్, తండ్రి : శ్రీ వట్టిన కన్నయ్య,** డి.నెం.6-133/111, ఫ్లాట్ నెం.జి-6, గ్రౌండ్ ఫ్లోర్, శ్రీ యదువంశీ ఆయతనం, పరశురామ బ్లాక్, ఎస్.నెం.244, వార్డు నెం.71, ప్రశాంతి నగర్, పెందుర్తి, శ్రీ చైతన్య స్కూల్ దగ్గర, జివిఎంసి, విశాఖపట్నం - 531173. **వేరొక చిరునామా: మెస్సర్స్ సాయి కిరాణ & జనరల్ స్టోర్స్,** 2వ మెయిన్ రోడ్డు, ద్రోణంరాజు షాపింగ్ కాంప్లెక్స్, చినముషిడివాడ, విశాఖపట్నం - 530029 & **శ్రీమతి వట్టిన సావిత్రి, భర్త : శ్రీ వట్టిన విజయ కుమార్,** డి.నెం.6-133/111, ఫ్లాట్ నెం.జి-6, గ్రౌండ్ ఫ్లోర్, శ్రీ యదువంశీ ఆయతనం, పరశురామ బ్లాక్, ఎస్.నెం.244, వార్డు నెం.71, ప్రశాంతి నగర్, పెందుర్తి, శ్రీ చైతన్య స్కూల్ దగ్గర, జివిఎంసి, విశాఖపట్నం - 531173 **(హెచ్ఎల్-39670791432 & 39672900247)** వారు **తేది:25-09-2022** నాటికి చెల్లించవలసిన బకాయి **రూ.24,25,716/-** (అక్షరాల ఇరవై నాలుగు లక్షల ఇరవై ఐదు వేల ఏడు వందల పదహారు రూపాయలు మాత్రమే) + **తేది.26-09-2022** నుండి కాంట్రాక్ట్యువల్ రేటు ప్రకారం వడ్డీ, కాస్ట్స్ మరియు ఇతర ఖర్చులతో కలిపి నోటీసు అందిన తేది నుండి 60 రోజులలోగా చెల్లించవలసినదిగా **తేది:26-09-2022**న డిమాండ్ నోటీసు జారీ చేయబడినది.

ఋణగ్రహీత బకాయి సొమ్మును తిరిగి చెల్లించుటలో విఫలమైనందున ఈ దిగువ సంతకందారు సదరు చట్టములోని సెక్షన్ 13(4)కు అనుబంధమైన సదరు రూల్సు నందలి రూలు 8 ప్రకారము దిగువ పేర్కొన్న ఆస్థిని **తేది:05-12-2022**న **నిర్మాణాత్మక స్వాధీనత** తీసుకోవడమైనదని ప్రత్యేకంగా ఋణగ్రహీత/హామీదారు మరియు సాధారణ ప్రజానీకమునకు ఇందుమూలముగా తెలియజేయడమైనది.

ఈ ఆస్థి విషయమై ఎవరు ఎటువంటి లావాదేవీలు జరుపరాదని, ఎటువంటి లావాదేవీలైనా **తేది:25-09-2022** నాటికి చెల్లించవలసిన బకాయి **రూ.24,25,716/-** (అక్షరాల ఇరవై నాలుగు లక్షల ఇరవై ఐదు వేల ఏడు వందల పదహారు రూపాయలు మాత్రమే) + **తేది.26-09-2022** నుండి వడ్డీ మరియు ఇతర ఖర్చులు**భారతీయ స్టేట్ బ్యాంక్, ఆర్ఎసిపిసి-2, 3వ అంతస్తు, ఎక్సోటికా, హేమా'స్ ట్విన్‌టిన్స్, డి.నెం.39-11-76/2/1, బిర్లా జంక్షన్, మురళీ నగర్, విశాఖపట్నం** వారి ఛార్జీకి లోబడి వుండునని ఇందుమూలముగా ప్రత్యేకించి ఋణగ్రహీతలు మరియు సాధారణ ప్రజానీకానికి హెచ్చరించడమైనది.

**స్థిరాస్తి వివరములు**

విశాఖపట్నం జిల్లా, పెందుర్తి ఎస్ఆర్ఓ, గ్రేటర్ విశాఖపట్నం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో, పెందుర్తి గ్రామం, ఎస్.నెం.244లో ప్రశాంతి నగర్ వద్ద 878.33 చ॥గ॥ల మొత్తం విస్తీర్ణంలో 29.85 చ॥గ॥లు లేదా 24.958 చ॥మీ॥ల అవిభాజ్యపు మరియు అనిర్దిష్టపు వాటాతోగల 870 చ॥అ॥ల (కామన్ ఏరియాలతో సహా) ప్లింత్ ఏరియాతోఉన్న "శ్రీ యదువంశీ ఆయతనం - 'పరశురామ' బ్లాక్" యొక్క ఎలక్ట్రిసిటీ సర్వీస్ కనెక్షన్ నెం.1164252250 010798, అసెస్‌మెంట్ నెం. 100006/87069, డోర్ నెం.6-133/111తో గల నివాస ఫ్లాట్ నెం.జి6 యావత్తు ఆస్తి. **హద్దులు: తూర్పు:** ఇతరులకు చెందిన భూమి, **దక్షిణం:** శ్రీ యదువంశీ ఆయతనం శ్రీరామ బ్లాక్, **పడమర:** 30 అ॥ల వెడల్పు రోడ్డు, **ఉత్తరం:** అమ్మకందారు యొక్క మిగిలిన స్థలం. **కొలతలు: తూర్పు వైపు** : 93.0 అ॥లు లేదా 28.34 మీ॥లు, **దక్షిణం వైపు** : 85.0 అ॥లు లేదా 25.90 మీ॥లు, **పడమర వైపు** : 93.0 అ॥లు లేదా 28.34 మీ॥లు, **ఉత్తరం వైపు** : 85.0 అ॥లు లేదా 25.90 మీ॥లు., **క్రింది అంతస్తులోని నివాస యూనిట్ ఫ్లాట్ నెం.జి6నకు హద్దులు: తూర్పు:** ఓపెన్ సెట్‌బ్యాక్ స్పేస్, **దక్షిణం:** ఓపెన్ సెట్‌బ్యాక్ స్పేస్, **పడమర:** ఉమ్మడి వరండా & మెట్లు, **ఉత్తరం:** ఫ్లాట్ నెం.జి-5.

తేది : 05-12-2022 — సం/- అధీకృత అధికారి
ప్రదేశం : విశాఖపట్నం — భారతీయ స్టేట్ బ్యాంక్, RACPC-2


**వార్త VAARTHA CLASSIFIEDS**

**CHANGE OF NAME**

★ I, Undersigned **GULLALA KRISHNA PRIYATHAM VARMA** (Old Name) S/O **GULLALA SESHU BALU,** R/o: D.No. 65-6-319, Mulagada Colony, Near Hanuman Temple, Gajuwaka, Visakhapatnam, Andhra Pradesh - 530026., Do Hereby Declare :- That I Have Changed My Name From **GULLALA KRISHNA PRIYATHAM VARMA** (Old Name) To **GULLALA ISHAN** (New Name) Through The Central Gazette Of India For All Purposes.
**(Ro.No.43150)**

**గమనిక**
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగినరీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో "వార్త" దినపత్రికకు ఏ విధమైన సంబంధం లేదు.


## కె కె రాజు పుట్టినరోజు సందర్భంగా ఉత్తర నియోజకవర్గంలో పలు సేవా కార్యక్రమాలు





అల్లిపురం, డిసెంబర్ 8, ప్రభాతవార్త

విశాఖ ఉత్తర నియోజకవర్గం సమన్వయకర్త రాష్ట్ర నెడ్ క్యాప్ చైర్మన్ కె కె రాజు పుట్టినరోజు సందర్భంగా విశాఖ ఉత్తర నియోజకవర్గం లో పలు సేవా కార్యక్రమాలు నిర్వహించారు. 14వ వార్డు కార్పొరేటర్ కె అనిల్‌కుమార్ రాజు ఆధ్వర్యంలో 49వ వార్డు ఎన్.జి.జి.ఓస్ కాలనీలో గల వాత్రస్తా వృద్ధిశ్రమంలో వృద్ధులకు అన్నదానం మరియు పండ్లు పంపిణీ చేశారు. 45వ వార్డు పార్టీ అధ్యక్షులు పైడి రమణ ఆధ్వర్యంలో అక్కయ్య పాలెం ప్రియదర్శిని వృద్ధాశ్రమంలో వృద్ధులకు అన్నదానం నిర్వహించారు. 26వ వార్డు బొడ్డేటి కిరణ్ ఆధ్వర్యంలో రామకృష్ణనగర్ లో సాయిబాబా గుడి దగ్గర అన్నదానం నిర్వహించారు. ఈకార్యక్రమంలో జీవీఎంసీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ కంపా హనుక్, అల్లు శంకర్‌రావు, కిరణ్‌రాజు, ఆళ్ళ శివగణేష్, హరిపట్నాక్, వైస్సార్సీపీ సీనియర్ నాయకులు, యువతను విభాగం నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.





## ప్లాస్టిక్‌పై అవగాహన కార్యక్రమం



మాధవధార, డిసెంబర్8 ప్రభాతవార్త

జేసీ వార్డు -5 ఎస్ఐ ఆర్‌జివి కృష్ణ గురువారం 56వ వార్డు మినీ రోడ్ స్వీపింగ్ మెషిన్ తదితర ప్రాంతాలను సందర్శించి స్థానికులకు ప్లాస్టిక్‌పై అవగాహన కార్యక్రమం, విభజన ప్రచార కార్యక్రమం, ఏఎల్ఓ కార్యకలాపాలు, ఇంటింటికి చెత్త సేకరణ, వినియోగదారుల చార్జీలు, సీఎల్‌ఏపీ వాహనాల తనిఖీ, డెంగ్యూ అవగాహన సమావేశం నిర్వహించారు.

## దివీస్ ఆధ్వర్యంలో పశువైద్య శిబిరం



భీమునిపట్నం, డిసెంబర్ 8 ప్రభాతవార్త

పశువుల్లో వచ్చే సీజనల్ వ్యాధులను తొలిదశలోనే గుర్తిస్తే తగిన చికిత్సను అందించడం ద్వారా పాడి సంపదను పూర్తిగా రక్షించవచ్చని తాళ్లవలస పశువైద్యశాల వెటర్నరీ అసిస్టెంట్ సర్జన్ ఇ.దినేష్ కుమార్ అన్నారు. దివీస్ లేబొరేటరీస్ లిమిటెడ్, చిప్పాడ వారి ఆధ్వర్యంలో కర్మాగార సమీపం లోని పంచాయితీలోని పశువులకు చిప్పాడ సుత్తమ్మతల్లి దేవాలయం వద్ద నమ్మివానిపాలెం వద్ద నిర్మించిన పశువైద్య శిబిరంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాలనాణ్యతకు చేపట్టాల్సిన చర్యలు, గొర్రెలు, మేకలలో తరచుగా వచ్చే సమస్యలను వాటి చికిత్స విధానాలను తెలియజేశారు. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ చిప్పాడ అధ్యక్షులు వెంపాడ సూరిబాబు మాట్లాడుతూ పశువైద్య శిబిరానికి వచ్చిన ప్రతీ పశువుకు, కోళ్లకు కుక్కలకు ఉచితంగా పరీక్షించి మందులను అందజేసిన దివీస్ సహాయం మరువలేనిదని అన్నారు. పశువుల పెంపకంపై దృష్టి పెడితే అమితమైన ఆదాయం పొందవచ్చన్నారు. శిబిరంలో పాల్గొన్న దాకమర్రి పశువైద్యాధికారి ఆర్.శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రభుత్వం అందించే వివిధ పథకాలను ఉపయోగించుకుంటూ దివీస్ లాంటి సంస్థలు నిర్వహించే పశువైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో దివీస్ సామాజిక బాధ్యత అధికారి ఇఎస్ నాగరాజు, సిబ్బంది కె.నరసింహరావు, ఎన్.బాలకృష్ణతో పాటుగా వార్డు సభ్యులు, రామసూరి, శాంతి గ్రామనాయకులు సరగడ రాజారెడ్డి చుక్కా శివాజీ, మేరీ చంద్రశేఖర్ పాల్గొన్నారు.

## జెజెఎం ప్రాజెక్టు పనులపై అవగాహన

ముంచంగిపుట్టు, డిసెంబర్ 8 ప్రభాతవార్త



ముంచంగిపుట్టు మండల కేంద్రంలోని స్థానిక మండల ప్రజా పరిషత్ కార్యాలయ సమావేశ మందిరంలో గురువారం గ్రామ పంచాయితీలకు చెందిన సర్పంచ్‌లు, పంచాయితీ కార్యదర్శులు, ఇంజనీరింగ్ అసిస్టెంట్లతో సమీక్ష సమావేశం నిర్వహించారు. జెజెఎం (జలజీవన్ మిషన్) ప్రాజెక్టు పనులపై అవగాహన కల్పించారు. జెజెఎం జిల్లా కో-ఆర్డినేటర్ పుల్లయ్య మాట్లాడుతూ జెజెఎం ప్రాజెక్ట్ ద్వారా గ్రామీణ ప్రాంతాల్లో ప్రతి ఇంటింటికి కొళాయి ఏర్పాటు చేసే ధ్యేయంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల భాగస్వామ్యంతో ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకొందన్నారు. ముంచంగిపుట్టు మండలంలో 258 గ్రామాలకు గాను మొత్తం రూ.29కోట్లు 45లక్షలు నిధులు మంజూరైందని అన్నారు. ఎంపిడివో కిరణ్ కుమార్, ఆర్.డబ్ల్యుఎస్ డిఈఈ గోపాల్ కృష్ణ, సర్పంచ్లు, పంచాయితీ కార్యదర్శులు, ఇంజజినీరింగ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

## మార్గశిర మాస వేడుకల్లో కనకమహాలక్ష్మి అమ్మవారు

యలమంచిలి, డిసెంబర్ 8 ప్రభాతవార్త



మార్గశిర మాసోత్సవాలలో భాగంగా గురువారం మార్గశిరమాస మూడో గురువారం కావడంతో పట్టణ ధర్మవరం వీధిలో కొలువై యున్న శ్రీ కనకమహాలక్ష్మి అమ్మవారి ఆలయంలో తెల్లవారు జాము న నుండి భక్తులు బారులు తీరి అమ్మవారిని దర్శించుకుని, పాలు, పంచామృతాలతో అభిషేకాలు నిర్వహించారు. అనంతరం మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని కుంకుమ పూజలలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆలయం వద్ద భక్తులకు అసౌకర్యం కలగ కుండా ఆలయ కమిటీ వారు అన్నిరకాల సౌకర్యాలను కల్పించడంతో పాటుగా అమ్మవారి దర్శనానికి వచ్చిన భక్తులకు ప్రసాద వితరణ, మంచినీటి సదుపాయం కల్పించారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు అందజేత



యలమంచిలి, డిసెంబర్ 8 ప్రభాతవార్త

నియోజకవర్గంలోని పలు గ్రామాలకు చెందిన బాధితులు వివిధ అనారోగ్య సమస్యలతో బాధపడుతూ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న వారికి సిఎం సహాయ నిధి నుంచి మంజూరైన చెక్కుల ను బుధవారం స్థానిక వైసిపి కార్యాలయంలో ఎమ్మెల్యే యూ.వి.రమణమూర్తి రాజు(కన్నబాబు) అందజేశారు. సుమారు రూ.6.70లక్షల విలువ జేసే చెక్కులను పంపిణీ చేశారు. మాజీ ఏసిబిసి చైర్మన్ సుకుమార్ వర్మ, ఎంపీపీ బోడేపు గోవింద్, వైస్ చైర్మన్ గుప్త, పట్టణ వైసీపీ అధ్యక్షులు బోడ్డపు ఎర్రయ్యదొర పాల్గొన్నారు.

## ఇదేమి ఖర్మరా.. బాబూ.. మతిభ్రమించి మాట్లాడుతున్న టిడిపి నాయకులు

### -వైసీపీ సర్పంచులు, ఎంపిటిసిలు

పాడేరు, డిసెంబర్ 8, ప్రభాతవార్త



ఇదేమి ఖర్మరా బాబూ కాదు.. ఇదే మన రామరాజ్యం జగన్ బాబూ అని ప్రజలు అనుకుంటున్నారని ప్రస్తుత అంతా పరిపాలన బాగుంది మా జగన్ అన్నది... అని ప్రజలు ముక్త కంఠంతో అభిప్రాయం వ్యక్తం చేసినా టిడిపి నాయకులకు కనిపించటం లేదా అంటూ వైసిపి పాడేరు మండల ప్రెసిడెంట్ సీదరి రాంబాబు, సర్పంచులు సర్పంచులు పోరం అధ్యక్షులు. వనుగు బసవన్న దొర, వంతల రాంబాబు, గొల్లోరి నీలకంఠం, సోమెలి లక్ష్మణరావు, క్రొర్బోయిన సన్నిబాబు, బోయిన చిట్టి బాబు పాంగి రాంబాబు, కిల్లో కృష్ణ అలాగే పాడేరు మండలంలో ఉన్న ఎంపిటిసిలు లకే రామ కృష్ణ పాత్రుడు, దుసూరు సన్యాసిరావు, చల్లా చిట్టమ్మ, సీనియర్ నాయకులు యువజన అధ్యక్షులు కొట్టగుల్లి కొండబాబు, సలాసి కోటేశ్వరరావు, కొట్టగుల్లి నాగేంద్ర, ఆర్మ భీమరాజు వేర్వేరుగా ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ అందరివాడు కులం చూడడు, మతం చూడడు, పార్టీ చూడడు అందరికీ సంక్షేమ ఫలాలు అందిస్తుంటే అది చూసి ఓర్వ లేక ప్రతిపక్ష టిడిపి విమర్శలు గుప్పిస్తున్నారని ఇది సిగ్గు చేటన్నారు. ప్రజలు గమనిస్తూ ఉన్నారన్నారని టిడిపిని భూస్థాపితం చెయ్యటానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారన్నారు. బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ, అన్ని కులాలకు సామాజిక న్యాయం చేసిన ఏకైక ముఖ్య మంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి అని గుర్తుంచుకోవాలన్నారు.

## గిరిజన విద్యార్థులకు కాస్మెటిక్స్ చార్జీలు ఎక్కడ?

### గిరిజన విద్యార్థి సంఘం వెచ్చంగి నాని బాబు డిమాండ్


పాడేరు, డిసెంబర్ 8, ప్రభాతవార్త



గత ప్రభుత్వం విద్యార్థులకు నెలకు సరిపడా కాస్మెటిక్స్ చార్జీలు ఇచ్చేవారని కాస్మెటిక్స్ ఇవ్వడం వలన విద్యార్థుల తల్లిదండ్రుల మీద ఆధారపడే వాళ్ళు కాదన్నారు. కానీ ఇప్పుడు ఉన్న ప్రభుత్వం కాస్మెటిక్ చార్జీలు ఇవ్వకపోవడం వలన కాస్మెటిక్స్ కోసం తల్లిదండ్రుల మీద ఆధారపడుతున్నారన్నారు. అలాగే విద్యార్థులు తమ సొంత గ్రామానికి వెళ్లడానికి ఎక్కువగా మొగ్గు చూపుతున్నారన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అమ్మ ఒడి అనే ఇంట్లో ఒకే విద్యార్థికి ఇవ్వడం వలన మిగతా విద్యార్థులు పూర్తిగా నష్టపోతున్నారని ఎందుకంటే స్కూల్లో చేసుకోడానికి సాలిసాప్, చదువుకోడానికి నోటుబుక్కులు నెలకు సరిపడా కాస్మెటిక్స్ అవస్థ ఒక విద్యార్థికి మాత్రమే సరిపోతున్నాయని మిగిలిన వారికి సరిపోవని కావున వెంటనే కాస్మెటిక్స్ చార్జీలను మంజూరు చేయాలని గిరిజన విద్యార్థి సంఘం డిమాండ్ చేశారు. గిరిజన విద్యార్థి సంఘం నాయకులు నానిబాబు వెంకట్ సూరిబాబు ఉదయ్ కిరణ్ రామకృష్ణ దేవదాసు ప్రసాద్ దనియల్ ఏసుదాసు పాల్గొన్నారు.

## కాఫీ కొనుగోలు ప్రారంభించిన జిసిసి మేనేజర్ మల్లేశ్వరరావు

గూడెంకొత్తవీధి డిసెంబర్ 8 ప్రభాతవార్త



గూడెంకొత్తవీధి మండలంలో దామనపల్లి పంచాయితీ పరిధిలో కాఫీ పార్చ్మెంట్ కొనుగోలు ప్రారంభించినట్టు గిరిజన సహకార సంస్థ మేనేజర్ మల్లేశ్వరరావు తెలిపారు. ఈ కార్యక్రమానికి విచ్చేసిన గిరిజన కార్పొరేషన్ డివిజనల్ మేనేజర్ సింహాచలం గమాట్లాడుతూ గిరిజన సహకార సంస్థ రైతులకు గిట్టుబాటు ధర కల్పిస్తూ కాఫీ పార్చ్ మెంటు కొనుగోలు చేయడం జరుగుతుందని అన్నారు. దళారులకు అమ్మకాలు జరిపి మోసపోవద్దని గిరిజన సహకార సంస్థ నిర్ణయించిన ధరల పట్టిక గురించి వివరించడం జరిగింది. గిరిజన సహకార సంస్థ బృందం, సెల్స్మెన్లో పాల్గొనడం జరిగింది.

## బీజేవైఎం ఆధ్వర్యంలో గుజరాత్ బీజేపీ గెలుపుపై విజయోత్సవం



పాడేరు,డిసెంబర్8,ప్రభాతవార్త

గుజరాత్ బీజేపీ గెలుపు దేశానికి మలుపు రాబోయే ఎన్నికల్లో బీజేపీ అన్ని రాష్ట్రాల్లో విజయ దుందుభి ఖాయమని బీజేపీ రాష్ట్ర గిరిజన మోర్చా అధ్యక్షుడు కురుసా ఉమామహేశ్వరరావు అన్నారు. అల్లూరి సీతారామరాజు జిల్లా, పాడేరు అంబేద్కర్ సెంటర్‌లో బీజేవైఎం పాడేరు ఆధ్వర్యంలో గురువారం బీజేపీ విజయోత్సవ సంబరాలు నిర్వహించడం జరిగింది. గుజరాత్‌లో ఏడవ సారి భారీ మెజారిటీతో తన బ్రేక్ బీజేపీయే దాటడంతో బీజేపీ శ్రేణులు ఆనందం వ్యక్తం చేశారు. పాడేరు పట్టణంలోని అంబేద్కర్ సెంటర్ వద్ద టపాసులు కాల్చి, మిఠాయిలు పంచుకున్నారు, బీజేపీ జిల్లా అధ్యక్షులు పాంగి రాజారావు, ఎస్టి మోర్చా రాష్ట్ర అధ్యక్షులు కురుస ఉమామహేశ్వర రావు పాల్గొని పలు విషయాలను వివరించారు. ఎస్టి మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కూడా కృష్ణరావు, సీనియర్ నాయకులు పెనుమాక రవికుమార్, బీజేవైఎం జిల్లా అధ్యక్షులు లకే భాస్కర్ రావు, బీజేవైఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మినుముల గోపాల పాత్రుడు, బీజేవైఎం ఉపాధ్యక్షులు పాంగి మత్స్య కొండబాబు, బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శులు సల్ల రామకృష్ణ, కె.రాఘవేంద్ర రావు, బీజేపీ గిరిజన మోర్చా ప్రధాన కార్యదర్శి అరిమేల రాజు మండల బీజేపీ అధ్యక్షుడు రవిచంద్ర, అనంతయ్య, కె.చిన్నయ్య, సురేష్ కుమార్ పాల్గొన్నారు.

## రాజ్మా, వలసెలకు గిట్టుబాటు ధర కల్పించాలి: టిఎన్ఎస్ఎఫ్ డిమాండ్

గూడెంకొత్తవీధి డిసెంబర్ 8 ప్రభాతవార్త



అల్లూరి సీతారామరాజు జిల్లా మన్యంలో వాణిజ్య పంటలు రాజ్మా వలసెలు మినుములు కందులు తదితర పంటలు గిరిజన రైతులు ఎక్కువగా పండిస్తూ ఉంటారు. వాటి ద్వారా వచ్చే ఆదాయంతో గిరిజన రైతాంగం జీవనం కొనసాగిస్తూ కుటుంబ పోష ణకు అవసరమైన ఖర్చులకు వాడుతుంటారు. అయితే ప్రభుత్వం ఆ పంటలకు గిట్టుబాటు ధర కల్పించడం లేదని గూడెంకొత్తవీధి టిఎన్ఎస్ అధ్యక్షులు గుంటా బుజ్జి బాబు, తెలుగు దేశం పార్టీ జిల్లా టిఎన్ఎస్ఎఫ్ కార్యదర్శి ముక్కలి కళ్యాణి డిమాండ్ చేశారు. రైతుల ఆర్థిక పరిస్థితులను ప్రభుత్వం దృష్టిలో పెట్టుకొని గిరిజన సహకార సంస్థ కొనుగోలు చేసి గిట్టుబాటు ధర కల్పించాలని అన్నారు. జిల్లా టిడిపి మాజీ కార్యదర్శి ముక్కలి మహేష్ పాల్గొన్నారు.

## ఉన్నత పాఠశాలకు పూర్వ విద్యార్థులు క్రీడా సామాగ్రి బహూకరణ



ఎస్.రాయవరం, డిసెంబర్ 8 ప్రభాతవార్త

పెద్ద గుమ్ములూరు ఉన్నత పాఠశాలలో చదువుకున్న పూర్వ విద్యార్థులు వివిధ రంగాలలో ఉన్నత స్థాయిలో స్థిరపడ్డారు. ఆ పూర్వ విద్యార్థులు పాఠశాలకు ద్వారంపూడి అంబరీష్, చోడిశెట్టి సత్యనారాయణ బొడ్డ శివరామారావు, కొప్పుశెట్టి శివకుమార్, సుతాపల్లి రాజా రమేష్, పినపాత్రుని అచ్యుతరావు, అనంతలక్ష్మి, ఉమా తదితరులు పాఠశాలకు రూ.55 వేలు విలువైన క్రీడా సామాగ్రిని ప్రధానోపాధ్యాయులు ఆళ్ల సుధాకర్ వ్యాయామ ఉపాధ్యాయురాలు నిర్మలకు గురువారం అందజేశారు. పాఠశాల తల్లిదండ్రుల కమిటీ చైర్మన్ గదుల యేసు గ్రామ పెద్దలు మణిరాజు, బొడ్డ బాబురావు, వెలగా శ్రీను తదితరులు పూర్వ విద్యార్థులను అభినందించారు. పూర్వ విద్యార్థులు మాట్లాడుతూ ఈ సామాగ్రిని సద్వినియోగం చేసుకొని విద్యార్థులు వివిధ క్రీడల్లో రాణించాలని ఆకాంక్షించారు.

### సీతం ఇంజనీరింగ్ కళాశాలలో ముగిసిన

## అమెజాన్ వెబ్ సర్వీసెస్ క్లౌడ్ కంప్యూటింగ్ వర్క్ షాప్

మాధవధార, డిసెంబర్ 8 ప్రభాతవార్త



సీతం ఇంజినీరింగ్ కళాశాలలో గత వారం రోజుల నుండి జరుగుతున్న అమెజాన్ వెబ్ సర్వీసెస్- క్లౌడ్ కంప్యూటింగ్ వర్క్‌షాప్ గురువారంతో ముగిసింది. సీతం కాలేజ్, ఆంధ్ర ప్రదేశ్ స్టేట్ స్కిల్ డెవలప్మెంట్ అండ్ కార్పొరేషన్ మధ్య ఉన్న ఒప్పందం మేరకు ఈ వర్క్‌షాప్‌ని సీతం కాలేజ్ లో నిర్వహించారు. శిక్షకులు వి.అనిల్‌కుమార్ ఈ వారం రోజుల పరిధిలో విద్యార్థులకు అమెజాన్ వెబ్ సర్వీసెస్- క్లౌడ్ కంప్యూటింగ్‌ని బోధించారు. శిక్షకులు మాట్లాడుతూ విద్యార్థులు నేర్చుకున్న దానిని తరచూ సాధన చెయ్యడం వల్ల ఎంతో అభివృద్ధి సాధిస్తారని, విద్యార్థుల అభివృద్ధికి సీతం మేనేజ్‌మెంట్ ఎంతో కృషి చేస్తున్నారని తెలియజేశారు. విద్యార్థులు నైపుణ్యం కనపరిచి అమెజాన్ వెబ్ సర్వీస్ క్లౌడ్ కంప్యూటింగ్‌లో స్పేస్ కల్పించడం చేసి చూపించి శిక్షకుల అభినందనలు పొందారు. విద్యార్థులు శిక్షకులను, సీతం మేనేజ్‌మెంట్‌ను ఎంతగానో అభినందించారు. ఇలాంటి శిక్షణల వల్ల ఎంతో అభివృద్ధి సాధించగలమని హర్షం వ్యక్తం చేశారు. మెరుగైన నైపుణ్యం కనపరిచిన విద్యార్థి ఋషిని సీతం మేనేజమెంట్ అభినందించారు. సీతం మేనేజ్ మెంట్ శిక్షకులను సత్కరించారు. ఈసీఈ విభాగాధిపతి డా.టి.డి.వి.ఏ నాయుడు, కళాశాల ప్రిన్సిపల్ డా.డి.వి.రామ్మూర్తి, కళాశాల సంచాలకులు డా.మజ్జి శశిభూషణరావు, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## సత్యం కళాశాల విద్యార్థి జాతీయస్థాయి ఫుట్ బాల్ పోటీలకు ఎంపిక



మాధవధార, డిసెంబర్ 8 ప్రభాతవార్త

స్థానిక తోటపాలెంలో గల సత్య డిగ్రీ, పీజీ కళాశాలలో డిగ్రీ తృతీయ సంవత్సరం చదువుతున్న విద్యార్థి రేగాన వెంకటేష్ ఇటీవల ఆంధ్ర యూనివర్సిటీ గేమ్స్ అండ్ స్పోర్ట్స్ 2022లో జరిగిన ఫుట్‌బాల్ మ్యాచ్లో ఆడి అంతర్ యూనివర్సిటీ గేమ్స్ అండ్ స్పోర్ట్స్ 2022కు జాతీయస్థాయికి ఆడే టీంలో ఎంపిక అయ్యాడు. ఈ విద్యార్థి జాతీయస్థాయిలో జరిగే ఫుట్‌బాల్ మ్యాచ్‌కు కేరళలో కాళీ ఘాట్‌కు ఈ నెలాఖరున వెళ్ళనున్నాడు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన అభినందన సభలో కళాశాల సంచాలకులు డా.ఎం.శశిభూషణరావు, కళాశాల ప్రిన్సిపాల్ డా.ఎం.వి.సాయి దేవమణి అభినందనలు తెలియజేశారు. జాతీయ స్థాయిలో కూడా గెలిచి ఫుడ్‌బాల్‌లో మంచి స్థానానికి ఎదగాలని ఆకాంక్షించారు. కళాశాల ఎన్సిసి ఆఫీసర్ కెప్టెన్ ఎం.సత్యవేణి విద్యార్థులు పాల్గొన్నారు.

## దుప్పట్లు సరఫరా చేయాలని డిమాండ్ : ఏఐఎస్ఎఫ్

చింతపల్లి డిసెంబర్ 8 ప్రభాతవార్త



అల్లూరి సీతారామరాజు జిల్లాలో పోస్ట్ మెట్రిక్ వసతి గృహాలలోని గిరిజన ఇంటర్, డిగ్రీ విద్యార్థులకు రగ్గులు, దుప్పట్లు సరఫరా చేయాలని ఏఐఎస్ఎఫ్ జిల్లా కన్వీనర్ కె రాజశేఖర్ గురువారం డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం గిరిజన విద్యార్థుల పట్ల నిర్లక్ష్యం వహించడం సరి కాదన్నారు. అల్లూరి జిల్లాకు ఆంధ్రా ఊటీ, ఆంధ్రా కాశ్మీర్ అని ప్రత్యేకమైన పేరు వచ్చిందంటే ఈ ప్రాంతంలో చలి ఏ విధంగా ఉంటుందో ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదన్నారు. ఇటువంటి వాతావరణంలో గిరిజన విద్యార్థులు చలితో పోరాడుతూ, ఆర్థిక స్తోమత లేని విద్యార్థులు ప్రభుత్వాలపై ఆధారపడి చదువుకుంటున్నారన్నారు. ఇటువంటి తరుణంలో ఐటిడిఎ, ప్రభుత్వం చొరవ చూపక పోవడం సిగ్గుచేటన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం, జిల్లా కలెక్టర్, ఐటిడిఎ పిఓ స్పందించి రగ్గులు, దుప్పట్లు, తువ్వాళ్లు, బూట్లు తదితర వస్తువులు, సరుకులు ఇంటర్, డిగ్రీ, పిజి పోస్ట్ మెట్రిక్ వసతి గృహాలలో ఉంటూ చదువుతున్న విద్యార్థులకు సరఫరా చేసి వారికి న్యాయం చేయాలని ఆయన కోరారు. ఏఐఎస్ఎఫ్ మండల నాయకులు శివ, రామకృష్ణ, అభిరామ్, జీవన్ విద్యార్థులు పాల్గొన్నారు.

## గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం



భీమునిపట్నం, డిసెంబర్ 8, ప్రభాతవార్త

గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా భీమిలి జీవీఎంసీ 3వ వార్డులో తోటవీధి సచివాలయం పరిధిలో శాసనసభ్యులు ముత్తంశెట్టి శ్రీనివాసరావు తోటవీధి పర్యటించినప్పుడు స్థానికులు చెప్పుకున్న విన్నపాలు విని ఆయన వెంటనే స్పందించి వారు అడిగిన సీసీరోడ్లు, కాలువలు, పైపులైన్‌లు వేయాలని అధికారులను ఆదేశించారు. ఆ విషయాన్ని అధికారులతో చర్చించి స్థానికులు చెప్పిన సమస్యని పరిష్కరం చేసినందున ఆయనకు కృతజ్ఞతలు తెలిపారు. వై.ఎస్.ఆర్.సీ.పి నాయకులు మారు పిల్లి రాము, ముక్కి క్రిష్ణ, గుండాసు మధు నాయుడు, షైన్, సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

## కడుపు నొప్పి తాళలేక వ్యక్తి ఆత్మహత్య

ఎస్.రాయవరం, డిసెంబర్ 8 ప్రభాతవార్త



మండలంలోని వాకాపాడు పంచాయితీ కాపుల వాతాడ గ్రామానికి చెందిన దొడ్డి తాతారావు (39), కడుపునొప్పి తాళలేక ఆత్మహత్య చేసుకున్నట్టు మృతుని భార్య భవాని తెలిపింది. తన భర్త కల్లుగీత కార్మికుడని కల్లుగీత లేని సమయంలో అడ్డురోడ్డులోగల వెల్డింగ్ షాపులో పని చేసేవాడని, గత కొన్ని నెలలుగా తరచూ కడుపునొప్పి వచ్చేదని దానికి చికిత్స తీసుకుంటున్న తగ్గడం లేదని తెలిపింది. ఈ పరి స్థితుల్లో కడుపునొప్పి తాళలేక ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడని తన మరణంపై ఎటు వంటి అనుమానాలు లేవని మృతుని తండ్రి అప్పారావు, భార్య భవాని తెలిపారు. రాయవరం పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## అవంతి కళాశాలలో క్లీన్ ఇండియా క్యాంప్



భీమునిపట్నం, డిసెంబర్ 8, ప్రభాతవార్త

పరిసరాల పరిశుభ్రతను పాటించి ప్రతి ఒక్కరూ ఆరోగ్యంగా జీవించాని అవంతి ఇంజినీరింగ్ కళాశాల డైరెక్టర్ డాక్టర్ ఎ.చంద్రశేఖర్ తెలిపారు. కళాశాలలో స్వచ్ఛభారత్ మిషన్ కార్యక్రమంలో భాగంగా ఎన్ఎస్ఎస్ విభాగం, అధిపతి ఎస్.షరీఫ్, అధ్యాపకులు క్లీన్ ఇండియా క్యాంపెయిన్ను నిర్వ హించారు. డైరెక్టర్ మాట్లాడుతూ పబ్లిక్ ప్రదేశాలు, కళాశాలలు, ప్రతి ఇంటి పరిసరాలు పరిశుభ్రంగా ఉంచేందుకు ప్రతి ఒక్కరూ బాధ్యత వహించాలన్నారు. పల్లెలు పట్టణాలు, మున్సిపాలిటీలు, నగరాలు చెత్త రహితంగా మార్చడమే క్లీన్ ఇండియా క్యాంపెయిన్ లక్ష్యమన్నారు. కళాశాల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని క్లీన్ ఇండియా క్యాంపెన్ను కళాశాల విద్యార్థులు, అధ్యాపకులు నిర్వహిం చారు. ప్రిన్సిపల్ డా.ఎస్.ఎన్.వి. గణేష్, విద్యార్థులు అధ్యాపకులు పాల్గొన్నారు.

## రాయితీ విత్తనాలు సద్వినియోగపరచుకోండి

మాడుగుల డిసెంబర్ 8 ప్రభాతవార్త



ప్రభుత్వం రైతుల సౌకర్యం సబ్సిడీపై అందిస్తున్న రాయితీ విత్తనాలను రైతులు సద్వినియోగపరచు కోవాలని ఎంపీపీ వీ.రామధర్మజ విజ్ఞప్తి చేశారు. గురువారం స్థానిక రైతు భరోసా కేంద్రంలో సబ్సిడీపై అందిస్తున్న విత్తనాలను రైతులకు అందజేశారు. కావలసిన రైతులందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగపరచుకోవాలని కోరారు. మండల వ్యవసాయ అధికారి వాసుదేవరావు మాట్లాడుతూ మండలానికి మొత్తం ఐదు రకాల విత్తనాలు 210 క్వింటాలు ప్రతిపాదన పంపామని ప్రస్తుతం 80 క్వింటాళ్లు వచ్చాయని చెప్పారు. పెసర మినుము 30% వేరుశనగ 40 శాతం సబ్సిడీపై అందిస్తున్నామని రైతులందరూ వినియోగించుకోవాలని కోరారు. సర్పంచ్ ఎన్నికలు కళావతి, ఆర్బిక చైర్మన్ కే.శ్రీధర్, వార్డు సభ్యులు జే వరహాలు ఆర్ బీఐ కే సభ్యులు పట్టణ వైసీపీ అధ్యక్షుడు బి శ్రీనివాసరావు, ఏఈఓలు డి సత్యనారాయణ బి జగన్నాథరావు విఏఏలు జ్యోతి రేణుక తదితరులు పాల్గొన్నారు.

## నేడు మాడుగులలో జాబ్ మేళా



మాడుగుల డిసెంబర్ 8 ప్రభాతవార్త

ఈ ప్రాంత నిరుద్యోగుల సౌకర్యార్థం రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి బూడి ముత్యాల నాయుడు ఆధ్వర్యంలో శుక్రవారం మాడుగుల్లో పెద్ద ఎత్తున జాబ్ మేళా నిర్వహించినట్టు ఎంపీపీ వి.రామ ధర్మజ చెప్పారు. ఈ మేరకు గురువారం జాబ్ మేళా పోస్టర్ను ఆవిష్కరిస్తూ నిరుద్యోగులందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగపరుచుకోవాలని కోరారు. పూర్తి ప్రభుత్వ హయాంలో 18 మల్టీ నేషనల్ కంపెనీల ప్రతినిధులు ఈ జాబ్ మేళాకు హాజరుకానున్నారని చెప్పారు. సుమారు 1200 పోస్టులు భర్తీ చేయనున్నారని కాబట్టి 10వ తరగతి నుంచి ఆపై చదువులు చదివిన వారంతా ఈ కార్యక్రమానికి తమ బయోడేటా సర్టిఫికెట్లతో ఉదయం 9గం.కు మాడుగుల హైస్కూల్ వద్దకు హాజరు కావాలని కోరారు. ఒక అభ్యర్థి ఐదేసి బయోడేటా సేట్లతో హాజరు కావాలన్నారు. రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి బూడి ముత్యాల నాయుడు ఈ శిబిరాన్ని ప్రారంభిస్తారని చెప్పారు.

## శంకరం పంచాయితీలో ఇదేం ఖర్మ

మాడుగుల డిసెంబర్ 8 ప్రభాతవార్త

మాడుగుల నియోజకవర్గం మాడుగుల మండలంలోని శంకరం పంచాయతీ పరిధిలో గల శంకరం, కృష్ణంపాలెం, సూర్యనారాయణపురం గ్రామాలలో తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి అనే కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్యాస్ రేట్లు నిత్యావసర వస్తువుల ధరలు విపరీతంగా పెరిగిపోయాయనీ, రోడ్లన్నీ అధ్వానంగా ఉన్నాయనీ బస్సుఛార్జ్‌లు పెంచేశారనీ, నియోజకవర్గ ఇన్‌చార్జ్ పివి జి కుమార్ గిరిజనులకు వివరించారు. చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా ఉన్నపుడు గిరిజనులకి 50 సం.కే పెన్షన్ ఇచ్చారనీ, సంక్రాంతి, క్రిస్టమస్ కానుకలు ఇచ్చారనీ, ఈ దుర్మార్గపు ప్రభుత్వం అధ్వానంగా పరిపాలన చేస్తుందని, ఎపుడు ఎన్నికలు వచ్చినా చంద్రబాబు నాయుడుని ముఖ్యమంత్రిని చేసుకొని తెలుగుదేశం పార్టీని అధికారంలోకి తీసుకురావాలి అని పిలుపునిచ్చారు. క్లస్టర్ ఇన్‌ఛార్జి జి.శ్రీరామమూర్తి, మాజీ ఎంపీపీ ఒంద్రు కృష్ణ, నియోజకవర్గ రైతు అధ్యక్షులు పేరపు కొండబాబు యూనిట్ ఇన్‌ఛార్జి రమణ కొండబాబు, గంగు నాయుడు, విశ్వనాధం గ్రామ బిఎల్ఓలు అప్పలనాయుడు, సుధీర్, మణికంఠ, నాయుడు అచ్చిబాబు పాల్గొన్నారు.

## నేడు బూడి చేతుల మీదుగా మహిళా మార్ట్ ప్రారంభం

### 40లక్షల పెట్టుబడి.. ఉమ్మడి జిల్లాలోనే ప్రథమం

మాడుగుల డిసెంబరు 8 ప్రభాతవార్త

ఉమ్మడి విశాఖ జిల్లాలోని ప్రప్రథమంగా మాడుగులలో ఏర్పాటుచేసిన వైఎస్ఆర్ చేయూత మహిళా మార్ట్‌ను రాష్ట్ర ఉపముఖ్యమంత్రి బూడి ముత్యాల నాయుడు శుక్రవారం లాంఛనంగా ప్రారంభించనున్నారు. గురువారం డిఆర్డీఏ పిడి లక్ష్మీపతి ఆధ్వర్యంలో ఏర్పాటులు చేపట్టారు. పూర్తి డ్వాక్రా మహిళల ఆదిత్యంలో సుమారు 40 లక్షల పెట్టుబడితో ఈ మార్ట్ ఏర్పాటు చేశారు. ప్రైవేటు మార్కెట్ కన్నా అతి తక్కువ ధరలతో ఈ మాటలో అన్ని రకాల సరుకులు లభ్యమవుతాయని చెప్పారు. మాడుగుల మండలంలో గల ఐదుగురు సీసీలు పరిధిలో 56 వీఓఏలలో గల 1865 సంఘాల్లో గల 20615 మంది డ్వాక్రా మహిళల నుంచి రూ.200 చొప్పున ఈ మార్ట్ పెట్టుబడుకి వసూలు చేశారు. మొత్తం రూ.41 లక్షల 23 వేల వసూలు కావలసి ఉండగా, ఇప్పటివరకు రూ.32 లక్షల 19 వేల పెట్టు బడి లభించింది మిగిలిన మొత్తం కూడా మిగిలిన సభ్యుల నుంచి వసూలు చేయనున్నారు. మొత్తం మీద ప్రభుత్వ పెత్తనం లేకుండా పూర్తి డ్వాక్రా సంఘాల అజమయిషిలో నిర్వహించే ఈ మార్ట్‌ను గ్రామస్తులు అందరూ సద్వినియోగ పరుచుకోవాలని ఎంపీపీ వి రామ ధర్మజ విజ్ఞప్తి చేశారు. శుక్రవారం ఉదయం తొమ్మిది గంటలకు ఉపముఖ్యమంత్రిగా ఈ మార్ట్ ప్రారంభం కాబోతున్నదని చెప్పారు.

## జాతీయ స్థాయి బాస్కెట్ బాల్ పోటీలకు జిల్లా క్రీడాకారులు ఎంపిక



### ఎంపికైన క్రీడాకారులకు అభినందనలు తెలిపిన జిల్లా బాస్కెట్ బాల్ అసోసియేషన్ అధ్యక్షులు సునీల్ మహంతి

పీఎంపాలెం, డిసెంబర్ 8 ప్రభాతవార్త

విశాఖ గీతంయూనివర్సిటీ ఇండోర్ స్టేడియంలో జూన్ 25 నుంచి 28 వరకు జరిగిన 7వ ఆంధ్రప్రదేశ్ అంతర్ జిల్లా జూనియర్ బాస్కెట్‌బాల్ ఛాంపియన్షిప్ పోటీల్లో విశాఖ తరుపు నుంచి ప్రాతినిధ్యం వహించిన వారిలో ఉత్తమ ప్రదర్శన కనబరిచిన క్రీడాకారులకు జాతీయ స్థాయిలో పాల్గొనడానికి ఎంపిక చేయడం జరిగింది. అందులో విశాఖపట్నం నుంచి బాలుర విభాగంలో లొపి లీలా కుమార్ కె.కార్తికేయ గణపతినాయుడు, సైఫ్‌ఉల్ల బాలిక విభాగంలో కే.సుమిత్ర, వై.హేమలత హేమ ఉన్నారు. ఎంపికైన క్రీడాకారులను జిల్లా బాస్కెట్ బాల్ అసోసియేషన్ అధ్యక్షులు సునీల్ మహంతి అభినందించారు. అత్యంత ప్రతిష్టాత్మకంగా డిసెంబర్ నెల 9 నుండి 12వ తేదీ వరకు కేరళ రాష్ట్రంలో జరగబోయే జాతీయ స్థాయి జూనియర్ బాస్కెట్‌బాల్ పోటీలకు ఆంధ్ర ప్రదేశ్ జట్టకు విశాఖ క్రీడాకారులు పాల్గొనటం విశాఖ జిల్లా బాస్కెట్ బాల్ అసోసియేషన్‌కు గర్వకారణం అని సునీల్ మహంతి అన్నారు. ఎంపిక అయిన క్రీడాకారులు చిత్తూరులో కోచింగ్ క్యాంపు 24 నవంబర్ నుంచి 6 డిసెంబర్ వరకు స్పెషల్ కోచింగ్‌లో పాల్గొనన్నారని వీరిలో బాలికల విభాగంలో వై.హేమలత, జీ.హేమ, బాలుర విభాగంలో పి.లీలా కుమార్, కే.కార్తికేయగణపతి నాయుడు ఎంపిక అయ్యారు. ఆంధ్రప్రదేశ్ బాలుర జట్టుకు విశాఖ పట్టణం క్రీడాకారుడును సారధిగా పి.కుమార్ వ్యవహరించడం గర్వకారమన్నారు. జిల్లా బాస్కెట్‌బాల్ అసోసియేషన్ చైర్మన్ టి.ఎస్.ఆర్.ప్రసాద్, అధ్యక్షులు సునీల్ మహంతి, కార్యదర్శి శ్రీ జి.భూషనరావు తెలిపారు. జాతీయస్థాయిలో ప్రాతినిధ్యం వహిస్తున్న బాస్కెట్‌బాల్ క్రీడా కారులకు విశాఖపట్టణం జిల్లా బాస్కెట్‌బాల్ అసోసియేషన్ ప్రతినిధులు అభినందనలు తెలిపారు.

## మరిడమ్మ ఆలయానికి ఇత్తడి ద్వారం విరాళం

మాడుగుల డిసెంబర్ 8ప్రభాతవార్త

మాడుగుల ఖండివరం రహదారిలో గల శ్రీ మరిడిమాంబ అమ్మవారి ఆలయానికి పోతల లక్ష్మి అనే భక్తురాలు రూ.75వేలు విలువగల ఇత్తడి ద్వారం విరాళంగా అందజేశారు. గురువారం కమిటీ సభ్యులు దాత లక్ష్మిని శాలువాలతో సత్కరించారు.

## ఉద్యమానికి ఉద్యోగస్తులు సిద్ధంకావల్సిందే

### ఇదేం ఖర్మకార్యక్రమంలో మాజీ మంత్రి కిడారి శ్రావణ్ కుమార్

పాడేరు, డిసెంబర్8,ప్రభాతవార్త



తెలుగుదేశం పార్టీ అరకు నియోజకవర్గ ఇన్‌చార్జి మాజీ మంత్రి కిడారి శ్రావణ్ కుమార్ ఒక ప్రవేటు కార్యక్రమంలో పాల్గొవడానికి చిత్తూరులో వెళ్లారు. చిత్తూరు ఎమ్మెల్సీ మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అత్యంత స్నేహితుడు రాజనరసింహులు(దొరబాబు) ఆధ్వర్యంలో జరి గిన ఇదేం ఖర్మ రాష్ట్రానికి కార్యక్రమంలో టీడీపీ నాయకులు కార్యకర్తలతో పాల్గొని అరకు నియోజకవర్గ ఇన్‌చార్జి, మాజీ మంత్రి కిడారి శ్రావణ్ కుమార్ మాట్లాడుతూ రాష్ట్రంలో ఉదోగస్తులకు కనీసం జీతాలు ఇవ్వలేని ఖర్మ మన రాష్ట్రానికి పట్టిందని ఉద్యమానికి సిద్ధం కావాలని రాష్ట్రంలో రాబోయేది తెలుగుదేశం ప్రభు త్వమే టీడీపీ నాయకులు కార్యకర్తలు ధైర్యంగా ఉండాలని ఈ వైసిపి ప్రభుత్వం చేస్తున్న అవినీతి అక్రమాలను తిప్పి కొట్టాలని రాష్ట్రంలో జీతాలు ఇవ్వలేని దుస్థితి నెలకొందని రాష్ట్రంలో అభివృద్ధి శూన్యమని మాజీ మంత్రి కిడారి శ్రావణ్ కుమార్ అన్నారు.

## దూసుకొస్తున్న 'మాండూస్'

7వపేజీ తరువాయి

వేటకు వెళ్లొద్దని, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని విపత్తుల నిర్వహణ సంస్థ సూచించింది. ఏపీకి భారీ వర్ష సూచన నేపథ్యంలో సీఎం జగన్మోహన్‌రెడ్డి సమీక్ష నిర్వహించారు. అ ప్రమత్తంగా ఉండాలని కలెక్టర్లను ఆదేశించారు. మరో వైపు తుఫాను నేపథ్యంలో తమిళనాడులో ఆరు జిల్లాల్లో ప్రభుత్వం రెడ్ అలర్ట్ ప్రకటించింది. అలాగే ఎన్డీఆర్ఎఫ్ బలగాలను మోహరించారు. మరోవైపు తుఫాన్ తీరాన్ని చేరుకునే సమయంలో ఏపీ అంతటా భారీ నుంచి అతి భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణశాఖ తెలిపింది. ముఖ్యంగా డిసెంబర్ 9 నుంచి 11 మధ్య నెల్లూరు, ప్రకాశం జిల్లాల్లోని దక్షిణ భాగాలు, చిత్తూరు జిల్లాలోని తూర్పు భాగాలు, తిరుపతి జిల్లాలో పాటూ అన్నమయ్య జిల్లాలోని తూర్పు ప్రాంతాల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురుస్తాయని, అదే సమయంలో అనంతపురం, సత్యసాయి, కర్నూలు, నంద్యాల, పల్నాడు, ఎన్టీఆర్, ప్రకాశం జిల్లాల్లోని మిగిలిన ప్రాంతాల్లో, ఏలూరు, విశాఖపట్నం, కాకినాడ, విజయనగరం, శ్రీకాకుళం, అల్లూరి సీతారామరాజు, తూర్పుగోదావరి, పశ్చిమ గోదావరి జిల్లాలతోపాటు తూర్పు తెలంగాణ జిల్లాల్లో కూడా తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు ఉంటాయని ఏపీ వాతావరణశాఖ తెలిపింది. డిసెంబరు 12, 13 కూడా ఇదే తీరు కొనసాగి.. 14వ తేదీ నుంచి వర్షాలు తగ్గుముఖం పడతాయని వాతావరణశాఖ అధికారులు పేర్కొన్నారు. ఇదిలా ఉండగా ఈనెల 15న అండమాన్, దక్షిణ బంగాళాఖాతంలో మరో అల్పపీడనం ఏర్పడే అవకాశం ఉందని ఐఎండీ అంచనా వేస్తోంది.

## ఉక్కు కర్మాగారంలో రికార్డుల హోరు

7వ పేజీ తరువాయి

ఒక్క రోజులో సాధించిన 15,700 టన్నుల హాట్ మెటల్ ఉత్పత్తి (100శాతం కంటే ఎక్కువ సామర్థ్యం వినియోగం) ప్లాంట్ ప్రారంభం నుంచి బ్లాస్ట్ ఫర్నేస్‌ల సమిష్టి ఉత్పాదన) ఇప్పటి దాకా ఒక రోజు దినసరి ఉత్పాదనలో అత్యధికం, అత్యుత్తమ ఉత్పాదన. ఇంతకుముందు ఉత్తమ రోజువారీ హాట్ మెటల్ ఉత్పత్తి బ్లాస్ట్ ఫర్నేస్ 1,2 కలిపి 15,400 టన్నుల ఉత్పాదన 20 ఫిబ్రవరి 22న సాధించారు. గణనీయమైన రికార్డు ఉత్పత్తిని సాధించినందుకు ఉక్కు సిబ్బందిని విశాఖ ఉక్కు కర్మాగారం సిఎండి అతుల్‌భట్ అభినందించారు.

## ఏపీలో మొదలైన ఎన్నికల వేడి...

7వ పేజీ తరువాయి

సమావేశం నిర్వహిస్తున్నారు సీఎం జగన్. ఇప్పటికే రాష్ట్ర వ్యాప్తంగా పలు సభలు నిర్వహిస్తోంది. ఇటీవల విజయవాడలో బీసీ ప్రధానంగా జయహో సభ నిర్వహించినట్టుగానే ఎస్సీ, ఎస్టీ మైనార్టీలకు సంబంధించి కూడా ఇలాంటి సమావేశాలను నిర్వహించేలా తెలుస్తోంది అధికార వైసీపీ.

## ఒకేరోజు మూడు పండుగలు..



7వ పేజీ తరువాయి

దాటిన నుంచి కోటవీధి కొండగుడి ప్రాంతంతో పాటు... కెజిహెచ్ పరిసర ప్రాంతం కూడా భక్తులతో కిక్కిరిసిపోయింది. ఒకేరోజు మూడు పండగలతో విశాఖనగరం భక్తులతో పరవసించిపోయింది. మార్గశిర మూడో గురువారం కావడంతో శ్రీకనకమహాలక్ష్మి అమ్మవారి ఆలయం భక్తులతో పోటెత్తిపోగా... కన్నెమరియమ్మ(కొండగుడి) మాత ఉత్సవం.... గురువారం పౌర్ణమికావడంతో కెజిహెచ్ సమీపంలోని ఇసుకకొండపై వున్న సత్యనారాయణ స్వామి ఆలయం భక్తులతో కిక్కిరిసిపోయింది. శ్రీకనకమహాలక్ష్మి అమ్మవారి ఆలయం, కొండగుడి ఉత్సవం, శ్రీసత్యనారాయణ స్వామి ఆలయంలో భక్తులు క్యూ కట్టారు. ఈ కారణంగా దాదాపు ఎవిఎన్ కాలేజీ డౌన్ జంక్షన్ ప్రాంతం దాటిన నుంచి కోటవీధి కొండగుడి ప్రాంతం వరకూ దాదాపు మూడు నుంచి నాలుగు లక్షల జనంతో నిండిపోయింది. ఒకేరోజు ఇటువంటి మూడు ఉత్సవాలు గతంలో ఎప్పుడూ కూడా జరగలేదు. దాదాపు నాలుగు లక్షల మంది ఆయా దైవాలను దర్శించుకొనేందుకు భక్తులు పోటెత్తారు. మూడు పండగలు ఒకేరోజు అయినప్పటికీ.. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలకు ఆస్కారం లేకుండా బందోబస్తు నిర్వహించి.. పోలీసు యంత్రాంగం శభాష్ అనిపించుకుంది.

## భక్తులతో కిక్కిరిసిన కనకమ్మ ఆలయం

ఉత్తరాంధ్ర జిల్లాల ఆరాధ్య దైవమైన బురుజుపేట శ్రీకనకమహాలక్ష్మి అమ్మవారి ఆలయంలో మూడు గురువారం సందర్భంగా ఆ ఆలయం భక్తులతో కిక్కిరిసిపోయింది. బుధవారం అర్ధరాత్రి నుంచే ప్రత్యేక పూజా కార్యక్రమాలతో అమ్మవారి దర్శనాలు ప్రారంభమయ్యాయి. తొలిపూజా కార్యక్రమంలో ఆలయం ఛైర్మన్ కొల్లి సింహాచలంతో పాటు ఈఓ శిరీషా, ట్రస్టుబోర్డు సభ్యులు ధనలత, సతీష్, సుబ్రహ్మణ్యం, రూపవాణి తదితరులు పాల్గొన్నారు. కాగా, గురువారం తెల్లవారు జామునుంచి కూడా అమ్మవారిని దర్శించుకొనేందుకు భక్తులు బారులుతీరారు. సున్నపువీధి, సీబీఎం పాఠశాల సమీపం వరకు కూడా భక్తులతో క్యూలైన్లు నిండిపోయాయి. భక్తుల రద్దీని దృష్టిలో వుంచుకొని ప్రత్యేక ఏర్పాట్లు చేసినట్టు ఆలయం ఛైర్మన్ కొల్లి సింహాచలంతో పాటు ఈఓ శిరీషా వివరించారు. కాగా, ఈ పూజా కార్యక్రమంలో ఎమ్మెల్యే గణేష్‌కుమార్‌తో పాటు పలువురు ప్రజాప్రతినిధులు కూడా పాల్గొన్నారు.

## కొండగుడికి బారులుతీరిన జనం

కోటవీధిలో వున్న కన్నెమరియమ్మ గుడి(కొండగుడి)కి గురువారం జనం పోటెత్తారు. కరోనా నేపథ్యంలో గత రెండేళ్ళుగా కొండగుడి పండగ వాయిదాపడింది. దీంతో ఈ సారి జరిగిన ఈ ఉత్సవానికి సుదూర ప్రాంతాల నుంచి కులమతాలకతీతంగా భక్తులు తరలివచ్చారు. గురువారం తెల్లవారు జామునుంచే మొక్కలు చెల్లించుకున్నారు. గంట గంటలకు ప్రార్ధనలు చేయడం, మధ్యాహ్నాం అమలోధ్భవిమాత ఊరేగింపుతో వివిధ ప్రార్ధనలు చేస్తూ కొండగుడికి తీసుకొనివెళ్లారు.

## ఇసుకకొండ సత్యనారాయణ స్వామి ఆలయంలో పూజలు

పౌర్ణమి నేపథ్యంలో ఇసుకకొండపై వెంచేసిన సత్యనారాయణస్వామి ఆలయంలో భక్తులు కిటకిటలాడింది. సత్యనారాయణ స్వామికి భక్తులు వ్రతాలు ఆచరించారు. గురువారం ఉదయం నుంచే అభిషేకాలు, పూజా కార్యక్రమాలతో ఆలయం కిక్కిరిసిపోయింది. కాగా... మూడు పండగలు ఒకేసారి రావడంతో.. వన్‌టౌన్ ప్రాంతంలో దాదాపు వెయ్యిమందికి పైగా పోలీసులు బందోబస్తులో నిమగ్నమయ్యారు.



## పెద్దాయనకు అండగా దేవన్‌రెడ్డి....

7వ పేజీ తరువాయి

ఆశ్రయించారు. దీంతో దేవన్‌రెడ్డి స్పందించి పెద్దాయనకు కొంత ఆర్ధిక సహాయాన్ని అందించి ధైర్యం కలిగించరు. వెంటనే కేజీహెచ్ కు ఫోన్ చేసి తన ఆరోగ్య పరిస్ధితి వివరించి ఆ పెద్దాయనకు అండగా ఉంటానని హామీ ఇచ్చారు. ఈ సంఘటన పై అక్కడ ఉన్నవారు. హర్షం వ్యక్తం చేశారు.

## మంత్రి దాడిశెట్టి రాజా దృష్టికి పలు సమస్యలు పరిష్కారానికి హామీ

7వ పేజీ తరువాయి

వచ్చిన సందర్భంగా పలువురు పార్టీ నాయకులు కలిశారు. ఆ సందర్భంలో పాయకరావుపేట నియోజకవర్గంలో ఉన్న పలు గ్రామీణ ఆర్‌బి రోడ్ల పరిస్థితులు, లింక్ రోడ్ల పరిస్థితులను ఆయన దృష్టికి తీసుకువెళ్లగా పాయకరావుపేట నియోజకవర్గానికి తనకి కుటుంబ బంధావ్యాలు ఉన్నాయని, పాయకరావుపేట నియోజకవర్గమంటే మంచి అభిప్రాయముందన్నారు. అధికారులతోని, ఎమ్మెల్యే గొల్ల బాబూరావుతో మాట్లాడి పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. నర్సీపట్నం రోడ్డును ఆనుకొని దార్లపూడి గ్రామంలోకి వెళ్లే రహదారికి నిధులు మంజూరు చేయాలని పెద్దఈశ్వరరావు మంత్రి దృష్టికి తీసుకువెళ్లగా స్పందించిన మంత్రి తక్షణమే మంజూరు చేసి త్వరలో శంకుస్థాపన చేస్తానని చెప్పడంతో ఈశ్వరరావుతో పాటు గ్రామస్తులు సంతోషం వ్యక్తం చేశారు. మంత్రిని కలిసిన వారిలో వైకాపా నాయకులు శ్రీపతిరాజు, జనపరెడ్డి శేషారత్నం, అద్దేపల్లి నూకినాయుడు, మామిడిచంటి, నాగరాజు, చినగుమ్ముదారు శ్రీను, రాజు, చేకూరి శ్రీరామచంద్రరాజు, తదితరులు ఉన్నారు.

# ఆక్వా రైతులను ఆదుకోండి

7వపేజీ తరువాయి

ఈ రంగం ఇటీవల కాలంలో తీవ్రమైన సంక్షోభంలో చిక్కుకుంది. విపరీతంగా పెరిగిన ఇన్‌పుట్ సరకుల ధరలు, ఎగుమతుల్లో భారీగా క్షీణించిన ధరలు, ఆక్వా ఉత్పాదనలను పెద్ద ఎత్తున దిగుమతి చేసుకునే యూరప్, అమెరికాలో దిగుమతి సుంకాల పెంపు, ఉక్రెయిన్‌లో యుద్ధం కారణంగా అస్తవ్యస్తంగా మారిన సరఫరా వ్యవస్థవంటి కారణాలతో భారత ఆక్వా రంగం దాదాపు 25 వేల కోట్ల రూపాయల నష్టాలలో కూరుకుపోయిందని విజయసాయిరెడ్డి తెలిపారు. ఈ నేపథ్యంలో అమ్ముడుపోకుండా మిగిలిన ఆక్వా ఉత్పాదనల నిల్వలు గణనీయంగా పెరిగిపోయాయి. నిల్వ చేసేందుకు తగినన్ని కోల్డ్ స్టోరేజీ సౌకర్యాలు లేవు. దీంతో చేతికొచ్చిన ఆక్వా పంట స్టోరేజీ సౌకర్యం లేక కుళ్లిపోయి రైతులకు భారీ నష్టాలను కలిగించింది. దురదృష్టవశాత్తు దేశ ఆక్వా రంగంలో అత్యధిక ఉత్పాదన, ఎగుమతులలో అగ్రగామి అయిన ఆంధ్రప్రదేశ్‌పై దీని ప్రభావం తీవ్రంగా ఉందని విజయసాయిరెడ్డి పేర్కొన్నారు. ఆక్వా కల్చర్ రంగం ఇలాంటి సంక్షోభాల బారిన పడకుండా పటిష్టం చేయడంపైనే భారత నీలి విప్లవం భవిష్యత్తు ఆధారపడి ఉంటుంది. ఎగుమతుల ద్వారా బిలియన్ల డాలర్ల విదేశీ మారకద్రవాన్ని ఆర్జిస్తూ లక్షలాది కుటుంబాలకు జీవనోపాధిని కల్పిస్తున్న ఆక్వా రంగం భవిష్యత్తు ఇప్పుడు ప్రమాదంలో పడింది. ఈ విపత్కర పరిస్థితుల్లో ప్రభుత్వం తక్షణమే ఆక్వా రైతాంగాన్ని ఆదుకుని వారికి ఊరట కల్పించే చర్యలు చేపట్టాలి. అలాగే ఆక్వా ఉత్పాదనలను అధికంగా దిగుమతి చేసుకునే దేశాలతో సంప్రదింపులు జరిపి దిగుమతి సుంకాలను తగ్గించేలా, ఆక్వా దిగుమతులపై ఆంక్షలను సరళతరం చేసేలా తగిన చర్యలు తీసుకోవాలని విజయసాయిరెడ్డి ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

## జగన్‌రెడ్డి పాలనలో బీసీలు బ్రతుకులు బుగ్గిపాలు

అనకాపల్లి, ప్రభాతవార్త

జగన్‌రెడ్డి ఓటమి భయంతో బీసీలు దూరం అవుతున్నారని, సర్వే రిపోర్ట్‌లు తెలుసుకొని బీసీ జయహో సభ నిర్వహించి బీసీలను మరోసారి అవమానించారని మాజీ శాసనమండలి సభ్యులు తెలుగుదేశం పార్టీ అనకాపల్లి జిల్లా అధ్యక్షులు బుద్ధ నాగజగదీష్ , వైసీపీ ప్రభుత్వం పై మండిపడ్డారు. జగన్‌రెడ్డి దుర్మార్గమోసలు కన్నీరు కారుస్తూ బీసీల అభ్యన్నతికి పాటు పడుతున్నామని జయహో బీసీ సభ నిర్వహించడం ఎన్నికల భయం పట్టుకొని సభలు నిర్వహించడం ద్వారా తన భయాన్ని నిరూపించుకుంటున్నారని అన్నారు స్థానిక సంస్థలు, ఎన్నికల్లో బీసీలకు ఉండాల్సిన 34శాతం రిజర్వేషన్లను 24శాతానికి పరిమితం చేసి 16800 మంది బీసీలకు పదవులు దర్కకుండా చేశారని అత్యంత వెనుకబడబిన కులాలను సంచార జాతులనూర్ధిక విద్య ఉద యగ అవకాశాలు లేకుండా సామాజిక రంగాల్లో అభివృద్ధి చేయవలసిన రాజ్యాంగ బాధ్యతలను జగన్‌రెడ్డి ప్రభుత్వం విస్మరించినని తాను అన్ని వర్గాలకు కులాలకు ముఖ్యమంత్రి అన్న విషయం మర్చిపోయి ఒకే కులానికి ముఖ్యమంత్రిగా వ్యవహరిస్తున్నారని నాగజగదీష్ అన్నారు. రాష్ట్రంలో ఉన్న సొంత పార్టీ సర్పంచులు రాజీనామా కి సిద్ధపడ్డారని జగన్‌రెడ్డి కి ఇప్పటికైనా కనువిప్పు కలగాలని కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన 8600కోట్లు విడుదల చేయాలని అన్నారు. బీసీలకు ఉన్నతమైన పదవుల్లో ఉన్నత స్ధానం కలి ్పంచి 36కార్పొరేషన్లు 9ఫెడరేషన్లు పెట్టి అన్ని కులాల వారికి వారి కుల వృత్తుల ఆధారంగా సబ్సిడీ రుణాలు ఇచ్చి ఆదుకున్నారని అలాగే ఆదరణ పథకం ద్వారా 124కులవృత్తుల వారికి 964కోట్లు విలువైన ఆధునికరం పనిముట్లను 341రకాల పనిముట్లను 90శాతానికి అందజేశారని అలాంటి పదకాన్ని రద్దు చేసి బీసీల నోట్లో మట్టి కొట్టలేదా అని ప్రశ్నించారు. బీసీ యువత కోసం విద్యోన్నతి అంబేద్కర్ విద్య విదేశీ విద్య పథకాలను రద్దుచేయలేదా ఇకనైనా నీ అరాచకం పాలన కట్టిపెట్టి ప్రజలు ఇచ్చిన తీర్పును గౌరవించి బీసీలకు ఇచ్చిన హామీలను అమలు పరచాలని డిమాండ్ చేశారు.

## విజయవాడలో సిఎంఆర్ షాపింగ్ మాల్ ఘనంగా ప్రారంభం

అల్లిపురం, డిసెంబర్ 8, ప్రభాతవార్త

తెలుగురాష్ట్రాలలో అతిపెద్ద వస్త్ర వ్యాపార సంస్థ సిఎంఆర్ షాపింగ మాల్‌ను ఎంజి రోడ్డు విజయవాడలో గురువారం ప్రారంభించారు. సిఎంఆర్ ఫౌండర్ ఛైర్మన్ మావూరి వెంకటరమణ మేనేజింగ్ డైరెక్టర్ మావూరి బాలాజీ ఆధ్వర్యంలో జరిగిన ప్రారంభోత్సవ వేడుకలకు ముఖ్య అతిథిగా హాజరైన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గృహ నిర్మాణ శాఖా మంత్రి జోగి రమేష్ రిబ్బన్ కట్ చేసి ఘనంగా ప్రారంభోత్సవం చేయటం జరిగింది. అదేవిధంగా ఎనర్జిటిక్ స్టార్ రామ్ జ్యోతిప్రజ్వలన చేసి ప్రారంభోత్సవ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిఎంఆర్ ఫౌండర్ మావూరి వెంకటరమణ, డైరెక్టర్ మావూరి వెంకట పద్మావది మేనేజింగ్ డైరెక్టర్ మోహన్‌బాలజీ, ముఖ్య అతిధులుగా వెల్లంపల్లి శ్రీనివాసరావు, శాసనసభ్యులు, విజయవాడ వెస్ట్ కేశినేని (శ్రీనివాస్9ణాని) పార్లమెంట్ సభ్యులు, విజయవాడ, మల్లాది విష్ణు, శాసనసభ్యులు, విజయవాడ సెంట్రల్ గద్దె రామ్మోహన్ శాసనసభ్యులు, విజయవాడ ఈస్ట్ మలినేని రాజయ్య, ఛైర్మన్ , విజయాగ్రో ప్రొడక్ట్స ప్రైవేట్ లిమిటెడ్ డా.పి గౌతవమ్‌రెడ్డి, ఛైర్మన్ ఏపీ స్టేట్ ఫైబర్ నెట్ రాయన భాగ్యలక్ష్మి, విజయవాడ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్, జయానా మురళీకృష్ణ, సుజాత అసోసియేట్స్ ప్రైవేట్ లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్ నాదేండ్ల రవీంద్ర కుమార్ రవీంద్ర కార్పొరేట్, కంకటాల మల్లిక్ కంకటాల గ్రూప్ ఛైర్మన్ కోనేరు శివకాంచన లత సెక్రటరీ కె ఎల్ ఎడ్యుకేషన్ ఫౌండేషన్ ట్రస్ట్ తదితరులు పాల్గొన్నారు.ప్రత్యేక అతిధులుగా ప్రముఖ సినీ హీరో రామ్‌పోతినేని, హీరోయిన్ మెహరిన్ హాజరయ్యారు. హీరో రామ్ హీరోయిన్ మెహరిన్ వేదికపై నుంచి అభిమానులకు అభివాదం చేస్తూ హుషారెత్తించారు. అభిమానులు, హీరో రామ్‌ను చూడగానే హర్షాతిరేకాల చేస్తూ ఈలలు వేస్తూ సందడి చేశారు. అనంతరం వేదికపై హీరో రామ్ మాట్లాడుతూ ఆదరణతోనే హీరోగానే ఎన్నో హిట్ సినిమాలలో నటించానని పేర్కొన్నారు. ప్రేక్షకుల ఆదరణ ఇలానే ఉండాలని కోరారు. సినీస్టార్లు షాపింగ్ మాల్‌లో వివిధ విభాగాలను సందర్శించి అందరినీ అకట్టుకున్నారు.ఈసందర్భంగా మావూరి రమణ మాట్లాడుతూ 21బ్రాంచిని ప్రపంచ స్థాయి షాపింగ్ అనుభూనతిన కలిగించే విధంగా తీర్చిదిద్ది విజయవాడ ప్రజలను అకట్టుకునేలా ఏర్పాటు చేయటం జరిగిందన్నారు. మా షాపింగ్‌మాల్‌లో వివిధ వైరైటీల వస్త్రాలను, బంగారు ఆభరణాలను నగర ప్రజలు ఆధరించాలని కోరారు.

## ఘనంగా కె కె రాజు పుట్టిన రోజు వేడుకలు

అల్లిపురం, డిసెంబర్ 8, ప్రభాతవార్త

విశాఖ ఉత్తర నియోజకవర్గం సమన్వయకర్త రాష్ట్ర నెడ్ క్యాప్ ఛైర్మన్ కె కె రాజు పుట్టినరోజు సందర్భంగా గురువారం నియోజకవర్గంలో గల ఆయన అభిమానులు, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ఆధ్వర్యంలో పుట్టినరోజు వేడుకలు బాలయ్యశాస్త్రి లేఔట్ లో గల ఉత్తర నియోజకవర్గం పార్టా కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా కె కె రాజు కేక్ కట్ చేసి పలువురికి పంచారు. అనంతరం ఈ కార్యాలయంలో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరంను పరిశీలించారు. ఈ రక్తదాన శిభిరంలో అధికసంఖ్యలో కార్యకర్తలు, యువకులు పాల్గొని రక్తదానం చేశారు. ఈసందర్భంగా పలువురు మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్‌రెడ్డి ఆశయాలకు అనుగుణంగా కెకె రాజు పనిచేస్తూ విశాఖ ఉత్తర నియోజకవర్గం ను ఒక ఉత్తమ నియోజకవర్గంగా అభివృద్ధి చేయుటకు అహర్నిశలు కృషి చేస్తున్నారని అన్నారు. ముఖ్యమంత్రి ఆశీస్సులతో వచ్చే ఎన్నికల్లో మన కెకెరాజు ఎమ్మెల్యేగా పోటీ చేస్తున్నారని ప్రతి ఒక్కరూ ఆయనని దీవించి అత్యధిక మెజార్టితో ఎమ్మెల్యేగా గెలిపించాలని ఈ సందర్భంగా కోరారు. ఈ కార్యక్రమంలో జీవీఎంసీ ఫ్లోర్ లీడర్ బాణాల శ్రీనివాసరావు, డిప్యూటీ ఫ్లోర్ లీడర్లు అల్లు శంకర్రావు, కంపా హనోక్ , కార్పొరేటర్లు మాజీ కార్పొరేటర్లు, వార్డు సభ్యులు అధ్యక్షులు, పలు కార్పొరేషన్ ఛైర్మన్లు డైరెక్టర్లు, పలు శాఖల అధికారులు, సిబ్బంది నియోజకవర్గంలో గల సీనియర్ వైసీపీ నాయకులు, మహిళలు, యువకులు, కార్యకర్తలు, అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

### కనకమహాలక్ష్మీ అమ్మవారికి

## ఘనంగా పూజ నిర్వహించిన ముత్యాల సూర్యకుమారి

7వ పేజీ తరువాయి

గవరపేట, శ్రీకనకమహాలక్ష్మి వీధిలో వెలిసిన శ్రీ కనకమహాలక్ష్మి అమ్మవారి మార్గశిర మాస మహోత్సవంలో భాగంగా మూడవ గురువారం నాడు శ్రీ కనకమహాలక్ష్మి అమ్మవారికి 101కలశ పంచామృత అభిషేకాలతో చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా ఎం వి ఆర్ గ్రూప్ కంపెనీస్ ఛైర్మన్ ముత్యాల వెంకటేశ్వరరావు, సతీమణి ముత్యాల సూర్యకుమారి తనయుడు ముత్యా సతీషు విచ్చేశారు ముందుగా ఆలయ కమిటీ సభ్యులు మేళతాళాలతో పూర్ణకుంభంతో వేదమంత్రాలు మధ్య స్వాగతం పలికారు. అనంతరం శ్రీ అమ్మవారికి ముత్యాల సూర్యకుమారి ముత్యాల సతీస్‌బాబు చేతుల మీదుగా అమ్మవారికి అభిషేకాలు అనంతరం ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ కమిటీ సభ్యులు ముత్యాల సూర్యకుమారి ముత్యాల సతీస్‌బాబుకు సాల్ ్వ కప్పి ఘనంగా సన్మానించారు అమ్మవారి చిత్రపటానికి అమ్మవారి తీర్థప్రసాదములు వారికి అందజేశారు. ఈకార్యక్రమంలో శ్రీకనకమహాలక్ష్మి అమ్మవారి కమిటీ సభ్యులు ఎం వి ఆర్ యువసేన సభ్యులు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## నూకంబిక అమ్మవారిని దర్శించికున్న మంత్రి అమర్నాధ్

7వపేజీ తరువాయి

గున్నయ్యనాయుడు, గొల్లవిల్లి శ్రీనివాసరావు, పొలమరశెట్టి మురళి పెతకంశెట్టి జగన్‌మోహన్‌రావు, సకల గోవిందు ఆళ్ల నాగేశ్వరరావు మలసాల కిషోర్, మున్నూరు శీను, గైపూర్ రాజు, ఉగ్గిన అప్పారావు, కొండూరు రవి బుద్ధ రాజు మనోజ్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## జాబ్ కార్డు కలిగిన కుటుంబాలకు ఉపాధి పనులు కల్పించండి : ఐటిడిఏ పిఓ రోణంకి గోపాలక్రిష్ణ

పాడేరు, డిసెంబరు 8 ప్రభాతవార్త

ఉపాధి హామీ జాబ్ కార్డు కలిగిన ప్రతీ కుటుంబానికి ఉపాధి పనులు కల్పించాలని ఐటిడీఏ పీఓ రోణంకి గోపాల కృష్ణ ఆదేశించారు. ఐటిడిఏ కార్యాలయం నుండి 11 మండలాల ఇంజనీరింగ్ అధికారులు, ఎంపిడిఓలు, ఉపాధిహామీ అధికారులు, ఎటిడబ్ల్యూఓలు, ఎంఇఓలతో గురువారం వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఉపాధిహామీ పనులు, గృహ నిర్మాణాలు, గడప గడపకు మన ప్రభుత్వంలో మంజూరు చేసిన పనులు, మిషన్ కనెక్ట్ పాడేరు, ప్రభుత్వ ప్రాధాన్యతా భవనాలు, మనబడి నాడు నేడు పనులు, జల జీవన్‌మిషన్ పనులపై సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధి కూలీల ఆధార్ సీడింగ్ వేగంగా చేయాలని సూచించారు. స్వయం సహాయక సంఘాల ద్వారా గృహ నిర్మాణాలకు రూ.35 వేలు రుణాలను మంజూరు వేయాలని సూచించారు. గడప గడపకు మన ప్రభుత్వంలో మంజూరు చేసిన పనులు నిర్దిష్టమైన సమయానికి పూర్తి చేయాలని చెప్పారు. తాగు నీటి సమస్యలు తలెత్తకుండా జల జీవన్ మిషన్ పనులు పూర్తి చేయడానికి గ్రామీణ నీటి సరఫరా విభాగం ఇంజనీరింగ్ అధికారులు దృష్టి పెట్టాలన్నారు. పూర్తి చేసిన ప్రభుత్వ ప్రాధాన్యతా భవనాలను సంబంధిత అధికారులకు అప్పగించి వినియోగంలోకి తీసుకుని రావాలన్నారు. జాజుల పాలెం - అంజలి శనివారం, గుల్లేలు -ఖంద్రూం, చింతపల్లి - సీలేరు రోడ్డు పనుల పురోగతిపై సంబంధిత ఇంజనీరింగ్ అధికారులను అడిగి తెలుసు కున్నారు. గుత్తుల పుట్టు రోడ్డుకు రూ.35 లక్షలు మంజూరు చేశామని యుద్ధ ప్రాతిపదికన పనులు జరిపించాలని చెప్పారు. నాడు నేడు పనులకు విడుదల చేసిన నిధులు ఖర్చు చేసి పనులు వేగంగా పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ సమావేశంలో డిఇఓ డా.పి.రమేష్, గిరిజన సంక్షేమ శాఖ ఇఇలు డివిఆర్ ఎం రాజు, కె.వేణుగోపాల్, రహదారులు భవనాల శాఖ ఇఇ బాల సుందరబాబు, పంచాయితీ రాజ్ ఇఇటి, కొండయ్యపడాల్, హౌసింగ్ పిడి బిహెర్ శ్రీనివాస్, ఇఇ బాబు, గ్రామీణ నీటి సరఫరా విభాగం ఇఇ లీలా కృష్ణ డిఇ ప్రకాష్ ఎటిడబ్ల్యూ ఓ.ఎల్.రజని, ఎంఇఓ సరస్వతి, తదితరులు పాల్గొన్నారు.

## సైబర్ కేటుగాళ్ల చిక్కుముడి విప్పిన పాడేరు పోలీసులు

పాడేరు, డిసెంబర్8,ప్రభాతవార్త

2020 ఏడాది నవంబర్ నెలలో ముద్రా లోన్ ఇస్తామని పాడేరులో ఉండే ఒక ప్రముఖ టీచర్‌కు కాల్ చేయగా తన అవసరాల దృష్ట్యా సదరు టీచర్ లోన్‌కు ఆన్లైన్‌లో డాక్యుమెంట్స్ పంపించగా టీచర్‌కు 3 లక్షల లోన్ మంజూరయ్యిందని వివిధ ఫీజులు కింద రూ.92 వేలు కట్టాలని ఆ డబ్బులు మళ్ళీ రిఫండ్ అవుతాయని చెప్పగా ఆ టీచర్ నమ్మి రూ.92 వేలు కట్టిన తరువాత మీకు రూ.10 లక్షల లోన్ మంజూరు అయ్యిందని ఇంకా ఫీజులు కట్టాలని చెప్పగా సదరు టీచర్ మరల కొంత మొత్తాన్ని ఫోన్ పే ద్వారా చెల్లించడం జరిగిందని అలా సదరు టీచర్ మొత్తం రూ.34,80,152లు వారికి వివిధ అకౌంట్‌లకు చెల్లించిందని తరువాత 2022 సెప్టెంబర్‌లో టీచర్ మోసపోయిన విషయాన్ని తెలుసుకొని పాడేరు పోలీస్ స్టేషన్‌లో కంప్లైంట్ ఇవ్వగా పాడేరు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. జిల్లా ఎస్పీ సతీష్ కుమార్ ఈ కేసుపై ప్రత్యేక శ్రద్ద తీసుకొని పాడేరు ఇన్‌ఛార్జి ఏఎస్ పి ప్రతాప్ కిషోర్ పర్యవేక్షణలో పాడేరు సీఐ సుధాకర్ రెండు ప్రత్యేక బృందాలతో అన్ని విధాలుగా దర్యాప్తు చేసి సైబర్ నేరగాళ్ల అడ్రస్ బీహార్‌లోని మారుమూల ప్రాంతమైన ఘోస్రావాన్ ప్రాంతంగా గుర్తించి అక్కడకు రెండు బృందాలను పంపించి ఒక ముద్దాయిని పట్టుకోవడం జరిగిందని తెలిపారు. సదరు వ్యక్తి పేరు ఘన శ్యామ్ కుమార్ సన్‌ఆఫ్ అశోక్ సింగ్, 25సం.లు, మహిళ గ్రామం, ఘోస్రావన్ పోస్ట్, నలంద జిల్లా, బీహార్ రాష్ట్రం, సదరు వ్యక్తిని పాడేరు సీఐ సుధాకర్ అరెస్ట్ చేసి గురువారం కోర్టులో ప్రవేశ పెట్టగా కోర్టు నిందితుడికి రిమాండ్ విధించింది. సెంట్రల్ జైలుకు పంపారు. మిగతా కొంత మంది ముద్దాయిలను త్వరలో పట్టుకుంటామని పాడేరు సీఐ తెలిపారు. ఈ నేపథ్యంలో పాడేరు సీఐ సుధాకర్ మాట్లాడుతూ ప్రజలు ముఖ్యంగా విద్యావంతులు, ఉద్యోగస్తులు సైబర్ నేరాల విషయంలో చాలా జాగ్రత్తగా ఉండాలని తెలిపారు. సైబర్ నేరగాళ్లు విద్యావంతులు, ఉద్యోగస్తులను టార్గెట్ చేస్తున్నందున సరైన అవగాహన కలిగి ఉండాలని తెలిపారు. ఒకసారి డబ్బులు పోగొట్టుకుంటే మళ్ళీ డబ్బులు రికవరీ చేయడం చాలా కష్టం కావున సైబర్ నేరగాళ్లు పంపించే వెబ్ లింకులు, డాక్యుమెంట్లు, మాయ మాటలు దయచేసి నమ్మవద్దని సిఐ హితవు పలికారు.

### గిరిజనులు గంజాయి సాగు నుండి మళ్ళించే

## వ్యవసాయ, ఉద్యాన పంటల పథకాలను సద్వినియోగం చేసుకోవాలి

### జిల్లా ఉద్యాన శాఖాధికారి రమేష్

పాడేరు, డిసెంబర్ 8,ప్రభాతవార్త

జిల్లాలో గిరిజనులను గంజాయి సాగు నుండి వ్యవసాయ, ఉద్యాన పంటలు వైపు మళ్ళించేందుకు ప్రభుత్వం అనేక పథకాలను ప్రవేశ పెట్టిందని, వాటిని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా ఉద్యాన శాఖాధికారి రమేష్ పేర్కొన్నారు. ఉద్యాన శాఖ ద్వారా ఆర్‌కెవివైలో భాగంగా పంట విస్తరణ పథకం కింద రూ.8.60 లక్షలతో 756 హెక్టార్లలో గిరిజన రైతులకు మామిడి, జీడీ మామిడి, అల్లం, ఆయిల్ పామ్‌లో కోకో మొదలైన పంటలకు ఆర్థిక సహాయం అందిస్తున్నట్లు తెలిపారు. 100 హెక్టార్లలో కూరగాయల పంటలు సాగుకు రూ.20 లక్షల ఆర్థిక సహాయం అందిస్తున్నట్లు తెలిపారు. అదే విధంగా ఎంఐడిహెచ్ పథకం కింద జామ, మామిడి, జీడిమామిడి, టిష్యూ అరటి, బొప్పాయి డ్రాగన్ ఫ్రూట్, స్ట్రాబెర్రీ, అవకాడో తోటలకు రూ.59.67 లక్షలతో 311 హెక్టర్లు అభివృద్ధికి రైతులను గుర్తించడం జరిగిందన్నారు. రూ.22.40 లక్షలతో 224 హెక్టార్లలో జీడి మామిడి తోటల పునరుద్దరణకు రైతులను గుర్తించడం జరిగిందన్నారు. రక్షిత సాగు పద్ధతిలో రూ.51.53 లక్షల వ్యయంతో 26 షేడ్ నెట్ల నిర్మాణానికి ప్రతిపాదనలు సిద్ధం చేశామన్నారు. అదే విధంగా అగ్రికల్చర్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ ఫండ్ పథకం క్రింద రైతు ఉత్పత్తిదారుల సంఘాల ద్వారా పలువురు రైతులకు ఉపయోగపడే విధంగా జిల్లాలో 75% రాయితీతో రూ.15 లక్షలతో 22 గోదాములు, రెండు కోల్డ్ స్టోరేజ్‌ల నిర్మాణాలను చేపట్టామన్నారు. ప్రధాన మంత్రి - సూక్ష్మ ఆహార శుద్ధి పరిశ్రమల పథకం క్రింద 30 చిన్న తరహా పరిశ్రమలకు రుణ సదుపాయం కల్పించడం జరుగుతున్నదని, ఉద్యాన శాఖ - సూక్ష్మ నీటి పారుదల శాఖ ద్వారా ఉద్యాన పంటలకు బిందుసేద్యం క్రింద డ్రిప్, స్ప్రింక్లర్స్ ఏర్పాటుకు రైతులను గుర్తించడం జరిగిందని రమేష్ తెలిపారు. ఐటిడిఎ - కాఫీ ప్రాజెక్ట్ ద్వారా రైతులకు 15వేల కాఫీ మొక్కలను, 15 లక్షల మిరియాల మొక్కలను అందించడం జరిగిందని, వ్యవసాయ శాఖ ద్వారా 430 టన్నుల రాజ్మా విత్తనాలను గిరిజన రైతులకు సరఫరా చేశామని వివరించారు. అదేవిధంగా రైతు భరోసా కేంద్రాల్లో ఉన్న గ్రామ వ్యవసాయ, ఉద్యాన సహాయకుల ద్వారా వ్యవసాయ, ఉద్యాన శాఖలో గల ప్రభుత్వ రాయితీ పథకాలు, వివిధ రకాల పండ్ల తోటల విస్తరణ పథకాలు, పునరుద్ధరణ పథకాలు, ఉద్యాన యాంత్రీకరణ పథకాలు, సూక్ష్మ సేద్యం ఐటిడిఎ ఉద్యానశాఖ ద్వారా అమలు చేయబడుతున్న రాయితీ పథకాలపై అవగాహన కల్పిస్తున్నామన్నారు. ప్రతి రైతు భరోసా కేంద్రం పరిధిలో ప్రతి మంగళవారం తోటబడి కార్యక్రమం ద్వారా వివిధ పంటలపై సస్య రక్షణ చర్యలు, యాజమాన్య పద్దతులపై గిరిజన రైతులకు అవగాహన కల్పిస్తున్నామని, వీటిని గిరిజన రైతులు గంజాయి సాగుకు ప్రత్యామ్నాయంగా వినియోగించుకోవాలని ఆయన కోరారు.

## జ్యోతిర్మయి బాబా ఆశయాలు ఆచరణీయం

చోడవరం డిసెంబర్ 8 ప్రభాతవార్త

భగవాన్ శ్రీ జ్యోతిర్మయి బాబా ఆశయాలు సిద్ధాంతాలు ఆచరణీయమని ప్రభుత్వ విప్, చోడవరం శాసనసభ్యులు కరణం ధర్మశ్రీ అన్నారు. గురువారం బాబా జన్మదిన వేడుకల్లో ఆయన పాల్గొని ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. చోడవరం నియోజవర్గ పరిధిలోగల బుచ్చయ్యపేట మండలం కోమల్లపూడిలో గల జ్యోతిర్మయి బాబా ఆశ్రమంలో జరిగిన వేడుకల్లో ఆయన పాల్గొని ఆశ్రమ ఆవరణలో మొక్కలు నాటారు. బాబా ఆశ్రమం ప్రశాంతత నిలయమని ఆయన అందించిన సేవలు సూచించిన మార్గం మార్గదర్శనమని చెబుతూ బాబా భక్తులకు బాబా జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.

## గ్రామపంచాయితీ అభివృద్ధిపై సమగ్ర ప్రణాళిక

చోడవరం డిసెంబర్ 8 ప్రభాతవార్త

గ్రామ పంచాయితీల సమగ్ర అభివృద్ధిపై చర్చించి ప్రణాళిక రూపొందించేందుకు గురువారం చోడవరం మండల ప్రత్యేక అధికారిని కే రాజేశ్వరి అధ్యక్షతన మండల స్థాయి అధికారులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఎండిఓ శ్యాంసుందర్, తహశీల్దార్ ఎల్. తిరుమల బాబు, ఎంపీపీ గాడ్ కాసులమ్మ, వివిధ శాఖల అధికారులు పాల్గొని సమగ్ర అభివృద్ధిపై ప్రణాళిక రూపొందించేందుకు చర్చించారు.

## అల్లూరి మన్యంలో చలి పంజా

పాడేరు, అక్టోబర్ 29,ప్రభాతవార్త



అల్లూరి సీతారామరాజు జిల్లా మన్యంలో చలి తీవ్రత ప్రారంభం అయింది. మన్యంలో చలి మంచు గత వారం రోజులుగా కురుస్తూ ఉండటంతో మన్యంలో నివసిస్తున్న ప్రజలు స్వెట్టర్లు, జర్కినీలు, శాలువా కప్పుకుంటూ చలి శరీరానికి తగలకుండా ఉండేలా జాగ్రత్తలు పడుతున్నారు. అల్లూరి జిల్లా కేంద్రం పాడేరులో శనివారం 13 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదు అయింది. చలి తీవ్రత రానున్న రోజుల్లో మరింత పెరిగే అవకాశాలు ఉన్నాయని పర్యావరణ నిపుణులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. శనివారం పాడేరు పట్టణంలో చలి మంచు కుస్తుండటం ప్రజలు వారి వారి పనుల నిమిత్తం బయటకు వచ్చి వెళుతున్నారు. గిరిజన రైతులు పండించే అల్లం, టమోటా, కర్రపెండ్లం, బంతి పూలు ఇతర అటవీ ఉత్పత్తులు విక్రయించడానికి చలిలోనే వణుకుతూ పాడేరు కేంద్రానికి వచ్చి వక్రయాలు చేస్తున్నారు. చలి తీవ్రత ఎక్కువ కావడంతో రోడ్డుపక్కనే చలి మంటలు వేసుకుంటూ ప్రజలు కొంత సేపు ఉపసమనం పొందుతున్నారు. పాడేరు అంబేద్కర్ జంక్షన ప్రదేశం అంతా మంచు కురుస్తున్నా గిరిజన రైతులు విక్రయాలకు తీసుకువచ్చే అటవీ ఉత్పత్తుల క్రయ విక్రయాలతో సందడిగా మారింది. చలి మంచు రాత్రి 10 గంటల నుంచి మొదలై ఉదయం 8 గంటల వరకూ మంచు కురుస్తుండటంతో వాహనాలు నడిపే వాహనచోదకులు ఎల్లో లైట్లు వేసుకుంటూ అప్రమత్తంగా వాహనాలను నడుపుతున్నారు.

# విద్యకు అధిక ప్రాధాన్యత : డిప్యూటీ సీఎం



సాలూరు, డిసెంబర్ 8 ప్రభాతవార్త : ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి విద్యకు అధిక ప్రాధాన్యత ఇస్తున్నట్టు ఏ దేశంలో కానీ ఏ రాష్ట్రంలో గానీ లేదని అందుకే ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ప్రభుత్వ పాఠశాలలు, కాలేజ్‌లు నూతన హంగులతో కార్పోరేట్ స్కూల్స్, కాలేజ్‌లకు ధీటుగా రూపుదిద్దుకున్నాయని డిప్యూటీ సీఎం పీడిక రాజన్నదొర స్పష్టం చేశారు. గురువారం ఉదయం స్థానిక డిగ్రీ కాలేజ్‌లో 2 కోట్ల 80 లక్షలతో నూతనంగా నిర్మించిన అదనపు గదుల ప్రారంభోత్సవం, అలాగే 3 కోట్ల 60 లక్షలతో మహిళ వసతి గృహం కు ఆయన చేతుల మీదుగా భూమిపూజ నిర్వహించారు. అనంతరం నూతనంగా నిర్మించిన గదులను, విద్యార్థులు ఉపయోగించే విద్యా పరికరాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం విద్యార్థుల కోసం అన్ని సదుపాయాలు సమకూరుస్తుందని విద్యార్థులు చేయవలసింది బాగా చదువుకుని మంచి ఉన్నత స్థాయిలో ఉండాలని కోరారు. అంతేకాకుండా ప్రతి విద్యార్థి చదువుపైనే దృష్టిపెట్టాలని అంతే గానీ ఇతర విషయాలు ప్రేమ, దోమ అంటూ తమ జీవితాలను, తల్లిదండ్రుల ఆశలను నాశనం చేయకూడదని పలు విషయాలు సూచించారు. మున్సిపల్ చైర్‌పర్సన్ ఈశ్వరమ్మ, వైస్‌చైర్మన్ వంగపండు.అప్పలనాయుడు, వైకాపా నాయకులు జర్జాపు ఈశ్వరరావు, సూరిబాబు, రాపాక మాధవరావు,పిరిడి రామకృష్ణ, ప్రిన్సిపాల్ రాధాకృష్ణ, కాంట్రాక్టర్ శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

# మద్దతు ధరకు ధాన్యం విక్రయించాలి

### – జాయింట్ కలెక్టర్ ఆనంద్



గరుగుబిల్లి, డిసెంబర్ 8 ప్రభాతవార్త : మద్దతు ధరకుధాన్యం విక్రయించాలని జాయింట్ కలెక్టర్ ఓ.ఆనంద్ రైతులను కోరారు.మండల పరిధిలోని చిన గుడబలో జాయింట్ కలెక్టర్ బుధవారం పర్యటించారు. ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని తనిఖీచేశారు. తేమ,నాణ్యత కొలిచే యంత్రాల పనితీరును పరిశీలించారు. ధాన్యం కొనుగోలు కేంద్రం సిబ్బందికి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ధాన్యం కొనుగోలు సాఫీగా జరుగుటకు అన్ని చర్యలు తీసుకున్నామన్నారు. ధాన్యం కొనుగోలుపై రైతులు పూర్తి అవగాహన పొందాలని కోరారు. మద్దతు ధర కంటే తక్కువ ధరకు విక్రయించ వద్దని పిలుపునిచ్చారు. ప్రభుత్వము ద్వారా కొనుగోలు చేసిన ధాన్యము నింపడానికి రైతులే గోనె సంచులను ఏర్పాటు చేసుకుంటే, ప్రతి 40 కిలోల సామర్థ్యం గల గోనె సంచికి రూ.3.39 లు చెల్లించడం జరుగుతుందని జాయింట్ కలెక్టర్ అన్నారు.రైతులకు ధాన్యం రవాణా ఖర్చులు రైతులకు ధాన్యం రవాణా ఖర్చులు చెల్లించుటకు నిర్ణయించినట్లు జాయింట్ కలెక్టర్ తెలిపారు. ధాన్యం రవాణా అంశాన్ని కాంట్రాక్టర్లకు అప్పగించడం జరిగిందని, అయితే రైతుల ధాన్యం కొనుగోలు నిబంధనలకు అనుగుణముగా కొనుగోలు కేంద్రాల ద్వారా కొనుగోలు చేసిన తరువాత రైస్ మిల్లులకు తరలించడానికి అయ్యే రవాణా చార్జీలు రైతులు భరిస్తే దానిని చెల్లిస్తామని ఆయన వివరించారు. ప్రభుత్వం నిర్దేశించిన ధరలను రైతులకు ఇవ్వడం జరుగుతుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో మండల తహాశీల్దార్ అజూరఫీ జాన్ మండలవ్యవసాయశాఖ అధికారిని రేగిడి. విజయభారతి, తదితరులు పాల్గొన్నారు.

# షిరిడీ సాయి ఆలయంలో అన్న సమారాధన



పాచిపెంట, డిసెంబర్ 8 ప్రభాతవార్త : అన్నిదానాల కంటే అన్నదానం మిన్న అన్న సామెతకు పాచిపెంట మండల కేంద్రానికి చెందిన బొడ్డు సూర్యారావు దంపతులు వారి ఆర్థిక సౌజన్యంతో కర్రి వలస గ్రామంలో వెలసిన షిరిడీ సాయి ఆలయంలో స్వామి వారికి భక్తిశ్రద్ధలతో నైవేద్యం సమర్పించి అనంతరం భక్తులకు అన్న ప్రసాదం అందించారు. అన్న సమారాధన స్వర్గీయులు బొడ్డు రామారావు జ్ఞాపకార్థం అన్న సామరాధన తన కుమారుడు సూర్యారావు ఏర్పాటు చేశారు. ఈ ఆలయంలో ప్రతి గురువారం భక్తులు విచ్చేసి స్వామివారికి నైవేద్యం సమర్పించి భక్తులకు అన్న సమారాధన చేయడం ఆలయం వెలసిన పుటించి ఆనవాయితీగా మారింది. అవకాశం కలిగిన భక్తులందరూ స్వామివారికి అన్నదాన కార్యక్ర మానికి సహకరించవలసిందిగా కార్వాన్స్ గ్రామస్తులు కమిటీ కోరుతున్నారు.

# మన 'ఖర్మ'తో దుమ్ము రేపుతున్న టీడీపీ



శృంగవరపుకోట, డిసెంబర్ 8 ప్రభాతవార్త : రాష్ట్రంలో వైసీపీ ప్రభుత్వం వైఫల్యాలు, అరాచకాలు ప్రజలు దృష్టికి తీసుకెళ్లేందుకు టిడిపి పార్టీ తలపెట్టిన " మన ఖర్మ మనరాష్ట్రానికి" కార్యక్రమం రాష్ట్రం మొత్తం మీద ప్రచారం ఎలావుందో గాని విజయనగరం జిల్లా ఎస్‌కోట నియోజకవర్గంలో మాత్రం మనఖర్మ కార్యక్రమం దుమ్ము రేగుతున్నట్లు తెలుస్తోంది.ఎస్‌కోట నియోజకవర్గ టిడిపి పార్టీ ఇన్ ఛార్జ్ మాజీ ఎమ్మెల్యే కోళ్ల లలితకుమారి ఆధ్వర్యంలో జరుగుతున్న మన ఖర్మ కార్యక్రమం నియోజకవర్గ టీడీపీ పార్టీ నాయకులు, కార్యకర్తలుతో జయభేరి మోగిస్తోంది. నియోజకవర్గలో ఉన్న ఎస్‌కోట, జామి, వేపాడ, లక్కవరపుకోట, కొత్తవలస మండలాల్లో మనఖర్మ కార్యక్రమం జోరందుకుంది. ఈ కార్యక్రమంలో బాగంగా ఇటీవలే ఎస్.కోట నియోజకవర్గంలో జరిగిన మనఖర్మ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న టీడీపీ పార్టీ విశాఖ పార్లమెంటు ఇన్ చార్జ్ ఎం.శ్రీభరత్ చేపట్టిన ప్రచారంతో ఒకదశలో నియోజకవర్గ టీడీపీ పార్టీ నాయకులు, కార్యకర్తలు లలో కొత్త ఉత్సాహం నింపిందనడంలో ఎటువంటి సందేహం లేదు.అదే ఉత్సాహంతో మండలాల వారీగా టీడీపీ నేతలు మనఖర్మ కార్యక్రమంలో పాల్గొంటు వైసీపీ ప్రభుత్వ అవినీతి, అరాచకాలు, వైఫల్యాలును ఎండకడుతూ ప్రజలతో సన్నిహిత సంబంధాలను ఏర్పరుచుకుంటున్నట్లు తెలుస్తోంది. మొత్తం మీద మాజీ ఎమ్మెల్యే కోళ్ల ఆధ్వర్యంలో జరుగుతున్న మనఖర్మ మనరాష్ట్రానికి కార్యక్రమం రాష్ట్ర, జిల్లా స్థాయిలలో ఎస్ కోట నియోజకవర్గంలో ప్రచారంలో దుమ్ము రేపుతుందనడంలో ఎటువంటి సందేహం లేదు. మరి మున్ముందు ఈ కార్యక్రమం ఏస్థాయికి చేరుకుంటుందో చూడాల్సిందే.

# రోడ్ల విస్తరణలో అవకతవకలు అవాస్తవం



గజపతినగరం, డిసెంబర్ 8 ప్రభాతవార్త : 26వ నెంబర్ జాతీయ రహదారి విస్తరణ పనుల్లో అవకతవకలు జరిగినట్లు చేసిన ఆరోపణలు అవాస్తవమని ఆర్అండ్‌బి డి.ఇ కె.వి.ఆర్.నర్సింహులు అన్నారు. గురువారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ టిడిపి నాయకులు చేసిన ఆరోపణలలో నిజం లేదన్నారు. తమకు పార్టీలు, రాజకీయాలతో సంబంధం లేదన్నారు. తమ ఉన్నతాధికారులు ఆదేశాలు మేరకు రోడ్డుకు ఇరువైపుల 50 అడుగులు కొలతలు వేసి బ్లాక్ మార్క్ చేశామన్నారు. ఆ మేరకే విస్తరణ పనులు చేపట్టామని ఎటువంటి పక్షపాత దోరణి లేదన్నారు. కొలతలు పాదర్శకంగా వేసి, కొలతలు ప్రకారమే తొలగింపులు చేపట్టామన్నారు. అనంతరం విలేకర్ల బృందం సమక్షంలో రోడ్డు మధ్య నుంచి 50 అడుగులు కొలత వేసి చూపించారు. ఆరోపణలు చేసిన షాపింగ్ కాంప్లెక్స్ వద్ద కూడా మరోమారు కొలతలు వేసి చూపించారు. జిపిఎస్ పద్దతి ప్రకారమే కొలతలు చేపట్టామని, ఎటువంటి అక్రమాలకు తావులేదన్నారు. ఆ అవసరం కూడా తమకు లేదన్నారు. ఈ కార్యక్రమంలో ఎఇ ఎస్.సురేష్‌కుమార్, సర్వేబృందం పాల్గొన్నారు.

# వైసీపీ హయాంలో రాష్ట్రానికి శని పట్టింది

### – మాజీ మంత్రి పతివాడ



నెల్లిమర్ల, డిసెంబరు 8 ప్రభాతవార్త : వైసిపి అధికారంలోనికి వచ్చిన నుంచి రాష్ట్రానికి శనిపట్టినట్లయిందని మాజీ మంత్రి, టిడిపి సీనియర్ నాయకుడు పతివాడ నారాయణస్వామినాయుడు విమర్శించారు.నెల్లిమర్ల నగరపంచాయితీలోని 6,10 వార్డుల్లో గురువారం జరిగిన 'ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి' కార్యక్రమానికి మాజీ మంత్రి పతివాడ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. నెల్లిమర్లలోని పలు వీధులు తిరిగి సాధారణ ప్రజలను కలిసి మాట్లాడారు. రాష్ట్రంలో అధికారంలో ఉన్న వైసిపి ప్రభుత్వ పాలనా తీరుపై ఆరా తీశారు. టిడిపి ముద్రించిన ప్రశ్నా పత్రంలోని అంశాలపై వారి నుంచి అభిప్రాయాలను సేకరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వ హయాంలో రాష్ట్రంలో అభివృద్ధి కుంటుపడిందని అన్నారు. ఉపాధ్యాయ, ఉద్యోగ నియామకాలు లేవని, రోడ్లు అధ్వాన్నంగా ఉన్నాయని అన్నారు. గ్రామాల్లో సామాజిక భవనాల నిర్మాణాల ఊసే లేదని అన్నారు.రానున్న ఎన్నికల్లో వైసిపిని ఇంటికి సాగనంపేందుకు ప్రతి ఒక్కరు సన్నద్ధం కావాలని సూచించారు.ఈ కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర కార్యదర్శి కర్రోతు బంగార్రాజు, జిల్లా కార్యదర్శి లెంక అప్పలనాయుడు, నగర పంచాయితీ అధ్యక్షురాలు బయిరెడ్డి లీలావతి, మండల కమిటి అధ్యక్షుడు కడగల ఆనంద్ కుమార్, జిల్లా అధికార ప్రతినిది గేదెల రాజారావు, జిల్లా మహిళా కార్యదర్శి లెంక హైమావతి, రాష్ట్ర ఎస్‌సి సెల్ అధికార ప్రతినిధి పోతల రాజప్పన్న, పార్టీ టిఎన్ఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు పతివాడ తారకరామానాయుడు,బయిరెడ్డి నాగేశ్వరరావు, అవనాపు సత్యనారాయణ, అట్టాడ శ్రీధర్ (బుజ్జి), బొంతు వెంకటరమణ,వానపల్లి వీరభద్రరావు, బయిరెడ్డి కళ్యాణ్ పాల్గొన్నారు.

# మండలాన్ని ప్రథమ స్థానంలో తీసుకురావాలి



కురుపాం, డిసెంబర్ 8 ప్రభాతవార్త : జిల్లాలో కురుపాం మండలాన్ని జీపీడిపి యాక్షన్ ప్లాన్ పొందుపరచడంలో ప్రథమ స్థానంలోకి తీసుకురావాలని మండలాధ్యక్షురాలు శెట్టి పద్మావతి అన్నారు. గురువారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో జీపీడీపీ యాక్షన్ ప్లాన్ 2023-24 సంవత్సరంనకు తయారు చేయుటకు ట్రైనింగ్ ప్రోగ్రాం నిర్వహించారు. రెండు రోజులు జరిగే ఈ ట్రైనింగ్ ప్రోగ్రాం లో మొదట రోజు దీన్ని ప్రాంభించారు. మొదటగా జీపీడిపి విషయం జిల్లాకలెక్టర్ సమక్షంలో సమావేశం నిర్వహించారన్నారు. ఏ మండలం బాగా యాక్షన్ ప్లాన్ తయారు చేస్తే ఆ మండలానికి ప్రథమ స్థానంలో గుర్తిస్తామన్నారు. వైద్య,విద్య, త్రాగునీరు, పారిశుధ్యం పౌష్టికాహారం, తదితర 8 అంశాలపై అవగాహన కల్పిస్తారన్నారు. గ్రామ పంచాయతీ అభివృద్ధి ప్రణాళికల అవగాహన, మరియు శిక్షణ తరగతులకు సంబంధించి ఎంపిటిసి, సర్పంచ్‌లకు, సచివాలయ సిబ్బందికి అవగాహన కల్పించిన జిల్లా పరిషత్ సి.ఈ.ఓ.డాక్టర్. ఎం.అశోక్ కుమార్.ఈ కార్యక్రమంలో ఎంపిపి శెట్టి పద్మావతి, ఎంపిడిఓ వివి.శివరామప్పా,ఏ.ఈ.లు నాగేశ్వరరావు, వేణు,ఎం ఇ ఓ సత్యనారాయణ, ఐసిడిఎస్ సిబ్బంది పాల్గొన్నారు.

# విపత్తుల నిర్వహణ, నివారణపై శిక్షణ




పార్వతీపురం, డిసెంబరు 8 ప్రభాతవార్త : విపత్తుల నివారణకు తక్షణ స్పందన అవసరమని జిల్లా రెవిన్యూ అధికారి జె. వెంకటరావు అన్నారు. జాతీయ విపత్తుల యాజమాన్య సంస్థ ,రాష్ట్ర విపత్తుల యాజమాన్య సంస్థ ఆధ్వర్యంలో ఆపద మిత్రలకు విపత్తుల నిర్వహణ, నివారణపై 12 రోజుల శిక్షణా కార్యక్రమం గురువారం సెయింట్ పాల్ లూథరన్ చర్చి వద్ద ప్రారంభం అయింది. ఈ కార్యక్రమంలో డి.ఆర్.ఓ జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా డి.ఆర్.ఓ మాట్లాడుతూ శిక్షణా కార్యక్రమాన్ని ఆసక్తితో స్వీకరించాలని తద్వారా సమాజానికే కాకుండా సొంతానికి కూడా ఉపయోగపడుతుందని ఆయన వివరించారు. తుఫానులు, వరదలు, భూకంపాలు, వడ దెబ్బ తదితర అంశాలు విపత్తుల క్రింద వస్తాయని ఆయా సమయాల్లో ఏవిధంగా స్పందించాలనే అంశంపై శిక్షణా కార్యక్రమం ఉపయోగ పడుతుందని ఆయన చెప్పారు. ఆపద మిత్రలు తమ ప్రాంతంలో విపత్తుల సమయంలో చురుకుగా వ్యవహరించి ఆస్తి, ప్రాణ నష్టాల నివారణలో అంకిత భావంతో పనిచేయాలని ఆయన కోరారు. జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణ అధికారి డా.ఎం.అశోక్ కుమార్ మాట్లాడుతూ విపత్తులు సంభవించినపుడు ప్రాణ, ఆస్తి నష్టాలను, ఆరోగ్య సమస్యలు, ఉపాధి కోల్పోవడం వంటి సమస్యలను సమాజం ఎదుర్కొంటుందన్నారు. విపత్తులలో కలిగే నష్టాలు, బాధల నుండి నివారణకు, అండగా ఉండుటకు ఆపద మిత్రలను ఎంపిక చేసి శిక్షణ కల్పించడం జరుగుతుందని ఆయన అన్నారు. గ్రామ వాలంటీర్లు, ఆశాలు, హోం గార్డులు, నెహ్రూ యువ కేంద్రం వాలంటీర్లు తదితర వర్గాల నుంచి ఆపద మిత్రలను ఎంపిక చేయడం జరిగిందన్నారు. జిల్లా ఇమ్యూనైజేషన్ అధికారి డా. టి.జగన్మోహన రావు మాట్లాడుతూ తక్కువ సమయంలో స్పందించడం వలన ప్రాణాలు కాపాడగలమన్నారు. ఆపద మిత్ర సామాజిక బాధ్యత కలిగిన అంశం అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా సమాచార పౌర సంబంధాల అధికారి లోచర్ల రమేష్, మండల పరిషత్ అభివృద్ధి అధికారి జావేద్, జిల్లా శిక్షణా మేనేజర్ ఎ.దేముడు పాల్గొన్నారు.

# బాల్య వివాహాలు నేరం : ఏపీఎం శ్రీనివాస్



గంట్యాడ, డిసెంబర్ 8 ప్రభాతవార్త : బాల్యవివాహాలు నేరమని వైయస్ఆర్ క్రాంతి పథకం ఏపీఎం శ్రీనివాస్ అన్నారు. మండలంలోని లక్కిడం కరకవలస గ్రామాలలో గల జడ్పీ హైస్కూల్లో లింగ ఆధారిత వివక్షతకు వ్యతిరేకంగా జాతీయ స్థాయి ప్రచారంలో భాగంగా బాల్య వివాహాలపై అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు చిన్నమ్మనాయుడు మాట్లాడుతూ శరవేగంగా అభివృద్ధి చెందుతున్న మనదేశంలో లింగ వివక్షత చూపి పనిచేసే చోట మహిళలపై లైంగిక వేధింపులు, చిన్న పిల్లలపై లైంగిక వేధింపులు జరగడం చాలా దారుణమని అన్నారు. 18ఏళ్లు నిండకుండా విద్యార్థినీ విద్యార్థులకు వివాహం చేయడం నేరమని చట్టాలలో కఠినమైన చర్యలు ఉన్నాయని విద్యార్థులు ఎక్కడైనా అటువంటి సంఘటనలు జరిగిన ఎడల ఉన్నతాధికారుల దృష్టికి తీసుకునే వెళ్లాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో వైయస్సార్ క్రాంతి పథకం సీసీలు చినబాబు, ముత్యాల నాయుడు, అచ్చంనాయుడు, మహిళా సమైక్య సంఘ సభ్యులు దేవుడమ్మ తదితరులు పాల్గొన్నారు.

# ట్రాన్స్‌జెండర్‌లకు చట్టాలపై అవగాహన



బొబ్బిలి, డిసెంబర్ 8 ప్రభాతవార్త : బొబ్బిలి డివిజన్‌లో ఉన్న ట్రాన్స్ జెండర్లుకు చట్టాలపై వైడిఓ నెట్‌వర్కు ఆఫీసులో అసిస్టెంట్‌డైరెక్టర్ జగదీశ్ అద్వర్యంలో చట్టాలపై అవగాహన కల్పించారు. గురువారం జిల్లా విభిన్న, ప్రతిభావంతుల వయోవృద్దులు,హిజ్రాల సంక్షేమశాఖ ఆధ్వర్యంలో హిజ్రలకు ప్రభుత్వం జారీచేస్తున్న ఐడికార్డులను ఎలా పొందాలో తెలియజేశారు. వాటిపై ఉపయోగాలు ఏమిటని తెలియజేశారు. హిజ్రాల్ తమకున్న సమస్యలు అధికారుల దృష్టికి తీసుకురావడం జరగింది. ఎయిడ్స్‌పై అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో ఎ.ఎన్ అమ్మలక్ష్మి, ఉమాహెల్పింపింగ్ హ్యాండ్స్ హిజ్రాల అసోసియేషన్ గౌరవ అద్యక్షులు కొండబాబు,సరితనాయక్, సల్మా తదితరులు పాల్గొన్నారు.

పార్వతీపురం మన్యం
విజయనగరం
వార్త
25 Glorious years

శుక్రవారం, 09 డిసెంబర్ 2022

# సీఎం ప్రైజ్ మనీ కప్ ద్వారా క్రీడలకు ప్రోత్సాహం

### జోనల్ స్థాయి బ్యాడ్మింటెన్ పోటీలు ప్రారంభోత్సవంలో – డిప్యూటీ స్పీకర్ కోలగట్ల





విజయనగరం (ప్రభాత వార్త) : సీఎం ప్రైజ్ మనీ కప్ ద్వారా, ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్ మోహన రెడ్డి క్రీడలకు ఎంతో ప్రోత్సాహాన్ని అందిస్తున్నారని డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామి అన్నారు. ప్రైజ్ మనీ కోసం ప్రభుత్వం రూ.50 లక్షలను కేటా యించినట్లు తెలిపారు. జోనల్ స్థాయి సీఎం ప్రైజ్‌మనీ కప్ బ్యాడ్మింటెన్ పోటీలను స్థానిక డిఎస్ఏ ఇండోర్ స్టేడియంలో, గురువారం కోలగట్ల ప్రారంభించారు. క్రీడాకారుల వందనాన్ని స్వీకరించారు. ఈ పోటీల్లో విజయనగరం, విశాఖపట్నం, పార్వతీపురం మన్యం, శ్రీకాకుళం, అనకాపల్లి, పాడేరు తదితర జిల్లాల క్రీడాకారులు ఈ పోటీల్లో పాల్గొంటున్నారు. క్రీడా పోటీలను ప్రారంభిస్తున్నట్లు ప్రకటించిన అనంతరం కోలగట్ల మాట్లాడుతూ ప్రభుత్వం క్రీడా రంగానికి అత్యధిక ప్రాధాన్యత నిస్తోందన్నారు. సీఎం ప్రైజ్‌మనీ కప్ ద్వారా కబడ్డీ, బ్యాడ్మిం టెన్, క్రికెట్, వాలీబాల్ క్రీడల్లో జిల్లా స్థాయి, జోనల్ స్థాయి, రాష్ట్ర స్థాయి పోటీలను నిర్వహిస్తున్నట్లు చెప్పారు. తమ ప్రతిభను నిరూపించుకోడానికి ఇది రాష్ట్రంలోని క్రీడాకా రులకు సువర్ణావకశామని పేర్కొన్నారు. క్రీడలతో శారీరక ధారుఢ్యంతోపాటు, మానసిక వికాశం కూడా కలుగుతుందని చెప్పారు. క్రీడలకు అత్యధిక ప్రాధాన్యత ఇవ్వడంతో పాటు, ఉద్యోగాల్లో క్రీడాకారుల కోటాలను కూడా భర్తీ చేస్తూ, క్రీడాప్రతిభ ఉన్నవారికి అన్ని రకాలుగా ప్రభుత్వం ప్రోత్సహిస్తోందని చెప్పారు. క్రీడాకారులు గెలుపోటములకు అతీతంగా క్రీడా స్ఫూర్తిని ప్రదర్శించాలని సూచించారు. రాష్ట్ర స్థాయి పోటీల్లో కూడా అత్యుత్తమ ప్రతిభను చూపించి, జిల్లాకు, మన జోన్‌కు మంచిపేరు తేవాలని కోలగట్ల ఆకాంక్షించారు. జగనన్న క్రీడా సంబరాల బ్రోచర్‌ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఛీఫ్ కోచ్ అప్పలనాయుడు, విజయనగరం బ్యాడ్మింటెన్ అసోసియేషన్ కార్యదర్శి కుసుమ బచ్చన్, సిటీ అసోసియేషన్ అధ్యక్షులు డాక్టర్ వి.ఎస్.ప్రసాద్, క్రీడా సంఘాల నాయకులు ఎంబికె, రమణ, శ్రీను, అశోక్ తదితరులు పాల్గొన్నారు.


### ఈపిఎఫ్, ఈఎస్ఐ చెల్లించని

# ఏజెన్సీలపై క్రిమినల్ చర్యలు

### – డిఎస్పీకి ఫిర్యాదు చేసిన నగరపాలక సంస్థ అధికారులు
### – వన్‌టౌన్ పోలీస్ అధికారుల పనితీరుపై విమర్శలు

విజయనగరం కార్పొరేషన్, డిసెంబర్ 8 ప్రభాతవార్త : విజయనగరం నగరపాలక సంస్థలో పొరుగుసేవల ద్వారా సరఫరా చేసిన ప్రజారోగ్య విభాగం పారిశుద్ధ్య కార్మికుల ప్రావిడెంట్‌ఫండ్‌ను (ఈపిఎఫ్), ఎంప్లాయి స్టేట్ ఇన్సూరెన్స్ (ఈఎస్ఐ) చెల్లించని పొరుగుసేవల సంస్థ, సంఘాలపై క్రిమినల్ చర్యలు తీసుకోవాలని నిర్ణయించారు. ఈ మేరకు విజయనగరం డిఎస్పీకి నగరపాలక సంస్థ కమిషనర్ రెడ్డి శ్రీరాములునాయుడు లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేశారు. ఇదే విషయమై గతంలో వన్‌టౌన్ పోలీసులకు నగరపాలక సంస్థ అధికారులు అనేకసార్లు ఫిర్యాదు చేశారు. ఈ ఫిర్యాదులపై వన్‌టౌన్ పోలీస్ అధికారులు కనీసం పట్టించుకోకపోవడంపై కమిషనర్ శ్రీరాములునాయుడు స్వయంగా రంగంలోకి దిగారు. ఈ మేరకు డిఎస్పీకి ఫిర్యాదు చేసిన కమిషనర్ తమ పోలీస్‌స్టేషన్ తరపు నుంచి తీసుకున్నచర్యలు లిఖితపూర్వకంగా తెలియజేయాలని కోరారు. వన్‌టౌన్ పోలీసు అధికారుల పనితీరుపై విసుగు చెందిన నగరపాలక సంస్థ అధికారులు గత్యంతరం లేక డిఎస్పీకి ఫిర్యాదు చేయాల్సి వచ్చింది. అకాడమీ ఆఫ్ ఇంటిగ్రేటెడ్ పవర్ సర్వీసెస్ (ఎఐఎంఎస్) ఈపిఎఫ్ బకాయిలు 30,32,042 రూపాయలు, ఈఎస్ఐ బకాయిలు 5,16,928 రూపాయలు, గోల్డ్‌స్టార్ సెక్యూరిటీ సర్వీసెస్ ఈపిఎఫ్ బకాయిలు 11,83,162 రూపాయలు, ఈఎస్ఐ బకాయిలు 8,99,440 రూపాయలు, శబరి మహిళా సమతా సంక్షేమ సమాఖ్య ఈపిఎఫ్ బకాయిలు 9,58,852 రూపాయలు, ఈఎస్ఐ 5,66,758 రూపాయలు చెల్లించాల్సి ఉంది. ఏజెన్సీలు దాఖలు చేసిన టెండర్ షెడ్యూల్డ్, అగ్రిమెంటు ప్రకారం ప్రతీనెల పారిశుద్ధ్య కార్మికుల జీతాలను వారి వ్యక్తిగత ఖాతాలో జమ చేసేందుకు, అదేవిధంగా ఈపిఎఫ్, ఈఎస్ఐ, సర్వీసుట్యాక్స్ ప్రతీనెల చెల్లించి సంబంధిత రశీదులను నగరపాలక సంస్థ కార్యాలయానికి సమర్పించేందుకు అంగీకరిస్తూ దృవీకరణ పత్రం సమర్పించారు. అయినప్పటికీ ఆ విధంగా ఈపిఎఫ్, ఈఎస్ఐ చెల్లింపులు జరగలేదు. ఆ తరువాత 2015 మే 1వ తేదీ నుంచి 2018 జూన్ 30 వరకు కాంట్రాక్ట్ కాలపరిమితి ప్రకారం నగరపాలక కార్యాలయం నుంచి నెలవారీ జీతాలతో పాటు ఇతర చెల్లింపులు ఎటువంటి బకాయిలు లేకుండా చెల్లించారు. అయితే ఆయా ఏజెన్సీలు వారికి కేటాయించిన కార్మికుల ఈపిఎఫ్, ఎంప్లాయి కంట్రీబ్యూషన్, ఎంప్లాయర్ కంట్రీబ్యూషన్, ఈఎస్ఐ చెల్లింపులు జరగనట్లుగా అధికారులు గుర్తించారు. దీంతో ఆయా ఏజెన్సీలను పలుమార్లు హెచ్చరించడమే కాకుండా 2016 అక్టోబర్ 8, 2017 జనవరి 3, అదేసంవత్సరం జనవరి 15,సెప్టెంబర్ 20 తేదీలతో పాటు 2018 డిసెంబర్ 3వ తేదీన నోటీసులను కూడా అందజేశారు. అధికారులు హెచ్చరికలకు, నోటీసులకు ఆయా ఏజెన్సీలు ఏ మాత్రం స్పందించలేదు. దీంతో విసుగు చెందిన నగరపాలక సంస్థ అధికారులు సంబంధిత ఈపిఎఫ్, ఈఎస్ఐ శాఖల అధికారులకు కూడా అనేకసార్లు ఫిర్యాదు చేశారు. అంతేకాకుండా ఆయా ఏజెన్సీల నిర్వాహకులపై క్రిమినల్ చర్యలు తీసుకోవాలని 2019 జనవరి 8వ తేదీన, అదేసంవత్సరం జూలై 27న, ఆగస్టు 24న, 2020 మార్చి 3న, 2021 ఫిబ్రవరి 6వ తేదీన వన్‌టౌన్ పోలీసులకు ఫిర్యాదులు చేశారు. అయితే ఈ ఫిర్యాదులపై వన్‌టౌన్ పోలీసులు కూడా కనీసం స్పందించలేదనే విమర్శలు నగరపాలక సంస్థ అధికారుల నుంచి వ్యక్తమయ్యాయి. ఈ నేపథ్యంలో పురపాలక సంఘం నిధుల దుర్వినియోగం చేస్తూ ఈపిఎఫ్, ఈఎస్ఐ జమ చేయకుండా ఆర్థికపరమైన అవకతవకలకు పాల్పడినందున ఆయా పొరుగుసేవల సంఘాల కార్యవర్గసభ్యులపై క్రిమినల్ చర్యలు తీసుకోవాలని ఫిర్యాదు చేశారు.

# రాష్ట్రస్థాయి త్రోబాల్ పోటీలకు జిందాల్ విద్యార్థులు



కొత్తవలస డిసెంబర్ 8 (ప్రభాత వార్త) : ఈనెల 7న జిల్లా స్థాయి త్రోబాల్ జిల్లా స్థాయి ఎంపికలు శృంగవరపు కోట ప్రభుత్వ బాలుర హైస్కూల్‌లో యు- 14, యు-17 విభాగాలలో బాల బాలికలకు ఎంపికలు స్కూల్ గేమ్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ త్రోబాల్ ఎంపికలలో జిందాల్ పాఠశాల విద్యార్థినీ, విద్యార్థులు 16 మంది పాల్గొనగా అండర్ 14 బాలికల విభాగంలో బి.హాసిని, కె.జాన్సీ, బాలర విభాగంలో ఎస్.దుర్గా సంపత్ కుమార్ ఎంపికయ్యారు. అండర్-17 విభాగంలో బాలుర విభాగంలో ఎస్.రోహిత్‌కుమార్, బాలికల విభాగంలో ఎల్.సుస్మిత ఎంపికైనట్లు పాఠశాల క్రీడల సెక్రటరీ ఎల్.వి.రమణ తెలిపారు. క్రీడా ప్రతిభ కనబరిచిన విద్యార్థులను వ్యాయామ ఉపాధ్యాయులు పి.అప్పలనాయుడు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు పి.వి.ఎస్.ఎస్.విశ్వనాథం, సెక్రటరీ దినేష్ శర్మ, ఉప కార్యదర్శి గోపాలకృష్ణ అభినందించారు.

## ఏజెన్సీ గ్రామాలకు ఆఫ్‌లైన్‌లో అభివృద్ధి పథకాలు అందజేయాలి



**పాచిపెంట, డిసెంబర్ 8 ప్రభాతవార్త :** పార్వతీపురం మన్యం జిల్లా పాచి పెంట మండలంలో గల ఏజెన్సీ గిరిజన పంచాయతీలో నెట్‌వర్క్ పనిచేయక పోవడంతో ఆఫ్‌లైన్‌లో అభివృద్ధి పథకాలను అందజేయాలని మండల సిపిఎం నాయకులు కోరాడ ఈశ్వరరావు గురువారం ఎంపిడిఒ లక్ష్మీకాంత్‌కి వినతి పత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా సిఐటియు గిరిజన సంఘం నాయకులు కోరాడ ఈశ్వరరావు, మంచాల శ్రీనివాసరావు, సూకురు ఎర్రయ్యలు మాట్లాడుతూ ఏజెన్సీ 12 పంచాయతీల్లో నెట్‌వర్క్ సామర్థ్యం లేక బయోమెట్రిక్ అవకపోవడం వలన ఫీల్డ్ అసిస్టెంట్లు ఉపాధి వేతనదారులు అనేకమంది తీవ్రమైన ఇబ్బందులు పడుతున్నారని గరిసిగుడ్డి తంగలాము మోటకూడు ప్రాంతం అలా దాదాపు ఏజెన్సీ ప్రాంతాల్లో నెట్‌వర్క్ సామర్థ్యం లేకపోవడం వలన ప్రజలు తీవ్రమైన ఇబ్బందులు పడుతున్నారని ఫీల్డ్‌అసిస్టెంట్లకు వేతనాలు అందక తీవ్రమైన ఇబ్బందులకు గురవుతున్నారని ఈ సమస్యపైన జిల్లా అధికారులు ఆలోచించి ఆఫ్‌లైన్ ద్వారా వేతనాలు ఫీల్డ్ అసిస్టెంట్లకు చెల్లించాలని డిమాండ్ చేశారు. భవిష్యత్తులో నెట్‌వర్క్ సామర్థ్యాన్ని కూడా పెంచే విధంగా జిల్లా కలెక్టర్ ప్రభుత్వ అధికారులు ఆలోచించి ప్రజలకు ఇబ్బందులు లేకుండా చూడాలని కోరారు. రానున్న కాలంలో శాస్త్ర సాంకేతి పరిజ్ఞానం ఎంత అభివృద్ధి అయినా ఇంతవరకు కూడా కనీసం మౌలిక సదుపాయాలు కల్పించడంలో ప్రభుత్వం విఫలం అయిందని ఆయన అన్నారు. ఇబ్బందులు పడుతున్నటువంటి గ్రామాల పట్ల అధికారులు ప్రత్యేకమైన శ్రద్ధ చూపించాలని వినతి పత్రంలో పేర్కొన్నారు.ఎంపీడీవో లక్ష్మీకాంత్ స్పందించి ఉన్నతాధికారులతో మాట్లాడి పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు.

## రాజకీయ లబ్ధికోసమే ఆరాటం : ఎమ్మెల్యే



**గజపతినగరం, డిసెంబర్ 8 ప్రభాతవార్త :** మాజీ ఎమ్మెల్యే కె.ఎ.నాయుడు, ఆ పార్టీ నేతలు తమ రాజకీయ లబ్ది కోసం చౌకబారు ఆరోపణలు చేస్తున్నారని స్థానిక ఎమ్మెల్యే బొత్స అప్పలనర్సయ్య విమర్శించారు. గురువారం ఆయన పార్టీ కార్యాలయంలో విలేకర్లతో మాట్లాడుతూ నియోజకవర్గంలో ఉనికి కోల్పోతున్న ఆ పార్టీ నేతలు చౌకబారు రాజకీయాలకు దిగుతున్నారన్నారు. జిల్లాలో ఎక్కడా జరగనంత ప్రశాంతంగా విస్తరణ పనులు గజపతినగరంలో జరగడాన్ని టిడిపి నాయకులు జీర్ణించుకోలేకపోతున్నారన్నారు. వ్యాపారులంతా ఒకేతాటిపై నిలబడి విస్తరణ పనులకు సహకరించారని, వ్యాపారులకు కనిపించని అవకతవకలు కనిపించడం హాస్యాస్పదంగా ఉందన్నారు. అభివృద్ధి విషయంలో రాజీపడే ప్రసక్తేలేదన్నారు. గజపతినగరం సుందరీకరణకు తనకు ముఖ్యమని, ఇందులో రాజకీయాలకు తావులేదన్నారు. బిసి సభ విజయంతం కావడం ఆనందంగా ఉందన్నారు. ఈ సభకు హాజరైన నియోజకవర్గ నాయకులకు ధన్యవాదాలు తెలిపారు. ఈ సభ విజయంతో టిడిపి గుండెల్లో రైళ్ళు పెరడుతున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిసి ఛైర్మన్ వేమలి ముత్యాలనాయుడు, మాజీ ఎంపిపి మక్కువ శ్రీదర్, వైకాపా నాయకులు బెల్లాన త్రినాథరావు, కరణం ఆదినారాయణ, మండల సురేష్, సామంతుల పైడిరాజు, నారాయణమూర్తి, కర్రి నానాజీ తదతరులు పాల్గొన్నారు.

## ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి : మాజీ మంత్రి కోండ్రు




**రాజాం, డిసెంబర్ 8 ప్రభాతవార్త :** మన ప్రభుత్వంలో నారా చంద్రబాబునాయుడు పోలవారం ప్రాజెక్టును 72 శాతం పూర్తి చేస్తే వైసిపి వచ్చి ఒక్క శాతమైన పూర్తి చేసిందా అని మాజీ మంత్రి కోండ్రు మురళీమోహన్ అన్నారు. గురువారం రాజాం నిర్వహించిన ఇదేం ఖర్మ అనే కార్యక్రమంలో ఆయన మాట్లడుతూ నవరత్నాలు పేర్లు చెప్పి అందులో రెండు మాత్రం అమలు చేస్తున్నారన్నారు. మిగతా ఏడు తెలుగుదేశం ప్రభుత్వంలో ప్రవేశపెట్టినవేనన్నారు. నారా చంద్రబాబునాయుడు ఆలోచనతో ఇదే ఖర్మ మన రాష్ట్రానికి అనే కార్యక్రమాన్ని శ్రీకారం చుట్టానన్నారు. ఈ కార్యక్రమం ప్రతి ఒక్కరూ ప్రతి ఇంటింటికి వెళ్లి కరపత్రం ఇచ్చి వారింట్లో ఉన్న సమస్యలను తెలుసుకుని, కరపత్రంలో నింపాలన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు టిడిపి నాయకులు పాల్గొన్నారు.

## 11న జిల్లా స్థాయి చెకుముకి సైన్స్ పోటీలు



**వీరఘట్టం, డిసెంబర్ 8 ప్రభాతవార్త :** పార్వతీపురం మన్యం జిల్లా కేంద్రంలో ఈ నెల 11వ తేదీ ఉదయం 10 గంటలకు వేదాంత జూనియర్ కళాశాల ఆవరణలో జిల్లాస్థాయి చెకుముకి సైన్స్ సంబరాలు నిర్వహించనున్నట్లు జన విజ్ఞాన వేదిక జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు కొండపల్లి గౌరునాయుడు, సార్తి మహేశ్వరరావు గురువారం విలేకర్లుకు తెలిపారు. మండలస్థాయిలో చెకుముకి టాలెంట్ టెస్ట్‌లో విజేతలుగా నిలిచిన పాఠశాలల విద్యార్థులు జిల్లాస్థాయి చెకుముకి టాలెంట్ టెస్ట్‌లో పాల్గొనడానికి అర్హులని వారు తెలియజేశారు. ఆ రోజున ఉదయం 10 గంటలకు చెకుముకి ప్రతిభా పరీక్ష ఉంటుందని తర్వాత విజేతలకు బహుమతి ప్రధానం ఉంటుందని, అదే విధంగా జిల్లాస్థాయిలో ప్రథమస్థానంలో నిలిచిన పాఠశాల విద్యార్థులకు జనవరి 21, 22 తేదీలలో కడపలో జరిగే రాష్ట్రస్థాయి చెకుముకి సైన్స్ సంబరాలలో పాల్గొనే అవకాశం పొందుతారని తెలిపారు. సైన్స్ సంబరాలకు ముఖ్య అతిథులుగా జిల్లా విద్యాశాఖ అధికారి ఎస్.డి.వి.రమణ, ఉప విద్యాశాఖ అధికారి పి.బ్రహ్మాజీ హాజరు కానున్నారు. ప్రత్యేక అతిథులుగా ప్రముఖ కథా రచయిత గంటేడ గౌరునాయుడు, వైద్య నిపుణులు పిబిపిఆర్ నాయుడు (డాక్టర్ నాని), వేదాంత జూనియర్ కళాశాల డైరెక్టర్ పి.అప్పారావు జట్టు ఆశ్రమం నిర్వాహకురాలు పద్మజ పాల్గొని వివిధ అంశాలపై ప్రసంగిస్తారని వారు తెలియజేశారు.

## మొయిద ఉన్నత పాఠశాలల పూర్వవిద్యార్థుల కలయిక



**నెల్లిమర్ల, డిసెంబరు 8 ప్రభాతవార్త :** సరిగ్గా 38 సంవత్సరాలు క్రితం 1983-84లో వారంతా మొయిద ఉన్నత పాఠశాలలో పదో తరగతి పూర్తి చేశారు.తిరిగి వారు గురువారం కలుసుకుని పాఠశాలను సందర్శించారు. బాల్యంలో జరిగిన సంఘటనలు గుర్తు చేసుకున్నారు. వారంతా పరస్పరం యోగక్షేమాలు తెలుసుకుని ఆనందం పంచుకున్నారు. పాఠశాలను సందర్శించి ప్రధానోపాధ్యాయుడు మద్దిల శ్రీనివాసరావును కలిశారు. అప్పటి విషయాలను ఆయనతో చర్చించారు. అలాగే పాఠశాల ప్రస్తుత పరిస్థితి, అభివృద్ధి అయిన తీరును అడిగి తెలుసుకున్నారు.

## జాతీయస్థాయి పోటీలకు మామిడిపల్లి విద్యార్థులు

**రాజాం, డిసెంబర్ 8 ప్రభాతవార్త :** జాతీయస్థాయి షూటింగ్ బాల్ బాడ్మంటన్ పోటీలకు మామిడిపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు ఎంపికపైనట్లు ప్రధానోపాధ్యాయులు వావిలపల్లి నారాయణరావు తెలిపారు. పాఠశాలకు చెందిన బంటుపల్లి నందిని నవలాపురపు రోజా, మంకు పవన్‌సాయి జాతీయస్థాయి పోటీలకు ఎంపికైనట్లు ఆయన తెలిపారు. ఇటీవల సబ్బరంలో జరిగిన రాష్ట్రస్థాయి పోటీలలో వీరు చక్కని ప్రతిభ చూపెట్ట డంతో జాతీయ పోటీలకు ఎంపికయ్యారు. ఈ నెల 9,10,11 తేదీల్లో హైదరాబాద్‌లో జరుగు జాతీయస్థాయి పోటీలతో వీరు పాల్గొంటారు. వీరు పోటీలకు ఎంపిక కావడం పట్ల హెచ్.ఎం, ఉపాధ్యాయులు పి.డి సుదర్శనరావును విద్యార్థులను అభినందించారు. విద్యార్థులను మాజీ ఎంపిపి కోళ్ళ అప్పలనాయుడు అభినందించారు.

ప్రచారం చేసినంతగా

## ధాన్యం కొనుగోలు ఎందుకు జరపటం లేదు?

### 16న పార్వతీపురం కలెక్టర్ కార్యాలయం వద్ద భారీ ధర్నా



**పార్వతీపురం రూరల్, డిసెంబర్ 8 ప్రభాతవార్త :** పార్వతీపురం మన్యం జిల్లా రైతు సంఘాల సమన్వయ సమితి ఆధ్వర్యంలో పార్వతీపురం రైతు కూలీ సంఘం కార్యాలయంలో బుడితి అప్పలనాయుడు అధ్యక్షతన జరిగిన సమావేశంలో జిల్లాలో ధాన్యం సేకరణ పై జరుగుతున్న జాప్యం, సకాలంలో ధాన్యం కొనుగోలు జరగకపోతే కాలం గడుస్తున్న కొలది రైతు ఒత్తిడి గురై ఆందోళనలో దళాయరులు, మిల్లర్ల చేసే దోపిడీకి గురికాక తప్పదని ఇప్పటివరకు గౌరవ జిల్లా కలెక్టర్ గారు వారి అధికారి యంత్రాంగం చేసిన ప్రయత్నాలన్నీ వృధాకాక తప్పదని సమావేశం అభిప్రాయ పడింది సమావేశం అభిప్రాయ పడింది. కాబట్టి తక్షణమే ధాన్యం కొనుగోలు జరగకపోతే రైతులకు అండగా రైతు సమన్వయ సమితి ఆధ్వర్యంలో కలిసొచ్చే పార్టీలతో కలిపి పార్వతీపురంలో 16వ తేదీన భారీ ఆందోళన కార్యక్రమం చేపట్టాలని ఈరోజు జరిగిన సమావేశం తీర్మానించడం జరిగింది. తీర్మానం రాష్ట్ర ప్రభుత్వం ధాన్యం కొనుగోలు జరిగిన తర్వాత రైతు అకౌంట్ లో 21 రోజుల తర్వాత సొమ్మును జమ చేస్తామని చెబుతున్నప్పటికీ వాస్తవ అను భవాలు విరుద్ధంగా ఉన్నాయని కొన్ని సందర్భాల్లో నెలలు గడుస్తున్న రైతులు డబ్బులు అందడం లేదని కావున రాష్ట్ర ప్రభుత్వమే ఒక ప్రత్యేక నిధిని ఏర్పాటు చేసి ఆ నిధి నుండి రైతు అకౌంట్లో ధాన్యం కొనుగోలు చేసిన 24 గంటలు డబ్బులును రైతు అకౌంట్లో జమ చేయాలి. ఈక్రా బుకింగ్ లో జరిగిన తప్పిదాలను కూడా పరిగణలోకి తీసుకొని రైతుల నుంచి ధాన్యం సేకరించాలి. దీనికై జిల్లా వ్యాప్తంగా ఉమ్మడిగా ప్రచారం చేయాలని రైతులను కదిలించాలని సమావేశంలో తీర్మానం చేయడం జరిగింది. ఈ సమావేశంలో డి.వర్మ (రైతు కూలీ సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి) సిపిఎం జిల్లా కార్యదర్శి రెడ్డి వేణు,సిపిఐ జిల్లా కార్యదర్శి కూరంగి మన్మథరావు, గిరిజన సంక్షేమ సంఘం నాయకులు పాలక రంజిత్, జనసేన పార్టీ నాయకులు వంగల దాలినాయుడు, ముత్యాలు,శ్రీను నాయుడు, సహాయ కార్యదర్శి తోట జీవన, భాస్కర్ రావు,జి సూరయ్య,విశ్వేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## నాణ్యమైన విద్యను అందించండి



**శృంగవరపుకోట, డిసెంబర్ 8 ప్రభాతవార్త:** విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలని ఎస్.కోట వైస్ఎంపీపీ ఇందుకూరి సుధారాజు తెలిపారు. గురువారం ఎస్ కోటలో చింతలబడి ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలను వైస్ఎంపిపి సుధారాజు ఆకస్మికంగా సందర్శించారు.ఈసందర్భంగా పాఠశాలలో మధ్యాహ్నం భోజన పథకం అమలు, తదితర అంశాలపై ఆరా తీశారు. విధ్యార్థులకు అందించే మెను విషయంలో ఎటువంటి పొరపాట్లు జరగకూడదన్నారు. పాఠశాల పరిశుభ్రతపై దృష్టి సారించాలన్నారు. కార్యక్రమంలో జడ్పీటీసీ వెంకటలక్ష్మి, ఎస్ కోట సర్పంచ్ సంతోషికుమారి తదితరులు పాల్గొన్నారు.

## హెల్మెట్‌పై అవగాహన కల్పించిన ఎస్ఐ



**వంగర, డిసెంబర్ 8 ప్రభాతవార్త :** మడ్డవలస బస్టాప్ కూడలి వద్ద వంగర ఎస్సై లోకేశ్వరరావు గురువారం ద్విచక్ర వాహనాలను తనిఖీలను నిర్వహించారు. ద్విచక్ర వాహనదారులకు హెల్మెట్‌పై అవగాహన కల్పిస్తూ హెల్మెట్ వాడటం వలన కలిగినటువంటి లాభాలపై వివరించారు. ప్రతిఒక్కరూ హెల్మెట్ ధరించాలని ఆదేశించారు. ప్రతిఒక్కరికి లైసెన్సు తప్పక ఉండాలన్నారు. వాహనానికి సంబంధించినటువంటి సి బుక్కు ఇన్సూరెన్స్, హెల్మెట్లు లేనటువంటి వాహనాలపై రుసుములను వేయడం జరుగుతుందన్నారు. మైనర్లు వాహనాలను నడపొద్దని, వాహనదారులు తల్లిదండ్రులకు సూచించారు. ఈ కార్యక్రమంలో పోలీసులు, హోంగార్డులు పాల్గొన్నారు.

'ప్రతికూల భావోద్వేగాలకు వ్యసనం నుండి బయటపడడం' అనే అంశంపై

## ఎంవీజీఆర్‌లో ప్రేరణాత్మక చర్చ కార్యక్రమం



**విజయనగరం (ప్రభాత వార్త) :** ఎంవీజీఆర్ ఎన్.ఎస్.ఎస్.యూనిట్ మొదటి సంవత్సరం విద్యార్థులందరికీ ప్రతికూల భావోద్వేగాలకు వ్యసనం నుండి బయటపడడంపై ప్రేరణాత్మక చర్చను నిర్వహించింది. ఈ సమావేశానికి దీపక్ జీ, (ఈకం) ఫ్యాకల్టీ, డా. ఎస్.వి.జి రెడ్డి, గీతం (విశ్వవిద్యాలయం అసోసియేట్ ప్రొఫెసర్, సి.ఎస్.ఈ విభాగం) రిసోర్స్ పర్సన్లుగా పాల్గొన్నారు. రిసోర్స్ పర్సన్, దీపక్ జీ (ఈకం) సంస్థ గురించి, ఈకం సంస్థ వ్యవస్థాపకులు ప్రీతజీ, కృష్ణజీ గురించి, ప్రపంచానికి వారి సహకారం గురించి వివరించారు. ఈకం అనేది అన్ని విశ్వాసాలు మరియు నేపథ్యాలకు చెందిన వ్యక్తులు సార్వత్రిక మేధస్సు లేదా దైవంతో కనెక్ట్ అయ్యే స్థలం అని, మీ ఉద్దేశాలను వ్యక్తీకరించడంలో మీకు సహాయపడేటప్పుడు అడ్డంకులు, సమస్యలను పరిష్కరించే శక్తిని కలిగి ఉన్నారన్నారు. ఈకం సంస్థ ద్వారా దాదాపు 1000 గ్రామాలకు తాగునీటి సౌకర్యం కల్పించారని ఆయన చెప్పారు. ఇంజినీరింగ్ విద్యార్థులకు కోపం, విచారం, ఆందోళన, నిరాశ వంటి భావోద్వేగాలను ఎలా నియంత్రించాలో ఆయన నొక్కి చెప్పారు. అతను ఒత్తిడి, నిరాశ, భావోద్వేగ అసమతుల్యత మొదలైన వాటి గురించి విద్యార్థులకు ఆధ్యాత్మిక ధోరణిని కూడా ఇచ్చారు. ప్రతిరోజూ ధ్యానం చేయడం ద్వారా సంతోషకరమైన స్థితిని సాధించడానికి 6 దశలను సూచించారు. సెషన్‌లో విద్యార్థులను ధ్యానం చేసేలా చేశారు. మొదటి సంవత్సరం విద్యార్థులందరూ మెడిటేషన్, మోటివేషనల్ టాక్ సెషన్‌లో చురుకుగా పాల్గొన్నారు. మరొక రిసోర్స్ పర్సన్, డా.ఎస్.వి.జి.రెడ్డి ఇంజినీరింగ్ రంగంలో పని భారం ఒత్తిడిని అధిగమించడానికి ఒత్తిడి నిర్వహణపై కొన్ని విధానాలను పంచుకుంటూ, ఇది మిమ్మల్ని సంతోషకరమైన వ్యక్తిగా చేస్తుందని సూచించారు. వైస్ ప్రిన్సిపాల్, డాక్టర్ వై.ఎం.సి.శేఖర్ విద్యార్థులను యోగా ధ్యాన సెషన్‌లలో క్రమం తప్పకుండా పాల్గొనమని ప్రోత్సహించారు. విద్యార్థులు, అధ్యాపకుల ప్రయోజనం కోసం కళాశాలలో ఈ రకమైన ప్రేరణాత్మక ప్రసంగాలను నిర్వహించడం యొక్క ప్రాముఖ్యతను నొక్కి చెప్పారు. ఈ సెషన్‌కు డీన్ ఆఫ్ స్టూడెంట్స్ ఎస్.మోహన్ కుమార్, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ ఎన్.షణ్ముఖరావు, ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్లు, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు, విద్యార్థులు పాల్గొన్నారు.

## పదో తరగతి పరీక్షల్లో శత శాతం ఉత్తీర్ణత సాధించాలి




**నెల్లిమర్ల, డిసెంబరు 8 ప్రభాతవార్త :** రానున్న పదో తరగతి వార్షిక పరీక్షల్లో శత శాతం ఉత్తీర్ణత సాధనను ఉపాధ్యాయులు లక్ష్యంగా పెట్టుకోవాలని జిల్లా సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలల సమన్వయకర్త బి.చంద్రావతి సూచించారు. స్థానిక బాలయోగి సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల కళాశాలలో గురువారం విజయనగరం, పార్వతీపురం మన్యం జిల్లాల్లోని గురుకుల పాఠశాలల హిందీ, సైన్స్, సోషల్ సబ్జెక్టులను బోధించే ఉపాధ్యాయులకు సబ్జెక్ట్ ఎన్‌రిచ్‌మెంటు ప్రోగ్రామ్‌ను నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా సమన్వయ కర్త చంద్రావతి మాట్లాడారు. అధిక మార్కులు సాధించేందుకు ఉపయోగపడే మెటీరియల్‌ను విద్యార్దులకు అందజేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ ఉషారాణి , పలు పాఠశాలల ప్రిన్సిపాళ్లు , ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## పట్టణ, రూరల్ సర్కిల్ కార్యాలయాలను సందర్శించిన డిఐజి



**పార్వతీపురం, డిసెంబర్ 8 ప్రభాతవార్త:** వార్షిక తనిఖీల్లో భాగంగా బుధవారం విశాఖ పట్నం రేంజ్ డిఐజి ఎస్.హరి కృష్ణ, పార్వతీపురం పట్టణ, పార్వతీపురం రూరల్ సర్కిల్ కార్యాలయాలను సందర్శించారు. డిఐజి ఎస్.హరికృష్ణ పోలీసు స్టేషను ప్రాంగణం, రికార్డులు, సిడి ఫైల్స్‌ను తనిఖీ చేశారు. వివిధ కేసుల సిడి ఫైల్స్ క్షుణ్ణంగా పరిశీలించి, దర్యాప్తు అధికా రులు చేపట్టిన చర్యలను అడిగి తెలుసుకున్నారు. ప్రధానమైన శాంతిభద్రతల సమస్యలు గురించి తెలుసుకొని, వాటి పరిష్కారం, నియంత్రణకు జిల్లా పోలీసు కార్యాలయాన్ని సందర్శించి పలు సూచనలు చేశారు. విశాఖ రేంజ్ డీఐజీ వెంట జిల్లా ఎస్పీ వి.విద్యాసాగర్ నాయుడు, ఓ.దిలీప్ కిరణ్, పార్వతీపురం డిఎస్పీ ఎ.సుభాష్, సిఐలు ఎన్.శ్రీనివాసరావు, కృష్ణారావు, ఎన్.వి.విజయానంద్, ఇతర పోలీసు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

జాతీయస్థాయి పోటీకలు ఎంపికైన క్రీడాకారులకు

## డిప్యూటీ స్పీకర్ కోలగట్ల అభినందన



**విజయనగరం కార్పొరేషన్, డిసెంబర్ 8 ప్రభాతవార్త :** జాతీయస్థాయి పోటీలకు ఎంపికైన క్రీడాకారులను డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్ర స్వామి శుక్రవారం అభినందించారు. డిసెంబర్ 5,6 తేదీల్లో తూర్పుగోదావరి జిల్లా కాకినాడలో అండర్-14,18 విభాగాల్లో ఫెన్సింగ్ అసోసియేషన్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ నిర్వహించిన ఎపి ఫెన్సింగ్ చాంపియన్‌షిప్ 2021-22 పోటీలు జరిగాయి. ఈ సందర్భంగా నలుగురు నలుగురు క్రీడాకారులు వ్యక్తిగతంగా జాతీయ స్థాయి పోటీలకు అర్హత సాధించారు. వీరిలో అండర్-14 క్రీడాకారులు కేరళలోను, అండర్-18 క్రీడాకారులు మహరాష్ట్ర నాసిక్‌లో జరిగే జాతీయస్థాయి పోటీల్లో పాల్గొంటారు. టీమ్ విభాగాల్లో అండర్ -18 బాలురు, అండర్ -12 బాలికలు బ్రాంజ్ మెడల్‌ను గెలుపొందారు. జాతీయస్థాయి పోటీలకు తోయక లక్ష్మీనరసింహ, కింతాడ పవన్‌కుమార్, చందక చరిష్మా, ఎం.సాయిరుత్విక్ అర్హత సాధించారు. ఈ సందర్భంగా కోలగట్ల వీరభద్రస్వామి వారిని ప్రత్యేకంగా అభినందించి విజయనగరం జిల్లాకు మంచిపేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో జాయింట్ సెక్రటరీ, జిల్లా ఫెన్సింగ్ చీఫ్ కోచ్ డి.వి చారి, జిల్లా ఛీఫ్ కోచ్ బి.అప్పలనాయుడు, స్కూల్‌గేమ్స్ సెక్రటరీ ఎల్.వి.రమణ, డాక్టర్ వి.ఎస్.ప్రసాద్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎం.సతీష్‌కుమార్, అనిల్‌కుమార్ శర్మ, ఎం.బాలరాజు ఈ టోర్నమెంటులో కోచ్‌లుగా వ్యవహరించారు.

## ప్రణాళికాబద్ధంగా ముందుకెళ్లాలి : ఎమ్మెల్యే కళావతి




**సీతంపేట, డిసెంబర్ 8 ప్రభాతవార్త :** పంచాయతీల అభివృద్ధి జరగాలంటే ప్రణాళికా బద్ధంగా ముందుకు వెళ్లాలని పాలకొండ ఎమ్మెల్యే వి.కళావతి అన్నారు. గురువారం గడచిన రెండు రోజులుగా జరుగుతున్న జిపిడిపి శిక్షణా తరగతులను ఎమ్మెల్యే పరిశీలించి మాట్లాడారు. గ్రామస్థాయిలో జరుగుతున్న అభివృద్ధి పనులను సర్పంచ్,ఎంపిటిసి,సెక్రటరీలు,గ్రామ సచివాలయ సిబ్బంది సమన్వయంతో చేపట్టాలన్నారు. ప్రణాళికా తయారీ పై మండల స్థాయిలో సభ్యులకు ఇస్తున్న శిక్షణల్లో నేర్చుకున్న అంశాలను గ్రామాల అభివృద్ధి ఉపయోగించాలన్నారు.

**గృహ నిర్మాణాలు వేగవంతం చేయండి :** మన్యం ప్రాంతంలో కేంద్ర ప్రభుత్వం మంజూరు చేసిన పిఎంఎవై పథకం కింద నిర్మిస్తున్న గృహాల నిర్మాణ పనులు వేగవంతం అయ్యేలా చూడాలని పాలకొండ సబ్‌కలెక్టర్ నూరల్ కమర్ అన్నారు. వైటిసి కేంద్రంలో జిపిడిపి పై నిర్వహిస్తున్న శిక్షణా తరగతులను ఆయన పరిశీలించారు.గ్రామాల అభివృద్ధికి అందరూ సహకరించాలన్నారు. ఈ పరిశీలనలో ఎంపిపి బిడ్డిక ఆదినారాయణ, ఎంపిడిఓ గీతాంజలి, తహశీల్దార్ నర్సింహమూర్తి, ఈఓపిఆర్‌డి సత్యం, ఏపీవో సాగర్, సర్పంచ్‌లు, ఎంపిటిసిలు ఉన్నారు.

## ఎపికెఎస్ఎస్ కార్యాలయం ప్రారంభం



**గరుగుబిల్లి, డిసెంబర్ 8 ప్రభాతవార్త :** అఖిల ప్రజా కళాకారుల సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యాలయం గురువారం గరుగుబిల్లి మండలం ఎర్రన్న గుడి వద్ద రాష్ట్ర క్రియేటివిటీ కల్చర్ కమిషన్ ఛైర్‌పర్సన్ వంగపండు ఉష, అలాగే మాజీ ఎమ్మెల్సీ తెలుగుదేశం పార్టీ అధికార ప్రతినిధి ద్వారపురెడ్డి జగదీష్ ఎపిఎస్‌కెఎస్ఎస్ కార్యాలయం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సంఘ గౌరవ సలహాదారులు ద్వారపురెడ్డి రామ్మోహన్ రావు, జట్టు ట్రస్ట్ వ్యవస్థాపకులు డాక్టర్ డి.పారినాయుడు సంఘ రాష్ట్ర అధ్యక్షులు ద్వారపురెడ్డి ధనుంజయ రావు, ప్రధాన కార్యదర్శి రౌతు వాసుదేవ రావు, సంఘ గౌరవ అధ్యక్షురాలు కె.మంగాదేవి వ్యవస్థాపక సభ్యులు కోశాధికారి ముర్వల వెంకటరమణ కార్యదర్శులు బొంగు భాస్కరరావు, గంటా సూర్యనారాయణ, ఉపాధ్యక్షులు బి హరిబాబు రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రెడ్డి భూషణరావు చింతాడ గోవిందమ్మ తదితరులు కళాకారులు పెద్దఎత్తున ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. క్రియేటివిటీ ఛైర్ పర్సన్ వంగపండు ఉష మాట్లాడుతూ కళాకారుల సమస్యల మీద చిత్తశుద్ధితో పరిష్కరించేందుకు తనవంతు కృషి చేస్తానని రాష్ట్ర కార్యాలయం ఏర్పాటు చేయడం శుభ పరిణామమని, చింతామణి నాటకం నిషేధించడంపై ప్రభుత్వ దృష్టి తీసుకెళ్లి సమస్య పరిష్కారం కోసం కృషి చేస్తానని ఆమె భరోసా ఇచ్చారు.

## యువతను పెడదారి పెట్టిస్తున్న ప్రభుత్వం



**కురుపాం, డిసెంబర్ 8 ప్రభాతవార్త :** ఆంధ్రప్రదేశ్‌ను డ్రగ్ ఆంధ్రప్రదేశ్, గంజాయి ఆంధ్రప్రదేశ్‌గా మార్చి డ్రగ్స్, గంజాయిలో వాడకంలో ఆంధ్రప్రదేశ్ ను దేశంలో నెంబర్ వన్ స్థానంలో వుండటానికి బాధ్యత వహిస్తూ రాష్ట్ర ముఖ్యమంత్రిగా జగన్‌రెడ్డి యువతకు పెడదారి పట్టిస్తున్నా రని తెలుగు యువత రాష్ట్ర అధికార ప్రతినిధి కోలా రంజిత్ కుమార్ తీవ్రంగా విమర్శించారు. గురువారం కురుపాం పార్టీ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ ఎన్నడూ లేని విధంగా మన రాష్ట్రం లో విచ్చలవిడిగా మత్తు పదార్థాలు అన్ని రాష్ట్రాల కంటే మన రాష్ట్రంలో ఎక్కువగా లభిస్తుండటం ప్రమాదకర మైన సంకేతం అని, ముఖ్యంగా రాష్ట్ర యువత ఈ విషయాలను తీవ్రంగా పరిగణించి వీటికి బానిసలు కాకుండా జాగ్రత్త పడాలని అన్నారు. ప్రజలు అన్నీ గమనిస్తున్నారని త్వరలోనే తగిన గుణపాఠం చెప్తారన్నారు. సమావేశంలో కురుపాం మండల కన్వనర్ కె.వి.కొండయ్య, టిఎన్ఎస్ఎఫ్ మీడియా కో-ఆర్డినేటర్ సుకేష్ చంద్ర పండా, నియోజకవర్గ తెలుగు యువతసాయి, యస్‌సి సెల్ అధ్యక్షులు మహేష్, కార్యకర్తలు పాల్గొన్నారు.

## నేడు వ్యవసాయ సలహా మండలి సమావేశం

**గంట్యాడ, డిసెంబర్ 8 ప్రభాతవార్త :** మండల కేంద్రమైన గంట్యాడలో గల ఎంపీడీవో కార్యాలయంలో నేడు వ్యవసాయ మండలి సలహా సమావేశం నిర్వహించడం జరుగుతుందని మండల వ్యవసాయ అధికారి శ్యామ్‌కుమార్ గురువారం తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మండలి ఛైర్మన్ రంధి చిన్న రామునాయుడు అధ్యక్షతన నిర్వహించడం జరుగుతుందని, ఈ సమావేశానికి ఎంపీపీ హైమావతి, జడ్పీటీసీ వర్రి నరసింహమూర్తి పాల్గొంటారని, రైతులు సలహా సంఘం సభ్యులు అధికారులు పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు.

# యూరప్‌కు వెళ్లిన 'వాల్తేరు వీరయ్య'



మెగాస్టార్ చిరంజీవి, దర్శకుడు బాబీ క్రేజీ మాస్ మూవీ వాల్తేరు వీరయ్య.. అభిమానులకు, ప్రేక్షకులకు థియేటర్లలో పూనకాలు తెప్పించటానికి రెడీగా ఉంది.. ఈచిత్రం వచ్చే ఏడాది జనవరి 13న విడుదల కానుంది.. ఈచిత్రం షూటింగ్ చివరి దశలో ఉంది.. తాజాగా ఈచిత్రంలో రెండు పాటల చిత్రీకరణ కోసం మెగాస్టార్ చిరంజీవి , హీరోయిన్ శ్రుతిహాసన్‌తో పాటు చిత్ర యూనిట్ సభ్యులు యూరప్ వెళ్లారు.. అక్కడ మంచి లొకేషన్స్ లో రెండు పాటనుచిత్రీకరించనున్నారు. ఈచిత్రంలో రవితేజ కీలకపాత్రలో నటిస్తున్నారు. అన్ని కమర్షియల్ హంగులతో మాస్ యాక్షన్ ఎంటర్‌టైనర్‌గా రూపొందుతున్న ఈచిత్రంలో శ్రుతిహాసన్ హీరోయిన్‌గా నటిస్తోంది.. మైత్రీ మూవీ మేకర్స్, నవీన్ యెర్నేని, వై.రవిశంకర్ భారీస్థాయిలో ఈచిత్రాన్ని నిర్మిస్తున్నారు. జికె మోహన్ సహనిర్మాత.. దేవిశ్రీ ప్రసాద్ సంగీతం అందిస్తున్నారు.

# ఘనంగా 'ముఖచిత్రం' ప్రీరిలీజ్ వేడుక



వికాస్ వశిష్ట, ప్రియా వడ్లమాని, చైతన్యరావ్, అయేషాఖాన్ ప్రధానతారాగణంగా నటిస్తున్న చిత్రం ముఖచిత్రం.. ఈసినిమాలో హీరో విశ్వక్‌సేన్ కీలకపాత్రలో నటిస్తున్నారు. సందీప్ రాజ్ కథ,స్క్రీన్‌ప్లే అందిస్తున్నారు. ఈచిత్రాన్ని నిర్మాత ఎస్‌కెఎన్ సమర్పణలో పాకెట్ మనీ పిక్చర్స్ పతాకంపై ప్రదీప్ యాదవ్, మోహన్ యల్ల నిర్మిస్తున్నారు.. గంగాధర్ దర్శకత్వం వహిస్తున్నారు. ఈచిత్రం ఈనెల 9న విడుదల కానుంది.. బుధవారం ప్రీరిలీజ్ ఈవెంట్‌ను నిర్వహించారు.. ప్రముఖ దర్శకుడు మారుతి, శైలేష్ కొలను, అర్జే స్వరూప్ నిర్మాత బన్నీవాసు తదితరులు పాల్గొన్నారు. దర్శకుడు మారుతి మాట్లాడుతూ, కలర్‌ఫొటో చిత్రంతో నేషనల్ అవార్డు అందుకున్న సందీప్ మరోసారి జాతీయ అవార్డు సాధిస్తాడని అన్నారు. అంత మంచి కథ అన్నారు. ఇలాంటి కాన్సెప్ట్‌ను చిన్న ఆర్టిస్టులతో గొప్పగా రూపొందించారన్నారు.. ప్రియా వడ్లమాని, రెండుక్యారెక్టర్లలో బాగా నటించిందన్నారు. అయేషా, వికాస్ ఇతర నటీనటులు కూడ బాగా నటించారన్నారు.. కాలభైరవ మంచి సంగీతం అందించారన్నారు. నిర్మాత ఎస్కేఎన్ మాట్లాడుతూ, మనం తమిళ, మలయాళ, సినిమాలను ఓటిటిలో చూసినపుడు ఇలాంటి సినిమా మన తెలుగులో ఎందుకు రావటం లేదు అనుకుంటామని, మన ఇండస్ట్రీలో అలా పేరు తెచ్చుకునే సినిమా అవుతుందన్నారు. ఇందులో మన సొసైటీలో అన్‌స్పోకెన్ ఇష్యూ ఒకటి చెప్పామన్నారు. సందీప్ నిర్మాతగా తన పూర్తి బాధ్యత నెరవేర్చాడన్నారు. ఒక మంచి సినిమాను నిర్మించాడని అన్నారు. నిర్మాత సందీప్‌రాజ్, హీరోయిన్ ప్రియా వడ్లమాని, హీరోయిన్ అయేషా, హీరో వికాస్ వశిష్ట తదితరులు మాట్లాడారు.

# మోహన్‌లాల్‌తో ఏడాదికో సినిమా చేయాలని ఉంది: మంచు లక్ష్మి



మోహన్‌లాల్ హీరోగా నటించిన ఫిల్మ్ మాన్‌స్టర్.. ఈచిత్రంలో మంచు లక్ష్మి కీలకపాత్రలో నటిస్తున్నారు.. మిస్టరీ థ్రిల్లర్ కథతో దర్శకుడు వైసక్ ఈచిత్రాన్ని రూపొందించారు.. ఈసినిమా డిస్నీప్లస్ హాట్‌స్టార్‌లో స్ట్రీమింగ్ అవుతోంది.. ఈసినిమా విశేషాలను ఆమె తాజాగా ముచ్చటించారు.. ఇందులో మంజు దుర్గ అనే పాత్రలో నటించాను.. చాలా మంచి క్యారెక్టర్.. ఈసినిమాలో నటిస్తున్నపుడు నాకు చెప్పిన క్యారెక్టర్ చెప్పినట్టు రూపొందిస్తారా? లేదా? అనే అనుమానం కలిగింది.. ఎందుకంటే స్క్రిప్టు దశలో చెప్పిన క్యారెక్టర్ చివరకు సినిమాలో ఉండదు లక్కీగా నా క్యారెక్టర్ వరకు ఎలాంటి సీన్స్ తీసేయలేదు.. మలయాళంలో నటిస్తున్నపుడు భాషపరంగా ఇబ్బందులు పడ్డా.. ఆ డైలాగులు మనలా ఉండవు.. చాలా లెంగ్తీ డైలాగులు ఇచ్చారు. నేను చాలా ఎనర్జిటిక్‌గా సెట్స్ వెళ్తే డల్‌గా ఉండాలి మీ క్యారెక్టర్ అని చెప్పేవారు.. ఈ పాత్ర మూడ్‌ను, లాంగ్వేజ్‌ను అర్థం చేసుకునేందుకు కొంత టైం పట్టింది. మోహన్‌లాల్‌గారు ఒక లెజండరీ యాక్టర్.. ఆయన నటుడిగానే కాక బహుముఖ ప్రజ్ఞాశాలి.. తెరపై ఎన్నో ప్రయోగాలు చేశారు.. ఇప్పటికీ తన కెరీర్‌లో చాలెంజింగ్ మూవీస్ చేస్తున్నారు. మీతో ఏడాదికి ఒకసినిమాలో అయినా నటించాలని ఉందని నేను ఆయనతో చెప్పాను. కెరీర్‌లో ఇపుడు ఆయన ఉన్న స్టేజ్‌లో నాకెందుకు కిలాంటి వివాదాస్పద సబ్జెక్టు అనుకోవచ్చు.. కానీ ఆయన సవాళ్లు స్వీకరిస్తారు. నా దృష్టిలో ప్రేమకు లింగ, ప్రాంత, కుల,మత బేధాలు ఉండవు.. ఎవరైనా ఇద్దరి మనుషుల మధ్య ప్రేమ ఉండొచ్చు.. పలానా వ్యక్తినే ప్రేమించాలని చెప్పే హక్కు ఎవరికీ లేదు. ట్రోల్స్‌ను, మీమ్స్ ఎంజాయ్ చేస్తుంటా.. వాళ్లకు ఇంకేదైనా కొత్తగా క్రియేట్ చేసేందుకు క్లూ ఇవ్వాలని చూస్తుంటా.. నటిగా కంటే టివి కార్యక్రమాల్లో నన్ను నేనుగా ప్రేక్షకులకు చూపించుకోగలుగుతాను.. ప్రస్తుతం గాంబ్లర్, లేచింది మహిళా లోకం, అగ్ని నక్షత్రం తదితర చిత్రాల్లో నటిస్తున్నాను.

# ఆ అవకాశం దక్కటం చాలా అరుదు: సత్యదేవ్



యూత్‌కు బాగా కనెక్ట్ అయ్యే రొమాంటిక్ ఎంటర్‌టైనర్‌గా రాబోతోంది గుర్తుందా శీతాకాలం.. చినబాబు, ఎంఎస్ రెడ్డి సమర్పణలో శ్రీ వేదాక్షర ఫిలింస్, నాగశేఖర్ మూవీస్ , మణికంఠ ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్లపై యంగ్, టాలెంటెడ్ వెర్సటైల్ యాక్టర్ సత్యదేవ్, పాన్‌ఇండియా యాక్ట్రస్ తమన్నా భాటియా , మేఘా ఆకాష్ , కావ్యశెట్టి , ప్రియదర్శి, సుహాసిని నటిస్తున్నారు. ఈచిత్రాన్ని చింతపల్లి రామారావు, భావన రవి, నాగశేఖర్ సంయుక్తంగా నిర్మిస్తున్నారు. కాలభైరవ సంగీతం అందిస్తున్నారు. ఈచిత్రం ఈనెల 9న విడుదల కానుంది. ఈసందర్భంగా హీరో సత్యదేవ్ మీడియాతో మాట్లాడారు. ఆయన మాటల్లోనే.. నా అభిమాన నటుడు చిరంజీవిగారితో నటించటం అనేది చాలా గ్రేట్‌గా ఫీలవుతున్నాను.. అయితే నేను అనుకున్న దానికంటే మంచి పేరు రావటం చాలా హ్యాపీగా ఉంది.. ఈ ఏడాదిలో ఇపుడు రిలీజ్ అవుతున్న అయిదవ సినిమా గుర్తుందా శీతాకాలం.. రావటం చాలా హ్యాపీగా ఉంది.. గతంలో ఇలా 3షేడ్స్ లో ఉన్న సినిమా చేయలేదు. తమన్నాగారితో నేను చేస్తానని అనుకోలేదు.. ఇందులో తమన్నా చేస్తుంది అనగానే తనతో చేయటానికి ముందు భయపడ్డా.. తర్వాత తను ఉమామహేశ్వర ఉగ్రరూపస్య సినిమా చూసి చెయ్యటానికి ఒప్పుకున్నారని తెలిసి చాలా హ్యాపీగా ఫీలయ్యా.. ఆమె ఇందులో చాలా బాగా నటించారు.. ఇది మంచి సినిమా ఈ వయసులో చేయకపోతే తర్వాత చేయలేం కాబట్టి కాలేజీ సీన్స్ ఉన్నాయని తెలుసుకుని ఈసినిమా చేశాను.. మూడు షేడ్స్ ఉన్న ఈసినిమాలో రొమాన్స్ తోపాటు అందులో కొత్తదనం కన్పిస్తుంది.. కన్నడలో నేటివిటీతో తీసిన సినిమా అయినా మన తెలుగు నేటివిటీకి చేంజ్ చేయటం జరిగింది.. ఈ శీతాకాలంలో రిలీజ్ చేసి టైం రైట్‌టైం అని ఇపుడు ప్రేక్షకుల ముందుకు తీసుకొస్తున్నాం.. కంటెంట్ ఉన్న సినిమాలను చూడటానికి ప్రేక్షకులు థియేటర్లకు తప్పకుండా వస్తారు. చిరంజీవి, నయనతార, చార్మి, తమన్నా వంటి సీనియర్స్ తో వర్క్‌చేస్తుంటే నాకు తెలియని విషయాలు చాలా నేర్చుకున్నాను.



# బాలకృష్ణ ఎన్‌బికె 108 ప్రారంభం

నటసింహ నందమూరి బాలకృష్ణ , సక్సెస్‌ఫుల్ డైరెక్టర్ అనిల్ రావిపూడి క్రేజీ కాంబినేషన్‌లో ఎన్‌బికె 108 .షైన్‌స్క్రీన్స్ బ్యానర్‌పై సాహు గారపాటి, హరీష్ పెద్ది ప్రతిష్టాత్మకంగా నిర్మించనున్న ఈచిత్రం గురువారం పూజాకార్యక్రమాలతో ప్రారంభమైంది.. ముహూర్తం సన్నివేశానికి మెగా ప్రొడ్యూసర్ అల్లు అరవింద్ క్లాప్ బోరున ఇవ్వగా, ప్రముఖ నిర్మాత దిల్‌రాజు కెమెరా స్విచ్చాన్ చేశారు. తొలిసన్నివేశానికి కె.రాఘవేంద్రరావు దర్శకత్వం వహించారు. మైత్రీ మూవీ మేకర్స్ నవీన్ యెర్నేని, కిలారు సతీష్, నిర్మాత శిరీష్ స్క్రిప్టును మేకర్స్‌కు అందించారు. ఈచిత్రం షూటింగ్ కూడ గురువారం నుంచే యాక్షన్ బ్లాక్‌తో ప్రారంభమైంది.. ఈ యాక్షన్ బ్లాక్‌కి వి.వెంకట్ మాస్టర్ కొరియోగ్రఫీ అందిస్తున్నారు. బాలకృష్ణ గతంలో ఎన్నడూ పోషించని పాత్రలో కన్పించనున్నారు. ఈసినిమాలో బాలకృష్ణ మార్క్ మాస్ అండ్ యాక్షన , అనిల్ రావిపూడి మార్క్ ఎలిమెంట్స్ ఉండబోతున్నారు.. బాలకృష్ణ స్టార్‌డమ్‌ను దృష్టిలోపెట్టుకుని అనిల్ రావిపూడి ఓ పవర్‌ఫుల్ కథను రాశారు. ప్రముఖ హీరోయిన్ శ్రీలీల కీలకపాత్రలో నటిస్తోంది..థమన్ సంగీతం అందిస్తున్నారు..




# 'పంచతంత్రం' గురించి పదిమందికి చెప్పాలి: హరీష్‌శంకర్

డాక్టర్ బ్రహ్మానందం, స్వాతిరెడ్డి సముద్రఖని, రాహుల్ విజయ్, శివాత్మిక రాజశేఖర్ తదితరులు నటిస్తున్నచిత్రం పంచతంత్రం.. టికెట్ ఫ్యాక్టరీ,ఒరిజినల్స్ పతాకాలపై అఖిలేష్ వర్ధన్, సృజన్ యరబోలు నిర్మిస్తున్న ఈచిత్రానికి హర్షపులిపాక దర్శకత్వం వహిస్తున్నారు. ఈనెల 9న ఈచిత్రం విడుదలకానుంది.. ఈసందర్భంగా ప్రీరిలీజ్ ఈవెంట్‌ను ఘనంగా నిర్వహించారు. ముఖ్యఅతిథిగా




ప్రముఖ దర్శకుడు హరీశ్ శంకర్ మాట్లాడారు.. పంచతంత్రం చాలా మంచి టైటిల్ అన్నారు.. మూవీ టీజర్, ట్రైలర్ చాలా బాగా నచ్చిందన్నారు. ప్రశాంత్ అద్భుతమైన సంగీతం ఇచ్చాడన్నారు. నటీనటులు చాలా చక్కగా నటించారని తెలుస్తోందన్నారు. టీం అందరికీ ఆల్‌ది బెస్ట్ అని అన్నారు. కార్యక్రమంలో జీవితా రాజశేఖర్, నటి స్వాతి, శివాత్మిక రాజశేఖర్,. నిర్మాత అఖిలేష్ వర్ధన్, ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్ భువన్, క్రియేటివ్ ప్రొడ్యూసర్ ఉష, మ్యూజిక్ డైరెక్టర్ ప్రశాంత్ ఆర్. విహారి, నటి విద్య, నటి దివ్యశ్రీపాద, పాటల రచయిత కిట్టు విస్సప్రగడ పాల్గొన్నారు.

# ఆ సెంటిమెంట్‌ను బ్రేక్ చేస్తుంది....

## దర్శకుడు గంగాధర్, రచయిత సందీప్ రాజ్



వికాస్ వశిష్ట, ప్రియ వడ్లమాని, చైతన్యరావ్ , అయేషా ఖాన్ ప్రధానపాత్రల్లో నటిస్తున్న చిత్రం ముఖచిత్రం.. ఈ సినిమాలో హీరో విశ్వక్‌సేన్ కీలకపాత్రలో నటిస్తున్నారు. దర్శకుడు సందీప్‌రాజ్ ఈచిత్రానికి కథ, స్క్రీన్‌ప్లే అందిస్తున్నారు నిర్మాత ఎస్‌కెఎన్ సమర్పణలో పాకెట్ మనీ పిక్చర్స్ పతాకంపై ప్రదీప్ యాదవ్, మోహన్ యల్ల నిర్మిస్తున్నారు.. ఈసినిమాతో గంగాధర్ దర్శకుడిగా పరిచయం అవుతున్నారు. ఈచిత్రం ఈనెల 9న విడుదల కానుంది. ఈసందర్భంగా సందీప్‌రాజ్, గంగాధర్ చిత్ర విశేషాలను తెలిపారు. రచయిత సందీప్ రాజ్ మాట్లాడుతూ, లాక్‌డౌన్ నేపథ్యంలో కథ సాగుతుందన్నారు. దాని ప్రస్తావన పదే పదే రాకుండా జాగ్రత్త పడ్డామని, టైమ్ రిలవెంట్‌గా ఉండాలని ప్రయత్నించామని అన్నారు. తాను చదివిన కొన్ని న్యూస్ ఆర్టికల్స్ ఆధారంగా నా అభిమాన దర్శకుడు బాలచందర్ సినిమాలోని ఓ సందర్భానిన స్ఫూర్తిగా తీసుకుని ఈ కథ సిద్ధం చేసినట్టు తెలిపారు. ఒక ప్లాస్టిక్ సర్జన్ ప్రమాదంలో గాయపడిన తన ప్రియురాలి ముఖానికి మరొకరి ముఖాన్ని అమర్చుతాడు.. ఆ తర్వాత ఏం జరిగింది అనేది ఆసక్తికరంగా ఉంటుందన్నారు. దర్శకుడు గంగాధర్ మాట్లాడుతూ, చాలా సినిమాలకు సహాయ దర్శకుడిగా పనిచేశానని, కమర్షియల్ ఎలిమెంట్స్ ఉంటూనే మంచి సందేశాన్ని ఇచ్చే చిత్రమన్నారు. 30 రోజుల్లో షూటింగ్ పూర్తిచేశామన్నారు. సినిమాలో చాలా ఆసక్తికరమైన అంశాలుంటాయన్నారు. విశ్వక్ పాత్ర సినిమాకు ఆకర్షణ అవుతుందన్నారు.

# 'ధమాకా' లిరికల్ వీడియో

మాస్ మహారాజా రవితేజ , త్రినాధ రావు నక్కిన మాస్ యాక్షన్ ఎంటర్ టైనర్ ధమాకా.. సినిమా విడుదలకు సిద్ధమైంది.. విడుదలకు ముందే మ్యూజికల్ హిట్ అయ్యింది.. సంగీత దర్శకుడు భీమ్స్ సిసిరోలియో విభిన్న ట్యూన్లతో కూడిన ఆల్బమ్‌ను స్కోర్ చేశారు.. కాగా ఐదవ పాట దండ కడియాల్ ను విడుదల చేశారు.. ఇప్పటికే ఈచిత్రంలో చార్ట్ బస్టర్ ఫోక్ నంబర్ గా జింతాక్ పాట నిలిచింది.. ఇది దాదాపు 40 మిలియన్ల వ్యూస్‌ను సాధించింది.. ఊర మాస్ ఫోక్



నెంబర్ ను భీమ్స్ పాడటమే కాకుండా సాహిత్యం అందించారు. ఆయనతో పాటు సాహితీ చాగంటి, మంగ్లీ హుషారుగా ఆలపించారు. ఈపాట చిత్రంలో మరో స్పెషల్ సాంగ్ కానుంది.. టీజీ విశ్వప్రసాద్ ఈచిత్రాన్ని అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్నారు. పీపుల్ మీడియా ఫ్యాక్టరీ ,అభిషేక్ అగర్వాల్ ఆర్ట్స్ పతాకాలపై రూపొందుతున్న ఈచిత్రానికి వివేక్ కూచిభొట్ల సహనిర్మాత.. డిసెంబర్ 23న ఈచిత్రం ప్రపంచ వ్యాప్తంగా థియేటర్లలో విడుదల కానుంది.

## బాలయ్యతో అంతర్జాతీయ స్థాయిలో

# 'రామానుజాచార్య'

## కళ్యాణ్‌నఎమ్యూజ్‌మెంట్ పార్క్ దేవుడిచ్చిన వరం: నిర్మాత సి.కల్యాణ్

నందమూరి బాలకృష్ణగారితో రామానుజాచార్య ప్రాజెక్టును అంతర్జాతీయ స్థాయిలోనిర్మించటానికి సన్నాహాలు చేస్తున్నామని, ప్రస్తుతం పనులు జరుగుతున్నాయని ప్రముఖ నిర్మాత, తెలుగు చలన చిత్ర నిర్మాతల మండలి అధ్యక్షుడు సి.కల్యాణ్ తెలిపారు. ఓ అంతర్జాతీయ సంస్థ రవి కొట్టారకతో కలిసి చినజీయర్‌స్వామి వారి సహకారంతో ఈ ప్రాజెక్టు చేయాలని ప్లాన్ చేస్తున్నానని అన్నారు.



కళ్యాణ్‌న ఎమ్యూజ్‌మెంట్ పార్క్ ప్రారంభం రోజున ఈప్రాజెక్టు ఓపెనింగ్ అనుకుంటున్నామని తెలిపారు. కల్యాణ్ ఎమ్యూజ్‌మెంట్ పార్క్ నిర్మించటం దేవుడిచ్చిన వరం అని అన్నారాయ.. కల్యాణ్ ఎమ్యూజ్‌మెంట్ పార్క్ ప్రాజెక్టు చేయటం తమిళనాడు ప్రభుత్వం, దేవుడిచ్చి వరం అన్నారు. చెన్నై నుంచి ఒక సహాయ దర్శకుడిగా నా కెరీర్ స్టార్టయిందని, అపుడు అక్కడ అంత పెద్దప్రాజెక్టు చేయటం ఒక మైల్‌స్టోన్ మార్క్‌గా నిలుస్తోందన్నారు. అలాగే సదరన్ ఇండస్ట్రీకి ఏటా పెద్దఎత్తున అవార్డులు ఇవ్వటం కూడ చేపడుతున్నామని అన్నారు. సదరన్ ఇండస్ట్రీకి పెద్దపీట వేస్తూ గోవా ఫిల్మ్ ఫెస్టివల్‌కు మించి అవార్డులను ఏర్పాటు చేయాలని సన్నాహాలు చేస్తున్నామన్నారు. ఇలా చాలా పారదర్శకంగా ఉంటుందన్నారు. ఇందులో వచ్చే ప్రతిరూపాయిలో సినిమా ఇండస్ట్రీ, సినీకళాకారుల కోసమే వాడతామన్నారు. కళ్యాణ్ ఎమ్యూజ్‌మెంట్ పార్క్‌ను చేసే అవకాశం ఇచ్చింది సినీ ఇండస్ట్రీనే అన్నారు. ఇది కచ్చితంగా పెద్ద కల్పవృక్షం అవుతుందని నమ్ముతున్నానని అన్నారు. దీని ఫలాలు ఇండస్ట్రీకి దక్కాలన్నారు. సంక్రాంతి సినిమాల విషయంలో చిరంజీవిగారిసినిమా నిర్మాతలు గానీ, బాలయ్య గారి సినిమా నిర్మాతలు కనీ ఎవరూ ఫిర్యాదు చేయలేదు. ఫిర్యాదు చేయకుండా ఈవిషయంలో కౌన్సిల్ మాట్లాడటం వందశాత తప్పు.. ఈ సంగతి వాళ్లకి కూడ చెప్పాను.. అయితే కీడు చేసే గుణం ఉన్న వాళ్లు సినిమా ఇండస్ట్రీలో ఎంత పెద్దహిట్లు ఇచ్చినాగానీ వారు ఫైనల్‌గా జీరోలుగానే వెళ్లారు. కానీ ఎవరూ హీరోగా వెళ్లలేదు. ఇండస్ట్రీ ఇచ్చిన రూపాయితో మనం నిలబడ్డాం.. ఇండస్ట్రీకి ఉపయోగ పడమని నా మనవి.. ఎపిలో సినిమా పరిశ్రమ గురించి అయితే ఎపి సినిమా పరిశ్రవ ఎకు రెండో ఊరు అయ్యింది.. ఏదైనా సమస్య వస్తే అక్కడికి నలుగురు కలిసి వెళ్లటమే పెద్ద పనైపోయింది. ఆ రకంగా ఒక దూరం వచ్చేసింది.. పదేళ్ల తర్వాత ఎపి వాళ్లు ఇక్కడ సినిమా ఇండస్ట్రీలో పెద్దగా ఉండరని భావిస్తాను.. ఉన్నా అది పదిశాతమే.. గతంలో కృష్ణా, నుంచే పది మంది పరిశ్రమలోకి వచ్చి అందులో ఎవరో ఒకరు సక్సెస్ అయ్యేవారు.. ఇపుడు అలాంటి పరిస్థితి కన్పించటం లేదు.. అయితే సిఎం జగన్‌గారికి ఎపిలో చిత్ర పరిశ్రమను అభివృద్ధి చేయాలని ఉంది. కొత్త సినిమాల విషయానికొస్తే.. ఎస్వీకృష్ణారెడ్డి గారి ఆర్గానిక్ మామా హైబ్రిడ్ అల్లుడు సినిమా రెడీఅయ్యింది. ఆయనకు మళ్లీ మంచి బ్రేక్ వస్తుందని అనుకుంటున్నాను.. అందరూ ఫ్యామిలీతో కలిసి ఈసినిమాను థియేటర్లలో చూడాలని అనుకుంటారు. చాలా మంచి ఫ్యామిలీ ఎంటర్‌టైనర్ ఇది. ఇవికాక ఇంకొన్ని చిన్న సినిమాలుచేస్తున్నాం.

# అదే నాఫిలాసఫీ: నిర్మాత రాహుల్ యాదవ్



స్వధర్మ్ ఎంటర్‌టైన్‌మెంట్ సంస్థను స్థాపించి 5 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా నిర్మాత రాహుల్ యాదవ్ నక్కా మీడియాతో మాట్లాడారు. మళ్లీరావా, ఏజెంట్ సాయిశ్రీనివాస ఆత్రేయ, మసూద వంటి చిత్రాలు తమ బ్యానర్ నుంచి వచ్చాయన్నారు. ప్రేక్షకులకు మంచి సినిమా ఇవ్వాలనేదే తన ఫిలాసఫీ అంటున్నారు.. ఈ 5 ఏళ్లలో తను అనుకున్నదానికంటే కూడ ఎక్కువే సాధించానని తెలుపుతూ, అందుకు సహకరించిన ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు అన్నారు. రాహుల్ యాదవ్ నక్కా మాట్లాడూత, మసూద సినిమా విజయం సాధించినందుకు అందరి నమ్మకం నిలబెట్టుకున్నందుకు చాలా సంతోషంగా ఉందన్నారు.. హ్యాట్రిక్ అనిగానీ, నెంబర్స్ గురించి గానీ అస్సలు ఆలోచించను అని అన్నారు. మంచి స్టోరీ, జెన్యూన్‌గా, హానెస్ట్‌గా క్రమశిక్షణతో సినిమా తీస్తే.. జనాలకు నచ్చుతుందన్నారు. డబ్బులు కూడ వస్తాయని నమ్మాను అని అన్నారు. మొదటి సినిమా నుంచి ఇదే నమ్ముతున్నానని అన్నారు. మసూద తక్కువ థియేటర్లలో విడుదలైంది.. ఆ తర్వాత వచ్చిన టాక్‌తో రోజురోజుకూ థియేటర్లు పెరిగాయి.. నా తొలిసినిమా నుంచి శుక్రవారం విడుదలైతే, శనివారం నుంచే థియేటర్లుపెరుగుతూ వచ్చాయన్నారు. నేను నేరేషన్‌కు పెద్దగా ఇంపార్టెన్స్ ఇవ్వను.. ఫుల్ బౌండెడ్ స్క్రిప్టు మొత్తం చదువుతాను.. కథ ఎంత డెప్త్‌గా రాసుకుంటాడో.. అంత గొప్పగా సినిమా తీయగలడని నమ్ముతాను.. పూర్తి కథ చదువుతున్నపుడు ఆ కథ రాసిన పర్సనాలిటీ గురించి కూడ ఎక్కడో ఒకచోట నాకు తెలుస్తుంది.. బై చాన్స్ నేను సినిమా ఇండస్ట్రీకి వచ్చాను. నేను ఇంజనీరింగ్ చేశాను. తర్వాత సివిల్ సర్వీసెస్‌కు ప్రిపేర్ అయ్యాను. ఆ తర్వాత ఓన్‌గా ఏదో ఒకటి చేయాలనే ఆలోచనతో రియల్ ఎస్టేట్‌లోకి వచాచను.. చిన్న ఫార్మా ఇండస్ట్రీ కూడ రన్ చేయాలని అనుకున్నాను.. అలాంటి టైమ్‌లో కామన్ ఫ్రెండ్స్‌ద్వారా గౌతమ్ నన్ను కలిశాడు.. అతని గురించి చెప్పి, మళ్లీరావా స్క్రిప్టు ఇచ్చాడు.. మొత్తం చదివాను.. నాకు చాలా నచ్చింది.. అలా ఇండస్ట్రీలోకి వచ్చాను..డిసెంబర్ 8తో మా బ్యానర్ స్థాపించి అయిదేళ్లు పూర్తవుతుంది.. ఈ బ్యానర్ స్థాపించినపుడు అనుకున్నదానికంటే..ఎక్కువే సాధించానని అనుకుంటున్నాను..దాదాపు 30 కథలు ఉన్నాయి. వాటి ఏదీ ఇంకా చదవలేదు.. మా సంస్థను ఆదరిస్తున్న అభిమానులకు, ప్రేక్షకులకు ధన్యవాదాలు తెలియజేస్తున్నాను.

# కొత్తూరు వ్యవసాయాధికారిగా శ్రీనివాసరావు



**కొత్తూరు, డిసెంబర్ 8 ప్రభాతవార్త**

కొత్తూరు మండల వ్యవసాయాధికారిగా ఎస్.శ్రీనివాసరావు బుధవారం నూతనంగా బాధ్యతలు చేపట్టారు. ఇది వరకు ఈయన జిల్లాలోని బూర్జ మండలంలో ఎఓగా పని చేసి డెప్యుటేషన్‌పై ఇక్కడకు వచ్చినట్లు ఆయన ప్రభాతవార్తకు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో రైతులకు నిత్యం అందుబాటులో ఉంటూ రైతుల అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని ఈ సందర్భంగా తెలిపారు. రైతులకు ఏ సమస్య వచ్చినా తనను సంప్రదించాలని కోరారు. క్షేత్రస్థాయిలో రైతులకు వ్యవసాయ సిబ్బంది అందుబాటులో ఉన్న సంగతిని గుర్తు చేశారు. ప్రస్తుత సీజన్‌లో రైతులంతా తమ ధాన్యాన్ని బహిరంగ మార్కెట్‌లో గాని దళారులకు గాని ఇచ్చి మోసపోవద్దని సూచించారు. ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధరకు ధాన్యం కొనుగోలు కేంద్రాల ద్వారా రైతులు పండించిన ధాన్యాన్ని మండలంలోని అన్ని రైతు భరోసా కేంద్రాల్లో పారదర్శకంగా పెద్దఎత్తున కొనుగోళ్లు జరుగుతున్నాయని ఆయన తెలిపారు. రైతులంతా ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# కిడ్నీ బాధితుడికి భరోసా

**మందస, డిసెంబర్ 8 ప్రభాతవార్త**



వికాస తరంగిణి సౌజన్యంతో గాయత్రి చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో మండలంలో సొండిపూడి గ్రామానికి చెందిన డి.ప్రశాంత్‌కి రెండు కిడ్నీలు చెడిపోవడం వలన కిడ్నీ ట్రాన్స్ ప్లేటేషన్ కొరకు గాయత్రి చారిటబుల్ ట్రస్టు అధినేత కొర్ల కన్నారావు 4లక్షల 68వేల రూపాయలు ఆ కుటుంబానికి ఇవ్వడం జరిగింది. ప్రశాంత్ తల్లిదండ్రులు కన్నారావుకి ధన్యవాదములు తెలిపారు. ఈ కార్యక్రమంలో ట్రస్టు సభ్యులు మార్పు వెంకటేశం, ప్రధాన మన్మధరావు, కొంచాడ సురేష్‌కుమార్, సీపాన కరుణాకర్, బమ్మిడి ఖగేష్, ముదిమించి మధుబాబు పాల్గొన్నారు.

# రహస్యంగా జరుగుతున్న బియ్యం దందా

**ఆమదాలవలస, డిసెంబర్ 8 ప్రభాతవార్త**

పట్టణంలో పలు ప్రాంతాల్లో రేషన్ బియ్యం అక్రమ రవాణా వ్యాపారం జోరుగా సాగుతుందని ప్రధానంగా చర్చ జరుగుతుంది. పేదల కోసం ప్రభుత్వం సరఫరా చేస్తున్న రేషన్ బియ్యంపై కొందరు డేగ కన్ను వేసి కారు చౌకగా కొనుగోలు చేసి మరలా రీసైక్లింగ్ చేసి ఎక్కువ ధరకు అమ్మకాలు సాగిస్తున్నారు. రేషన్ బియ్యం మాటున పెద్ద దందా జరుగుతున్నా విజిలెన్స్, రెవెన్యూ అధికారులు పట్టించుకోకపోవడంపై పట్టణ ప్రజలు పలు విమర్శలు చేస్తున్నారు. పట్టణంలో లక్ష్మీనారాయణ ఆలయం వెనుక అండర్ టన్నల్ ఎదురుగా మోనింగివారివీధిలో చేపల మార్కెట్ వీధిలో పలువురు వర్తకులు ఈ వ్యాపారం రహస్యంగా సాగిస్తున్నారు. వీరికి రేషన్ డీలర్లతో పలు ఒప్పందాలు ఉన్నందున ఈ వ్యాపారం చీకటి రాజ్యంలో యదేచ్ఛగా జరుగుతుంది. పేదల తిండి కోసం పంపిణీ చేస్తున్న రేషన్ బియ్యం కిలో రూ.12 చొప్పున కొనుగోలు చేసి మరలా వాటిని ఆటోలు, లగేజీ వ్యాన్‌ల ద్వారా పట్టణంలో ఉన్న మిల్లర్లుకు తరలింపులు చేస్తున్నారు. తక్కువ ధరకు కొనుగోలు చేసి ఈ రేషన్ బియ్యం మరలా మిల్లుల్లో వేసి రీసైక్లింగ్ చేసి తిరిగి పట్టణంలో అమ్మకాలు చేస్తున్నారు. రేషన్ బియ్యం మాటున పెద్దఎత్తున దందా సాగుతుంది. ఈ వ్యాపారం కోసం రెవెన్యూ యంత్రాంగానికి తెలిసినా పట్టించుకోవడం లేదు. ప్రతినెలా ఎవరికి అందాల్సిన మామూళ్లు వారికి ముట్టజెప్పడంతో ఈ వ్యాపారంపై దాడులు చేసే దమ్ము, ధైర్యం ఎవరికీ లేదని రేషన్ బియ్యం వ్యాపారం చేసే వర్తకులు బహిరంగంగానే చెబుతున్నారు. పేదల నోటికి అందించే ఈ బియ్యం వారి వద్దకు చేరకుండా ఈ అక్రమ వ్యాపారం చేసే వ్యాపారులపై తగిన చర్యలు తీసుకోవాలని పట్టణ వాసులు కోరుతున్నారు.

# సంఘాల పొదుపు నుంచి అప్పులు వాడుకోవచ్చు

**ఆమదాలవలస, డిసెంబర్ 8 ప్రభాతవార్త**

మహిళ స్వయంశక్తి సంఘాలలో సభ్యులు అవసరం మేరకు తమ పొదుపు ఖాతాల నుంచి కూడా అప్పులు వాడుకోవచ్చని, వాటిపై వచ్చిన వడ్డీ మళ్లీ సంఘంలో సభ్యులందరికీ చెందుతుందని వైఎస్సార్ క్రాంతిపథం అసిస్టెంట్ ప్రాజెక్ట్ మేనేజర్ పైడి కూర్మారావు తెలిపారు. ప్రతి సంఘం పంచ సూత్రాలలో భాగంగా క్రమం తప్పకుండా సమావేశాలు నిర్వహించి, పొదుపు చేసుకోవడం అవసరం మేరకు అప్పులు వాడుకోవడం, వాయిదాల ప్రకారం తిరిగి చెల్లించుకోవడం, జవాబుదారీతనం కోసం పుస్తకాలలో సక్రమంగా నమోదు చేసుకోవడం చేయాలని సూచించారు. తోటాట గ్రామ సంఘంలో కమ్యూనిటీ ఆడిట్ సిఆర్‌పిల సమావేశంలో పాల్గొన్నారు. అన్ని స్వయంశక్తి సంఘాలకు ఆడిట్ నిర్వహించి సంఘాలలో లావాదేవీలను ప్రతి సభ్యురాలకు అర్ధమైనట్లు తెలియపర్చాలని, వారి పుస్తకాలలో లెక్కలు సక్రమంగా ఉండాలని కమ్యూనిటీ ఆడిట్ సిఆర్‌పిలకు సూచించారు.

# ఉదయపురం రహదారికి గుంతలు... పొంచి ఉన్న ప్రమాదం



**సంతబొమ్మాళి, డిసెంబర్ 8 ప్రభాతవార్త**



మండల పరిధిలోని ఉదయపురం రహదారిలో పెద్దపెద్ద గుంతలు పడ్డాయి. ఈ రహదారిపై ప్రయాణం చేసే వాహన చోదకులు ఆదమరిస్తే ప్రమాదం పొంచి ఉంది. నిత్యం బస్సులు, ఆటోలు, ద్విచక్ర వాహనాలు తిరిగే ఈ రహదారిలో మలగాం చెరువు గట్టుపేట మధ్యలో రోడ్డుపై రెండు పెద్ద గుంతలు ఏర్పడ్డాయి. ఒక మలుపు వద్ద రోడ్డుపైన పడిన గుంతలో తాటికొమ్మలు పెట్టారు తప్ప ఆ గుంతను కప్పే ఆలోచన చేయలేదనే విమర్శలు వినిపిస్తున్నాయి. రహదారులు భవనాలశాఖ పరిధిలో ఉన్న ఈ రోడ్డులో బోరుభద్ర చెరువు సమీపంలో పూర్తిగా గోతుల మయమైంది. ఇప్పటికైనా అధికారులు స్పందించి ఈ రోడ్డులో ప్రమాదం జరగక ముందే గుంతలు పూడ్చేందుకు చర్యలు చేపట్టాలని పలువురు కోరుతున్నారు.

# పంచాయతీ అభివృద్ధి ప్రణాళికలపై శిక్షణ తరగతులు



**సంతబొమ్మాళి, డిసెంబర్ 8 ప్రభాతవార్త**

సంతబొమ్మాళి మండల పరిషత్ కార్యాలయంలో పంచాయతీల అభివృద్ధి ప్రణాళికలపై జడ్పీ సిఇఓ ఆదేశాల మేరకు శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నట్లు ఎంపిడిఓ ఉమాసుందరి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. మండల స్థాయి అధికారులు, పంచాయతీ సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, పంచాయతీ కార్యదర్శులు, సచివాలయ సిబ్బంది, అంగన్వాడీ కార్యకర్తలు, వెలుగు సిఎఫ్‌లు, ఆశ వర్కర్లు, ఉపాధి సిబ్బందికి ఈ శిక్షణా తరగతులు నిర్వహిస్తున్నట్లు ఆమె తెలిపారు. ఈ నెల 12న చిన్న తుంగాం, తాళ్లవలస, కాపుగోదాయవలస, మర్రిపాడు, భావనపాడు, నౌపడ, బోరుభద్ర, మలగాం, లక్కివలస, కొల్లిపాడు, హెచ్‌ఎన్‌పేట, ఆకాశలక్కవరం, యామలపేట, లింగూడు, మూలపేట పంచాయతీలకు సంబంధించి శిక్షణ ఉంటుందన్నారు. అలాగే ఈ నెల 13న వడ్డి తాండ్రకోటపాడు, నరసాపురం, తోటాడ, సంతబొమ్మాళి, డిజిపురం, అరికివలస, చెట్లతాండ్ర, ఉమిలాడ, ఎస్‌బి కొత్తూరు, పాలతలగాం, ఆర్‌హెచ్‌పురం, మేఘవరం, మరువాడ, గోవిందపురం వడ్డివాడ, కాకరపల్లి పంచాయతలకు సంబంధించి శిక్షణ ఉంటుందని ఆమె తెలిపారు. ఈ శిక్షణ తరగతులకు అందరూ హాజరు కావాలని ఆమె కోరారు.

# పాతపట్నంలో ప్రజాప్రణాళిక శిక్షణా కార్యక్రమం

**పాతపట్నం, డిసెంబర్ 8 ప్రభాతవార్త**



గ్రామ పంచాయతీ ప్రణాళి కపై మండలస్థాయి శిక్షణ కార్యక్రమం మండలంలో గల 34 గ్రామ పంచాయతీల సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, ఏరియా కోఆర్డినేటర్లకు స్థానిక మండల పరిషత్ సమావేశ మందిరంలో గురువారంనాడు శిక్షణ కార్యక్రమాలు చేపట్టారు. ఈ కార్యక్రమానికి జిల్లా నోడల్ అధికారి పి.వాసుదేవరావు, టెక్కలి డిఎల్‌డిఓ అలివేలు మంగమ్మ విచ్చేసి గ్రామపంచాయతీ ప్రణాళికంగా అభివృద్ధి చేపట్టే విధి విధానాలను బోధించారు. ఎంపిడిఓ జయంతి ప్రసాద్, ఈఓపిఆర్‌డి నరసింహ ప్రసాద్‌పండా, సూపరింటెండెంట్ కొమరాపు అప్పలనాయుడు, ఆయా పంచాయతీల కార్యనిర్వహణ అధికారులు విధిగా హాజరయ్యారు.

# గెలుపే లక్ష్యంగా గ్రామ గ్రామానికి తెలుగుదేశం... ఇంటింటికి ఎంజీఆర్ కార్యక్రమం

**పాటపట్నం, డిసెంబర్ 8 ప్రభాతవార్త**



పాతపట్నం నియోజకవర్గం మెళియాపుట్టి మండలం దాసు పురం నిర్వాసితుల కాలనీ, చీపురు పల్లి, సవర చీపురుపల్లి, నందవ, రాయకోల, పరశురాంపురం, టోబూరు, పెద్దమడి, చిన్నపెద్ద మడి, తుంకొండ, వీరపురం గ్రామాల్లో ప్రజల కష్ట సుఖాలను తెలుసుకుంటూ పాతపట్నం నియోజకవర్గం టీడీపీ సీనియర్ నాయకులు ప్రముఖ సామాజికవేత్త మామిడి గోవిందరావు గత 12 ఏళ్లుగా చేస్తున్న సేవా కార్యక్రమాలన్ని ప్రజలకు తెలియజేస్తూ, రానున్న ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా గ్రామ గ్రామానికి తెలుగుదేశం ఇంటింటికి ఎంజీఆర్ కార్యక్రమాన్ని చేపడుతున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజా నాయకుడైన ఎంజీఆర్‌ను ప్రజలు ఆశీర్వదించాలని, గ్రామీణ ప్రాంత సమస్యలను సొంత నిధులతో కూడా ఆయన పరిష్కరించడానికి సఫలం అవుతారని ప్రజలకు తెలిపారు. రానున్న ఎన్నికల్లో ఆయనను ఎమ్మెల్యేగా గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పట్టుపురం ఎంపిటిసి ప్రతినిధి నాంబాల వెంకటరావు, సనపల తిరుపతిరావు, తామర మాజీ సర్పంచ్ సిరిపురం బాబూరావు, చాపర కిషోర్, పతివాడ బడ్డు, నక్క వెంకటరావు, రామారావు, కలమట రమేష్, వట్టికుల్ల శేఖర్, వరిసి భీమారావు, వాలిపల్లి వెంకటరావు, పడ్డాన ఢిల్లేశ్వరరావు, కలిసెట్టి వేణుగోపాలరావు, కుంచాల బాలకృష్ణ, జానం కేశవరావు, మక్క రమణ, బొడ్డ పాపారావు, మెళియాపుట్టి ఎంజిఆర్ యువసేన సభ్యులు పాల్గొన్నారు.

# ఎస్సై వాహన తనిఖీలు

**మెళియాపుట్టి, డిసెంబర్ 8 ప్రభాతవార్త**



మెళియాపుట్టి మండలంలోని మూడు రోడ్ల కూడలి వద్ద ఎస్సై రాజేష్ వాహన తనిఖీలు నిర్వహించారు. సరైన పత్రాలు లేని వాహనాలకు అపరాధ రుసుం విధిస్తామని, ప్రతిఒక్క వాహనదారుడు హెల్మెట్లు ధరించి ప్రమాదాలకు గురి కాకుండా ఉండాలన్నారు. ఈ తనిఖీల్లో ఎఎస్సై నరసింహారావు, ఎఎస్సై అప్పన్న, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# అట్రాసిటి కేసుపై డిఎస్‌పి దర్యాప్తు

**కోటబొమ్మాళి, డిసెంబర్ 8 ప్రభాతవార్త**



కోటబొమ్మాళి శివారు సంత ఆవరణలో వాణిజ్య సముదాయాల నిర్మాణాలపై అందిన ఫిర్యాదుపై టెక్కలి సబ్ కలెక్టర్ ఇటీవల దర్యాప్తు నిర్వహించి గ్రామకంఠాన్ని, రెవెన్యూ స్థలాలను గుర్తించి 15 రోజుల్లో నివేదికలు ఇవ్వాలని సంబంధిత అధికారులకు ఆయన ఆదేశించారు. అనంతరం జరిగిన ఘర్షణపై స్థానిక పోలీస్‌స్టేషన్‌లో టీడీపీ, వైసిపి పార్టీలకు చెందిన వారు పెట్టుకున్న అట్రాసిటి కేసుపై గురువారం కాశీబుగ్గ డిఎస్పీ శివరాంరెడ్డి దర్యాప్తు నిర్వహించారు. సంఘటన స్థలాన్ని, వాణిజ్య సముదాయాలను పరిశీలించి దగ్గరలో ఉన్న షాపు యజమానులకు విచారించారు. ఈ మేరకు కేసుకు సంబంధించి త్వరలో నివేదికలు వెల్లడిస్తామని ఆయన స్పష్టం చేశారు. ఈ దర్యాప్తులో ఈయనతో పాటు టెక్కలి సిఐ సూర్యచంద్రమౌళి,స్థానిక ఎస్సై షేక్ ఖాదర్‌బాషా, సిబ్బంది తదితరులు పాల్గొన్నవారిలో ఉన్నారు.

# కంకరకు కాళ్లు

**కోటబొమ్మాళి, డిసెంబర్ 8 ప్రభాతవార్త**



మండలం చిన్నసాన పంచాయతీ పరిధిలో గల కొండ నుంచి కంకరకు కాళ్లు వచ్చాయి. కొంత మంది అక్రమార్కులు ఎలాంటి ప్రభుత్వ అనుమతులు లేకుండా కొండ నుంచి అక్రమంగా కొండను తవ్వి ట్రాక్టర్లతో కంకరను తరలిస్తున్నారు. దీనిపై రెవెన్యూ అధికారులు మిన్నకుం డడంపై తీవ్ర విమర్శలు వినిపిస్తు న్నాయి. అదే త్రోవలో ఉన్న కొండలను దర్జాగా తవ్వి వేసి సొమ్ము చేసుకుంటున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు దృష్టి సారించి ఇటువంటి అక్రమ తవ్వకాలపై చర్యలు తీసుకోవాలని ఆయా ప్రాంతాల ప్రజలు కోరుతున్నారు.

# ప్రజాసమస్యలు పరిష్కరించకపోతే కఠిన చర్యలు తప్పవు



**సారవకోట, డిసెంబర్ 8 ప్రభాతవార్త**

గ్రామ సచివాలయం, వార్డు సచివాలయంసిబ్బంది కార్యాలయం వద్దకు ప్రజల యొక్క సమస్యలపై వచ్చేటప్పుడు అర్జీ ద్వారా ఇచ్చేటప్పుడు తక్షణమే స్పందించకపోవడం వలన జిల్లా కేంద్రానికి వచ్చి అర్జీలు చేస్తున్నారని సచివాలయాల్లో పరిష్కారంలు అయిన సమస్యలు కూడా పట్టించుకోవడం, సిబ్బంది విధులు సక్రమంగా నిర్వహించకపోవడం వలన ప్రజలకు ఇబ్బంది కలిగించే విధంగా విధులు నిర్వహిస్తున్నారని వీటి వలన ఎంపిడిఓలకు, కలెక్టర్ నోటీసులు, సస్పెండ్ చర్యలకు గురి అవుతున్నారని ఇక బట్టి అలా ఉండదని కార్యదర్శులు సిబ్బందిపై చర్యలుంటాయని గ్రామ సచివాలయ వార్డు సచివాలయం జిల్లా నోడల్ అధికారి పి.వాసుదేవరావు సమావేశంలో పాల్గొని హెచ్చరించారు. ఈ సమావేశంలో మండలంలో ఉన్న సిబ్బంది కొందరు హాజరు కాకపోవడం గమనార్హం. ప్రజా ప్రతినిధులు కున్న శ్రద్ధ బాధ్యతలు సచివాలయ సిబ్బందికి లేదన్నారు. వీరి పనితనంపై ఉన్నతాధికారులు ఇప్పటికే విసిగిపోయారన్నారు. అంతకు ముందు సారవకోట సచివాలయంపై పర్యవేక్షించారు. ఈ కార్యక్రమంలో ఎల్‌డిఓ ఎ.మంగమ్మ, ఎంపిడిఓ వి.విశ్వేశ్వరరావు, వైస్ ఎంపిపి వై.అసిరయ్య, సర్పంచ్‌లు, టి.భీమారావు, ఐ.షన్ముఖరావు, ఎస్.దండాసి, సచివాలయ సిబ్బంది కొందరు మాత్రమే పాల్గొనడం విశేషం.

# మేడ్ ఫర్ భారత్ ఈకామర్స్ ఆవిష్కరణలను వృద్ధి చేసేందుకు షాప్సీ చర్యలు

**ఎచ్చెర్ల, డిసెంబర్ 8 ప్రభాతవార్త**

భారత్ యొక్క అత్యంత వేగంగా వృద్ధి చెందుతున్న హైపర్ వాల్యూ ఈ-కామర్స్ ప్లాట్ఫామ్, షాప్సీ బైఫ్లిప్కార్ట్ ఎక్కువ మంది వినియోగదారులకు సేవలందించడానికి తమిళ, తెలుగు భాషలలో పరిచయం చేసింది. ఇది వినియోగదారులు తమ ప్రాధాన్యత భాషను ఎంచుకునే అవకాశం కల్పించడంతో పాటుగా విస్తృత శ్రేణిలోని అందుబాటు ధరల ఉత్పత్తులను తమ ప్లాట్ఫామ్పై వారు అతి సులభంగా పొందే అవకాశం అందిస్తుంది. హెట్రోజీనియస్ ఫ్లిప్కార్ట్ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ అండ్ హెడ్ న్యూ బిజినెస్ ఆదర్శ్ మీనన్ మాట్లాడుతూ సౌకర్యవంతమైన షాపింగ్ అనుభవాలను పొందడంలో భాగంగా తమ షాపింగ్ అవసరాల కోసం విలువ ఆధారిత ఉత్పత్తుల కోసం వెదికే వినియోగదారుల కోసం ఆ అనుభవాలను అందించడంలో మా అత్యంత కీలకమైన విలువ ప్రతిపాదన దాగి ఉంది. ఈ నూతన భాషలను విడుదల చేయడమన్నది ప్రజలకు సేవలనందించడానికి తోడ్పడనుందని అన్నారు.

శ్రీకాకుళం వార్త 25



# అక్వారంగం అభివృద్ధికి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యతనిస్తోంది

**పలాస, డిసెంబర్ 8 ప్రభాతవార్త**



రాష్ట్రంలో గత మూడేళ్ల కాలంలో అక్వా రంగ విద్యుత్ సబ్సిడీకి 2వేల 687 కోట్లు రూపాయలను ఈ ప్రభుత్వం ఖర్చు చేయడం జరిగిందని రాష్ట్ర మత్స్య,పశుసంవర్ధక శాఖామంత్రి సీదిరి అప్పలరాజు వెల్లడించారు. శ్రీపొట్టిశ్రీరాములు నెల్లూరు జిల్లాలోని ముత్తుకూరు మత్స్య కళాశాలలో బ్యాచలర్ ఆఫ్ ఫిషరీస్ సైన్స్ కోర్సులో 2022-23 విద్యా సంవత్సర ప్రవేశానికి ఎంపికైన అభ్యర్థుల జాబితాను గురువారం అమరావతి సచివాలయం నాల్గవ బ్లాకు ప్రచార విభాగంలో మంత్రి విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మత్స్య విశ్వవిద్యాలయ ప్రప్రథమ కౌన్సిలింగ్‌లో ఎంపికైన విద్యార్థినీ విద్యార్థులకు హార్ధిక శుభాకాంక్షలు తెలిపారు. విద్యార్థులంతా మత్స్య విద్యను అభ్యసించి, మత్స్య రంగంలో కావల్సిన నైపుణ్యతను పొంది రాష్ట్రంలో మత్స్య మరియు అక్వా రంగ సుస్థిర అభివృద్ధికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో విశ్వవిద్యాలయ కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్స్ వి.రమణ, తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదాల నివారణకు పోలీస్ చైతన్య సదస్సు

**పాతపట్నం, డిసెంబర్ 8 ప్రభాతవార్త**



పాతపట్నం మండల కేంద్రంలోని ఇటీవల జరుగుతున్న రోడ్డు ప్రమాదాలపై ప్రజల్లో చైతన్యం కల్పించేందుకు పాతపట్నం పోలీస్‌శాఖ చెందిన సర్కిల్ ఇన్‌స్పెక్టర్ ఎం.వినోద్‌బాబు ఆదేశాల మేరకు ఎస్సై కామేశ్వరరావు మరియు సిబ్బంది ట్రాఫిక్ విధి విధానాలపై ప్రమాదాల నివారణకై ర్యాలీ నిర్వహించి అవగాహన కల్పించారు.

# గుజరాత్ ఎన్నికల్లో బిజెపి విజయంపై ఎన్ఇఆర్ హర్షం

**రణస్థలం, డిసెంబరు 08ప్రభాతవార్త**



గుజరాత్ రాష్ట్రం ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ ఘన విజయంపై ఆపార్టీ ఎచ్చెర్ల ఇన్‌చార్జ్ నడుకుదిటి ఈశ్వరరావు (ఎన్ఇఆర్)హర్షం వ్యక్తం చేశారు. గురువారం ఆయన స్థానిక విలేకర్ల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశ ప్రధాని నరేంద్రమోదీ నాయకత్వాన్ని నమ్మి గుజరాత్ రాష్ట్ర ప్రజలు బిజెపి పార్టీకి 7వ సారి పట్టం కట్టారని ఈ ఎన్నికల్లో ఆపార్టీ 156స్థానాల్లో ఘన విజయం సాధించిందన్నారు. మోదీ పాలనలో దేశం ఎంతో అభివృద్ధి చెందుతోందని, రాబోయే ఎన్నికల్లోతెలుగు రాష్ట్రాల్లో ఇదే విధమైన ఫలితాలు వస్తాయని ఆయన ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. అనంతరం ఆయన, బంటుపల్లి సర్పంచ్‌నడుకుదిటి రజనీ పార్టీ నాయకులకు, కార్యక్తలు, అభిమానులకు స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో తిరుపతిపాలేం సర్పంచ్ ఆకుల రవికుమార్, బంటుపల్లి ఎంపిటిసీ టొంపల సంజీవ్, బిజెపి ఎస్సీ మోర్చా జిల్లా అధ్యక్షులు టొంపల అప్పలరాజు, మాజీ ఎంపిటిసీ గురాల రఘునాథ్, బిజెపి జిల్లా కార్యవర్గ సభ్యులు గోవిందాసు త్రినాధరావు, వెలిచేటి రామకృష్ణ, నడుకుదిటి చినబాబు, గోపిన కృష్ణారావు, చింతపల్లి రాజేష్, వెలిచేటి రమణబాబు, గురాన రాము, గురాన రమణ, గురాన జనార్ధన్ తదితరులు పాల్గొన్నారు.

# సినిమాహాళ్లను తనిఖీ చేసిన ఆర్‌డిఓ

**ఇచ్ఛాపురం, డిసెంబర్ 8 ప్రభాతవార్త**



పలాస ఆర్‌డిఓ తమరాల సీతారామ్మూర్తి మండలం, మున్సిపాలిటీ పరిధిలో గల సినిమా హాళ్లను తనిఖీ చేశారు. ఎల్‌మ్యాక్స్ థియేటర్‌ను తనిఖీ చేసి యజమాని దేవిదత్ త్రిపాఠికి కొన్ని సూచనలు చేశారు. పార్కింగ్, క్యాంటీన్, టాయ్‌లెట్ల నిర్వహణ, టిక్కెట్ల అమ్మకం విధానం, సీటింగ్ కెపాసిటీ అనుమతులు గురించి అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఎం.తోటూరు పూర్ణ థియేటర్‌ను పరిశీలించి రికార్డులు తనిఖీ చేశారు. పూర్ణ థియేటర్ యజమాని పూర్ణరౌళోకు సూచనలు చేశారు. అంతకు మందు ధాన్యం కొనుగోలుపై సమీక్ష సమావేశం నిర్వహించారు. రైతు భరోసా కేంద్రాల ద్వారా ధాన్యం కొనుగోలు చేపడుతున్నట్లు చెప్పారు. ధాన్యం కొనుగోలు గాను ముగ్గురు వాలంటీర్లును సహాయకులుగా నియమించారని, రైతులు నూర్పులు జరిగిన వెంటనే రైతు భరోసా కేంద్రాలకు సమాచారం అందిస్తే మండల ప్రత్యేకాధికారి కొనుగోలు చేసే విధంగా చర్యలు తీసుకుంటారని చెప్పారు. హౌసింగ్ డిఇ, ఎఇ వర్క్ ఇన్‌స్పెక్టర్లతో జగనన్న కాలనీల ఇళ్ల ప్రారంభోత్సవం ఈ నెల 21నాటికి సిద్ధం చేయాలని సమీక్ష సమావేశంలో తెలియజేశారు. కొళిగాం సచివాలయాన్ని తనిఖీ చేశారు. హరిపురం జనగన్న కాలనీ ఇళ్ల నిర్మాణాన్ని పరిశీలించారు. ఈ పర్యటనలో తహశీల్దార్ లావణ్య, డిప్యూటీ తహశీల్దార్ శ్రీహరి, గురుప్రసాద్, రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ శ్రవణ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# మహాలక్ష్మి అమ్మవారికి చామంతులతో పూజ

**ఇచ్ఛాపురం, డిసెంబర్ 8 ప్రభాతవార్త**



స్థానిక పెద్దజగన్నాథస్వామి ఆలయంలో కొలువు దీరిన మహాలక్ష్మి అమ్మవారికి మార్గశిర గురువారం సందర్భంగా 1108 మూడు రంగుల చామంతులతో పూజలు నిర్వహించారు. మహాభిషేకం, నూతన వస్త్ర అలంకరణ, కుంకుమార్చన నిర్వహించారు. విశిష్ట పూజలు అనంతరం మహిళ భక్తుల ఆధ్వర్యంలో సామూహిక విష్ణు, లక్ష్మి, లలిత సహస్ర నామ స్తోత్ర పారాయణం నిర్వహించారు.

# సైబర్‌క్రైమ్‌పై అవగాహన

**ఇచ్ఛాపురం, డిసెంబర్ 8 ప్రభాతవార్త**



పట్టణ పోలీస్‌స్టేషన్ ఆధ్వర్యంలో సైబర్ నేరాలపై అవగాహన కల్పించారు. సిఐ డి.వి.వి.నతీష్ కుమార్ ఆదేశాల మేరకు రైల్వేస్టేషన్ మరియు తహశీల్దార్ కార్యాలయం జంక్షన్ వద్ద ప్రొజెక్టర్ ద్వారా తెర ప్రదర్శన నిర్వహించారు. రోడ్డు భద్రత, దొంగతనాల గురించి లఘుచిత్రాన్ని ప్రదర్శించి అవగాహన కల్పించారు. టౌన్ ఎస్సై గోవిందరావు పర్యవేక్షణలో ఈ కార్యక్రమం నిర్వహించారు.

## ఇసుక ట్రాక్టర్ సీజ్:

రత్తకన్న ఎల్‌సిగేట్ వద్ద స్పెషల్ ఎన్‌ఫోర్స్‌మెంట్ బ్యూరో ఇచ్చిన సమాచారం మేరకు ఇసుకను తరలిస్తున్న ట్రాక్టర్‌ను సీజ్ చేసినట్లు టౌన్ ఎస్సై గోవిందరావు తెలిపారు. రత్తకన్న బాహుదానది నుంచి ఎటువంటి అనుమతులు లేకుండా ఇసుకను తరలిస్తుండగా చిడిపోతు బాలాజీకి చెందిన ట్రాక్టర్‌ను, డ్రైవర్‌ను అదుపులోకి తీసుకుని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

09-12Pg10exP:Layout 1 12/9/22 12:40 AM Page 1



# ఉప్పల్,విశాఖలో మ్యాచ్‌లు

## బిసిసిఐ షెడ్యూలు

**న్యూఢిల్లీ:** న్యూజిలాండ్‌తోజరిగే మూడు వన్డేల సిరీస్‌లో జనవరి 18న జరిగే తొలి వన్డేకు హైదరాబాద్‌లోని ఉప్పల్ రాజీవ్‌గాంధీ అంత ర్జాతీయ స్టేడియం వేదిక అవుతోంది. టి20 ప్రపంచకప్‌ముందు హైదరాబాద్ వేదికగా ఆస్ట్రేలి యాతోజరిగిన మ్యాచ్‌కోసం అభిమానులు



ఎగబడ్డారు. టికెట్ల పంపి ణీపరంగా హైద రాబాద్ క్రికెట్ అసోసి యేషన్ అశ్రద్ధతో తొక్కి సలాటజరిగింది. ప్రభు త్వం జోక్యంచేసు కునేవరకూ వెళ్లింది. నాలుగేళ్ల తర్వాత హైదరాబాద్ వేదికగా మ్యాచ్ జరగడంతో అభి మానులు పోటెత్తారు.ఈసారి అయినా హెచ్‌సిఎ ఏర్పాట్లు చూసుకో వాలి. అలాగే విశాఖపట్టణంలోకూడా ఒక మ్యాచ్‌జరుగనున్నది. ఐపి ఎల్‌ప్రారంభానికి ముందు ఆస్ట్రేలియాతో జరిగే మూడు వన్డేల సిరీస్‌లో మార్చి 19న జరిగే రెండో వన్డేకు విశాఖ స్టేడియం వేదిక అవుతోంది. ఆంధ్రక్రికెట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈమ్యాచ్‌జరుగుతుంది. వైజాగ్ వేదికగా మ్యాచ్‌జరిగి చాలా రోజులయింది. ఇక్కడ ఐపిఎల్ 2023 మ్యాచ్‌లు జరిగే ఛాన్స్‌లేకపోవడంతో మ్యాచ్‌కు అభిమానులు పోటెత్తే అవకాశం ఉంది.



# బంగ్లాతో ఓటమిపై బిసిసిఐ ఆగ్రహం

## సీనియర్లతో సమీక్షకు నిర్ణయం

**న్యూఢిల్లీ:** బంగ్లాదేశ్‌పర్యటనలో టీమిండియా వైఫల్యంపై బిసిసిఐ ఆగ్రహంతో ఉంది. పసికూన బంగ్లాదేశ్ చేతిలో రెండు మ్యాచ్‌లు ఓటమి పాలవుతుందని ఊహించలేదని బిసిసిఐ అధికారి ఒకరు పేర్కొన్నారు. టి20 ప్రపంచకప్ సెమీఫైనల్ ఓటమితోపాటు బంగ్లాదేశ్ తాజా ఓటములపై సమీక్ష నిర్వహిం చేందుకు బిసిసిఐనిర్ణయించింది. టీమిండియా హెడ్‌కోచ్ రాహుల్‌ద్రవిడ్‌తోపాటు ఎన్‌సిఎ డైరెక్టర్ వివిఎస్ లక్ష్మణ్, కెప్టెన్ రోహిత్‌వర్మ, విరాట్‌కోహ్లీలు ఈసమావేశంలో పాల్గొంటారని తెలిసింది.
టి20 ప్రపంచకప్ తర్వాతే ఈ సమావేశం ఉంటుందని అంచనావేసినా బిసిసిఐ ఆఫీస్ బేరర్లు బిజీగా ఉండటంతో కుదరలేదు. కానీ బంగ్లాదేశ్‌తో ఓటమితో అత్యవసరంగా సమావేశం కావడం ముఖ్యమని బిసిసిఐ భావించింది. పసికూన బంగ్లాచేతిలో టీమిండియా టోమి కావడం బోర్డు అధికారులను ఆందోళనకు గురిచేసినట్లు తెలుస్తోంది. బంగ్లాతో ఇంత చెత్తగా ఆడి ఓటమి పాలవుతుందని అసలు ఊహించలేకపోయామని బిసిసిఐ అధికారులు కొందరు పేర్కొంటున్నారు. టి20 ప్రపంచకప్‌లో దారుణంగా రోహిత్ విఫలం అయ్యాడు. టీమిండియా కూడా సెమిఫైనల్‌లో ఇంగ్లండ్‌చేతిలో ఓడి ఇంటిదారిపట్టింది. మరోసారి ఐసిసిటైటిల్‌లేకుండానే టీమిండియా వెనక్కివచ్చింది. దీనితో భారత క్రికెట్‌లో స్ప్లిట్‌కెప్టెన్సీ విధానాన్ని అమలుచేయాలని బిసిసిఐ భావిస్తోంది. రోహిత్‌శర్మను వన్డే, టెస్ట్‌ఫార్మాట్‌లకు పరిమితంచేసి హార్దిక్ పాండ్యను టి20 సారథిగా ఎంపికచేయాలనే వ్యూహంతో ఉంది.సమీక్ష అనంతరం వేర్వేరు కెప్టెన్ల విధానంపై తుదినిర్ణయం తీసుకుంటారు.

# మూడుదేశాల జట్లతో టీమిండియా ఢీ

## బిసిసిఐ కొత్త ఏడాదిలో బిజీషెడ్యూలు



**న్యూఢిల్లీ:** భారత్‌లోక్రికెట్ ఫాన్స్‌కు వచ్చే ఏడాది ఇక పండగేనని చెప్పాలి. ప్రస్తుతం బంగ్లాదేశ్‌తో జరుగుతున్న విదేశీ సిరీస్‌ముగిసిన తర్వాత భారత జట్టు స్వదేశీ గడ్డపై వరుసగా శ్రీలంక, న్యూజిలాండ్, ఆస్ట్రేలియా జట్లతో జరిగే సిరీస్‌లలో ఆడుతుంది. తొలుత లంకజట్టుతోమూడు టి20లు మూడు వన్డే మ్యాచ్‌లు ఆడుతుంది. తర్వాత న్యూజిలాండ్‌తో మూడు టి20లు, మూడు వన్డే ఇంటర్నేషనల్‌మ్యాచ్‌లు ఆడుతుంది. పరిమిత ఓవర్ల సిరీస్ ఆడిన తర్వాత భారత్ తన దృష్టిని టెస్ట్‌క్రికెట్‌కు మళ్లిస్తోంది. ఆస్ట్రేలియాతో నాలుగు మ్యాచ్‌ల టెస్ట్‌సిరీస్‌కు ఆతిథ్యం ఇస్తుంది. వచ్చే ఏడాది అక్టోబరు నవంబరులో వన్డేప్రపంచకప్‌కు భారత్ ఆతిథ్యం ఇస్తోంది. ఈక్రమంలోమూడుజట్లతో బిజి క్రికెట్ షెడ్యూల్ ఆటగాళ్లకు మంచి అనుభవం ఇస్తుందని జట్టుమేనేజ్‌మెంట్ భావిస్తోంది. టీమిండియా 50 ఓవర్ల ఆటలపైనే ప్రధానంగా దృష్టిసారిస్తుంది. న్యూజిలాండ్‌తో తొలి వన్డేమ్యాచ్‌కు హైదరాబాద్ ఆతిథ్యం ఇస్తుండగా ఆస్ట్రేలియాతో రెండో వన్డే వైజాగ్ వేదికగాజరుగుతుంది. శ్రీలంకతో జరిగే సిరీస్‌లో తొలిటి20 జనవరి మూడున ముంబైలోను, రెండో టి20 ఐదోతేదీ పూణెలోను, మూడో టి20 జనవరి ఏడోతేదీ రాజ్‌కోట్‌లో జరుగుతాయి. ఇక తొలివన్డే వచ్చే ఏడాది జనవరి పదిన గువాహతిలోను, రెండో వన్డే 12వ తేదీ కోల్‌కత్తా, మూడో వన్డే జనవరి 15న త్రివేంద్రంలో జరుగుతాయి. ఇక న్యూజిలాండ్‌తో తొలివన్డే జనవరి 18న హైదరాబాద్, రెండోవన్డే జనవరి 21న రాయ్‌పూర్,మ ఊడో వన్డే జనవరి 24న ఇండోర్‌లలోజరుగుతాయి. తొలి టి20 జనవరి 27న రాంచీ, రెండో టి20 జనవరి 29న లక్నోలోను, మూడో టి20 ఫిబ్రవరి ఒకటిన అహ్మదాబాద్‌లోను జరుగుతాయి. ఇక ఆస్ట్రేలియాతో తొలిటెస్టు ఫిబ్రవరి తొమ్మిదినుంచి 13వరకూ నాగ్‌పూర్‌లో జరుగుతుంది. రెండోటెస్టు ఫిబ్రవరి 17నుంచి 21వరకూ ఢిల్లీ, మూడో టెస్టు మార్చి 1నుంచి ఐదువరకూ ధర్మశాల, నాలుగోటెస్టు మార్చి 9నుంచి 13వరకూ అహ్మదాబాద్‌లోజరుగుతాయి. అలాగే తొలివన్డే మార్చి 17న ముంబైలోను, రెండో వన్డే 19వ తేదీ విశాఖలోను, మూడోవన్డే మార్చి 22న చెన్నైలోనూ నిర్వహించాలని బిసిసిఐ నిర్ణయించింది.



# మూడో వన్డేకు కెప్టెన్ రోహిత్ దూరం!

**ఢాకా:** బంగ్లాచేఇతలో వరుసగా రెండు వన్డేల్లో ఓడి సిరీస్ చేజార్చు కున్న టీమిండియాకు మరో బ్యాడ్‌న్యూస్ అనే చెప్పాలి. బంగ్లాతో జరిగే మూడో వన్డే కు కెప్టెన్ రోహిత్ శర్మ దూరం అవుతున్నాడు. రెండో వన్డేలో ఫీల్డింగ్‌చేస్తూ గాయపడిన కెప్టెన్ స్కానింగ్‌లో బొటనవేలు డిస్‌లోకేట్ అయినట్లు తెలిపారు. కుట్లు వేసిన డాక్టర్లు నొప్పి తెలియకుండా ఇంజక్షన్లు ఇచ్చారు. బ్యాటింగ్‌కు దిగొద్దని కూడా వైద్యులుసూచించారు. అయినా గాయంతోనే పోరాడినా భారత్‌కు విజయం దక్కలేదు. దీనితో గాయం తీవ్రంగా ఉందని, మూడో వన్డేకు దూరం అవుతాడని హెడ్‌కోచ్ రాహుల్‌ద్రవిడ్ తెలిపాడు. వైద్యనిపుణులను కలిసేందుకు ముంబయి వెళతాడని చెప్పారు. బెంగళూరులోని ఎన్‌సిఎకు రోహిత్ వెళ్లనున్నాడు. కుల్దీప్‌సేన్, దీపక్ చాహర్‌సైతం సిరీస్‌నుంచి వైదొలిగినట్లు కోచ్ తెలిపాడు. రోహిత్ ఎంతో తెగువచూపించాడన్న ద్రవిడ్ అద్భుత ఇన్నింగ్స్ ఆడినట్లు తెలిపాడు. టెస్టుసిరీస్‌లో రోహిత్ ఆడే విషయం ఇపుడిపుడే చెప్పలేమని ద్రావిడ్ తెలిపాడు. టెస్టుసిరీస్‌కు కూడా ఇపుడు హిట్‌మ్యాన్ దూరం అవుతున్నట్లు స్పష్టం అవుతోంది. జట్టులో ఆటగాళ్లు గాయాలబారినపడటంపై రోహిత్ స్పందించాడు. పూర్తిగా ఫిట్‌లేని ఆటగాళ్లను ఆడించడం సరికాదన్న కెప్టెన్ ఎన్‌సిఎకి వెళ్లి సమస్య ఏమిటో గుర్తించాలన్నాడు. నూరుశాతం ఫిట్‌గా ఉన్న ఆటగాళ్లే దేశం తరపున ఆడాలన్నాడు. ఇపుడు అదేపరిస్థితి రోహిత్‌కు ఎదురయింది.

# రోనాల్డోను పక్కనపెట్టడంపై ప్రేయసి అసహనం!



**దోహా:** ఫిఫా ప్రపంచకప్‌లో పోర్చుగల్ స్విట్జర్లాండ్‌జట్లమధ్య జరిగిన నాకౌట్ మ్యాచ్‌లో స్టార్‌ప్లేయర్‌క్రిస్టియానో రొనాల్డో బెంచ్‌కేపరిమితం అయ్యాడు. చివరిలో కాసేపుమాత్రమే మైదానంలోకి దిగాడు. ఈక్రమంలో పోర్చుగల్‌మేనేజర్ ఫెర్నాండో తీసుకున్న నిర్ణయంపై ఫ్యాన్స్ ఆగ్రహావేశాలు వ్యక్తంచేసారు. రొనాల్డో స్థాయి ఆటగాడిని బెంచ్‌కే పరిమితం చేయడం ఏంటని నిలదీసారు. అయితే రొనాల్డో గ్రూప్‌దశలో ఆడిన మూడు మ్యాచ్‌ల్లో కేవలం ఒక్క గోల్‌మాత్రమేచేసాడు. అదికూడా తొలిమ్యాచ్‌లో పెనాల్టీకిక్‌ను గోల్‌గా మలిచాడు. తర్వాత ఒక్కగోల్‌కూడాచేయలేదు. ఈ క్రమంలోనే నాకౌట్‌మ్యాచ్‌లో రొనాల్డోను పక్కనపెట్టి యువప్లేయర్ రామోస్‌ణు పంపాడు. స్విట్జర్లాండ్‌పై అద్భుతంగా ఆడిన రామోస్ ప్రపంచకప్‌లో తొలి హ్యాట్రిక్‌సాధించాడు. పోర్చుగల్ 6:1 తేడాతో స్విట్జర్లాండ్‌ను చిత్తుచేసింది. కాగా రొనాల్డోను పక్కనపెట్టడంపై ఆతని ప్రేయసి జార్జినా రెడ్రిగెజ్‌కూడా విమర్శిఇంచింది. తన ఇన్‌స్టాఖాతాలో పోస్టుపెడుతూ అభినందనలు పోర్చుగల్. 11 మంది ఆటగాళ్లు జాతీయ గీతం ఆలపిస్తుంటే అందరికళ్లుమాత్రం నీపైనే ఉన్నాయి. ప్రపంచంలోనే అత్యుత్తమ ఆటగాడు ఆడటాన్ని 90నిమిషాలపాటు ఎంజాయ్‌చేయలేకపోవడం ఎంత దురదృష్టం. ఫ్యాన్స్ నువ్వురావాలనికోరుతూ నిన్నుపిలుస్తూనే ఉన్నారు. నీస్నేహితుడు ఫెర్నాండో మరోసారి మా అందరికీ ఆనందాన్ని పంచాలని ఆశిస్తున్నా అని చేసిన పోస్టు ఇపుడు నెట్టింట వైరల్ అవుతోంది.

# వేలంలోకి రాలేని ఐపిఎల్ స్టార్స్



**న్యూఢిల్లీ:** ఐపిఎల్ కొత్తసీజన్ నిర్వహణకు సిద్ధం అవుతున్న బిసిసిఐకు వచ్చే ఐపిఎల్ సవాలుగానే మారుతోంది. మొత్తం 991 మంది ఆటగాళ్లలో కేవలం 87 మందిని మాత్రమే ఎంపికచేసుకోవాల్సిన పది ఫ్రాంచైజీలు ఇపుడు ఎవరెవరిని ఎంపికచేసుకుంటాయన్నదే ఉత్కంఠగా మారింది. ఇద్దరు టెస్టు ప్లేయర్లు మాత్రం మినీ వేలానికి రిజిస్టరుచేసుకోలేదు. గత సీజన్‌లో రూప.50 లక్షల కనీసధరకు ఛతేశ్వరపుజారాను సిఎస్కే కొనుగోలుచేసింది కానీ ఆసీజన్‌లో ఒక్కమ్యాచ్‌కూడా ఛాన్స్ ఇవ్వలేదు. ఐపిఎల్ 2022 సీజన్‌కోసం జరిగిన మెగా వేలంలో మాత్రం పుజారాను చెన్నై పట్టించుకోలేదు. పుజారా చివరిసారిగా 2014 ఐపిఎల్‌లో ఆడాడు. గత రెండుసీజన్లలో వేలంలో కోటి కనీసధరతో వేలంలో పాల్గొన్న హనుమ విహారీని కూడా ఫ్రాంచైజీలు పట్టించుకోలేదు. చివరిసారిగా సన్‌రైజర్స్ హైదరాబాద్ తరపున 2019లో ఆడాడు. మినీ వేలం కావడం, ఫ్రాంచైజీలవద్ద తక్కువ సొమ్ములుండటంతోపాటు యువ ఆటగాళ్లకు ఎక్కువప్రాధాన్యత ఇస్తుండటంతో వేలంలో పాల్గొనకపోవడమే మంచిదని ఈ టెస్టు స్పెషలిస్టులు భావించారు. వేలంలో పాల్గొని అమ్ముడుపోనిజాబితాలో చేరి పరువు నష్టపోవడంకంటే దూరంగా ఉండటమే మంచిదని పుజారా, విహారిలు నిర్ణయించుకున్నట్లు తేలింది. మొత్తం 991 మందిలో 200మందిని క్రోడీకరించి జాబితాచేస్తారు. డిసెంబరు 9 లోపు వేలంలో పాల్గొనే ఆటగాళ్ల తుదిజాబితాను సిద్ధంచేసి ఫ్రాంచైజీలకు అందచేస్తారు. టి20 ప్రపంచకప్ 2022లో సత్తాచాటిన బెన్‌స్టోక్స్, సామ్‌కరన్; కామెరూన్‌గ్రీన్ వంటి ఆటగాళ్లకు భారీ ధరపలికే అవకాశం లభిస్తోంది.

# డెట్ ఫండ్స్‌లోకి సిపిఎస్‌ఇల మిగులు నిధులు

**న్యూఢిల్లీ, డిసెంబర్ 8:** కేంద్ర ప్రభుత్వ సంస్థలు (సిపిఎస్‌ఇ) తమ దగ్గర ఉండే మిగులు నిధులను ప్రైవేట్ రంగ మ్యూచువల్ ఫండ్స్ నిర్వహణలోని డెట్ స్కీముల్లో ఇన్వెస్ట్ చేసేందుకు కేంద్ర ఆర్థిక శాఖ అనుమతినిచ్చింది. సిపిఎస్‌ఇలు తమ పెట్టుబడి పోర్ట్‌ఫోలియోలో వైవిధ్యాన్ని పాటించేందుకు ఇది తోడ్పడనుంది. ఇప్పటి వరకూ ప్రభుత్వ రంగ మ్యూచువల్ ఫండ్స్‌కి చెందిన స్కీమ్‌ల్లోనే సిపిఎస్‌ఇలు తమ మిగులు నిధులను ఇన్వెస్ట్ చేసేందుకు అనుమతులున్నాయి. తాజాగా దీనికి సంబంధించి మార్గదర్శకాలను పెట్టుబడులు, ప్రభుత్వ ఆస్తుల నిర్వహణ విభాగం (దీపం) సవరించింది. మహారత్న, నవరత్న, మినీరత్న, సిపిఎస్‌ఇలు సెబి నియంత్రిత ఫండ్స్ నిర్వహించే డెట్ స్కీముల్లో పెట్టుబడులు పెట్టొచ్చని పేర్కొంది.




సిపిఎస్‌ఇలు, ఫండ్‌లు, ప్రైవేట్ రంగ బ్యాంకుల నుంచివచ్చిన అభ్యర్థనల మేరకు ఈ నిర్ణయం తీసుకున్నట్లు దీపం వివరించింది. నిర్వహణ వ్యయాలు, పన్నుల చెల్లంపులు, వర్కింగ్ కేపిటల్, వడ్డీలు, పెట్టుబడి వ్యయాలు మొదలైనవన్నీ పోగా సిపిఎస్‌ఇ దగ్గర ఉండే నిధులను మిగులు నిధులుగా పరిగణిస్తారు. కొత్త మార్గదర్శకాల ప్రకారం మ్యూచువల్ ఫండ్స్‌తో పాటు ట్రెజరీ బిల్స్, గవర్నమెంట్ సెక్యూరిటీస్, టర్మ్ డిపాజిట్లు మొదలైన వాటిలో సిపిఎస్‌ఇలు ఇన్వెస్ట్ చేయొచ్చు.

# ఎరువుల సబ్సిడీ రూ.2.5 లక్షల కోట్లు!

**న్యూఢిల్లీ, డిసెంబరు 8:** ప్రభుత్వ ఎరువుల సబ్సిడీ ఈ ఆర్థిక సంవత్సరంలో రూ.2.3- 2.5 లక్షల కోట్లకు పెరుగుతుందని పరిశ్రమల సంఘం ఫెర్టిలైజర్స్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా (ఎఫ్ఎఐ) అంచనా వేసింది. అయితే 2023-24 ఆర్థిక సంవత్సరంలో మాత్రం ఈ బిల్లు 25శాతం తగ్గవచ్చని పరిశ్రమల సంఘం ఎఫ్ఎఐ తెలిపింది. గ్లోబల్ ధరల్లో తగ్గుదల దీనికి కారణం అవుతుందని పేర్కొంది. యూరియా స్థిర ధరను పెంచకపోవడంతో ఈ కర్మాగారాల మనుగడపై ప్రభావం చూపుతుందని ఆందోళన వ్యక్తం చేసింది. పరిశ్రమ చాలా తక్కువ మార్జిన్‌లో నడుస్తోందని, ఇది ఈ రంగంలో కొత్త పెట్టుబడులకు ఆటంకం కలిగిస్తోందని కూడా సూచించింది. ప్రస్తుతం జరుగుతున్న రబీ సీజన్‌కు యూరియా, డిఎపితో తగినంత ఎరువులు అందుబాటులో ఉన్నాయని కూడా పరిశ్రమల సంఘం తెలిపింది. ఎఫ్ఎఐ ప్రెసిడెంట్ కెఎస్ రాజు పరిశ్రమకు సంబంధించి విలేకరుకు కొన్ని అంశాలు చెప్పారు. అవి ప్రభుత్వ ఎరువుల సబ్సిడీ ఈ ఆర్థిక సంవత్సరంలో రూ.2.3-25 లక్షల కోట్ల స్థాయికిపెరుగుతుందని అంచనా. అంతర్జాతీయంగా ఎరువులు, ముడిసరుకు ధరలు విపరీతంగా పెరగడం వల్ల అన్ని ఎరువుల ధరల పెరుగుదల ప్రభావం నుంచి దేశీయ రైతులను రక్షించేందుకు ఈ స్థాయి సబ్సిడీలు దోహదపడుతున్నాయి.




2021-22లో సబ్సిడీ భారం రూ.1.62 లక్షల కోట్లు. గత రెండేళ్లలో సహజవాయువు, ఎల్ఎన్‌జితో పాటు ఎరువులు, ఎరువుల ముడి పదార్థాలకు అంతర్జాతీయంగా ధరలు భారీగా పెరిగాయి. కొన్ని ధరలు ఇటీవలి నెలల్లో తగ్గుముఖం పట్టాయి. అయితే మహమ్మారికి ముందు కాలం కంటే ఇప్పటికీ చాలా ఎక్కువగా ఉన్నాయి. డిఎపి అంతర్జాతీయ ధర ఏప్రిల్ 2021న టన్నుకు 555 డాలర్లు ఉంది. అయితే ఈ ధర జులై 2022 నాటికి 945 డాలర్లకు పెరిగింది. ఇది 2022 అక్టోబర్‌కు మళ్లీ 722 డాలర్లకు తగ్గింది. అలాగే ఫాస్పోరిక్ యాసిడ్ ధర ఏప్రిల్ 2021లో టన్నుకు 876 డాలర్లు ఉంది. 2022 జులై నాటికి టన్నుకు 1718 డాలర్లకు పెరిగింది. అయితే ఇది 2022 అక్టోబర్‌కు 1355 డాలర్ల స్థాయికి తగ్గింది. యూరియా విషయానికి వస్తే 2021 ఏప్రిల్‌లో టన్నుకు 400 డాలర్లు ఉంది. 2021 డిసెంబర్ నాటికి 1000 డాలర్లకు చేరింది. తాజాగా టన్నుకు 600 డాలర్లకు తగ్గింది. యూరియా స్థిర ధర, ఇంధన వినియోగ నిబంధనలు వంటి అంశాల్లో యూరియా పరిశ్రమ ఎదుర్కొంటున్న ప్రతికూలతలను పరిష్కరించాలి.

# వాణిజ్యం

## ట్విట్టర్ బ్లూ ఖాతాలకు 11 డాలర్లు !

**వాషింగ్టన్, డిసెంబర్ 8:** ట్విట్టర్ అధికారిక ఖాతాలకు ఇచ్చే బ్లూ టిక్ కోసం తీసుకొచ్చిన ప్రీమియం వెర్షన్ ట్విట్టర్ బ్లూ సబ్‌స్క్రిప్షన్ ఛార్జీలను సవరించనున్నట్లు తెలిసింది. ఈ మేరకు సంస్థ అధిపతి ఎలాన్ మస్క్ తన బృందంతో సమాలోచనలు జరుపుతున్నట్లు తెలుస్తోంది. ఐఫోన్‌లో ట్విట్టర్ యాప్ ద్వారా చెల్లించే వారికి 11డాలర్లు, వెబ్‌సైట్ ద్వారా చెల్లించే వారి నుంచి 7 డాలర్లు వసూలు చేయాలని భావిస్తున్నట్లు ఈ వ్యవహారంతో సంబంధం ఉన్న వర్గాలను ఉటంకిస్తూ కథనం వెలువడింది. అయితే ఆండ్రాయిడ్ ప్లాట్‌ఫామ్ ధరల మార్పుపై ప్రస్తుతానికి ఎలాంటి స్పష్టతలేదు. ఐఓఎస్ ఆపరేటింగ్ సిస్టమ్ ద్వారా



డౌన్‌లోడ్ చేసుకున్న యాప్‌లకు చేసే చెల్లింపులపై 30 శాతం రుసుము విధించాలని యాపిల్ నిర్ణయించిన విషయం విదితమే. ఈ నేపథ్యంలోనే ఐఫోన్ ద్వారా ట్విట్టర్ బ్లూ సబ్‌స్క్రిప్షన్ తీసుకునే వారి నుంచి అధికంగా వసూలు చేయాలని భావిస్తున్నట్లు తెలుస్తోంది. ప్రస్తుతం ఈ ఛార్జీ ఎనిమిది డాలర్లుగా ఉంది. ప్రస్తుతానికి ట్విట్టర్ బ్లూ సబ్‌స్క్రిప్షన్ సేవలు అందుబాటులో లేవు. ఎలాంటి తనిఖీ ప్రక్రియ లేకుండానే దీన్ని అందుబాటులోకి తీసుకురావడంతో చాలా మంది డబ్బు చెల్లించి మరీ ఇతర వ్యక్తులు, సంస్థల పేరిట నకిలీ ఖాతాలు తెరిచారు. దీన్ని అరికట్టడానికి కొన్ని మార్పులు చేయాలని ఎలాన్ మస్క్ నిర్ణయించారు. అప్పటి వరకు సబ్‌స్క్రిప్షన్ ప్రక్రియను నిలిపివేశారు. తిరిగి ఎప్పుడు పునరుద్ధరిస్తారనే అంశాన్ని ఇంకా స్పష్టంగా వెల్లడించలేదు. మరోవైపు ఎలాన్ మస్క్ ఇటీవల ఆపిల్‌పై పలు ఫిర్యాదులను తెరపైకి తెచ్చిన విషయం విదితమే. ముఖ్యంగా ఇన్-యాప్ చెల్లింపులపై 30శాతం రుసుము విధించాలనే నిర్ణయంపై ఆయన అభ్యంతరం వ్యక్తం చేశారు.

# ఫార్మాకు ఎగుమతి ప్రోత్సాహకాలు

**న్యూఢిల్లీ, డిసెంబరు 8:** ఫార్మా తదితర ఉత్పత్తుల ఎగుమతులను ప్రోత్సహించే దిశగా కేంద్రం నిర్ణయం తీసుకుంది. ఇందులో భాగంగా పన్ను రీఫండ్ స్కీం ఆర్‌వొడిటిఇపిని రసాయనాలు, ఫార్మా, ఇనుము, ఉక్కు ఉత్పత్తులకు కూడా నిర్ధిష్టకాలం పాటు వర్తింపచేయాలని నిర్ణయించింది. ఈ యేడాది డిసెంబర్ 15 నుంచివచ్చే యేడాది సెప్టెంబర్ 30 వరకు ఈ రంగాలకూ ఆర్‌వొడిటిఇపి వర్తిస్తుంది. కొత్తగా చేర్చినవి కూడా కలిపితే పన్ను రీఫండ్ ప్రయోజనాలు దక్కు ఎగుమతి ఐటమ్‌ల సంఖ్య 8,731 నుంచి 10,342కు చేరుతుంది. స్కీమ్‌ను విస్తరించడం వల్ల 1000 కోట్ల రూపాయల మేర ఆర్థిక భారం ఉంటుందని అధికార వర్గాలు తెలిపాయి. అక్టోబర్‌లో ఎగుమతుల వృద్ధి 16.65 శాతం మేర మందగించిన నేపథ్యంలో కేంద్రం నిర్ణయం ప్రాధాన్యం సంతరించుకుంది.



# వివాదంలో చిక్కుకున్న జెట్ ఎయిర్‌వేస్!

**ముంబై, డిసెంబర్ 8:** నష్టాల ఊబిలో కూరుకుని వ్యాపారాన్ని ముందుకు తీసుకెళ్లేందుకు డబ్బు లేక దేశీయ విమానయాన సంస్థ జెట్ ఎయిర్‌వేస్ కుదేలైంది. జెట్ ఎయిర్‌వేస్ ఆస్తులను లిక్విడేషన్ చేయాలని కోరుతూ గత నెల చివర్లో నేషనల్ కంపెనీ ట్రిబ్యునల్‌ను జెట్‌ఎయిర్‌వేస్ క్యాబిన్ క్రూ అసోసియేషన్ ముంబై బెంచ్‌ను ఆశ్రయించింది. కంపెనీని లిక్విడేషన్ చేయాలని అసోసియేషన్ తన దరఖాస్తును దాఖలు చేసింది. ఎయిర్‌లైన్‌కు చెందిన సుమారు 700 మంది క్యాబిన్ క్రూ సభ్యులు ఇందులో ఉన్నారు. రిజల్యూషన్ ప్లాన్ ఆమోదించబడినప్పటికీ, రూ.113 కోట్ల వేతన బకాయిలు తమకు ఇంకా అందలేదని అసోసియేషన్ ట్రిబ్యునల్‌కు తెలిపింది. ఈ విషయంలో ఇంకా ఆలస్యం చేస్తే అప్పుల ఊబిలో కూరుకుపోయిన విమానయాన సంస్థ ఆస్తులు విలువ మరింతగా క్షీణిస్తుందని వారు ట్రిబ్యునల్‌కు తెలిపారు. కొత్త యజమానులు జలాన్-కల్రాక్ కన్సార్టియం, రుణదాతల మధ్య మాజీ ఉద్యోగుల పెన్షన్ ఫండ్‌లలోకి ఎక్కువ డబ్బు చెల్లించాల్సిన అవసరం ఉందా అనే దానిపై వివాదం తలెత్తిన తర్వాత ఈ




పరిణామాలు చోటు చేసుకున్నాయి. మాజీ ఉద్యోగులకు చెల్లించాల్సిన బకాయిలపై ఎన్‌సిఎల్ఎటి గతంలో ఇచ్చిన ఉత్తర్వులకు వ్యతిరేకంగా కొత్త యాజమాన్యం సుప్రీం కోర్టును ఆశ్రయించవచ్చని తెలుస్తోంది. అయితే ఈ వివాదంలో డిసెంబర్ 12న మరిన్ని విషయాలపై విచారణ జరుగుతుందని ఎన్‌సిఎల్ఎటి తెలిపింది. ఈ వివాదం తర్వాత కంపెనీ పునరుద్ధరణ ముందుకు సాగుతుందా లేక లిక్విజేట్ చేయబడుతుందో తెలియాల్సి ఉంది.

# లాభాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు

**ముంబై, డిసెంబరు 8:** దేశీయస్టాక్ మార్కెట్లు గురువారం లాభాల్లో ముగిసాయి. కీలక రాష్ట్రమైన గుజరాత్‌లో బిజెపి వరుసగా ఏడోసారీ అధికారాన్ని నిలబెట్టుకోవడం స్టాక్ సూచీలకు కలిసొచ్చింది. దీంతో వరుస నష్టాలకు బ్రేక్ పడింది. సెన్సెక్స్ చివరికి 160 పాయింట్లు లాభపడి 62,570.68 పాయింట్ల వద్ద నిలిచింది. నిఫ్టీ కూడా 48.85 పాయింట్లు పెరిగి 18,609.35 పాయింట్ల వద్ద నిలిచింది. మార్కెట్లు ముగిసే సమయానికి డాలరుతో మారకంలో రూపాయి విలువ రూ.82.41 వద్ద స్థిరపడింది. యాక్సిస్ బ్యాంకు, ఇండస్ ఇండ్ బ్యాంకు, ఎల్అండ్‌టి, ఐసిఐసిఐ బ్యాంకు, ఇన్ఫోసిస్, ఎస్‌బిఐ, బజాజ్ ఫిన్‌సర్వ్, మహీంద్రా అండ్ మహీంద్రా, హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు, టాటా స్టీల్ వంటి షేర్లు లాభాల్లో ముగిసాయి. సన్‌ఫార్మా, పవర్‌గ్రిడ్ కార్పొరేషన్, టిసిఎస్, నెస్లే ఇండియా, కోటక్ మహీంద్రాబ్యాంకు, విప్రో, బజాజ్ ఫైనాన్స్, డాక్టర్ రెడ్డీస్, టెక్ మహీంద్రా, టైటాన్ కంపెనీ వంటి షేర్లు నష్టాల్లో ముగిసాయి. కల్యాణ్ జ్యుయెల్లర్స్ 2023లో 52 కొత్త షోరూంలను తెరవాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు తెలిపింది. సంస్థ షేరు గురువారం 1.96 శాతం క్షీణించి రూ.107.70 వద్ద నిలిచింది. ఎల్ఐసికి ప్రైవేట్ వ్యక్తిని సిఇఒగా నియమించే యోచనలో ప్రభుత్వం ఉందన్న వార్తల నేపథ్యంలో స్టాక్ 1.05శాతం పెరిగి రూ.661.05కి చేరింది.



# రైల్వేల్లో భారీగా తగ్గిన డీజిల్ వాడకం..

**న్యూఢిల్లీ, డిసెంబరు 8:** రైల్వే లైన్ల విద్యుదీకరణతో రైళ్లలో డీజిల్ వినియోగం భారీగా తగ్గుతోందని కేంద్రం వెల్లడించింది. అంతకుముందు యేడాదితో పోలిస్తే 2020-21 ఆర్థిక సంవత్సరంలో 50 శాతానికిపైగా వినియోగం తగ్గినట్లు కేంద్ర రైల్వే మంత్రి అశ్వినీ వైష్ణవ్ తెలిపారు. లోక్‌సభకు ఇచ్చిన లిఖితపూర్వక సమాధానంలో ఆయన పేర్కొన్న వివరాల ప్రకారం, 2018-19లో రైల్వేల డీజిల్ వినియోగం 26,41,142 కిలో లీటర్లు ఉండగా, 2019-20 నాటికి అది 10.44 శాతం మేర తగ్గింది. అలాగే 2020-21 ఆర్థిక యేడాదికి దీని వినియోగం దాదాపు 50.29 శాతంమేర తగ్గడంతో 11,75,901 కిలో లీటర్లుగా ఉంది. ఈఇంధనం కోసం 2018-19లో రూ.18,587.14 కోట్లు ఖర్చు చేయగా, 2019-20లో రూ.16,377.60 కోట్ల ఖర్చు చేసినట్లు పేర్కొన్నారు. అయితే గత ఆర్థిక సంవత్సరం నాటికి డీజిల్ వినియోగానికి అయిన మొత్తం 11,435.70 కోట్ల రూపాయలకు తగ్గిందని మంత్రి పేర్కొన్నారు.



విద్యుదీ కరణ ప్రాజెక్టులు పూర్తి కావడం రాష్ట్ర ప్రభుత్వాలు లేదా కేంద్ర మంత్రిత్వ శాఖల సంబంధిత విభాగాల నుంచి అనుమతులపై ఆధారపడి ఉంటుందని, అందువల్ల ఈ ప్రాజెక్టులు కచ్చితమైన సమయానికి పూర్తవుతాయని చెప్పడం సాధ్యంకాదన్నారు.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at Flat.No. 22, G Block ,Industrial park Auto Nagar , Gajuwaka, Visakhapatnam-530 012, Phones:2706784,2706785,2706786,2706787,2706622, Fax: 2706522, RNI No.64864/96, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.No. H/SD/337/12-14.